సాహితి
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం fb.com/vaartha
Published from Visakhapatnam,Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam
25-11-2024 సోమవారం సంపుటి: 30 సంచిక: 297 పేజీలు: 14 వెల: 6.50

వికసిత్ భారత్ లక్ష్య సాధనలో యువత కీలకం: ప్రధాని
ఇక నాటో దేశాలపై రష్యా సైబర్ దాడులు 4



### విస్తృత అమరావతికి

# మెగా ప్రణాళిక!

**రాజధాని ప్రస్తుత విస్తీర్ణం: 217 చ.కి.మీ**
**ప్రతిపాదిత విస్తరణ: 534 చ.కి.మీ**
**వేగంగా అడుగులు వేస్తున్న సిఆర్‌డిఎ**

**విజయవాడ, నవంబరు 24, ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ రాజధాని అమరావతి పరిధిని భారీగా విస్తరించే దిశలో రాష్ట్రప్రభుత్వం ఉన్నతాధికారులు,మేధావులతో సంప్రదింపులు జరుపుతుంది.రాజధాని ప్రస్తుతం 217 చదరపు కిలోమీటర్ల పరిధిలో ఉండి.భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ప్రతిపాదిత నగరాన్ని 534కి.మీకు విస్తరించాలని ప్రతిపాదనదిశలో ప్రభుత్వం ఉన్నట్లు సమాచారం. అమరా >>2


## అమరావతి, పోలవరం

# ఎపికి రెండు కళ్లు

### నిర్దిష్ట వ్యవధిలో పోలవరం పూర్తి

### ఎత్తు కచ్చితంగా 45.72 మీటర్లు

### ఇసుక అక్రమ తవ్వకాలపై ఫిర్యాదులకు సరికొత్త వ్యవస్థ: సిఎం చంద్రబాబు



**విజయవాడ,నవంబరు 24,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీకి అమరావతి, పోలవరం రెండు కళ్లు లాంటివని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేసారు. నిర్దిష్ట వ్యవధిలో పోలవరం ప్రాజెక్టును పూర్తి చేస్తామన్నారు.ఇది రాష్ట్రానికి గేమ్ చేంజర్ అని పేర్కొన్నారు. పోలవరం ప్రాజెక్టు ఎత్తు కచ్చితంగా 45.72 మీటర్లు ఉంటుందని పేర్కొన్నారు.రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు, ప్రాజెక్టు ఇతరంశాలపై ఆయన ఎక్స్(పూర్వపు ట్విటర్) వేదికగా వెల్లడించారు.

రాష్ట్రంలో ఇరిగేషన్ వ్యవస్థకు పునర్‌జీవమిస్తున్నట్లు తెలిపారు.కీలకంగా పోలవరం ప్రాజెక్ట్‌ను 2027 నాటికి పూర్తి చేసే దిశలో ముందుకు అడుగులు వేస్తున్నామన్నారు. గత ప్రభుత్వం సాగునీటి పథకాలపై అవగాహన లేని వారిని జలవనరుల శాఖ మంత్రులను చేసింది.గత ప్రభుత్వంలో జలవనరుల శాఖ మంత్రికి టీఎంసీకి, క్యూసెక్కులకు తేడా తెలియదని వ్యాఖ్యానించారు. పోలవరం పనులు గురించి గత ప్రభుత్వాన్ని అడిగితే పర్సెంటా, హాఫ్ పర్సెంటా అని హేళనగా మాట్లాడారన్నారు. గత ప్రభుత్వం పోలవరం ప్రాజెక్టుకు సంబంధించి కేవలం 3.08 శాతం పనులే చేసిందన్నారు. 2014-19 మధ్య కాలంలో పోలవరం ప్రాజెక్టుపై రూ.16,493 కోట్లు ఖర్చు చేశామని చంద్రబాబు వెల్లడించారు. జగన్ ప్రభుత్వం పోలవరంపై ఖర్చు చేసింది రూ.4,099 కోట్లేనని తెలిపారు. ఏపీకి జీవనాడి వంటి పోలవరం ప్రాజెక్టును కేంద్ర ప్రభుత్వం జాతీయ ప్రాజెక్టుగా ప్రకటించిందని, రెండేళ్లలో రూ.12,157 కోట్లు ఇచ్చేందుకు అంగీకరించిందని చంద్రబాబు పేర్కొన్నారు. జనవరి నుంచి కొత్త డయాఫ్రం వాల్ నిర్మాణం ప్రారంభమవుతుందని చెప్పారు. డయాఫ్రం వాల్ నిర్మాణం 2026 మార్చి లోపు పూర్తవుతుందని అన్నారు. 2027 లోపు పోలవరం పూర్తి చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు ఉద్ఘాటించారు. ఇక ఎక్స్‌వేదికలోని మరో పోస్టులో మద్యం అమ్మకాలు పారదర్శకంగా ఉండాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. కేవలం వైన్ షాపుల ద్వారా మాత్రమే అమ్మకాలు జరగాలని చెప్పారు. ఎవరైనా బెల్టు షాపులు పెడితే... వారి బెల్టు తీస్తామని మాస్ వార్నింగ్ ఇచ్చామన్నారు.. బెల్టు షాపులు లేకుండా స్థానిక >>2



## 29న రాష్ట్రానికి ప్రధాని మోడీ

### రూ. 149.16 కోట్లతో విశాఖ రైల్వే జిఎం కార్యాలయానికి శంకుస్థాపన

### దక్షిణకోస్తా రైల్వే జోన్ ప్రక్రియ షురూ

**గుంతకల్లు రైల్వే,నవంబరు 24,ప్రభాతవార్త:** ప్రధానమంత్రి నరేంద్రమోడీ ఈ నెల 29న ఆంధ్ర ప్రదేశ్ పర్యటనకు రానున్నారు. రాష్ట్ర విభజన హామీలలో అత్యంత కీలకమైన విశాఖ రైల్వే జోన్ నిర్మాణానికి ఆయన ఈ సందర్భంగా శంకుస్థాపన,భూమిపూజలు నిర్వహించనున్నట్లు రైల్వే అభిజ్ఞ వర్గాల సమాచారం. విభజన హామీలను అమలు చేసేందుకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు శరవేగంగా అడుగులు ముందుకు వేస్తున్నాయి. ఇందులో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అక్టోబరులో నిర్వహించిన న్యూఢిల్లీ పర్యటనలో కేంద్ర ప్రభుత్వ అగ్రనేతలతో నిర్వహించిన సమావేశాలు,చర్చలు ఫలవంతమై విశాఖ కేంద్రంగా దక్షిణ కోస్తా రైల్వే జోన్ ఏర్పాటుకు మార్గం సుగమమైంది. కేంద్ర రైల్వే మంత్రిత్వశాఖ తూర్పుకోస్తా రైల్వే నిర్మాణాల విభాగం అధికారులు విశాఖలో >>2

## జిల్లేడుబండ రిజర్వాయర్‌కు

# త్వరితగతిన భూసేకరణ



### ప్రాజెక్టు త్వరగా పూర్తి చేయాలి: జలవనరుల మంత్రిని కోరిన ఆరోగ్య మంత్రి సత్యకుమార్ యాదవ్

### మొదటిదశ పెండింగ్ నిధులు కూడా వెంటనే విడుదలకు చర్యలు తీసుకోవాలన్న మంత్రి

**విజయవాడ, నవంబరు 24, ప్రభాతవార్తప్రతినిధి:** ధర్మవరం నియోజకవర్గం పరిధిలోని జిల్లేడుబండ రిజర్వాయర్ ప్రాజెక్టు భూ సేకరణ పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తయ్యేలా చూడాలని వైద్య ఆరోగ్య శాఖా మంత్రి సత్య కుమార్ యాదవ్ జల వనరుల శాఖా మంత్రి నిమ్మల రామానాయుడును కోరారు. ముదిగుబ్బ, బత్తలపల్లి, ధర్మవరం మండలాల్లో తాగు, సాగునీటిని సరఫరా చేసే ఈ ప్రాజెక్టు కోసం గతంలో ఆగిన పనుల్ని తిరిగి ప్రారంభమయ్యేలా చూడాలని ఆయన తన లేఖలో విజ్ఞప్తి చేశారు. మొదటి దశ భూ సేకరణ పూర్తి చేసేందుకు రూ.93.59 కోట్ల పెండింగ్ నిధుల్ని విడుదల చేసేందుకు వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ మేరకు, మంత్రి నిమ్మల రామానాయుడుకు మంత్రి సత్య కుమార్ యాదవ్ లేఖ రాశారు. శ్రీ సత్యసాయి జిల్లా ధర్మవరం అసెంబ్లీ నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్న ఎమ్మెల్యేగా లేఖ రాస్తున్నట్లు వెల్లడించారు.

జిల్లేడుబండ రిజర్వాయర్ ప్రాజెక్ట్ కోసం అవసరమైన భూమి 3,378 ఎకరాలు కాగా, అందులో 2,790 ఎకరాల సేకరణ వివిధ దశల్లో ఉందని వివరించారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో రిజర్వాయర్ భూ సేకరణ పనులు ఎక్కడికక్కడ నిలిచిపోయాయని లేఖలో పేర్కొన్న సత్య కుమార్ యాదవ్, ఆగిన పనులను రికార్డు సమయంలో పూర్తి చేసేందుకు అన్ని చర్యలు తీసుకుంటామని ఎన్నికల ప్రచారంలో నారా చంద్రబాబునాయుడు హామీ ఇచ్చారని గుర్తు చేశారు.

ముఖ్యమంత్రి చంద్రబాబు హామీ ప్రకారం, భూమి సేకరణ, ప్రాజెక్టు నిర్మాణాలు తిరిగి ప్రారంభమయ్యేలా చూడాలని మంత్రి రామానాయుడుకు విజ్ఞప్తి చేశారు. ధర్మవరం అసెంబ్లీ నియోజకవర్గం అత్యంత కరవు పీడిత ప్రాంతాల్లో ఒకటని గుర్తు చేసిన మంత్రి సత్యకుమార్ యాదవ్ తాగు, సాగునీటి అవసరాలు తీరక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లేడుబండ రిజర్వాయర్ ఏర్పాటుతో తాగు, పారిశ్రామిక నీటి అవసరాలు మాత్రమే కాదని, ముదిగుబ్బ, బత్తలపల్లి, ధర్మవరం మండలాల్లోని 23 వేల ఎకరాల ఆయకట్టుకు కూడా నీరు అందుతుందని వివరించారు. జిల్లేడుబండ రిజర్వాయర్‌ను పూర్తి చేయడం ధర్మవరం నియోజకవర్గానికి చిరకాల స్వప్నమని వెల్లడించారు. ఇప్పటికప్పుడు పనులు ప్రారంభించినా లక్ష్యాన్ని చేరుకోవడానికి కనీసం రెండేళ్లు పడుతుందని లేఖలో పేర్కొన్నారు. జిల్లేడుబండ రిజర్వాయర్ ప్రాజెక్టు పూర్తయితే ఈ ప్రాంతంలో పెద్ద ఎత్తున ప్రత్యక్ష, పరోక్ష ఉపాధి కల్పన జరుగుతుందని మంత్రి సత్యకుమార్ యాదవ్ వివరించారు. రిజర్వాయర్‌ఏర్పాటు ద్వారా అభివృద్ధి చేసే పారిశ్రామిక హబ్ ఎంతటి >>2



ఆదివారం ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేసిన లేఖను గవర్నర్‌కు అందజేస్తున్న హేమంత్ సోరెన్

## జార్ఖండ్ కొత్త సిఎంగా 28న

# హేమంత్ ప్రమాణం

### గవర్నర్‌ను కలిసి తమ మెజారిటీని తెలిపిన సోరెన్

**రాంచీ, నవంబరు 24:** జార్ఖండ్ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్ ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేసి లేఖను రాజ్‌భవన్‌లో గవర్నర్ సంతోష్ గాంగ్వార్‌కుఅందజేశారు. అనంతరం ఆయన ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి తనను ఆహ్వానించాలని కోరుతూ అసెంబ్లీ ఎన్నికల్లో కూటమి ద్వారా ఎన్నికైన 56 మంది ఎమ్మెల్యేల జాబితాను అందజేశారు. జార్ఖండ్ అసెంబ్లీ ఎన్నికల్లో ఓటరు స్పష్టమైన తీర్పు ఇచ్చారు. దీంతో సిఎం హేమంత్ సోరేన్ సారథ్యంలో జార్ఖండ్ ముక్తి మోర్చా పార్టీకి ఆ రాష్ట్ర ప్రజలు మరోసారి పట్టం కట్టారు. దీంతో రాష్ట్రంలో వరుసగా మరోసారి హేమంత్ సోరేన్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టనున్నారు.

ఈ క్రమంలో ఆదివారం జార్ఖండ్ రాజధాని రాంచీలో గవర్నర్ సంతోష్ గాంగ్వార్‌తో సిఎం హేమంత్ సోరెన్ సమావేశం కానున్నారు. ఈ ఎన్నికల్లో తమకు ప్రజలు మరోసారి అధికారం అందుకునేలా తీర్పు ఇచ్చారని ఆయనకు వివరించనున్నారు. ఈనేపథ్యంలో తనను ప్రభుత్వ ఏర్పాటుకు ఆహ్వానించాలని గవర్నర్‌ను >>2

## హోంగార్డులకు ప్రాథమిక పరీక్షల్లో

# కనీస మార్కులు రావాలి

### హైకోర్టుకు స్పష్టం చేసిన పోలీసు నియామక బోర్డు



**విజయవాడ,నవంబరు24,ప్రభాతవార్తప్రతినిధి:** హోంగార్డులకు కానిస్టేబుల్ ఉద్యోగాలపై ఏపీ ప్రభుత్వం స్పష్టత ఇచ్చింది. ప్రాథమిక పరీక్షల్లో కనీస మార్కులు రావాల్సిందేనని పోలీస్ నియామక బోర్డు హైకోర్టుకు స్పష్టం చేసింది. కనీస అర్హత మార్కులు సాధించలేదంటూ అనర్హులుగా ప్రకటించారని హోంగార్డులు పిటిషన్లు దాఖలుచేశారు. ప్రాథమిక రాత పరీక్షల్లో కనీస మార్పులు రావాల్సిందేనని రాష్ట్రస్థాయి పోలీసు నియామక బోర్డు (ఎస్ఎల్‌పీఆర్‌బీ) స్పష్టం చేసింది. ఈ మేరకు ఎస్ఎల్‌పీఆర్‌బీ ఛైర్మన్ ఎం.రవి ప్రకాశ్ హైకోర్టుకు నివేదించారు.

పోలీసు కానిస్టేబుల్ ఎంపిక కోసం నిర్వహించిన ప్రాథమిక రాత పరీక్షలో కనీస అర్హత మార్కులు సాధించలేదంటూ తమను అనర్హులుగా ప్రకటించారని పలువురు హోంగార్డులు హైకోర్టులో పిటిషన్లు దాఖలు చేశారు. ఈ పిటిషన్లపై విచారణ జరిపిన హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సత్తి సుబ్బారెడ్డి ఈ నెల 12న మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చారు. హైకోర్టును ఆశ్రయించిన అభ్యర్థులను దేహదారుఢ్య, తుది రాత పరీక్షలకు అనుమతించాలని ఎస్ఎల్‌పీఆర్‌బీని ఆదేశించారు.

ఈ నేపథ్యంలో ఎస్ఎల్‌పీఆర్‌బీ ఛైర్మన్ రవి ప్రకాశ్ హైకోర్టులో కౌంటర్ దాఖలు చేశారు. పోలీసు కానిస్టేబుల్ నియామకాలకు సంబంధించిన ప్రాథమిక రాత పరీక్షలో అర్హులు కాని వారికి నోటిఫికేషన్‌ను ప్రశ్నించే హక్కు లేదని, ఇదే విషయాన్ని సుప్రీం కోర్టు సైతం స్పష్టం చేసిందని కౌంటర్‌లో పేర్కొన్నారు. వాటికి అంగీకరించిన తరువాతే వారంతా ప్రాథమిక రాత పరీక్షకు హాజరయ్యారని తెలిపారు. ప్రాథమిక రాత పరీక్షలో ఉత్తీర్ణత సాధించలేకపోవడంతో వారంతా ఇప్పుడు నోటిఫికేషన్‌ను తప్పుపడుతున్నారని కౌంటర్‌లో వివరించారు. నోటిఫికేషన్‌లోని పేరా7లో పేర్కొన్న స్పెషల్ కేటగిరీలు హారిజాంటల్ రిజర్వేషన్ (హోం గార్డులు, ఎన్‌సీసీ, ప్రతిభావంతులైన క్రీడాకారులు, పోలీసు సిబ్బంది పిల్లలు, మరణించిన పోలీసులు పిల్లలు తదితరులు) కిందకు వస్తాయని కౌంటర్ స్పష్టం చేశారు. ఈ హారిజాంటల్ రిజర్వేషన్ కిందకు వచ్చే పోస్టులను కచ్చితంగా సుప్రీంకోర్టు తీర్పునకు అనుగుణంగా భర్తీ చేసి తీరాల్సిందేనని అన్నారు. రూల్ ఆఫ్ రిజర్వేషన్‌తో సంబంధం లేకుండా హోంగార్డుల కోసం కేటాయించిన కోటాలో హోం గార్డులకు ప్రత్యేక మెరిట్ జాబితా తయారు చేస్తే రిజర్వేషన్లు 50 శాతం దాటిపోతాయని తెలిపారు. ఇది సుప్రీంకోర్టు తీర్పుకు విరుద్ధం అవుతుందని హైకోర్టులో దాఖలుచేసిన కౌంటర్‌లో వివరించారు. తమ కేటగిరీ రూల్ ఆఫ్ రిజర్వేషన్ కింద కనీస అర్హత మార్కులను మాత్రం ఆమోదించడం లేదన్నారు. స్పెషల్ కేటగిరీ కింద హోంగార్డుల్లో కూడా ఓసీ 40 శాతం, బీసీ 35 శాతం, ఎస్సీ, ఎస్టీలకు 30 శాతం కనీస అర్హత మార్కులుగా నిర్ణయించామని తెలిపారు. కనీసఅర్హత మార్కుల్లో ఎలాంటి మినహాయింపులు కోరే హక్కు అభ్యర్థులకులేదని, వీటిని పరిగణనలోకి తీసుకుని మధ్యంతర ఉత్తర్వులు ఎత్తివేసి, పిటిషన్లు కొట్టివేయాలని హైకోర్టును అభ్యర్థించారు.

# బస్సులో యువకుడు ఆత్మహత్య

**రేణిగుంట, నవంబరు 24 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తి-తిరుపతి మార్గంలో రేణిగుంట మండలం గుత్తివారిపల్లి వద్ద ఆర్టీసీ బస్సులో సుమారు 25 సంవత్సరాల యువకుడు ఆదివారం ఉదయం ఉరి వేసుకుని మృతి చెందడం అందరిని ఆశ్చర్యానికి గురి చేసింది. రేణిగుంట అర్బన్ ఎస్ఐ అరుణ్‌కుమార్‌రెడ్డి ఇచ్చిన వివరాల మేరకు శ్రీకాళహస్తి నుంచి తిరుపతి వెళుతున్న ఆర్టీసీ బస్సులో సుమారు 25 సంవత్సరాల యువకుడు ఏర్పేడు మండలం మేర్లపాక వద్ద బస్సు ఎక్కాడు. బస్సులో ఎక్కువ మంది ప్రయాణికులు లేరు. ఉన్న కొద్ది మంది ప్రయాణికులు బస్సు ముందు సీట్లలో కూర్చున్నారు. యువకుడు బస్సు వెనుక సీటు వద్ద పైన చేతులతో పట్టుకుని నిల్చుకునే రాడ్డుకు తన వద్ద ఉంచుకున్న తాడుతో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. రేణిగుంట మండలం గుత్తివారిపల్లి వద్ద ప్రయాణికులు అతను తాడుకు వేలాడుతుండడాన్ని గుర్తించారు. డ్రైవర్ బస్సును రోడ్డు పక్కన ఆపాడు. కండక్టర్ రేణిగుంట అర్బన్ పోలీసులకు సమాచారంఇచ్చాడు. వెంటనేస్పందించిన అర్బన్ పోలీసులు సీఐ శరత్‌చంద్ర ఆదేశాలతో ఎస్ఐ అరుణ్‌కుమార్‌రెడ్డి పర్యవేక్షణలో >>2




## 'కల్తీనెయ్యి'లో

# కల్తీ ఎంత?

**సిబిఐ సిట్ ఏమి తేల్చనున్నదో?**
**గత విజిలెన్స్ అధికారులపై ఫోకస్!**
**నేటినుండి కీలక దర్యాప్తు**

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** హిందువుల పుణ్యక్షేత్రం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి లడ్డూల తయారీలో వినియోగించిన నెయ్యికల్తీచేశారనే కేసులో సిబిఐ సిట్ దర్యాప్తు నేటి నుండి(సోమవారం)మొదలుకానుంది. ఇప్పటికే సిబిఐసిట్‌లోని నలుగురు డిఎస్పీలు తిరుపతికి చేరుకుని సిట్ కార్యాలయంలో పలు అంశాలపై అధ్యయనం చేశారు. రెండురోజులుగా కార్యాలయంకే పరిమితమైన అధికారులు సోమవారం నుండి తమదైన శైలిలో విచారణకు కార్యాచరణ సిద్ధం చేసుకున్నారు. లడ్డూప్రసాదాల తయారీలో కీలకమైన నెయ్యిలో జంతువుల కొవ్వు నూనెలతోబాటు ఇతరత్రా నూనెలు కలిపారనే వివాదం రెండు నెలల క్రిందటే దేశవ్యాప్తంగా దుమారంరేగింది. సామాన్యభక్తులనుండి కేంద్ర మంత్రులు, సినీప్రముఖులు, ప్రజాసంఘాలు తీవ్రస్థాయిలో ఆందోళన వ్యక్తం చేశాయి. ఈవ్యవహారంపై రాజకీయంగాగాక దేవునికి అపచారం చేశారనే కోణంలో సుప్రీంకోర్టు ధర్మాసనం ఆదేశాలతో డొంక కదిలించేందుకు సిట్ బృందం సిద్ధమైంది. విచారణలోనే కల్తీనెయ్యి సరఫరా చేసిన, ఇందుకు సహకరించిన గత ధర్మకర్తలమండలి నుండి కొనుగోళ్ల కమిటీసభ్యులు, టిటిడి మార్కెటింగ్, ప్రొక్యూర్‌మెంట్, పోటు అధికారులు కూడా విచారణ ఎదుర్కోనున్నారు.

ఇంకా కీలకమైన టిటిడి విజిలెన్స్ సెక్యూరిటీ విభాగంలో గత అధికారులు సమాధానం చెప్పాల్సి ఉంది. సిబిఐ సిట్ బృందం రాకతో టిటిడి పోటులో కలకలం రేగుతోంది. గత ఐదేళ్లలో కల్తీనెయ్యి వస్తున్నా మార్కెటింగ్ విభాగం అధికారులుగానీ,తిరుమలలో పోటు అధికారులు, సుమారు 70మందివరకు శాశ్వత, 400మందివరకు కాంట్రాక్టు కార్మికులుగానీ చివరకు తిరుమలేశుని నైవేద్య ప్రసాదాల తయారీని ముందుగానే పరీక్షించే ల్యాబ్ అధికారులుగానీ ఎందుకు గుర్తించలేకపోయారనేది ఇప్పుడు >>2

## ప్రేమోన్మాది వేధింపులకు

# యువతి బలి

**విశాఖపట్నం:** విశాఖ జిల్లా భీమిలి మండలం మజ్జివలస గ్రామంలో దారుణం చోటు చేసుకుంది. ఒక ప్రేమోన్మాది వేధింపులు భరించలేక యువతి ఆత్మహత్యకు పాల్పడింది. ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఈ ఘటన ప్రకారం... ఆ యువతి డిగ్రీ వరకూ చదివి ప్రస్తుతం స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాలలో విద్య వాలంటీరుగా పనిచేస్తోంది. మజ్జివలస గ్రామానికే చెందిన పిల్లి రాజు అనే యువకుడు.. ప్రేమ పేరుతో ఆమె వెంట పడుతున్నాడు. ఇది చాలా ఏళ్లుగా జరుగుతోంది. బాధితురాలు ఇన్నాళ్లూ అతను పెట్టే టార్చర్ భరిస్తూ వచ్చింది. అయితే ఈ మధ్య రాజు వేధింపులు తారస్థాయికి చేరడంతో ... ఈ నరకం భరించడం కన్నా మరణమే మేలని భావించింది. పొలానికి చల్లే పురుగు మందును >>2

## ఏలూరు కాలువలో మునిగి ఇద్దరు చిన్నారుల

# దుర్మరణం

**గన్నవరం(కృష్ణా), నవంబరు 24 , ప్రభాతవార్త :** కాలువలో స్నానం చేస్తూ ప్రమాదవశాత్తు నీట మునిగి ఇరువురు చిన్నారులు మృతిచెందిన విషాదఘటన కృష్ణాజిల్లా బాపులపాడు మండలం ఏ.సీతారాంపురం గ్రామంలో చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన రెడ్డి విజయలక్ష్మి ఆదివారం మధ్యాహ్నం బట్టలు ఉతకటానికి సమీపంలోని ఏలూరు కాలువ వద్దకు వెళ్లింది. బట్టలు ఉతుకుతుండగా ఆమెతోపాటు కాలవ వద్దకు వెళ్లిన ఆమెకుమారుడు 4వ తరగతి చదువుతున్న అజయ్ (10), అతని స్నేహితుడు 5వ >>2

25-11pg2exHMNWJQE.qxd:25-11pg2exHMNWJQE.qxd 1/1/02 7:12 AM Page 1





ఆదివారం పాట్నాలో వర్కర్స్ సమావేశంలో పాల్గొన్న ఆర్జేడీ నాయకుడు తేజస్వి యాదవ్

# మరో ఎన్నికకు షెడ్యూల్ సిద్ధం

## డిసెంబరు 5న సాగునీటి సంఘాలకు నోటిఫికేషన్

**ఒంగోలు, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్‌లో మరో ఎన్నికకు షెడ్యూల్‌ను అధికారులు సిద్ధం చేశారు. రాష్ట్రంలో సాగు నీటి సంఘాల ఎన్నికలకు కొత్త షెడ్యూల్‌ను సిద్ధం చేశారు. శాసనసభ సమావేశాలు జరుగుతుండటంతో గతంలో అనుకున్న షెడ్యూల్ వాయిదా పడింది. తాజాగా డిసెంబర్ 5న ఉమ్మడి 13జిల్లాల్లో సాగునీటి వినియోగదారుల సంఘాలకు డిస్ట్రిబ్యూటరీ కమిటీలకు, ప్రాజెక్టు కమిటీలకు ఎన్నికల నోటిఫికేషన్ వెలువడనుంది. దీని ప్రకారం డిసెంబరు 8న సాగునీటి సంఘాల ప్రాదేశిక నియోజకవర్గాల సభ్యుల ఎన్నిక సంఘాల అధ్యక్షుల, ఉపాధ్యక్షుల ఎన్నిక పూర్తవుతుంది. డిసెంబరు 11న జనరల్ బాడీ సమావేశాలు నిర్వహించి డిస్ట్రిబ్యూటరీ కమిటీల అధ్యక్షులను ఎన్నుకున్నారు. మధ్యతరహా, భారీ నీటి పారుదల ప్రాజెక్టులకు సంబంధించి ప్రాజెక్టు కమిటీల చైర్మన్ ఎన్నిక డిసెంబర్ 14న ఉంటుంది. జిల్లాలో 342 డబ్ల్యూఏలో 10 టీసీల ఓటర్ల జాబితాలు ప్రాదేశిక నియోజకవర్గాల (టీసీ) గుర్తింపు ఎన్నికల అధికార నియామకం వారికి శిక్షణ వంటి అంశాలను అటు రెవెన్యూ, ఇటు ఇరిగేషన్ అధికారులు పూర్తి చేశారు. అయితే నోటిఫికేషన్ విడుదల చేసే రెండు రోజుల ముందు తాత్కాలికంగా ఎన్నికలను వాయిదా వేస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. నీటి సంఘాల ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల ఎంపికలో ఎమ్మెల్యేలు కీలకం కాగా వారంతా అసెంబ్లీ సమావేశాల్లో బిజీగా ఉన్నారు. దీంతో తాత్కాలికంగా నీటి సంఘాల ఎన్నికలను వాయిదా వేశారు. తదుపరి ఉత్తర్వులు ఇచ్చే వరకు ప్రక్రియ నిలిపివేయాలని జిల్లా అధికారులకు అప్పట్లో సమాచారం ఇచ్చారు. అసెంబ్లీ సమావేశాలు శుక్రవారంతో ముగియనుండటంతో నీటి సంఘాల ఎన్నికలపై ప్రభుత్వం దృష్టి పెట్టింది. ఆగిపోయిన ప్రక్రియ కొనసాగింపునకు సంబంధించి షెడ్యూల్ శుక్రవారం ప్రకటించింది. దీంతో అధికారులు అందుకు సంబంధించిన ఏర్పాట్లపై దృష్టి పెట్టారు.

## విద్యుత్ శాఖలో పలు ఉద్యోగాల భర్తీకి ఏపి ట్రాన్స్‌కో ప్రకటన

**విజయవాడ,నవంబరు24,ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో విద్యుత్ శాఖలో పలు ఉద్యోగాల భర్తీకి ఏపీ ట్రాన్స్‌కో ప్రకటన జారీ చేసింది. ఈ మేరకు విజయవాడలోని ట్రాన్స్‌మిషన్ కార్పొరేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ లిమిటెడ్ ఉద్యోగ నోటిఫికేషన్ ఇచ్చింది. ఈ నోటిఫికేషన్ కింద కాంట్రాక్ట్ ప్రాతిపదికన ట్రాన్స్‌కో, ఏపీపీసీసీలో కార్పొరేట్ లాయర్ పోస్టులను భర్తీ చేయనుంది. ఆసక్తి కలిగిన అభ్యర్థులు ఆఫ్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలని సూచించింది. ఆఫ్‌లైన్ దరఖాస్తులకు డిసెంబర్ 10, 2024వ తేదీని చివరి తేదీగా నిర్ణయించింది. ఈ ప్రకటన కింద మొత్తం 5 కార్పొరేట్ లాయర్ పోస్టులను భర్తీ చేయనున్నారు. వీటిల్లో ట్రాన్స్‌కో పోస్టులు ఒకటి, ఏపీపీసీసీలో కార్పొరేట్ లాయర్ పోస్టులు నాలుగు ఉన్నాయి. ఈ పోస్టులకు దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు మూడేళ్ల ఎల్ఎల్‌బీ లేదా ఎల్ఎల్ఎం లేదా ఐదేళ్ల ఇంటిగ్రేటెడ్ లా కోర్సులో ఉత్తీర్ణత పొంది ఉండాలి. అలాగే బార్ కౌన్సిల్‌లో నాలుగేళ్ల ఉద్యోగానుభవం ఉండాలి. ఎలాంటి వయోపరిమితి లేదు. ఏడాది కాంట్రాక్ట్ ప్రాతిపదికన ఈ ఉద్యోగాలు భర్తీ చేస్తారు. ఎంపికైన వారికి ప్రొఫెషనల్ ఫీజు కింద నెలకు రూ.1,20,000 వరకు చెల్లిస్తారు. ఆసక్తి కలిగిన వారు ఆఫ్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి. ప్రకటన ఇచ్చిన తేదీ నుంచి 21 రోజులలోపు దరఖాస్తులను ఈ కింది అడ్రస్‌కు పంపించాలి. ఎలాంటి రాత పరీక్ష ఉండదు. విద్యార్హతలు, ఉద్యోగానుభవం, ఇంటర్వ్యూ తదితరాల ఆధారంగా తుది ఎంపిక ఉంటుంది. పూర్తి వివరాలు అధికారిక నోటిఫికేషన్‌లో చెక్ చేసుకోవచ్చు.

# ఎపికి రెండు కళ్లు

>> ఎమ్మెల్యేలు చూసుకోవాలని చెప్పారు. రాష్ట్రంలో ఎవరైనా క్రైమ్ కు పాల్పడితే తాట తీస్తానని హెచ్చరించారు. అమ్మాయిలు, మహిళలపై సోషల్ మీడియాలో ఎవరైనా పోస్టులు పెడితే అదే వారికి ఆఖరి రోజని పునరుద్ఘాటించారు.

నాలుగు దశాబ్దాలుగా ప్రజలు తనను ఆదరించారని... ఎక్కువసార్లు ప్రజలు తనను సీఎం చేశారని చెప్పారు. గత ప్రభుత్వంలో తనను ఎన్నో ఇబ్బందులకు గురి చేశారని , జైలుకు కూడా పంపించారని పేర్కొన్నారు.అధికారం ఉన్నా, లేకున్నా తాను ప్రజల కోసమే పని చేశానని చెప్పారు. జగన్ పాలనలో రాష్ట్రం వెంటిలేటర్ పైకి వెళ్లిందని అన్నారు. కీలక సమయంలో ప్రజలు తమకు ఘన విజయం అందించారని చెప్పారు. కేంద్రం అన్ని విధాలుగా సాయం చేస్తోందని చెప్పారు. రాష్ట్రం ఇప్పుడిప్పుడే గాడిలో పడుతోందని అన్నారు. అధికారంలోకి రాగానే పెన్షన్లు రూ. 4 వేలకు పెంచామని చంద్రబాబు చెప్పారు. 64 లక్షల మందికి పెన్షన్లు అందిస్తున్నామని తెలిపారు. వైసీపీ పాలనలో రూ. 10 లక్షల కోట్ల అప్పులు చేశారని మండిపడ్డారు. అప్పులను లెక్కలతో సహ అసెంబ్లీలో చూపించామని చెప్పారు. పేదలకు పక్కా ఇళ్లను నిర్మించిన ఘనత టీడీపీకే దక్కుతుందన్నారు. ఇక ఎంఎల్‌ఏలు,మంత్రులు,ఇతర నేతలు మద్యం, ఇసుక వ్యవహారాలలో ఎవరూ జోక్యం చేసుకోవద్దని మరో మారు హెచ్చరించామని తెలిపారు.

ఏపీ నుంచి తమిళనాడులోని చెన్నై, తెలంగాణలోని హైదరాబాద్, కర్ణాటకలోని బెంగళూరు రహదారుల్లో అక్రమంగా ఇసుక తరలింపు జరుగుతోందన్నారు. కావున.. ఆయా మార్గాల్లో చెక్ పోస్టులను ఏర్పాటు చేసి పటిష్ట పర్యవేక్షణ చేయాలని అధికారులను ఆదేశించారు. ఫ్రీ శాండ్ పాలసీలో ఎవరైనా నిబంధనలను అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకోవాలన్నారు.

రాష్ట్రంలో ఇసుక అక్రమ తవ్వకాలపై ఎవరైనా ఫిర్యాదు చేసే విధంగా సరికొత్త వ్యవస్థను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. గ్రామ పంచాయతీల పరిధిలో సొంత అవసరాలకు ట్రాక్టర్ ద్వారా కూడా ఇసుక తరలించుకునేందుకు అనుమతులు ఇవ్వాలని గుర్తు చేశారు. అయితే ఇసుక తీసుకువెళ్లేవారు గ్రామ, వార్డు సచివాలయాల్లో నమోదు చేసుకోవాలని సూచించారు. ఇసుక రీచ్‌లలో తవ్వకాలు, లోడింగ్ నిర్వహణను ప్రైవేటు వ్యక్తులకు అప్పగించే అంశంపై ఆలోచన చేయాలని సీఎం చెప్పారు.

# త్వరితగతిన భూసేకరణ

>> కీలకమో వివరించే కొన్ని ప్రధానాంశాల్ని తన లేఖలో ఆయన ఉదహరించారు. జెబిఆర్ ప్రాజెక్టు అనంతపురం కదిరి తిరుపతి చెన్నై హైవేకి కేవలం 3 కిలోమీటర్ల దూరంలో మాత్రమే ఉంటుందని వెల్లడించారు. ధర్మవరం రేణిగుంట సెక్షన్‌లో ఉన్న ముదిగుబ్బ రైల్వే స్టేషన్‌కు కేవలం 5 కిలోమీటర్ల దూరంలో ఉందని తెలిపారు. ఈ ప్రాజెక్టు విజయవాడబెంగళూరు గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్‌వేలోని మొలకలచెరువు ఇంటర్‌చేంజ్‌కు సమీపంలో ఉందని లేఖలో పేర్కొన్నారు. కదిరిముదిగుబ్బ బత్తలపల్లి ప్రాంతాల మధ్య భారీ బంజరు భూములు అందుబాటులో ఉన్నాయని తెలిపిన మంత్రి సత్యకుమార్ ఈ ప్రాంతానికి మెరుగైన అనుసంధానత ఉన్నందున పారిశ్రామిక హబ్ అభివృద్ధికి అత్యంత అనుకూలమైనదని తెలిపారు. ప్రతిపాదిత కదమముదనూరుముదిగుబ్బబెంగళూరు రైల్వే లైన్ పనులు ప్రారంభమైతే ఈ ప్రాంతానికి మరింత అనుసంధానత అందుబాటులోకి రావడంతో పాటు భారీ అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ ప్రాంతం అన్ని రకాల వాతావరణ పరిస్థితులకు అనుకూలంగా ఉన్నందున, రిజర్వాయర్ నుంచి నీటిని సరఫరా చేసే ఉద్యాన పంటలు పెరిగే అవకాశాలున్నాయని తన లేఖలో మంత్రి సత్య కుమార్ పేర్కొన్నారు. ఇది ప్రజల ఆదాయ మార్గాల్ని జీవన ప్రమాణాల్ని మెరుగుపరుస్తుందని లేఖలో రాశారు.

# 29న రాష్ట్రానికి ప్రధాని మోడీ

>> దక్షిణ కోస్తా రైల్వే జోనల్ ప్రధాన కేంద్రంగా జనరల్ మేనేజర్ కార్యాలయం కాంప్లెక్స్‌ను రూ.149.16కోట్ల అంచనా వ్యయంతో చేపట్టేందుకు ఈ నెల13న ఈ మేరకు ఆన్‌లైన్ ద్వారా(ఐడిన ఐఆర్ఇపిఎస్‌కె20240048),టెండర్లుపిలిచింది. టెండర్ దాఖలుకు చివరితేదీగా 27-12-2024 (మధ్యాహ్నం 12గంటల15లోపు) టెండర్ దాఖలుకు గడువు విధిస్తూ టెండర్ నోటీసులో పేర్కొంది. ధరవత్తుగా రూ.76,08,200లను నిర్ణయించింది. రెండేళ్లలో రైల్వే జీఎం కార్యాలయ నిర్మాణాన్ని పూర్తి చేయాలని రైల్వే శాఖ టెండర్ నోటీసులో పేర్కొంది. ఇదిలా వుండగా ప్రధానమంత్రి నరేంద్రమోడీ ఈ నెల 29న విశాఖపట్నంకు రానున్నారు. స్వయంగా ప్రధానమంత్రి నరేంద్రమోడీ శంకుస్థాపన చేయనున్న దక్షిణ కోస్తా రైల్వే జనరల్ మేనేజర్ ప్రధాన కార్యాలయ కార్యక్రమానికి కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌తో పాటు రాష్ట్ర గవర్నర్ యస్ అబ్దుల్ నజీర్,ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు,కేంద్ర మంత్రులు కింజరాపు రామ్మోహన్‌నాయుడు,డాక్టర్ పిమ్మసాని చంద్రశేఖర్,జీ కిషన్‌రెడ్డిలతో పాటు పలువురు కేంద్ర,రాష్ట్రాల మంత్రులు,అధికారులు,ప్రముఖులు ఈ శంకుస్థాపన కార్యక్రమానికి హాజరు కానున్నట్లు సమాచారం.



ఆదివారం కోల్‌కతాలో నేవీడే వేడుకలకు హాజరైన ఔత్సాహికులు

# 28న హేమంత్ ప్రమాణం

>> సిఎం హేమంత్ సోరెన్ కోరనున్నారు. గవర్నర్ ఆహ్వానించిన వెంటనే .. ఈ నెల 28వ తేదీ అంటే.. గురువారం సిఎంగా హేమంత్ సోరెన్ ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఆయనతోపాటు పలువురు ఎమ్మెల్యేలు మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేయనున్నారు.

జార్ఖండ్ అసెంబ్లీకి మొత్తం 81 స్థానాలు ఉన్నాయి. ఈ అసెంబ్లీ ఎన్నికల పోలింగ్.. రెండు విడతలుగా జరిగాయి. ఈ ఎన్నికల్లో ఇండియా కూటమిలోని భాగస్వామ్య పక్షాలైన కాంగ్రెస్, జార్ఖండ్ ముక్తి మోర్చా తదితర పార్టీలు మొత్తం 56 అసెంబ్లీ సీట్లను గెలుచుకున్నాయి. దీంతో జార్ఖండ్ ప్రజలే మరోసారి ఇండియా కూటమికి పట్టం కట్టినట్లు అయింది.

జార్ఖండ్ అసెంబ్లీ ఎన్నికల్లో అధికారం చేపట్టాలనే లక్ష్యంతో బిజెపి అగ్రనేతలు వ్యూహాత్మకంగా అడుగులు వేశారు. ఆ క్రమంలో ప్రధాని నరేంద్రమోడీ, కేంద్రమంత్రి అమిత్‌షా పాటు అసోం సిఎం హేమంత్ బిశ్వశర్మలు సుడిగాలి ప్రచారం నిర్వహించారు. అలాగే ప్రస్తుత అధికార జార్ఖండ్ ముక్తి మోర్చాపై విమర్శలు గుప్పించారు. కానీ ఆయా విమర్శలను ఆ రాష్ట్ర ప్రజలు ఏమాత్రం పట్టించుకోలేదు. దీంతో జెఎంఎంకు ప్రజలు మరోసారి పట్టం కట్టారు.

ఈ యేడాది మొదట్లో భూ కుంభకోణం వ్యవహారంలో సిఎం హేమంత్ సోరెన్‌ను ఇడి అధికారులు అరెస్టు చేశారు. అనంతరం ఆయనను బిర్సా ముండా జైలుకు తరలించారు. అయితే ఆయన సమీప బంధువు చంపయిసోరెన్.. సిఎంగా బాధ్యతలు చేపట్టారు. అయితే అసెంబ్లీ ఎన్నికలకు కొద్ది నెలల ముందు.. హేమంత్ సోరెన్ బెయిల్‌పై విడుదలయ్యారు. మళ్లీ సిఎంగా హేమంత్ బాధ్యతలు చేపట్టేందుకు రంగం సిద్ధం కావడంతో.. చంపయి సోరెన్.. తన ముఖ్యమంత్రిపదవికి రాజీనామాచేయాల్సి న పరిస్థితి ఏర్పడింది. ఆ కొద్ది రోజులకే చంపయి.. బిజెపి తీర్థం పుచ్చుకున్నారు. మరోవైపు ఎన్నికల్లో హేమంత్ సోరెన్ కుటుంబసభ్యులు సైతం విజయం సాధించారు. ఈ ఎన్నికల్లో తమ పార్టీ ఘన విజయం సాధించిందంటే.. అందుకు తమ హయాంలోని గత ప్రభుత్వం అమలుచేసిన సంక్షేమ పథకాలే కీలక భూమిక పోషించాయని జెఎంఎం అగ్ర నేతలు ఈ సందర్భంగా వెల్లడించారు. అలాగే ఈ ఎన్నికల్లో జెఎంఎం పార్టీ మళ్లీ గెలిచిందంటే.. అందుకు హేమంత్ సోరెన్ తండ్రి శిబుసోరెన్‌తోపాటు ఆయన కుటుంబానికి ప్రజలతో ఉన్న సన్నిహిత సంబంధాలు సైతం ఓ కారణమనే ఓ చర్చ సైతం సాగుతోంది.

# యువతి బలి

>> తాగేసింది. విషయం గమనించిన తల్లిదండ్రులు ఆమెను చికిత్స నిమిత్తం ఎన్ఆర్ఐ ఆసుపత్రికి తరలించారు. అయితే ఆమె మృత్యువుతో పోరాడి చివరకు ఈనెల 21న మృతి చెందింది. 22వ తేదీన అంత్యక్రియలు వారి కుటుంబ సభ్యులు స్వగ్రామమైన మజ్జి వలసలోనే నిర్వహించారు. బాధితురాలి కుటుంబ సభ్యులు, బంధువుల ఫిర్యాదు మేరకు రాజును పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మొదట్లో ఈ కేసును బయటకు రానివ్వకుండా దాచిపెట్టే ప్రయత్నం చేశారు. అయితే బాధితుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. ప్రస్తుతం రాజు రిమాండ్‌లో ఉన్నాడు.

# ఆత్మహత్య

>> సంఘటనా స్థలం చేరుకున్నారు. అప్పటికే యువకుడు మృతి చెందాడు. పోలీసులు మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నారు. శవ పరీక్ష నిమిత్తం మృతదేహాన్ని తిరుపతి రుయా ఆస్పత్రికి తరలించారు. యువకుని వద్ద ఎలాంటి ఆధారాలు లభించకపోవడంతో పోలీసులు యువకుని వివరాలు, ఆత్మహత్యకుగల కారణాలు తెలుసుకోవడానికి వివిధకోణాల్లో దర్యాప్తు చేస్తున్నారు.

# దుర్మరణం

>> తరగతి విద్యార్థి కోలా యశ్వంత్‌లు ఇదే కాలువలో దిగి స్నానం చేస్తున్నారు. ఈక్రమంలో స్నానం చేస్తున్న వీరిద్దరూ లోతుకు వెళ్లి నీటమునిగిపోయారు. వెంటనే గమనించిన తల్లి విజయలక్ష్మి గట్టిగా కేకలు వేయటంతో స్థానికులు వచ్చి కాలువలో దిగి నీటమునిగిన ఇద్దర్నీ బయటకు తీసేసరికే ఇద్దరూ మృతి చెందారు. వీర వల్లి పోలీసులు కేసు నమోదు చేసి మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం గన్నవరం ప్రభుత్వ వైద్యశాలకు తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## THE GOVERNMENT OF BODOLAND

Results of 24/11/2024
M.R.P. ₹.2/-

FUTURE SERIES Dr No:21
1st Prize Rs.100000/- 424361
2nd Prize Rs.7000/- 41818
3rd Prize Rs.3500/-
18033 19093 27131 29842 43632
51309 71670 73723 94196 99230
4th Prize Rs.200/-
0948 1652 1862 1960 2459
4414 4658 5219 5904 6247
5th Prize Rs.100/-
0156 0239 0592 1476 2899
5066 7564 8482 8936 9579
6th Prize Rs.50/-
0146 2320 4073 4962 6734 8540
0186 2427 4102 4973 6773 8550
0542 2512 4330 5148 6818 8657
0667 2677 4358 5170 6866 8716
0768 3008 4392 5553 6913 8780
1112 3071 4491 5697 6996 8799
1262 3099 4595 5815 7155 8808
1281 3117 4636 5892 7587 8838
1407 3242 4654 5914 7639 8911
1474 3343 4681 5977 8025 8918
1640 3383 4709 6100 8136 8991
1647 3446 4715 6322 8168 9326
1792 3666 4737 6328 8197 9542
1864 3814 4767 6560 8291 9803
2117 3836 4807 6564 8385 9879
2164 3840 4808 6584 8409
2302 3941 4844 6689 8509

SINGAM SERIES Dr No:21
1st Prize Rs.100000/- 069883
2nd Prize Rs.7000/- 09675
3rd Prize Rs.3500/-
02253 27714 32287 35727 38635
56975 73994 80150 81530 83625
4th Prize Rs.200/-
0422 1626 1648 6081 6243
7210 7939 8343 8939 9464
5th Prize Rs.100/-
0145 0535 3588 4039 5140
6228 8249 8384 8614 9087
6th Prize Rs.50/-
0104 1482 3902 5446 6657 8327
0111 1688 4004 5602 6703 8629
0123 1743 4119 5646 6750 8789
0237 1767 4124 5649 6781 8815
0262 2115 4215 5667 6867 8864
0289 2122 4354 5736 7011 8914
0485 2214 4426 5815 7012 8916
0653 2262 4435 5822 7352 9000
0939 2334 4468 5898 7419 9025
1055 2446 4619 5964 7537 9043
1133 2598 4635 5991 7633 9205
1164 2622 4802 6097 7678 9233
1185 2991 4923 6140 7848 9541
1285 3319 5194 6156 8124 9743
1320 3620 5211 6179 8166 9786
1426 3694 5281 6441 8180
1439 3695 5397 6596 8237

KUIL SERIES Dr No:21
1st Prize Rs.100000/- 575587
2nd Prize Rs.7000/- 71322
3rd Prize Rs.3500/-
27779 28218 29009 36174 39517
40187 41004 89369 95934 98363
4th Prize Rs.200/-
1295 1323 1415 2253 4346
6143 6166 7043 7322 7771
5th Prize Rs.100/-
1255 1993 2527 2699 3671
4550 6291 6681 8271 9764
6th Prize Rs.50/-
0007 1622 2919 5401 7147 8729
0010 1675 2956 5411 7253 8746
0200 1686 2965 5447 7393 8938
0227 1695 2975 5469 7455 9087
0316 1737 3131 5473 7498 9215
0375 1914 3434 5506 7500 9387
0428 1922 3513 5527 7620 9406
0474 1926 3746 5547 7631 9444
0633 1936 4133 5812 7637 9486
0696 2126 4216 5847 7700 9567
0760 2168 4261 5939 8012 9583
0784 2211 4300 6055 8137 9598
0846 2368 4321 6077 8330 9788
1135 2429 4355 6785 8377 9889
1285 2529 4812 6792 8502 9951
1309 2614 5094 6898 8670
1494 2898 5351 7044 8697

ROSA SERIES Dr No:21
1st Prize Rs.100000/- 155947
2nd Prize Rs.7000/- 37803
3rd Prize Rs.3500/-
00598 18028 24794 39215 39953
54182 59920 72980 79302 89240
4th Prize Rs.200/-
0707 0977 1718 1921 3552
5335 6349 6890 7257 9527
5th Prize Rs.100/-
0972 2347 2442 3914 4016
5739 6513 8732 8983 9069
6th Prize Rs.50/-
0077 1722 3838 5215 6679 8164
0134 1974 3873 5246 6694 8332
0297 2295 3969 5289 7192 8358
0320 2362 4001 5378 7255 8407
0511 2718 4130 5616 7309 8430
0757 2860 4214 5645 7312 8746
0985 2957 4222 5647 7377 8851
1013 3134 4294 5749 7419 8958
1133 3182 4295 5843 7565 8992
1179 3200 4314 5847 7691 9275
1265 3298 4322 5997 7861 9383
1281 3499 4455 6066 7866 9488
1306 3601 4514 6107 7950 9503
1397 3658 4557 6187 7983 9759
1448 3700 4756 6449 8055 9947
1472 3747 4856 6480 8095
1514 3819 4870 6672 8123

DEAR SERIES Dr No:21
1st Prize Rs.100000/- 611150
2nd Prize Rs.7000/- 72808
3rd Prize Rs.3500/-
07968 20272 41798 43702 44351
44423 47290 65255 89814 99088
4th Prize Rs.200/-
1113 1289 3855 5710 7463
7594 7727 8889 9255 9693
5th Prize Rs.100/-
0056 1876 2843 4095 4470
5300 6160 9326 9608 9938
6th Prize Rs.50/-
0043 1887 3496 5082 7365 8647
0096 2035 3617 5246 7401 8698
0147 2053 3645 5316 7417 8772
0266 2181 3647 5400 7513 8778
0279 2381 3672 5506 7629 8847
0377 2442 3705 6120 7641 9010
0494 2470 3793 6189 7665 9118
0554 2584 3871 6453 7749 9325
0618 2696 3890 6468 7870 9464
0815 2814 4091 6766 7879 9521
0842 3031 4314 6860 7952 9551
0962 3071 4315 7007 8062 9671
1100 3106 4395 7044 8082 9778
1128 3114 4480 7148 8182 9826
1217 3275 4538 7159 8327 9944
1788 3297 4872 7202 8614
1851 3415 4879 7288 8632

THANGAM SERIES Dr No:21
1st Prize Rs.100000/- 729350
2nd Prize Rs.7000/- 67464
3rd Prize Rs.3500/-
29830 37222 40594 52049 60975
66288 72663 90488 93307 98200
4th Prize Rs.200/-
0789 2881 3301 3953 4004
4515 6791 6869 8676 9118
5th Prize Rs.100/-
1829 2988 4971 5019 5064
5470 7099 8861 9458 9779
6th Prize Rs.50/-
0062 1465 2441 4538 6557 7697
0068 1478 2588 4677 6574 7843
0245 1505 2672 4894 6593 7957
0395 1544 3128 5012 6625 7976
0398 1615 3130 5213 6678 8042
0471 1852 3170 5221 6753 8228
0484 1874 3240 5379 6873 8411
0564 1976 3434 5386 6900 8413
0581 2038 3476 5471 7125 8509
0697 2105 3503 5516 7149 9102
0716 2122 3543 5678 7239 9258
0796 2167 3670 6135 7255 9600
0973 2182 3806 6347 7260 9770
1054 2244 3933 6419 7284 9839
1258 2302 4459 6455 7457 9996
1379 2338 4466 6459 7537
1392 2368 4500 6473 7563

## THE GOVERNMENT OF BODOLAND

Results of 24/11/2024
M.R.P. ₹.2/-

ABBLE SERIES Dr No:21
1st Prize Rs.100000/- 355214
2nd Prize Rs.7000/- 02124
3rd Prize Rs.3500/-
09991 26708 27865 36264 45196
48303 53872 55159 83532 93061
4th Prize Rs.200/-
1254 4153 4477 5832 6033
6596 7053 7948 8278 8453
5th Prize Rs.100/-
0525 2829 3094 4806 5076
5360 6319 6413 7272 8179
6th Prize Rs.50/-
0121 1886 3674 4848 6761 8767
0150 1899 3900 5082 6791 8800
0205 2084 3962 5120 6878 8888
0563 2130 4110 5478 6917 9134
0626 2280 4118 5504 6968 9198
0764 2334 4158 5755 7045 9213
1009 2435 4198 5767 7087 9278
1080 2549 4248 5811 7406 9428
1189 2694 4282 5842 7433 9434
1232 2885 4295 6057 7566 9443
1336 3078 4358 6221 7575 9555
1488 3226 4399 6360 7895 9565
1563 3234 4413 6436 8070 9620
1628 3298 4507 6457 8237 9698
1629 3384 4652 6539 8575 9837
1716 3511 4786 6620 8581
1736 3527 4816 6638 8688

NALLANERAM SERIES Dr No:21
1st Prize Rs.100000/- 168631
2nd Prize Rs.7000/- 45567
3rd Prize Rs.3500/-
05430 06838 22616 31321 40843
55809 57633 67175 73159 79863
4th Prize Rs.200/-
0212 0863 1939 3453 3486
3821 5078 5706 6133 8668
5th Prize Rs.100/-
2467 5714 5768 5823 5867
6227 7077 7117 9085 9607
6th Prize Rs.50/-
0234 1490 3363 5177 7069 8904
0469 1707 3962 5194 7143 9088
0502 1757 3973 5211 7470 9164
0640 1794 4012 5339 7488 9284
0847 2222 4027 5385 7578 9336
0870 2407 4109 5584 7598 9378
0906 2420 4286 5762 7606 9380
0956 2442 4361 6095 7645 9548
0987 2488 4418 6134 7694 9556
1139 2774 4510 6148 7706 9648
1302 2816 4523 6324 7777 9743
1320 2981 4790 6431 7854 9754
1322 3186 4879 6517 7857 9847
1325 3193 4898 6683 8005 9927
1354 3208 5097 6932 8474 9998
1388 3223 5109 6959 8538
1476 3258 5166 6968 8577

KUMARAN SERIES Dr No:21
1st Prize Rs.100000/- 453594
2nd Prize Rs.7000/- 99153
3rd Prize Rs.3500/-
02192 23263 26308 33567 55909
62697 72031 74966 84647 91530
4th Prize Rs.200/-
0548 0865 1550 1824 2603
3717 5824 5973 7844 8586
5th Prize Rs.100/-
2909 3373 4919 6512 6555
6618 6629 9162 9381 9706
6th Prize Rs.50/-
0023 2174 3752 5440 7337 8814
0374 2211 3783 5471 7357 8977
0395 2313 3981 5683 7399 9061
0414 2628 4104 5827 7402 9078
0461 2630 4144 5868 7412 9096
0560 2788 4158 5921 7448 9146
0704 2945 4255 5995 7551 9493
0785 2970 4311 6204 7709 9495
0960 2971 4402 6677 7765 9561
1162 2995 4427 6923 8088 9602
1182 3086 4641 6933 8330 9609
1341 3214 4817 7014 8359 9784
1475 3283 4860 7033 8382 9838
1651 3320 4888 7043 8489 9858
1818 3430 4942 7080 8520 9985
1944 3548 4994 7154 8647
1983 3662 5223 7255 8668

VISHNU SERIES Dr No:21
1st Prize Rs.100000/- 584895
2nd Prize Rs.7000/- 72588
3rd Prize Rs.3500/-
21971 30975 31402 42065 44635
56734 62517 66481 72732 92870
4th Prize Rs.200/-
0146 0915 1044 1394 2087
3047 3483 4352 5028 7957
5th Prize Rs.100/-
1964 1981 3969 4562 4680
4932 5606 8679 9214 9307
6th Prize Rs.50/-
0186 1846 3847 5444 7668 9124
0372 2009 3921 5448 7671 9144
0766 2028 3957 5870 7769 9145
0875 2039 4091 5871 7947 9277
0934 2096 4105 6016 7969 9312
1067 2147 4179 6190 8249 9313
1135 2279 4214 6459 8294 9315
1153 2475 4237 6493 8323 9341
1206 2484 4460 6504 8346 9610
1329 2559 4505 6776 8550 9702
1566 2668 4652 6816 8558 9787
1571 2830 4666 6871 8605 9867
1592 2999 4667 7072 8684 9920
1663 3244 4751 7082 8685 9924
1716 3253 4862 7196 8735 9927
1734 3553 5159 7328 8817
1736 3845 5235 7366 9105

SWARNALAXMI SERIES Dr No:21
1st Prize Rs.100000/- 321766
2nd Prize Rs.7000/- 54164
3rd Prize Rs.3500/-
19576 21390 32486 43114 54869
65539 76633 87905 98461 98579
4th Prize Rs.200/-
2159 2554 2611 2946 3964
5547 7446 7480 8248 9416
5th Prize Rs.100/-
1110 2491 2869 3143 3190
6855 7146 7759 8039 8888
6th Prize Rs.50/-
0060 1977 3430 4912 5643 7665
0230 2025 3440 4948 6105 8280
0237 2088 3465 4992 6131 8292
0462 2117 3543 5049 6140 8473
0483 2157 3702 5149 6230 8697
0807 2214 3742 5165 6259 8820
0883 2226 3748 5246 6362 9100
1057 2340 3854 5284 6465 9381
1216 2564 3996 5347 6507 9404
1286 2637 4197 5401 6644 9489
1443 2737 4315 5451 6734 9581
1517 2896 4336 5452 6923 9642
1570 3029 4376 5489 6953 9661
1607 3068 4515 5573 7263 9726
1773 3147 4592 5582 7303 9921
1825 3390 4625 5610 7310
1965 3391 4692 5627 7598

LION SERIES Dr No:21
1st Prize Rs.100000/- 831125
2nd Prize Rs.7000/- 64221
3rd Prize Rs.3500/-
18288 29607 31953 53592 64915
75294 75635 86569 97278 97698
4th Prize Rs.200/-
0232 0266 0557 1315 1710
2498 4123 5747 8052 9077
5th Prize Rs.100/-
0803 0930 1333 2116 3470
3624 3733 7327 7368 9337
6th Prize Rs.50/-
0030 1943 3408 5403 6820 8185
0049 2019 3448 5623 6845 8240
0249 2117 3465 5647 6847 8375
0417 2331 3579 5677 7265 8408
0494 2381 3706 5759 7277 8526
0683 2529 3738 5770 7279 8627
0842 2714 3954 5912 7302 8680
0985 2762 4019 5984 7310 9011
1003 2777 4174 5985 7549 9137
1019 2913 4363 6205 7585 9302
1064 2988 4552 6270 7594 9430
1253 2993 4731 6335 7598 9617
1475 3156 4753 6385 7615 9675
1645 3158 4898 6399 7750 9821
1766 3204 5057 6645 7836 9905
1834 3352 5134 6655 7956
1896 3368 5136 6690 7979

# అమరావతికి మెగా ప్రణాళిక!

>> వతిని మూడేళ్లలో అభివృద్ధిచేయాలని ఎపి ప్రభుత్వం ఇప్పటికే నిర్ణయించింది. సిఎం చంద్రబాబు, నగరాభివృద్ధిశాఖా మంత్రి పొంగూరు నారాయణ పలు సందర్భాల్లో ఈ విషయాన్ని ప్రకటించారు. తొలివిడతలో భాగంగా రాజధానిలో కీలకమైన పనులు పూర్తిచేయడానికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఇప్పటికే షెడ్యూల్ కుడా ప్రకటించారు. ప్రస్తుతం మధ్యలో ఆగిపోయిన పనులు పూర్తి చేసేందుకు కనీసంగా రెండున్నర సంవత్సరాల కాలపరిమితిని విధించారు. ఈ పనులు ప్రారంభమైన వెంటనే చుట్టుపక్కల నగరాలను అమరావతికి విలీనం చేయడంపై దృష్టి సారించారు. దీనికోసం కార్యాచరణ రూపొందించేదిశగా సిఆర్‌డిఏ అడుగులు వేస్తోంది. తొలివిడతలో రాజధానిలో సదుపాయాల కల్పన, రెండో విడతలో చుట్టుపక్కల నగరాల అభివృద్ధి అనుసంధానం చేయాలని ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు సమాచారం. ఇన్నర్‌రింగురోడ్డుకూ అనుమతి రావడంతో దీనికి అనుగుణంగా దాని మధ్యలో ఉన్న ప్రాంతం మొత్తాన్ని కలిపేలా సమగ్ర ప్రణాళిక రూపొందిస్తున్నట్లు ఇప్పటికే ఇన్నర్‌రింగు రోడ్డుకు సర్వే నెంబర్లు కూడా ప్రకటించారు. కేంద్రం కూడా నిధులు ఇస్తామని చెబుతున్న నేపథ్యంలో అతిత్వరలో ఈ ప్రాజెక్టు చేపట్టనున్నారు. దీని పరిధిలోకే ప్రస్తుతమున్న విజయవాడ కార్పొరేషన్, తాడిగడప, కొండపల్లి మున్సిపాలిటీతోపాటు, కీలకమైన మంగళగిరి, తాడేపల్లి మున్సిపల్ కార్పొరేషన్ కూడా రానుంది. వీటిల్లో విజయవాడ నగరంలో సుమారు 61.88 చదరపు కిలోమీటర్ల పరిధిలో ఉంటే, మంగళగిరి తాడేపల్లి 194.41 చదరపు కిలోమీటర్ల పరిధిలో విస్తరించి ఉంది. తాడిగడప 5.23 చదరపు కిలోమీటర్ల పరిధిలోనూ, కొండపల్లి 11.58 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలోనూ ఉంది. రెండోవిడతగా ఇన్నర్‌రింగురోడ్డు మధ్యలో ఉండే ఈ ప్రాంతాలన్నీ అమరావతికి పూర్తిస్థాయిలో అనుసంధానం చేయాలని నిర్ణయించారు. కొత్తగా ఏర్పాటు చేయనున్న రైల్వేలైన్‌కు కూడా ఎంటిఎంసి శివారుగా ఉండే నంబూరు, అలాగే మంగళగిరి, కృష్ణాకెనాల్ జంక్షన్లను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయనున్నారు. వీటికి అనుగుణంగా ప్లాను రూపొందించే ప్రక్రియలో సిఆర్‌డిఏ అధికారులు ఉన్నట్లు తెలిసింది. అమరావతి, మంగళగిరి, తాడేపల్లి కార్పొరేషన్లు కలిస్తే 411 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణం అవుతుంది. దీనికి 61 చదరపు కిలోమీటర్ల పరిధిలో ఉన్న విజయవాడ, 65 చదరపు కిలోమీరట్ల పరిధిలో ఉన్న గుంటూరు కూడా కలిపితే సుమారు 530 చదరపు కిలోమీటర్లకుపైగా పెరుగుతుంది. దీన్ని దృష్టిలో ఉంచుకునే కొత్త రైల్వేలైను ప్రధాన జంక్షన్‌ను నంబూరు వద్ద పెట్టేలా ప్లాను రూపొందించినట్లు తెలిసింది. అయితే నగర విస్తీర్ణం పెరుగుదల అలా ఉంచితే దాని పేరుతో ప్రస్తుతం అమరావతి చుట్టుపక్కల ప్రాంతాలన్నీ పట్టణీకరణ చేయడం ద్వారా కొంత పన్నుల రూపంలోనూ, డెవలప్‌మెంట్ ఛార్జీల రూపంలో సిఆర్‌డిఏకూ ఆదాయం పెరుగుతుందనే ఆలోచన కూడా ఉన్నట్లు తెలిసింది. మంగళగిరి, విజయవాడలతోపాటు గుంటూరు, తెనాలినగరాలను కూడా రాజధానికి అనుసంధానం, విలీనం చేయడం ద్వారా భవిష్యత్‌లో భారీ మెట్రోపాలిటన్ నగరంగా తీర్చిదిద్దేందుకు ప్రణా ళికలు రూపొందిస్తున్నట్లు సమాచారం.అదే జరిగితే విజయవాడ,గుంటూరు,తెనాలి నగరాల వాటి ప్రత్యేక ఉనికిని కోల్పోయే అవకాశంఉంది.వీటిని అమరావతిలో అంతర్భాగంగా ఉంచడంపట్ల గతంలోనే వ్యతిరేకత వచ్చింది. న్యాయస్థానాలను ఆశ్రయించే పరిస్థితులు 2018కి ముందే వచ్చాయి.ఈ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రాజధాని విస్తరించే దిశలో ప్రభుత్వం అందరితో మాట్లాడినతరువాతనే నిర్ణయం తీసుకుంటుందంటున్నారు.

# 'కల్తీనెయ్యి'లో కల్తీ ఎంత?

>> సందేహాలకు తావిస్తోంది. ల్యాబ్‌కు ఇన్‌ఛార్జిగా ఆరోగ్యఅధికారి హోదాలో ఉన్న అధికారితోబాటు నమూనాలు పరీక్షించే ఉద్యోగి ఉంటారు. దేవుని నైవేద్యాల ప్రసాదాల తయారీలో "కల్తీ"పై తేల్చడంలో ప్రధానంగా ఉంటుంది. వీరు పరీక్షించి నివేదిక ఇస్తేనే దేవునికి నైవేద్యం సమర్పిస్తారనే విషయం కూడా ఆలయ ప్రధానఅర్చకులకు, అర్చకులకు చివరకు టిటిడి ఉన్నతాధికారులకు తెలిసిన వాస్తవం. మరీ అలాంటిది గతంలో కల్తీ నెయ్యితో లడ్డూప్రసాదాలు తయారీ జరిగినా ఎందుకు కనిపెట్టలేకపోయారనేది జవాబులేని ప్రశ్నలుగా మారాయి. అంతేగాక పోటులో పనిచేసే కార్మికులు కల్తీనెయ్యి వాసనను గుర్తించి ఉన్నతాధికారులకు ఎందుకు చేరవేయలేదనేది అనుమానాలే.ఇంత అపచారం, మహాపాపం జరిగినా, కొందరు ఒడిగట్టినా ఇప్పటివరకు టిటిడి అధికారులు పోలీసు కేసుల వరకు వెళ్లకపోవడం మరో విశేషం. ఇంతభారీమొత్తంలో దేవుని పవిత్రతను మంటగలిపేలా, అపవిత్రంగా జంతువుల కొవ్వునూనెతో కల్తీనెయ్యి సరఫరాచేసిన కాంట్రాక్టర్లపై ఇప్పటివరకు కేసు నమోదు చేయకపోవడం వెనుక ఆంతర్యమేమిటనేది తెలియాల్సి ఉంది. గతంలో టిటిడిలో కొనుగోళ్ల కమిటీలో కీలకంగా ఉన్నతాధికారులు, బోర్డు సభ్యులు, ఎఫ్ఎసిఎఒ,జిఎం ప్రొక్యూర్మెంట్ అధికారులును విచారణ చేస్తారా?అనేది ఇప్పుడు హాట్‌టాఫిక్. గతంలో కొంతకాలంగా కల్తీ నెయ్యి ట్యాంకర్లు తిరుమలకు చేరినా తిప్పిపంపకుండా ఎందుకు,ఎవరు అనుమతించారనేది భక్తుల్లో వ్యక్తమవుతున్న సందేహాలు, తిరుమలతిరుపతిదేవస్థానంలో తప్పిదాలు, పొరబాట్లు అక్రమాలు ,అవినీతి గుర్తించి నివేదికలు ఇచ్చేందుకు ప్రత్యేకంగా విజిలెన్స్ విభాగం ఉంది. ఈ విభాగంలో ఐపిఎస్ స్థాయి అధికారి సివిఎస్‌ఒగా ఆయన ఆధ్వర్యంలో ముగ్గురు డిఎస్పీ హోదా అధికారులు విఎస్‌ఒలుగా, సిఐ హోదా అధికారులు ఏవిఎస్‌ఒలుగా, ఎస్ఐ స్థాయి అధికారులు విఐలుగా, సెక్యూరిటీ సిబ్బంది ఉంది. ఇంత పెద్దవిభాగంలో దేవుని నైవేద్యం లడ్డూల తయారీలో భారీగా కల్తీనెయ్యి వాడారంటే విజిలెన్స్ విభాగం నామమాత్రంగా మారిందనే విమర్శలు ఇప్పుడు గుప్పుమంటున్నాయి.

## వారం - వర్జ్యం

తేది : 25-11-2024, సోమవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
కార్తీకమాసం, దక్షిణాయనం,
శరదృతువు, కృష్ణపక్షం,
దశమి రా.1.02
ఉత్తర రా.1-23
వర్జ్యం : ఉ.6.24-8.12
దు.మ.12.25-1.10, 2)మ.2.40-3.25
శుభసమయం: ఉ.9.15-9.40,
(2) సా.4.00-4.30
రాహుకాలం - ఉ.7.30-9.00

## వార్తాఫలం

**మేషం :** వివాహ యత్నాలు సాగిస్తారు. షేర్లు, భూముల క్రయవిక్రయాలలో స్వల్ప లాభాలు పొందుతారు.

**వృషభం:** ఆర్థికపరిస్థితి కొంతవరకు మెరుగు పడుతుంది. విందు, వినోద కార్యక్రమాలలో పాలు పంచుకుంటారు.

**మిథునం:** అనుకోని సమస్యలు ఎదురైనా అధిగమిస్తారు. వ్యవహారాలు నిదానంగా పూర్తి చేస్తారు.

**కర్కాటకం:** కుటుంబసభ్యుల నుండి సహాయ సహకారాలు అందిస్తారు. రాజకీయ రంగాల వారికి ప్రోత్సాహం.

**సింహం:** క్రయవిక్రయాలలో తొందర పాటు వద్దు. విద్యార్థినీ విద్యార్థులకు అనుకూలంగా వుంటుంది.

**కన్య :** వాయిదా పద్ధతులలో భూమి కొనుగోలు చేసే సూచనలు. వివాదాలకు దూరంగా వుండండి.

**తుల :** జీవిత భాగస్వామితో ఏర్పడిన విభేదాలు సమసిపోతాయి. మేలు చేకూర్చే అవకాశాలు దరికి చేరతాయి.

**వృశ్చికం:** ఉన్నతాధికారుల మెప్పును అందుకొనే విధంగా కార్యదక్షతను కనబరుస్తారు. నేర్పుగా అందిపుచ్చుకోండి.

**ధనుస్సు:** తలనొప్పి లేక వెన్నునొప్పి విసుగు పుట్టిస్తుంది. వ్యాపార పురోభివృద్ధి బాగుంటుంది.

**మకరం:** ఆర్థిక పరిస్థితి మెరుగు పడి కొంతవరకు ఋణాలను తీరుస్తారు. నూతన అవకాశాలు కలిసి వస్తాయి.

**కుంభం:** దూరప్రాంతాల నుండి వచ్చిన సమాచారం ఆనందం కలిగిస్తుంది. వ్యాపారాలు లాభిస్తాయి.

**మీనం :** రాజకీయ, పారిశ్రామిక రంగాల వారికి అనుకూలంగా ఉంటుంది. నూతన వస్తు, వస్త్రాలను కొనుగోలు చేస్తారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

25-11Pg3exHMNWJQE.qxd:25-11Pg3exHMNWJQE.qxd 1/1/02 6:42 AM Page 1





## అదానీతో ఒప్పందాలను రాష్ట్ర ప్రభుత్వం రద్దు చేయాలి

### సిపిఐ నేత నారాయణ

**విజయవాడ, నవంబరు 24 ప్రభాతవార్త ప్రతినిధి:** అదానీ ముడుపుల వ్యవహారం రాష్ట్రం దేశంలో రాజకీయ ప్రకంపనలు సృష్టిస్తోందని సీపీఐ జాతీయ కార్యదర్శి కె.నారాయణ అన్నారు. ప్రధానీ మోదీకి అదానీ, మాజీ సీఎం జగన్ అనుకూలంగా ఉన్నారని ఆరోపించారు. అదానీపై అమెరికాలో కేసు నమోదైనందున ప్రధాని జోక్యం చేసుకోకూడదన్నారు. రూ.1750 కోట్ల ముడుపులు ఇచ్చి రూ.లక్ష కోట్ల భారాన్ని ప్రజలపై మోపేందుకు గత ప్రభుత్వ ఒప్పందాల చేసుకుందని విమర్శించారు. ఆ ఒప్పందాలను రద్దు చేసి ప్రజలపై భారం పడకుండా ఏపీ ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని నారాయణ కోరారు. అమెరికా పర్యటనలో ఉన్న ఆయన ఈ మేరకు ఓ వీడియోను విడుదల చేశారు. గత ప్రభుత్వ అవినీతి వ్యవహారాలపై విచారణకు ఆదేశించాలన్నారు. అభియోగాలున్న ప్రతి వ్యవహా రంపై విచారణ అవసరమన్నారు. జగన్ ప్రభుత్వ అవినీతి, అవతవకలను బహిర్గతం చేయాలన్నారు. ఏపీలో అప్పులు భారీగా పెరిగిన అంశాలు, బడ్జెట్ ఇతర విషయాలపైన నారాయణ కామెంట్స్ చేసారు.



## అనంతపురం జిల్లా రోడ్డు ప్రమాదంపై మంత్రి రాంప్రసాద్ రెడ్డి విచారం

**విజయవాడ,నవంబరు 24,ప్రభాతవార్త ప్రతినిధి:** అనంతపురం జిల్లాలో జరిగిన రోడ్డు ప్రమాదంపై రాష్ట్ర రవాణా,యువజన, క్రీడాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి వ్యక్తం చేశారు. గార్లదిన్నె మండలం, కలగాసుపల్లె వద్ద ఆటోను ఆర్టీసీ బస్సు ఢీకొన్న ఘటనలో ఏడుగురు మృత్యువాత పడటంపై తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందన్నారు. సీఎం చంద్రబాబునాయుడు ఘటనపై స్పందించి బాధిత కుటుంబాలను ప్రభుత్వం ఆదుకుంటుందని భరోసా ఇచ్చి ఒక్కో మృతుని కుటుంబానికి రూ.5 లక్షల చొప్పున పరిహారం ప్రకటించారు. ప్రమాదంలో గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు. సాధారణ కుటుంబానికి చెందిన మృతులు కూలీ పనులకు వెళ్లొస్తూ రోడ్డు ప్రమాదంలో చనిపోవడంపై మంత్రి ఆవేదన వ్యక్తం చేశారు.

## సైబర్ నేరగాళ్ల బారిన పడి రూ.8 లక్షలు పోగొట్టుకున్న బాధితుడు

**తిరుపతి కార్పొరేషన్, నవంబరు 24, ప్రభాతవార్త:** సైబర్ నేరగాళ్ల బారిన పడి 8 లక్షల 30 వేల రూపాయిలు ఓ బాధితుడు పోగొట్టుకున్నారని తిరుపతి రూరల్ సిఐ చిన్న గోవిందు తెలిపారు. రూరల్ సిఐ చిన్న గోవిందు వివరాలు మేరకు తిరుపతి రూరల్ మండలం, ఆవిలాల పంచాయతీ, ఆంధ్రా బ్యాంక్ కాలనీకి చెందిన బాధితుడు సతీష్(46) అతను లాజిస్టిక్ మేనేజర్‌గా ఆరోగ్య మిల్క్ కంపెనీ నందు ఉద్యోగం చేస్తున్నాడు. అతనికి ఐసిఐసిఐ, హెచ్‌డిఎఫ్‌సి, ఆక్సిస్ అను మూడు సేవింగ్ బ్యాంకు అకౌంట్ వున్నాయన్నారు. అతనికి సైబర్ నేరగాళ్ళు వాట్సప్ ద్వారా ఆన్లైన్ లింకును పంపి జేపి మోర్గాన్ అను వాట్సప్ గ్రూప్ నందు జాయిన్ చేయించి జేపిఎంసెక్యూరిటీ.కామ్ అను ఆన్లైన్ వెబ్సైట్ ద్వారా స్టాక్ ట్రేడింగ్ చేయించి సుమారు 9 లక్షల రూపాయలను వారు పంపిన 05 బ్యాంక్ అక్కౌంట్‌లలోకి డిపోసిట్ చేయించుకొని సదరు మొత్తం నగదుకు గాను అదనంగా ప్రాఫిట్‌తో కలిపి 19 లక్షలు రూపాయలు వున్నట్లు వాలెట్ నందు డిస్ప్లేలో చూపిస్తూ విత్ డ్రా చేసుకొనివ్వ కుండా, ఐపిఓ షేర్‌లు మీకు మంజూరు అయినవి అందుకు ఇంకా 14 లక్షల రూపాయలతో సదరు ఐపిఓ షేర్‌లు కొనుగోలు చేస్తేనే నగదు విత్ డ్రా చేసుకునే అవకాశం వుంటుందని చెప్పి అతని నగదును విత్ డ్రా చేసుకొనివ్వకుండా మోసం చేసారని తెలుసుకొని తిరుపతి రూరల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు ఇచ్చాడన్నారు. అతను ఇచ్చిన ఫిర్యాదు మేరకు తిరుపతి రూరల్ పోలీస్ స్టేషన్ సిఐ చిన్న గోవిందు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# అమరావతి స్వయం ప్రతిపాదనపై ఆలోచన

### మంత్రి పొంగూరు నారాయణ




**విజయవాడ,నవంబరు24, ప్రభాతవార్తప్రతినిధి:** రాజధాని అమరావతి నగరం స్వయం ప్రతిపాదనపై ప్రభుత్వం ఆలోచన చేస్తోందని రాష్ట్ర పురపాలక,పట్టణ,నగరాభివృద్ధి శాఖా మంత్రి పొంగూరు నారాయణ వెల్లడించారు. సిటీ అండ్ ఇండిస్ట్రియల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఆఫ్ మహారాష్ట్ర లిమిటెడ్ (సిడ్కో) అధికారులతో మున్సిపల్‌శాఖ మంత్రి పి నారాయణ, సిఆర్‌డిఎ అధికారులు భేటీ అయ్యారు. విజయవాడ లెనిన్ సెంటర్‌లోని సిఆర్‌డిఎ కార్యాలయంలో ఈ భేటీ జరిగింది. అమరావతికి స్వీయ సంపద సృష్టికి కేంద్ర బిందువుగా రూపొందించాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వ ఆహ్వానం మేరకు సిడ్కో అధికారుల బృందం విజయవాడకు చేరుకుంది. ఈ సందర్భంగా సిడ్కో ఎకనమిస్ట్ షేక్, విశ్రాంత ఎకనమిస్ట్ కళ్యాణర్కరు నవీ ముంబయిలో చేపట్టిన భూ సమీకరణ, ఆర్థిక క్రమం గురించి పవర్‌పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా వివరించారు. కొత్తగా ఏర్పాటయ్యే నగరానికి కావాల్సిన పనుల రూపకల్పనపై సిడ్కోలో ఏర్పాటు చేసుకున్న ఆర్థిక క్రమ శిక్షణాంక్షాలపై చర్చించారు. వీటితోపాటు సిడ్కో పరిధిలో వ్యాపార, వాణిజ్య రంగాల అభివృద్ధిపై సిడ్కో పాత్రపైనా చర్చించారు. సమాంతర రోడ్లు, రవాణా వ్యవస్థ, కమ్యూనికేషన్ వ్యవస్థల అభివృద్ధి, డిజిటల్ కనెక్టివిటీ అంశాలతోపాటు సిడ్కో స్థూలంగా అభివృద్ధి చేసి ఆర్థిక మోడల్ సిటీగా తయారుచేసినట్లు వివరించారు. నవీ ముంబయి బ్రాండు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో చేపట్టిన ప్రాజెక్టుల గురించి వివరించారు. ఆర్థిక కార్యకలాపాలకు దోహదం చేసే రోడ్లు, రైలుమార్గాల నిర్మాణాలు, విమా నాశ్రయ అభివృద్ధి నగరాభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం వంటి అంశాలపై ప్రధానంగా చర్చిం చారు. అమరావతిని అంతర్జాతీయ నగరంగా తీర్చిదిద్దే దిశలో ప్రణాళికలు ఉండాలని సమావేశం మంత్రి పొంగూరు నారాయణ స్పష్టం చేసారు. ఈ సమావేశంలో మున్సిపల్‌శాఖ కార్యదర్శి కన్నబాబు, సిఆర్‌డిఎ కమిషనరు కాటంనేని భాస్కర్, అదనపు కమిషనరు మల్లారపు నవీన్, డిటిసిపి విద్యుల్లత, సిడ్కో మాజీ ప్లానింగ్ అధికారి, ఎడిసి అర్బన్ ప్లానింగ్ విభాగాధిపతి సురేష్‌బాబు పాల్గొన్నారు.

# కురుబలు అన్ని రంగాల్లో రాణించాలి

### శ్రీకనకదాస కాంస్య విగ్రహావిష్కరణ సభలో రాష్ట్ర చేనేతజౌళి మంత్రి సవితమ్మ



ఆదివారం భక్త కనకదాస కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న మంత్రి సవితమ్మ

**గుంతకల్లు, నవంబరు 24 పభాతవార్త:** కురుబలు అన్ని రంగాల్లో రాణించాలని రాష్ట్ర చేనేతజౌళి శాఖామంత్రి ఎస్.సవితమ్మ అన్నారు. ఆదివారం పట్టణంలోని బీరప్పగుడి సర్కిల్‌లో కురుబల ఆరాధ్యదైవం శ్రీభక్తకనకదాస కాంస్య విగ్రహావిష్కరణ జరిగింది. ఈ కార్యక్రమానికి మంత్రి ముఖ్యఅతిథిగా హాజరై విగ్రహాన్ని ఆవిష్క రించారు. అనంతరం గుంతకల్లప్ప కళ్యాణమండపంలో కురుబ సంఘం నియోజకవర్గం అధ్యక్షులు సోమశేఖర్ ఆధ్యక్షతన ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి మాట్లాడుతూ కురుబలు ఐక్యంగా వుంటే ఏదైనా సాధించవచ్చన్నారు. బడుగు బలహీన వర్గాలను చైతన్యం చేసిన ఘనత కనకదాసకు దక్కుతుందన్నారు. 1982లో నందమూరి తారకరామారావు పార్టీ స్థాపించిన రోజే బలహీనవర్గాలకు స్వాతంత్ర్యం వహించదన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కూడా అదేబాటలో నడుస్తూ బలహీనవర్గాలకు పెద్దపీట వేస్తూ ప్రోత్సహిస్తున్నారని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలు చేస్తూనే నైపుణ్యాభివృద్ధి సెంటర్లను ఏర్పాటు చేసి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తోందని కొనియాడారు. శిక్షణ పూర్తి చేసుకున్న వారికి 50 శాతం సబ్సిడీ రుణాలు ఇస్తూ ప్రోత్సహిస్తోందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాల మేరకు మెగా డిఎస్సిపై సంతకం, దీపం-2 కింద మహిళలకు ఉచిత గ్యాస్ సిలిండర్లతో పాటు అనేక సంక్షేమ పథకాలను ప్రభుత్వం అమలు చేస్తోందని తెలిపారు. ప్రతి ఏటా 50 వేల మంది మహిళలకు టైలరింగ్‌లో రెండు నెలల శిక్షణ ఇచ్చి ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు. 10వ తరగతిలో ప్రతిభ చూపిన పేద విద్యార్థులకు కురుబ సంఘం తరుపున ఉన్నత చదువులు అభ్యసించడానికి ఆర్థిక సాయం అందిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం మాట్లాడుతూ శ్రీభక్తకనకదాసు, వాల్మీకి మహర్షి ఆదర్శప్రాయులని కొనియాడారు. అంతకుముందు రైల్వే గ్రౌండ్ నుండి ఎన్‌టిఆర్ సర్కిల్ మీదుగా కనకదాసు చిత్రపటాన్ని కురుబల సాంప్రదాయం ప్రకారం గొరవయ్యల నాట్యంతో వేలాది మందితో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హిందూపురం పార్లమెంట్ సభ్యులు బికె పార్థసారధి, టిడిపి జిల్లా అధ్యక్షులు వెంకటశివుడుయాదవ్, కురుబ సంఘం రాష్ట్ర డైరెక్టర్ దేవేంద్రప్ప, టిడిపి మాజీ ఎమ్మెల్యే ఆర్.జితేంద్రగౌడ్, సిపిఐ రాష్ట్ర నాయకులు జగదీష్, ఎమ్మెల్యే సోదరులు గుమ్మనూరు నారాయణస్వామి, బళ్లారి డిప్యూటి మాజీ మేయర్ శశికళ కృష్ణమోహన్, మున్సిపల్‌చైర్ పర్సన్ భవాని, జెడ్‌పిటిసి కదిరప్ప, కురుబ సంఘం జిల్లా అధికారప్రతినిధి కె.చంద్రశేఖర్, కౌన్సిలర్ లింగన్న, పాల మల్లికార్జున, కురుబ సంఘం పెద్దలు బసప్ప, లింగప్ప, మందారప్ప, తదితరులు పాల్గొన్నారు.

## 'నూర్‌బాషా'లకు మైనార్టీ హోదా కల్పిస్తూ రాజకీయ ప్రాధాన్యత ఇవ్వాలి

### సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బాజీ

**గుత్తి, నవంబరు 24 ప్రభాతవార్త:** రాష్ట్ర జనాభాలో దాదాపు 10 శాతం వున్న నూర్‌భాషా కులస్తులకు రాజకీయాలకు అతీతంగా ప్రభుత్వం మైనార్టీ హోదా కల్పించాలని నూర్‌భాషా సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బాజీ, జెడ్‌పి మాజీ చైర్మన్ చమన్ కుమారుడు రాష్ట్ర కమిటీ సభ్యుడు ఉమర్‌ముక్తయారా, రాష్ట్ర కన్వీనర్ సిద్ధయ్య, కో ఆర్డినేటర్ కాసీం, మీడియా కో ఆర్డినేటర్ అబ్దుల్‌రజాక్ తదితరులు డిమాండ్ చేశారు.




ఆదివారం జరిగిన నూర్‌బాషా ఆత్మీయసమ్మేళనంలో మాట్లాడుతున్న రాష్ట్ర అధ్యక్షుడు బాజీ

అనంతపురం జిల్లా గుత్తి పట్టణంలోని నిజామి షాదీఖానాలో ఆదివారం నూర్‌భాష ముస్లిం మైనార్టీ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా గాంధీ చౌక్ నుండి కర్నూల్ రోడ్డు మీదుగా షాదీఖానా వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం మండల అధ్యక్షులు చాంద్‌బాష అధ్యక్షతన జరిగిన సమావేశంలో వారితో పాటు సోషల్ మీడియా కన్వీనర్ హుస్సేన్, చైర్‌పర్సన్ వన్నూర్‌బీ, మాజీ చైర్మన్ గౌస్‌పీరా, రాష్ట్ర కో ఆర్డినేటర్ కాశీం, తదితరులు మాట్లాడుతూ నూర్‌భాషాలను ప్రతి రాజకీయ పార్టీ కేవలం ఓటు బ్యాంకుగా మాత్రమే పరిగణిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా వెనుకబడిన నూర్‌భాషాలను ప్రభుత్వాలు రాజకీయాలకు అతీతంగా గుర్తింపు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు హాన్నూరు. హుస్సేన్‌పీరా, ప్రజ ఫజలుల్లా, ఖాజా, వరిగడ్డి షెక్షావలి, షాషావలి, బాష, మియా, పద్మవాణి బాబు, తదితరులు పాల్గొన్నారు.

## వక్ఫ్ యాక్టు సవరణకు వ్యతిరేకంగా విజయవాడలో నిరసనసభ

**విజయవాడ,నవంబరు 24,ప్రభాతవార్తప్రతినిధి:** వక్ఫ్ యాక్టు సవరణ బిల్లుకు వ్యతిరేకంగా లౌకిక రాజ్యాంగ పరిరక్షణ వేదిక ఆధ్వర్యంలో అన్ని ముస్లిం సంఘాలు, జమాత్ల మద్దతుతో చలో బెజవాడ 'వక్ఫ్ బచావో' నిరసన సభ ఆదివారం విజయవాడలోని ఎంబి భవన్‌లో నిర్వహించారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి. శ్రీనిసరావు, మాజీ ఎమ్మెల్సీ జల్లి విల్సన్, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె. రామకృష్ణ, సామాజిక కార్యకర్త వద్దే శోభనాద్రీశ్వరరావు పలు ముస్లిం సంఘాల నేతలు, లౌకిక, ప్రజాస్వామ్యవాదులు పాల్గొన్నారు. వక్ఫ్ యాక్టు సవరణ బిల్లు రాజ్యాంగ విరుద్ధమని, సనాతన రాజకీయాలు మాని మానవతా రాజకీయాలు చేయాలని వద్దే శోభనాద్రీశ్వరరావు హితవు పలికారు. లౌకిక రాజ్యాంగ వ్యవస్థకు అటంకం కలిగించే విధానాలను ఎన్డీఏ ప్రభుత్వం మానుకోవాలన్నారు. మతత్వ రాజకీయాలు అత్యంత ప్రమాదకరమైన అంశమన్నారు. వర్ఫ్ యాక్టు సవరణ బిల్లు ప్రతిపాదనను ఉప సంహరించాలన్నారు.




వక్ఫ్ యాక్టు సవరణ బిల్లుకు వ్యతిరేకంగా జరిగిన సభలో మాట్లాడుతున్న నేతలు

# వేదోక్తంగా కార్తీకమాస పూజలు

**ఇంద్రకీలాద్రి, నవంబరు 24, ప్రభాతవార్త:** దుర్గమ్మ వారి ఆలయంలో వేదోక్తంగా ఆదివారం కార్తీక మాస పూజలు నిర్వహించారు. ప్రదోషకాలంలో ఆకాశదీపాన్ని వెలిగించారు. ఈ సందర్భంగా ఇఓ కెఎస్ రామారావు మాట్లాడుతూ బిల్వార్చన సేవను ఈనెల 25, 26, 29 తేదీల్లో నిర్వహిస్తామన్నారు. సహస్ర లింగార్చన రు.500 టికెట్టు, రుద్రహోమం రు.1వెయ్యి, ఊంజల్‌సేవ రు.500 టికెట్టు ఒకరోజుకు భక్తులు చెల్లించి పాల్గొనవచ్చున్నారు. అలాగే నెలరోజులకు గాను సహస్రలింగార్చనకు రు,5,116లు, ప్రత్యేక బిల్వార్చనకు రు.2వేలు, ఊంజల్‌సేవ దీపారాధనకు రు.50 (ఒక టికెట్టు)కు భక్తులు చెల్లించి పాల్గొనవచ్చుఅని ఇఓ రామారావు ప్రకటించారు.

**దుర్గమ్మ సేవలో డిజిపి ద్వారకా తిరుమలరావు:** దుర్గమ్మను ఆదివారం రాష్ట్ర డిజిపి ద్వారకా తిరుమలరావు దంపతులు, డిజిపి కుమార్తె సోనాక్షి దంపతులు దర్శించుకున్నారు. వారికి దుర్గమ్మ వారి దర్శనఏర్పాట్లు చేసిన తరువాత దుర్గ మ్మ వారి ప్రసాదం,శేషవస్త్రం,మెమొంటోలు అందించి వేదపండితులు వేదాశీర్వచనం పలికారు.



డిజిపి ద్వారకా తిరుమలరావు దంపతులకు, దాతలకు దుర్గమ్మ చిత్రపటం అందజేస్తున్న దృశ్యం

**29న మల్లేశ్వరునికి అన్నాభిషేకం:** దుర్గమ్మ ఆలయంలో వేంచేసియున్న శ్రీ మల్లేశ్వర స్వామివార్లకు ఈనెల 29వ తేదీ మాస శివరాత్రి సందర్భంగా సాయంత్రం 4 గంటలకు 25కెజిల అన్నంతో అన్నాభిషేకం నిర్వహిస్తామని ఇఓ కెఎస్ రామారావు తెలిపారు. డిసెంబర్ 1వ తేదీ ఉదయం 10 గంటలకు కార్తీకమాస ఉత్సవాలకుపూర్ణాహుతితో స్వస్తి పలుకుతామన్నారు.

**దుర్గమ్మవారికి బంగారు హారం :** దుర్గమ్మవారికి అలంకరణార్థం 35 గ్రాముల బరువైన బంగారు చైన్‌ను 2 సూత్రములను కానుకగా ఆదివారం విజయవాడకు చెందిన వై.నాగరాజు, కుటుంబ సభ్యులతో కలిసి అందించారు.



# తిరుమల సమాచారం



## నేడు విశాఖలో టిటిడి కార్తీకదీపోత్సవం

**తిరుమల,నవంబరు 24ప్రభాతవార్తప్రతినిధి:** పవిత్రమైన కార్తీకమాసం పురస్కరించుకుని ధార్మికసంస్థ తిరుమల తిరుపతి దేవస్థానం ఆనవాయితీగా నిర్వహించే కార్తీకదీపోత్సవంలో సోమవారం(నేడు)విశాఖపట్నంలో చేపడుతున్నారు. నేటి సాయంత్రం 5గంటల నుండి 8గంటల వరకు విశాఖపట్నంలోని ఎంవిపి కాలనీలోని టిటిడి కల్యాణమండపంలో పవిత్ర కార్తీకదీపోత్సవం జరగనుంది. విశాఖపట్నంలోని భక్తులకు వేంకటేశ్వరుని అనుగ్రహం కలిగించేందుకు సంప్రదాయ వైదిక ఆచా రాలను అనుసరించి టిటిడి అర్చకులు పూజలు నిర్వహించనున్నారు. ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొనేలా టిటిడి అధికారులు అన్ని ఏర్పాట్లు కల్పించారు.

## 29న లక్ష్మీనరసింహాస్వామికి ప్రత్యేక అభిషేకం

**తిరుమల,నవంబరు 24ప్రభాతవార్తప్రతినిధి:** శేషాచలంకొండల్లోని తిరుమలకు కాలినడకన వెళ్ళే భక్తుల దారిలో వెలసివున్న లక్ష్మీనరసింహాస్వామి ఆలయంలో 29వతేదీ శుక్రవారం ప్రత్యేక అభిషేకం తిరుమలతిరుపతిదేవస్థానం చేపట్టనుంది. కార్తీకమాసంలో స్వాతితిరునక్షత్రం సందర్భంగా ప్రతి సంవత్సరం ఆలయంలో ప్రత్యేక అభిషేకం నిర్వహించడం ఆనవాయితీ. ఆలయం లోపల మూలమూర్తికి శాస్త్రోక్తంగా ప్రత్యేక అభిషేకాన్ని అర్చకులు నిర్వహిస్తారు.





## అంతా మంచి జరగాలని వేడుకున్నా

### శ్రీవారిసేవలో సినీనటుడు శివాజీ

**తిరుమల,నవంబరు 24ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో తెలుగుప్రజలకు అంతా మంచి జరగాలని స్వామివారిని వేడుకున్నట్లు సినీనటుడు శివాజీ తెలిపారు. ఆదివారం ఉదయం ఆయన విఐపి బ్రేక్‌లో ఆలయంలోనికి చేరుకున్నారు. ఆలయ అధికారులు స్వాగతం పలికి శ్రీవారి దర్శనం చేయించారు. స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయం వెలుపల భక్తులను ఆప్యాయంగా పలకరించారు.



అరగొండ హైస్కూల్‌లో అండర్ 14 సాఫ్ట్‌బాల్ పోటీల్లో గెలుపొందిన విజేత జట్లు

## సాఫ్ట్‌బాల్ విజేతలు కడప, గుంటూరు జట్లు

**తవణంపల్లె, నవంబరు 24 ప్రభాతవార్త:** మండలంలోని అరగొండ జడ్పీ బాలురోన్నత పాఠశాలలో జిల్లా విద్యాశాఖ, జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్‌ల ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు జరిగిన 68వ రాష్ట్రస్థాయి అండర్-14 బాల బాలికల సాఫ్ట్‌బాల్ పోటీల్లో వైఎస్సార్ కడప(బాలురు), గుంటూరు(బాలికలు) జట్లు విజేతలుగా నిలిచారు. ఈనెల 22 నుండి ప్రారంభమైన రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీల్లో రాష్ట్రంలోని 13 జిల్లాలకు చెందిన అండర్-14 బాల, బాలికల జట్లు పాల్గొన్నాయి. మూడు రోజుల పాటు వివిధ జిల్లాలకు చెందిన పోటీలు హోరాహోరీగా తలపడ్డాయి. ఈమేరకు ఆదివారం జరిగిన ఫైనల్ పోటీల్లో చిత్తూరు జిల్లా బాలుర జట్టుపై వైఎస్సార్ కడప జిల్లా బాలుర జట్టు విజయం సాధించి మొదటి స్థానంలో నిలిచింది. అలాగే విజయనగరం జట్టు ద్వితీయస్థానాన్ని, చిత్తూరుజట్టు తృతీయ స్థానాన్ని, గుంటూరుజట్టు నాల్గవ స్థానంలో నిలిచాయి. అలాగే గుంటూరు జిల్లా బాలికల జట్టు తూర్పు గోదావరి జట్టుపై గెలిచి ప్రథమ స్థానంలో, విజయనగరం జట్టు వైఎస్సార్ కడప జిల్లా జట్టుపై గెలిచి ద్వితీయ స్థానంలో నిలిచింది. అలాగే తూరు గోదావరి జట్టు తృతీయ స్థానాన్ని, వైఎస్సార్ కడప జిల్లా జట్టు నాల్గవ స్థానంలో నిలిచాయి. విజతలకు ఎంఈఓ త్యాగరాజులరెడ్డి చేతుల మీదుగా బహు మతులను ప్రదఆనం చేశారు. ఈకార్యక్రమంలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి జె.వసంత వాణి, టోర్నమెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ కె.కృష్ణ, హెచ్‌ఎంలు భువనేశ్వరి, మోహన్‌రెడ్డిలతో పాటు పలువురు పీడీలు, క్రీడాకారులు పాల్గొన్నారు.

## విద్యుత్‌పై బాలినేని వ్యాఖ్యలు ఎవరూ హర్షించరు

### మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి వెల్లడి




**ఒంగోలు, ప్రభాతవార్త:** విద్యుత్ ఒప్పందాలపై మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి వ్యాఖ్యలను ఎవరు హర్షించరని మాజీ ఎమ్మెల్యే, ఒంగోలు వైఎస్సార్‌సీపీ పార్లమెంటు పరిశీలకులు చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం సాయంత్రం వైఎస్సార్‌సీపీ జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బాలినేని అబద్దాలు మాట్లాడటం చూస్తుంటే అబద్దాలు కూడా ఇంత గొప్పగా మాట్లాడగలరా అనిపిస్తుందని ఆయన ఆరోపించారు. రూ.4.50పైసలతో చంద్రబాబు సీఎంగా ఉన్నప్పుడు విద్యుత్ కొనుగోలు చేస్తే జగన్ సీఎం అయిన తరువాత రూ.2.48 పైసలకే ఒప్పందం చేసుకున్నారని ఆయన గుర్తు చేశారు. సంవత్సరానికి రూ.3,500 కోట్ల రూపాయలు రాష్ట్ర ప్రభుత్వానికి ఆదాయం వచ్చే విధంగా తక్కువ రేటుతో విద్యుత్ కొనుగోలు చేస్తే జగన్‌మోహన్‌రెడ్డి మీద నిందలు మోపడం హేయమైన చర్య అని ఆయన పేర్కొన్నారు. పగటి పూట నిరంతరాయంగా కరెంటు సరఫరా చేసిన ఏకైక ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి అని అన్నారు. 2021 సెప్టెంబర్ 15వ తేదీన సెకీ నుంచి విద్యుత్ కొనుగోలు చేయాలని, విద్యుత్ కొనుగోలుపై సంతకం మీరు చేయలేదా అని ప్రశ్నించారు. ఒక నెలలో రెండు సార్లు ఒప్పందంపై సంతకం చేశారని, ఇప్పుడు తమకు తెలియదు మాటమార్చడం ఎంత వరకు సబబు అని చెవిరెడ్డి ప్రశ్నించారు. విద్యుత్ కొనుగోలులో ప్రభుత్వానికి లబ్ది చేకూర్చేలా చర్యలు తీసుకుంటే హర్షించేదిపోయి నిందారోపణలు చేయడం ఎంత వరకు సబబు అని ఆయన పేర్కొన్నారు. బాలినేని వాళ్ళ మెప్పు పొందడానికి ఇలా మాట్లాడి ఉండవచ్చని అన్నారు. ఎమ్మెల్సీ సీటు కోసం ఇప్పటికే కోట్లాది రూపాయలు ఖర్చు పెట్టారని అనుకుంటున్నారని ఆయన పేర్కొన్నారు. కష్టకాలంలో జగన్‌కు వెన్నంటి ఉంటామని కార్యకర్తలందరిని కాపాడుకుంటామని చెవిరెడ్డి పేర్కొన్నారు. తొలుత ఒంగోలు నగరంలోని పలు ప్రాంతాల్లో అనారోగ్యానికి గురైన కార్యకర్తలను చెవిరెడ్డి పరామర్శించారు. ఈ విలేకర్ల సమావేశంలో వైఎస్సార్‌సీపీ ఒంగోలు నియోజకవర్గ ఇన్‌ఛార్జీ చుండూరి రవిబాబు, రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ మాజీ చైర్మన్ కుప్పం ప్రసాద్, వైఎస్సార్‌సీపీ నగర అధ్యక్షుడు కటారి శంకర్, కొత్తపట్నం ఎంపీపీ లంకపోతే అంజిరెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు, మహిళా నాయకురాలు తదితరులు పాల్గొన్నారు.

# వికసిత్ భారత్ లక్ష్యసాధనలో యువత కీలకం

## మన్‌కీబాత్‌లో ప్రధాని మోడీ




**న్యూఢిల్లీ, నవంబరు 24:** వికసిత్‌భారత్ లక్ష్య సాధనలో యువతపాత్ర ఎంతో కీలకమని ప్రధాని నరేంద్రమోడీ అన్నారు. మన్‌కీబాత్ 116వ ఎపిసోడ్‌పరంగా ఆయన ఆదివారం దేశ ప్రజలకు పలు సందేశాలిచ్చారు. ఆదివారం ఎన్సీసీడే అని ఎన్‌సిసి అంటేనే క్రమశిక్షణకు మారుపేరు అని అన్నారు. ఈపేరు వింటేనే స్కూలు, కళాశాలల రోజులు గుర్తొస్తాయన్నారు. తాను ఎన్సీసీ విద్యార్థినేనని నాడు తాను పొందిన అనుభవం అమూల్యమైనదని మోడీ అన్నారు. ఎన్‌సిసి అనేది యువతలో క్రమశిక్షణ, నాయకత్వం, సేవా స్ఫూర్తిని పెంపొందిస్తుందన్నారు. విపత్తుల సమయంలో సాయం చేయడానికి ఎన్‌సిసి అభ్యర్థులు ఎల్లప్పుడూ ముందుంటారని ప్రతి విద్యార్థి ఎన్‌సిసిలో చేరాలని ప్రధాని విజ్ఞప్తి చేసారు. అభివృద్ధి చెందిన బారత దేశాన్ని నిర్మించడంలో యువత పాత్ర ఎంతోకీలకమని యువత ఒకే తాటిపైకి వచ్చి దేశభవిష్యత్తుగురించి ఆలోచిస్తే సత్వర అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. కార్యక్రమంలో స్వామి వివేకానంద స్మరించుకున్న ప్రధానిమోడీ వచ్చే ఏడాది స్వామి వివేకానంద 162వ జయంతి ఉత్సవాలు చాలా ప్రత్యేకంగా నిర్వహిస్తామన్నారు. జనవరి 11,12 తేదీల్లో ఢిల్లీలోని భారత్‌మండప్‌లో యంగ్ ఐడాయాస్ మహాకుంభ్ జరుగుతుందని, ఈకార్యక్రమంలో రెండువేలమంది యువత పాల్గొంటారన్నారు. ఎలాంటి రాజకీయ నేపథ్యంలేని యువతను రాజకీయాల్లోకి రావాలని ఎర్రకోట బురుజునుంచి తాను ఇప్పటికే పిలుపునిచ్చానని, ప్రధాని గురుచేసారు.

గయానాలో తన పర్యటన ప్రస్తావించిన మోడీ భారత్‌కు వేల కిలోమీటర్ల దూరం లో ఉన్న గయానాలో ఒక మినీభారత్ ఉందని, కూలి పనులకోసం 180 ఏళ్లక్రితం ఎంతోమంది భారతీయులను అక్కడికి తీసుకెళ్లారని, అయితే నేడు విద్య,రాజకీయాలు, సంస్కృతి, వ్యాపారం ఇలా ఎన్నో రంగాల్లో భారత మూలాలున్న వ్యక్తులు తమదైన ముద్రవేస్తున్నారన్నారు. ఆయా రంగాల్లో నాయకత్వం వహిస్తున్నారని గయానా అధ్యక్షుడు మహ్మద్ ఇర్ఫాన్ ఆలీకూడా భారత్ సంతతి వ్యక్తేనని దేశ వారసత్వం పట్ల గర్వపడేలా కృషి చేస్తున్నారన్నారు. స్లోవేకియాలో కూడా భారత సంస్కృతి పరిరక్షణకు ప్రయత్నాలు ఎన్నో ఉన్నాయని మన ఉపనిషత్తులు తొలిసారిగా వారి భాషలోకి అనువాదం జరిగాయని, ఈప్రయత్నాలు ప్రపంచ వ్యాప్తంగా భారతీయ సంస్కృతి ప్రభావాన్ని ప్రతిబింబిస్తున్నాయని చెప్పడంలో అతిశయోక్తి లేదన్నారు. విదేశాల్లో కూడా కోట్లాదిమంది హృదయాల్లో మన దేశ సంస్కృతి సాంప్రదాయాలపట్ల ఉన్న అభి మానం మనందరికీ గర్వకారణం అని అన్నారు.

## పట్టణీకరణతో కనుమరుగవుతున్న పిచ్చుకలు

### ప్రధాని ఆందోళన



**న్యూఢిల్లీ, నవంబరు 24:** పట్టణీకరణ పెరుగుతుండటంతో పిచ్చుకలు కనుమరుగయి పోతున్నాయని ఇపుడు నగరాల్లో ఎక్కడా పిచ్చుకలు కనిపించడంలేదని ప్రధాని నరేంద్రమోడీ ఆందోళన వ్యక్తంచేసారు. మన్‌కీబాత్116వ ఎపిసోడ్‌లో ఆయన మాట్లాడుతూ పిచ్చుకలు జీవవైవిధ్య నిర్వహణలో కీలకపాత్ర పోషిస్తాయని, కాబట్టి పిచ్చుకల జనాభాను తిరిగిపెంచాల్సిన అవసరం ఎంతో ఉందన్నారు. ఈ తరం పిల్లల్లో చాలా మందికి పిచ్చుకలను ప్రత్యక్షంగా చూసిన అనుభవం కూడా లేదని, కేవలం ఫోటోల్లో విడియోల్లో వాటిని చూపించే పరిస్థితి వచ్చిందని ప్రధాని అన్నారు. అలాంటి పిల్లలు పిచ్చు కలను ప్రత్యక్షంగాచూసే రోజు మళ్లీరావాలని ఆకాంక్ష వెలిబుచ్చారు. కలిసి కట్టుగా ప్రయత్నాలు చేస్తే అది సాధ్యంకానిది కాదన్నారు. తమిళనాడు రాజధాని చెన్నైలోని కుడుగల్‌ట్రస్ట్ పిచ్చుకల జనాభా పెంపుకోసం చేస్తున్న కృషిని ప్రధానిమోడీ ప్రస్తావించారు. కుడుగల్‌ట్రస్‌న పిచ్చుకల జనాభా పెంచే ప్రయత్నంలో స్కూలు పిల్లలను భాగస్వాములను చేస్తున్నారన్నారు. రోజువారి జీవితంలో పిచ్చుకల ప్రాముఖ్యాన్ని గురించి వారు స్కూలు పిల్లలకు వివరిస్తున్నారని, పిల్లలు పిచ్చుక గూళ్లను నిర్మించేలా కుడుగల్‌ట్రస్ట్ సిబ్బంది శిక్షణ ఇస్తున్నారని తెలిపారు. చిన్న చిన్న చెక్కగూళ్లను ఎలా నిర్మించాలో చూపిస్తున్నారన్నారు. పిచ్చుకలకు ఆవాసాలతోపాటు ఆహారాన్ని కూడా అందుబాటులో ఉంచేలా తర్ఫీదునిస్తున్నారని ప్రధాని అన్నారు.

## కాప్-29 ప్యాకేజిపై వర్ధమాన దేశాల అసంతృప్తి




**బాకు(అజర్‌బైజాన్), నవంబరు 24:** అజర్‌బైజాన్ రాజధాని బాకునగరంలో జరిగిన ఐక్యరాజ్య సమితి కాప్ 29 చర్చల్లో అంతర్జాతీయ ప్రతినిధులు తీవ్ర అసంతృప్తి వ్యక్తంచేసారు. వాతావరణంలో ప్రతికూల మార్పులపై పోరాడేందుకు వర్ధమాన దేశాలకు ధనికదేశాలు అందించాల్సిన ఆర్థికసాయం 300 బిలియన్ డాలర్లుగా నిర్ణయించారు. ఈ ఒప్పందంపై భారత్‌తోపాటు మరికొన్నిదేశాలు అసంతృప్తిని వ్యక్తం చేసాయి. అభివృద్ధి చెందిన దేశాలు తమ బాధ్యతలను నెరవేర్చడానికి ఇష్టపడకపోవడం మమ్మల్ని తీవ్రనిరాశకు గురిచేసిందని, ఈ డాక్యుమెంట్ కేవలం భ్రమ తప్ప మరోటి కాదని చెప్పడానికే చింతిస్తున్నట్లు భారత ప్రతినిధి అన్నారు. 300 బిలియ్ డాలర్లు అభివృద్ధి చెందుతున్న దేశాల అవసరాలు, ప్రాధాన్యాలను పరిష్కరించలేవని, ఈ నిధి స్వీకరించడానికి వ్యతిరేకిస్తున్నామని భారత ప్రతినిధిబృందం చీఫ్ చాందినీ రైనా అన్నారు. మరోవైపు నైజీరియా సైతం భారత్‌కు మద్దతు తెలిపింది. ఈ సందర్భంగా ఒప్పందం ఆమోదానికి ముందు భారత ప్రతినిదులకు మాట్లాడే అవకాశం ఇవ్వలేదని ఆమె అన్నారు. కాప్ 29 సదస్సుల్లో ధనికదేశాలు అందించే పర్యావరణ ప్యాకేజి 300 బిలియన్ డాలర్లుగా నిర్ణయించారు. అయితే దీనిపై వర్ధమాన దేశాలు అసంతృప్తిగా ఉన్నాయి. ఈ చర్చలు గత శుక్రవారంతో ముగియాలి. కానీ కొనసాగాయి.

తాజాగా ఒప్పందంపై 250 మంది అభ్యంతరం వ్యక్తంచేయడంతో ఆదివారం కూడా చర్చలు కొనసాగాయి. అసంతృప్తితో అసంపూర్తిగానే ముగిసినట్లు తెలుస్తోంది.

## ఇక ఉక్రెయిన్‌పై యుద్ధానికి రష్యాకోసం యెమెన్ పౌరులు



**సనా,(యెమెన్), నవంబరు 24:** ఉక్రెయిన్‌పై రష్యాచేపట్టిన యుద్ధంలో అందుబాటులో ఉన్న అన్ని వనరులను రష్యా వాడుకుంటున్నది. ఉత్తరకొరియా సేనలను రంగంలోకి దించిన మాస్కో ఇపుడు యెమెన్ వాసులను కూడా తీసుకొచ్చింది. వీరి నియామకాలకోసం హైతీలకు చెందిన ఒక కంపెనీని వినియోగించింది. రష్యా హుతీల బంధం మరింత బలపడుతుందనడానికి ఇదే నిదర్శనమని వెల్లడించింది. తొలుత యెమెన్ పౌరులను రష్యాకు తరలిస్తున్నారు. అక్కడినుంచి బలవంతంగాసైన్యంలోకి చేర్చుకుని వారిని సరిహద్దులకు తరలిస్తున్నారు. ఈ విషయాన్ని అక్కడ పనిచేస్తున్న యెమెన్ వాసులే వెల్లడించారు. తాము హౌతీలకంపెనీలో పనిచేసేందుకు మంచి జీతంతో ఉద్యోగం, రష్యా పౌరసత్వం ఇస్తామంటే వచ్చామని వారు చెపుతున్నారు. తాజాగా రష్యానుంచి హౌతీలకు ఆయుధ సరఫరాపై చర్చలుజరుగుతున్నట్లు అమెరికా తరపున యెమన్ ప్రత్యేక రాయబారి టిమ్ లెండెర్‌కింగ్ తెలిపారు. సనాలో ఉన్న కందరు రష్యన్లు సంబంధాలు పెంచుకోడానికి చర్చలు జరుపుతున్నారని మాకు తెలుసన్నారు. ఎలాంటి ఆయుధాలకు సంబంధించి మంతనాలు జరుగుతున్నాయన్నదే ఆందోళనకరం. అవి ఎర్ర సముద్రంలో నౌకలపై మరింత మెరుగ్గా దాడులుచేస్తాయని అన్నారు. ఏనౌకలపై దాడులుచేయడానికి అవసరమైన శాటిలైట్‌డేటాను గతనెల రష్యా వారికి సరఫరా చేసిందన్న వార్తలున్నాయి. రష్యాకు సహకరించేందుకు ఉత్తరకొరియా ఇటీవలే పదివేలమందికిపైగా సైనికులను పంపిందని అమెరికా, దక్షిణకొరియాలు కూడా ప్రక టించాయి. అందుకు ప్రతిగా ఐదు లక్షల బ్యారెళ్ల చమురు, ఆయుధాలు, జంతువులు వంటి వాటిని కిమ్‌కు అందచేసారని రష్యా సైతం వెల్లడించింది.

## నాకు ముప్పు ఉందంటే అధ్యక్షుడినే చంపేస్తా

### అందుకు అన్ని ఏర్పాట్లు చేసా: ఫిలిప్పీన్స్‌వైస్ సారా డ్యుటెర్టే



**మనీలా, నవంబరు 24:** తన ప్రాణాలకు ముప్పు వచ్చిందంటే దేశాధ్యక్షుడిని చంపేందుకు ఏర్పాటు చేసి వచ్చానని ఉపాధ్యక్షురాలు హెచ్చరించారు. ఫిలిప్పీన్స్‌లోనే ఈసంఘటన జరిగింది. ఆదేశ వైస్‌ప్రెసిడెంట్ సారా డ్యుటెర్టె మీడియాతో మాట్లాడుతుండగా ఒక ఆన్‌లైన్ కామెంటేటర్ ఆమెను జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించాడు. ప్రత్యర్థి ప్రదేశంలో ఉన్నారు జాగ్రత్త అన్నాడు. ఆమె స్పందిస్తూ నేను కూడా ఒక వ్యక్తిని మాట్లాడి సిద్ధంగా ఉంచాను. ఎప్పుడు హత్యకు గురవుతానో అప్పుడే బిబిఎం అధ్యక్షుడు అంటే మార్కోస్ ఆయన భార్య లీజా, దేశ స్పీకర్ మార్టిన్‌ను కూడా మట్టుబెట్టాలని ఆదేశించాను. ఇది జోక్ కాదు. వారిని చంపేదాకా ఆగొద్దని కూడా చెప్పానన్నారు. అందుకు ఆతడు సైతం ఒకే అన్నాడని వెల్లడించింది. తన ప్రాణాలకు ఎలాంటి ముప్పు ఉందో మాత్రం వెల్లడించలేదు. ఈ బెదిరింపులతో ఫిలిప్పీన్స్ అధ్యక్షుడు సెక్యూరిటీ కమాండ్ అప్రమత్తం అయింది. మార్కోస్ భద్రతను మరింత కట్టుదిట్టం చేసింది. అధ్యక్షుడి సురక్షితను మరింతగా పెంచామని వివరించింది. పోలీస్ చీఫ్ రోమెల్ ఫ్రాన్సిస్కో స్పందిస్తూ ఈ వ్యాఖ్యలపై దర్యాప్తు చేయాలని ఆదేశించామన్నారు. మరోవైపు సాయంత్రం మరోసారి ఉపాధ్యక్షురాలు సారా స్పందిస్తూ ఎంత ఆలోచించినా దానిని పసిగట్టలేరన్నారు. నా చావుపై దర్యాప్తు మొదలయిన తర్వాత మాత్రమే అది తెలుస్తుందని వారి చావులపై దర్యాప్తు ఆ తర్వాత ప్రారంభం అవుతుందని మరోమారు హెచ్చరించారు. ఫిలిప్పీన్స్ స్పీకర్, అధ్యక్షుడు, బంధువులు ఇటీవల ఉపాధ్యక్ష కార్యాలయ బడ్జెట్‌కు స్పీకర్ కోత విధించారు. దీనిపై సారా తీవ్రంగా స్పందించారు. అక్టోబరులో కూడా సారా ఇదేవిధంగా స్పందించి అధ్యక్షుడి తల నరకాలని తాను ఊహించుకున్నట్లు తెలిపారు. ఫిలిప్పీన్స్ మాజీ అధ్యక్షుడు రోడ్రిగో డ్యూటెర్టే కుమార్తె సారా. తనవద్ద డెత్ స్క్వాడ్‌లు ఉన్నాయని నేరగాళ్లను చంపేందుకు వాడినట్లు ఆమె తండ్రే ఇటీవల ప్రకటించిన సంగతి తెలిసిందే.

## న్యాయమూర్తుల నియామకం అత్యంత పారదర్శకం

### మాజీ సిజెఐ జస్టిస్ చంద్రచూడ్



**న్యూఢిల్లీ, నవంబరు 24:** న్యాయమూర్తుల నియామకాలు అత్యంత పారదర్శకంగా ఉండాలని సుప్రీంకోర్టు మాజీ సిజెఐ డివై చంద్రచూడ్ అన్నారు. ఎన్డీటివి నిర్వహించిన సంవిధాన్75 కాంక్లేవ్‌లో ఆయన మాట్లాడుతూ సుప్రీం హైకోర్టుల్లో జడ్జిల నియామకానికి ఉన్న కొల్లిజియం వ్యవస్థపై ఉన్న అపోహలు తొలగించాలన్నారు. కార్యనిర్వాహక, న్యాయవ్యవస్థల మధ్య అధికార పంపిణీ స్పష్టంగా ఉండాలని అన్నారు. న్యాయమూర్తుల నియామకం చాలా సూక్ష్మస్థాయిలో వివిధ దశల్లో జరుగుతుందని చంద్రచూడ్ అన్నారు. కేవలం సుప్రీంకోర్టు ఏకపక్షంగా నిర్ణయం తీసుకోదన్నారు. కొల్లిజియంకు లౌకిక వ్యవస్థలో వివిధ దశల్లో బాధ్యతలు అప్పగించారన్నారు. ఒక న్యాయమూర్తిని నియామక సమయంలో కేవలం ఇంటెలిజెన్స్ నివేదికలపైనే ఆధారపడబోమని సీఎంలు, గవర్నర్ల అభిప్రాయాలు సేకరించి వాటిని తుదినిర్ణయం కోసం సుప్రీంకోర్టుకు అందిస్తామన్నారు. సుప్రీంకోర్టు సైతం కొన్ని నిబంధనలు అమలుచేసిందన్నారు. వివిధ వర్గాలు, ప్రాంతాలకు ప్రాతినిధ్యం వారి సీనియారిటీ నిబద్ధత వంటి అంశాలను పరిగణన లోనికి తీసుకుంటారని తెలిపారు. కోర్టులు, ప్రభుత్వాలమధ్య అధికార విభజన మరో ప్రత్యేక అంశమని చంద్రచూడ్ వివరించారు. కాలక్రమంలో ఇది మారాల్సి ఉంటుందని అన్నారు. చాలాపాలసీల అవసరం ఉందన్నారు. ఇటీవలికాలంలో కొన్ని ప్రత్యేకరం గాల్లో నియంత్రణ సంస్థలే కోర్టు బాధ్యతలను నిర్వహించి వివాదాలుపరిష్కరిస్తున్నాయని మాజీ సిజెఐ అన్నారు. అధికార విభజనపై సాంప్రదాయంగా ఉన్న ఆలోచనలకు పూర్తి భిన్నంగా జరుగుతున్నదన్నారు. ప్రజాస్వామ్యంలో అధికార వికేంద్రీకరణ ప్రాథమిక అంశమని, మన సమాజంలో ఇప్పటికీ సజీవంగానే ఉందన్నారు.

## ఇక నాటోదేశాలపై రష్యా సైబర్ దాడులు



**జెనీవా,నవంబరు 24:** రష్యా ఉక్రెయిన్‌లమధ్య ఉద్రిక్తతలు రానురాను మరింత తీవ్రస్థాయికి చేరుతున్నాయి. ఈ క్రమంలో ఉక్రెయిన్‌ను బలహీనపరిచేందుకు యెకెతో సహా దాని మిత్రదేశాలపై సైబర్ దాడులుచేసేందుకు మాస్కో సిద్ధం అవుతున్నట్లు కనిపిస్తోంది. వచ్చేవారం జరిగే నాటో సైబర్ డిఫెన్స్ సదస్సులో ఈమేరకు హెచ్చరికలు కూడా జారీచేయాలని నిర్ణయించినట్లు బ్రిటన్‌కు చెందిన ఒక మంత్రి అన్నారు. రష్యా చేస్తున్న సైబర్ యుద్ధం అస్థిరతను బలహీనతలను పెంచుతుందని, ఈదాడులు ఉక్రెయిన్‌తో రష్యాచేసే రహస్య యుద్ధం అని సైబర్ రంగంలో రష్యా అనూహ్యంగా దూకుడుగా ఉందని, దాని తీవ్రతను తక్కువగా అంచనా వేయకూడదని మంత్రి తెలిపారు. మరోవైపు సైబర్ దాడులకు దిగే విభాగాన్ని రష్యా యూనిట్ 29155గా గుర్తించారు. ఈసంస్థ రష్యా సైనిక గూఢచర్య విభాగమని గతంలోనే యుకెతోపాటు ఐరోపా అంతటా అనేకసార్లు సైబర్ దాడులు చేసినట్లు ఇంటెలిజెన్స్ అధికారులు తెలిపారు. ఇటీవల ఉత్తరకొరియా సైనికులు రష్యా భూభాగంలో మొహరించినట్లు దక్షిణకొరియా అధికారులు పేర్కొన్నారు. ఆ తర్వాత దక్షిణకొరియాపై సైబర్ దాడులు జరిగినట్లు తెలిపారు. క్రెమ్లిన్‌కు చెందిన అనుకూల సంస్థలు ఈ దాడులు నిర్వహించినట్లు ఆయన ఆరోపించారు. రష్యా సైబర్ వ్యూహాలు ప్రభుత్వ సైనిక లక్ష్యాలకు మాత్రమే పరిమితం కాకుండా సంక్లిష్టమైన మౌలికవనరులు ప్రైవేటు వ్యాపారాలకు విస్తరించాయని సమాచారం. రష్యా సైబర్ దాడులను అడ్డుకునేందుకు తగిన రక్షణ చర్యలు తీసుకోవాలని నిపుణులు కోరుతున్నారు. ఈ దాడులను ఎదుర్కొనేందుకు ప్రభుత్వ అధికారులు వ్యాపారులు, సైబర్ సెక్యూరిటీ నిపుణులు మధ్య సహకారం పెంపొందించుకోవాలని మంత్రి సూచించారు.

## మసీదు సర్వేను అడ్డుకున్న స్థానికులు

### రాళ్లదాడిలో గాయపడ్డ పోలీసులు



**లక్నో, నవంబరు 24:** మసీదు సర్వేను స్థానికులు అడ్డుకోవడంతో తీవ్ర ఉద్రిక్తతలు చెలరేగాయి. పోలీసులతో ఘర్షణ సందర్భంగా రాళ్లుకూడా రువ్వారు. పలు వాహనాలకు నిప్పుపెట్టారు. దీనితో ఆందోళన కారులను చెదరగొట్టేందుకు పోలీసులు బాష్పవాయువు ప్రయోగించారు. ఈ హింసలో ముగ్గురు వ్యక్తులు మరణించారు. పోలీసులతో సహా 30 మందికిపైగా గాయపడ్డారు. ఉత్తరప్రదేశ్‌లోని సంభాల్ జిల్లాలో ఈసంఘటన జరిగింది. మొఘల్ కాలంనాటి జామా మసీదుపై ఒక వ్యక్తి స్థానిక కోర్టును ఆశ్రయించాడు. హిందూ ఆలయాన్ని కూల్చి అక్కడ మసీదు నిర్మించినట్లు ఆరోపించాడు. దీనితో సర్వేచేయాలనికోర్టు ఆదేశించింది. మంగళవారం తొలి సర్వే జరపాలని నిర్ణయించడంతో ఉద్రిక్తతలు చోటుచేసుకున్నాయి. ఆదివారం ఉదయం ఏడు గంటలకు అడ్వకేట్ కమిషనర్ నేతృత్వంలోని సర్వేబృందం ఆ మసీదు వద్దకుచేరింది. పోలీసులు కూడా భారీగా మొహరించారు. అయితే సుమారు వెయ్యి మందికి పైగా స్థానికులు సర్వేబృందాన్ని అడుకున్నారు. ఈ సందర్భంగా పోలీసులతో జరిగిన ఘర్షణలో స్థానికులు రాళ్లుకూడా రువ్వారు. అంతేకాకుండా అక్కడకు వచ్చిన పలు వాహనాలకు నిప్పుపెట్టారు. మరోవైపు ఆందోళనకారులను చెదరగొట్టేందుకు పోలీసులు ప్రయత్నించారు. టియర్ గ్యాస్‌షెల్స్ ప్రయోగించడంతోపాటు లాఠీఛార్జిచేసారు. ఈ హింసలో నయీమ్, బిలాల్, నౌమాన్ అనే ముగ్గురు మరణించారు. సుమారు 20 మందికిపైగా పోలీసులతో సహా 30 మందికిపైగా గాయపడ్డారు. ఈ ప్రాంతంలో ఉద్రిక్తతలుమరింతపెరగడంతో పోలీసులు భారీ సంఖ్యలో మొహరించారు.

## 'జరాంగ్' ఫ్యాక్టర్ ఎన్నికల్లో పనిచేయలేదా?



**ముంబయి, నవంబరు 24:** అసెంబ్లీ ఎన్నికల సమయంలో మహారాష్ట్రలో ఓ పేరు మారుమోగింది. ఆయనే మనోజ్.జరాంగే పాటిల్. మరాఠా వర్గానికి రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేస్తూ ఆయన చేపట్టిన ఉద్యమం కారణంగానే లోక్‌సభ ఎన్నికల్లో మరాఠ్వాడా ప్రాంతంలో 'మహాయుతి' కూటమికి ఎదురుదెబ్బ తగిలినట్లు విశ్లేషణలు వినిపించాయి. అసెంబ్లీ ఫలితాలకు వచ్చే సరికి పరిస్థితి మారిపోయింది. మరాఠ్వాడాలోనూ మహాయుతి సత్తా చాటింది. అయితే, అసెంబ్లీ ఎన్నికల ఫలితాలపై తన ప్రభావం కనిపించలేదనే వాదనలను ఆయన కొట్టిపారేశారు. 'ఈ ఎన్నికల్లో నేను పోటీ చేయలేదు. పైగా ఎవరికీ మద్దతు ఇవ్వలేదు. అలాంటప్పుడు జరాంగే ఫ్యాక్టర్ విఫలమైందని ఎలా చెప్పగలరు?నేను మరాఠా సమాజాన్ని రాజకీయ పార్టీల చెర నుంచి విడిపించాను. దీంతో వారితో స్వేచ్ఛగా ఓటేశారు. నా దృష్టంతా మరాఠాలకు సాధికారత కల్పించడంపైనే ఉంది' అని జరాంగే తెలిపారు. అసెంబ్లీకి ఎన్నికైన 288 మంది ఎమ్మెల్యేలలో 204 మంది మరాఠాలే ఉన్నారని పేర్కొన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో పోటికి తానూ అభ్యర్థులను బరిలోకి దించనున్నట్లు గతంలో ప్రకటించిన మనోజ్ తర్వాత తన ప్రయత్నాన్ని విరమించుకున్నారు. విద్యాసంస్థలు, ఉద్యోగాల్లో మరాఠా వర్గానికి రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేస్తూ జరాంగే నేతృత్వంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు ఉధృతంగా సాగాయి. చివరకు రాష్ట్ర ప్రభుత్వం దిగివచ్చి ఆయనతో చర్చలు జరిపింది. మరాఠ్వాలో లోక్‌సభ ఫలితాలపై ఉద్యమ ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకుని అసెంబ్లీ ఎన్నికల వేళ ఆయన మద్దతు కోసం వివిధ పార్టీల క్యూ కట్టాయి. చివరకు మహాయుతి విజయం సాధించింది. ఉద్యమానికి కేంద్రంగా ఉన్న జాల్నాలోని మొత్తం అయిదు స్థానాలు, మరాఠ్వాడా ప్రాంతంలోని 46 సీట్లలో 40 స్థానాలను అధికారి కూటమి గెలుచుకోవడం గమనార్హం.

## పశ్చిమబెంగాల్ రాజ్‌భవన్‌లో గవర్నర్ సొంత విగ్రహ విష్కరణ

### మళ్లీ వార్తల్లోకెక్కిన ఆనంద్‌బోస్



**కోల్‌కతా, నవంబరు 24:** పశ్చిమబెంగాల్ గవర్నర్ ఆనంద్‌బోస్ మరోసారి వార్తల్లోకెక్కారు. గవర్నర్‌గా రెండేళ్ల పదవీకాలం పూర్తి చేసుకున్న సందర్భంగా ఆయన చేసిన పని వివాదాస్పదమైంది. స్వయంగా ఆయన విగ్రహాన్ని ఆయన రాజ్‌భవన్‌లో ఏర్పాటు చేసుకుని ఆవిష్కరించుకున్నారు బోస్. గవర్నర్‌గా ఓ పక్క ఇంకా పదవిలో ఉండగానే సొంత విగ్రహాన్ని ఏర్పాటు చేసుకుని ఆవిష్కరించుకోవడమేమిటలని అందరూ ముక్కున వేలేసుకుంటున్నారు. విగ్రహావిష్కరణ విడియోలు సోషల్‌మీడియాలో ట్రోల్ అవుతున్నాయి. గవర్నర్ బోస్‌పై నెటిజన్లు తెగ విమర్శలు చేస్తున్నారు. అయితే దీనిపై రాజ్‌భవన్ స్పందించింది. గరవ్నర్ తన విగ్రహాన్ని తాను ఆవిష్కరించుకోలేదని అది ఆయనకు బహుమతిగా వస్తే తెర తీసి చూసుకున్నారని తెలిపింది. బోస్ చర్యపై అధికార తృణమూల్ కాంగ్రెస్ విమర్శలు ఎక్కుపెట్టింది. సొంత విగ్రహాన్ని ఆవిష్కరించుకోవడం ఎక్కడా వినలేదని తృణమూల్ నేతలు గవర్నర్ బోసును ఎద్దేవా చేశారు.

## ఎన్ఐహెచ్‌కు డైరెక్టర్‌గా జైభట్టాచార్య

### ఆసక్తి చూపిస్తున్న కొత్త అధ్యక్షుడు ట్రంప్



**వాషింగ్టన్, నవంబరు 24:** అమెరికాలో వైద్యపరిశోధనలు పర్యవేక్షించే నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హెల్త్‌కు కొత్త డైరెక్టర్‌గా భారత మూలాలున్న జైభట్టాచార్యను నియమించాలని ట్రంప్ ఆలోచిస్తున్నారు. రేసులో మొత్తం ముగ్గురు వ్యక్తులుంటే జై వైపే ట్రంప్ ఆసక్తితో ఉన్నట్లు తెలుస్తోంది. స్టాన్‌ఫోర్డ్ విశ్వవిద్యాలయంలో ఫిజీషియన్, ఆర్థికవేత్తగా శిక్షణ పొందారు. ట్రంప్ కార్యవర్గంలో ఆర్థిక మంత్రిగా ఎంపికయిన రాబర్డ్ ఎఫ్ కెఉన్నడీని జై గతవారం కలిసారు. ఎన్ఐహెచ్‌పై తన ఆలోచనలను ఆయనతో పంచుకున్నారు. దీనికి కెన్నడీ సానుకూలంగా స్పందించినట్లు తెలుస్తోంది. దాదాపు 50 బిలియన్ డాలర్లవిలువైన ఈ సంస్థ అమెరికా బయోమెడికల్ రీసెర్చిని పర్యవేక్షిస్తోంది. ఇతర ఏజెన్సీలతోకలిసి ఇది అమెరికా వైద్యవిభాగంలోనే అనుసంధానంగా ఉంటుంది. ట్రంప్ ప్రభుత్వం అమెరికాలో సంస్కరణలు తీసుకురావాలని ఆలోచిస్తోంది. ఈక్రమంలో భట్టాచార్య కొత్త సృజనాత్మక అంశాలపై ఎన్ఐహెచ్ దృష్టిసారించాలని వాదిస్తున్నారు. ఎప్పటినుంచో ఆ సంస్థలో పాతుకుపోయిన వారి పట్టు తొలగించాలని కోరుతున్నారు. కెన్నడీ సార్థ్యంలో హెచ్‌హెచ్ఎస్ ట్రంప్ కార్యవర్గానికి అత్యంత కీలకంగా మారుతోంది. ఇది అమెరికాలో వైద్య సేవలను చూసుకోవాలి. నేషనల్ బ్యూరో ఆఫ్ ఎకనమిక్ రీసెర్చిలో జై అసోసియేట్‌గా విధులు నిర్వహిస్తున్నారు. ఇక స్టాన్‌ఫోర్డ్‌లో ప్రస్తుతం ప్రొఫెసర్‌గా ఉన్నారు. సెంటరల్ఫర్ డెమొగ్రఫీ అండ్ ఎకనమిక్ ఆఫ్ హెల్త్ అండ్ ఏజినింగ్ డైరెక్టర్‌గా కూడా కొనసాగుతున్నారు.

## ఇమ్రాన్‌ను విడుదల చేయాలంటూ దేశవ్యాప్త నిరసనలు



**ఇస్లామాబాద్, నవంబరు 24:** పాకిస్థాన్ దేశవ్యాప్తంగా భారీ ఎత్తుననిరసనలు చేపట్టాలని మాజీ ప్రధాని ఇమ్రాన్‌ఖాన్ పార్టీ పాకిస్థాన్ తెహ్రీక్‌ఏ ఇన్సాఫ్ పార్టీ పిలుపునిచ్చింది. ఆయన్ను జైలునుంచి విడుదలచేయాలని డిమాండ్‌చేస్తూ ఆయన మద్దతుదారులురాజధాని నగరంలోనిరసనలు చేపట్టేందుకు సిద్ధం అయ్యారు. ఈ క్రమంలోనే ఇస్లామాబాద్‌లో భద్రత దృష్ట్యా లాక్‌డౌన్ విధించారు. అనేక కేసుల్లో వివిధ ఆరోపణలు ఎదుర్కొంటున్న ఇమ్రాన్‌ప్రస్తుతం జైలులోనే ఉన్నారు. ఆయన్ను విడుదలచేయాలని డిమాండ్‌చేస్తూ పిటిఐ మద్దతుదారులు నిరసనలుచేపట్టారు. ఇస్లామాబాద్‌లోని రెడ్‌జోన్‌లో ఉన్న డీచౌక్ ప్రాంత ప్రవేశద్వారం దగ్గర నిరసనలకు రావాలంటూ ఇమ్రాన్ సహాయకుడు ఖైబర్‌ఫఖ్తూన్‌క్వా సీఎం అలీ అమీన్ ప్రజలకు పిలుపునిచ్చారు. డిమాండ్లను నెరవేర్చేంతవరకూ అక్కడే ఉండాలని ఖాన్‌విడియోసందేశంలో పిలుపునిచ్చారు. ఇమ్రాన్‌తోపాటు పిటిఐ నేతలందరినీ విడుదలచేయడంతోపాటు ఎన్నికల్లో అవకతవకలు జరిగాయంటూ ఆరోపిస్తూ ప్రభుత్వ నేతలంతా రాజీనామా చేయాలంటూ డిమాండ్లు వినిపిస్తున్నారు. నిరసనల నేపథ్యంలోపోలీస్ కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లుచేసింది. రాజధానికి వెళ్లే మార్గాలన్నీ బ్లాక్‌చేసారు. కీలకనగరాల్లో పోలీసు బలగాలు, పారా మిలిటరీ సిబ్బందిని మొహ రించారు. మొబైల్‌ఫోన్ సేవలను నిలిపివేసారు. నిబంధనల ప్రకారం ఏవిధమైన సమావేశాలు నిర్వహించడం జనం గుమిగూడటంపై నిషేధం విధించారు. వాట్సాప్‌సేవలు పరిమితంచేసారు. గత ఏడాది అల్‌ఖాదిర్ ట్రస్టుకేసులో ఇమ్రాన్‌ను పోలీసులు అరెస్టుచేయగానే ఆయన పార్టీమద్దతు దారులు దేశవ్యాప్తంగా నిరసనలకు దిగారు. ప్రభుత్వ కార్యాలయాలపై దాడులకు దిగారు. ప్రభుత్వ ఆస్తులపై దాడులు విధ్వంసం సృష్టించారు.

## జోర్డాన్ ఇజ్రాయెల్ ఎంబసీ వద్ద కాల్పులు

**అమ్మన్, నవంబరు 24:** జోర్డాన్‌లోని ఇజ్రాయెల్ ఎంబసీ వద్ద కాల్పులు జరగడంతో ఉద్రిక్తత నెలకొంది. లెబనాన్ కేంద్రంగాపనిచేస్తున్న హెజ్‌బొల్లాను రూపుమాపడమే లక్ష్యంగా ఇజ్రాయెల్ తీవ్ర దాడులకు పాల్పడుతున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ఇజ్రాయెల్ రాయబార కార్యాలయం వద్ద పలువురు సాయుధులు కాల్పులకు పాల్పడటంతో భద్రతా బలగాలు అప్రమత్తం అయ్యాయి. దుండగులకు భద్రతా దళాలకు మధ్య జరిగిన కాల్పుల్లో ఒక సాయుధుడు మరణించాడు. మరో ముగ్గురుపోలీసులు గాయపడ్డారు. క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించామని, ఎంబసీ వద్ద భద్రతను కట్టుదిట్టం చేసినట్లు ప్రభుత్వం ప్రకటించింది. దాడితో సంబంధం ఉన్న కొందరు ఆచూకీకోసం గాలింపుచేపట్టారు. స్థానిక ప్రజలు ఇళ్లనుంచి బయటికి రావద్దని సూచించారు. జోర్డాన్ పౌరులలో చాలామంది పాలస్తీనా మూలాలను కలిగి ఉండటంతో హెజ్‌బొల్లాపై ఇజ్రాయెల్‌దాడులకు నిరసనగా ఈప్రాంతంలోపలుమార్లునిరసనలు వెల్లువెత్తినట్లుపోలీసులు తెలిపారు. గత ఏడాది అక్టోబరు ఏడోతేదీ హమాస్‌దళాలు 1200 మంది ఇజ్రాయెలిదేశస్తులను హత్యచేయడంతో గాజా సంక్షోభం ప్రారంభం అయింది. అదే సమయంలో 251 మందిని కిడ్నాప్‌కూడా చేసింది. ఆ తర్వాత ఇజ్రాయెల్‌చేసిన ఎదురు దాడుల్లో 44 వేలమందిప్రజలు ప్రాణాలు కోల్పోయారని హమాస్ వెల్లడించింది. ఇజ్రాయెల్ మాత్రం తాము 17వేల మందిని మట్టుబెట్టామని ప్రకటించింది. కాగా ఇజ్రాయెల్, లెబనాన్ మధ్య కాల్పుల విరమణ కోసం కొద్దికాలంగా చర్చలు జరుగుతున్నాయి.

# విద్యార్థుల భవిష్యత్తుతో ఆడుకున్నది జగనే

## విద్యాశాఖ మంత్రి నారా లోకేష్

**విజయవాడ,నవంబరు24,ప్రభాతవార్తప్రతినిధి:** కూటమి ప్రభుత్వం విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతోందంటూ వైఎస్సార్సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్ చేసిన ట్వీట్ పై విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ఘాటు కౌంటర్ ఇచ్చారు. చిన్న పిల్లల చిక్కీ డబ్బులు సైతం ఎగ్గొట్టిన వైఎస్ జగన్ తాను సుద్దపూసని అనడం విచిత్రంగా ఉందని ధ్వజమెత్తారు. గుడ్లు, చిక్కీలు మొదలుకొని ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల వరకూ వైఎస్సార్సీపీ ప్రభుత్వం అక్షరాలా రూ. 6వేల 500 కోట్లు తమ నెత్తిన పెట్టి పోయిందని మండిపడ్డారు. ఫీజు మొత్తం కడతానని చేతులెత్తేసిన చెత్త పాలన



జగన్‌దని దుయ్యబట్టారు. ఫీజు రీయింబర్స్మెంట్ పథకాన్ని మార్చి విద్యార్థుల భవిష్యత్తుతో ఫుట్ బాల్ ఆడుకుంది జగనే అని విమర్శించారు.

**ఇకపై నేరుగా కళాశాలలకే సొమ్ము:** అధికారంలో ఉన్నప్పుడు బాధ్యతారాహిత్యంగా ఉండి ప్రతిపక్షంలోకి రాగానే విలువలు వల్లించడం జగన్ కే చెల్లిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యాదీవెన, వసతి దీవెన పేరుతో 3 వేల 500 కోట్లు బకాయిలు పెట్టి మోసం చేసిన కారణంగానే సర్టిఫికెట్లు రాక లక్షలమంది విద్యార్థుల భవిష్యత్తు అగమ్యగోచరంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. తాను యువగళం పాదయాత్ర చేసిన సమయంలో వైఎస్సార్సీపీ ప్రభుత్వ నిర్వాకాన్ని విద్యార్థులు తన దృష్టికి తెచ్చారని, వారికి ఇచ్చిన హామీ మేరకు తాము అధికారంలోకి వచ్చిన వెంటనే సమస్య పరిష్కరించామన్నారు. గత ప్రభుత్వ బకాయిలను విడతలవారీగా చెల్లిస్తామని, విద్యార్థుల సర్టిఫికెట్లను తక్షణమే అందజేయాల్సిందిగా కళాశాలలను ఆదేశించామని, ఇకపై ఫీజురీఎంబర్స్‌మెంట్ సొమ్మును నేరుగా కళాశాలలకు చెల్లించేలా నిర్ణయం తీసుకున్నట్లు వివరించారు. విద్యార్థులు, తల్లిదండ్రులకు ఇబ్బంది లేకుండా విద్యాదీవెన, వసతిదీవెన స్థానంలో పాత ఫీజు రీఎంబర్స్‌మెంట్ పథకాన్ని అమలు చేసి తీరుతామని తేల్చిచెప్పారు. లేనిది ఉన్నట్లు, ఉన్నది లేనట్లు భ్రమింపజేసే కనికట్టు విద్యలో మాస్టర్స్ చేసిన జగన్‌కు విద్యారంగంలో తాము చేస్తున్న మంచిపనులు కన్పించకపోవచ్చని ఎద్దేవా చేశారు. ఎవరేమనుకున్నా రాబోయే ఐదేళ్లలో ఏపీ విద్యారంగాన్ని దేశానికే తలమానికంగా తీర్చిదిద్దాలని ప్రజా ప్రభుత్వం సంకల్పించిందని, జగన్ లాంటి మారీచులు ఎంత తప్పుడు ప్రచారం చేసినా విద్యారంగ సంస్కరణల విషయంలో తమ అడుగు ముందుకే వేస్తామని స్పష్టం చేశారు.



# త్రీ వీలర్ ఆటోలన్నీ బ్యాన్ చేయండి

### రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన వారికి పది లక్షలు ఇవ్వండి

### తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్‌రెడ్డి సంచలన వ్యాఖ్యలు

**అనంతపురం, నవంబరు 24 ప్రభాతవార్త బ్యూరో** అనంతపురం జిల్లా తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే, ప్రస్తుత తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్‌రెడ్డి ఆదివారం సంచలన వ్యాఖ్యలు చేశారు. గార్లదిన్నె మండలంలో శనివారం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంపై జెసి ప్రభాకర్‌రెడ్డి స్పందించారు. మృతుల కుటుంబాలను జెసి ప్రభాకర్‌రెడ్డి పరామర్శించిన తర్వాత ఆయన మీడియాతో మాట్లాడుతూ.. త్రీ వీలర్ ఆటోల వల్ల ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయి. ప్రతి నెల ఏదో ఒక చోట ప్రమాదం జరుగుతుందని పదులసంఖ్యలో చనిపోతున్నారని ఆయన ఆందోళన చేశారు. త్రీ వీలర్ ఆటోలను నడిపే సమయంలో డ్రైవర్‌తోపాటు ఇటు పక్కన కూలీలు, ప్రయాణికులను కూర్చో పెట్టుకుంటున్నారని, ఈ పరిస్థితుల్లో ఆటో డ్రైవర్ స్టీరింగ్ తిప్పలేక ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని ఆయన వివరించారు. ఈ పరిస్థితిలో త్రీ వీలర్ ఆటోలన్నీ బ్యాన్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. గార్లదిన్నె మండలంలో జరిగిన రోడ్డు ప్రమాద ఘటనలో మృతుల కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియాతోపాటు పర్మినెంట్ ఉద్యోగాలు కల్పించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నష్టపరిహారం 5 లక్షలు సరిపోదని పది లక్షలు ఇవ్వాలని, ఆయన డిమాండ్ చేశారు. ఏం చేయాలి, నష్టపరిహారంతోపాటు బాధిత కుటుంబాలకు ఉద్యోగాలు ఇవ్వాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ డిమాండ్‌పై స్పందించకపోతే బాధిత కుటుంబాలు మొత్తం జిల్లా కలెక్టర్ దగ్గర ఉంటుందన్నారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సోమవారం జరిగే స్పందన కార్యక్రమంలో దీనిగురించి నేను కలెక్టర్‌ని కలుస్తానని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో తాడిపత్రి టిడిపి నేత రవీంద్రారెడ్డి తదితరులు కూడా ఉన్నారు.

# విద్యార్థుల సంక్షేమ డబ్బు వెంటనే విడుదల చేయాలి: మాజీ సిఎం జగన్

**విజయవాడ,నవంబరు 24,ప్రభాతవార్తప్రతినిధి:** అమ్మకు వందనం, ఫీజు రీయింబర్స్‌మెంట్ సహా వసతి దీవెన డబ్బులు వెంటనే విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని వైఎస్సార్సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్ డిమాండ్ చేశారు. నిధులు విడుదలచేయకుండా విద్యార్థుల జీవితాలతో కూటమి ప్రభుత్వం చెలగాటమాడుతోందని ఆరోపించారు. మూడు త్రైమాసికాలుగా ఫీజు రీయింబర్స్‌మెంట్ డబ్బులను పిల్లల చదువులకు చెల్లించకపోవడంతో చదువులు మానుకోవాల్సిన పరిస్థితులు వచ్చాయని సామాజిక మాధ్యమం ఎక్స్‌లో ట్వీట్ చేశారు. విద్యార్థులపై కక్షకట్టినట్టు సీఎం చంద్రబాబు వ్యవహరిస్తున్నారని ఆక్షేపించారు. ఒంగోలు జిల్లా జె.పంగులూరులో ఫీజు రీయింబర్స్‌మెంట్ రాక, ఫీజులు కట్టలేక పనులకు వెళ్తున్న విద్యార్థి కథనం తనకు ఆవేదన కలిగించిందన్నారు. చంద్రబాబు రాగానే అన్ని రంగాల్లోనూ తిరోగమనమే కనిపిస్తోందన్న జగన్, ముఖ్యంగా విద్యారంగాన్ని దారుణంగా దెబ్బతీశారన్నారు. అమ్మ ఒడిని, ఇంగ్లీష్ మీడియం, 3వ తరగతి నుంచి టోఫెల్, సబ్జెక్ట్ టీచర్లు, సీబీఎస్‌ఈ, ఐబీ తొలగించారన్నారు. 8వ తరగతి పిల్లలకు ట్యాబులు, బైజూస్ కంటెంట్, నాడునేడు ఇలా అన్నింటినీ రద్దుచేసి విద్యార్థులను, వారి తల్లులను దెబ్బతీశారన్నారు. ప్రభుత్వం వచ్చి 5 నెలలు దాటినా పైసా విడుదల చేయలేదు: వసతిదీవెన, విద్యాదీవెన నిలిపేసి డిగ్రీ, ఇంజినీరింగ్, డాక్టర్ చదువులు చదువుతున్న వారినీ తీవ్రంగా ఇబ్బందిపెడుతున్నారని ఆక్షేపించారు. జనవరి, మార్చి త్రైమాసికానికి సంబంధించి మే నెలలో ఇవ్వాల్సిన ఫీజు మొత్తాన్ని ఎన్నికల పేరుతో ఇవ్వకుండా కూటమి పార్టీలు ఈసీకి ఫిర్యాదు చేసి ఆపేశారన్నారు. 2 వేల 800 కోట్ల రూపాయలకుపైగా ఫీజులు రీయింబర్స్ నిధులు,




మరో రూ.1,100 కోట్లు వసతిదీవెన బకాయిలు కలిపి మొత్తంగా డిసెంబర్ నాటికి 3 వేల 900 కోట్లు ఉన్నాయన్నారు. ప్రభుత్వం వచ్చి 5 నెలలు దాటినా పైసా విడుదల చేయలేదన్నారు.

# ఘనంగా స్పీకర్ కుమారుని బర్త్‌డే వేడుకలు

**అనకాపల్లి, నవంబరు 24, ప్రభాత వార్త :** స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు తనయుడు, పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విజయ్ జన్మదిన వేడుకలు రాష్ట్ర వ్యాప్తంగా పార్టీ శ్రేణులు అట్టహాసంగా నిర్వహించారు. అన్ని చోట్లా పలు సేవా కార్యక్రమాలు చేపట్టారు. రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద పెద్ద నాయకులకు మాత్రమే నిర్వహిస్తారు. రాష్ట్ర వ్యాప్తంగా విజయ్ జన్మదిన వేడుకలు జరపడానికి కారణముంది. వైసీపీ హయాంలో ప్రజా సమస్యలపై గళం విప్పిన దేశం నాయ కులపై దాడులు, అక్రమ కేసులు బనాయిం చేవారు. పోరాడాలనే కసి ఉన్నప్పటికీ దన్నుగా నిలిచే నాయకులు లేని సమయంలో విజయ్ వారికి అండగా నిలిచారు. తెలుగు దేశం పార్టీ సోషల్ మీడియా సారధిగా కీలక బాధ్యత చేప ట్టారు. ఏ జిల్లాలో అయిన పార్టీ శ్రేణులపై దాడు లు జరిగితే సోషల్ మీడియా ద్వారా ప్రజల్లోకి తీసుకు వెడుతున్న విజయ్ వైసీపీ ప్రభుత్వానికి కంట్లో నలుసులా మారారు. ఎక్కడ నుంచి కార్యకలాపాలు జరుగుతున్నాయో ఆ జాడను వైసీపీ ప్రభుత్వం పసిగట్టలేకపోయింది. విజయ్ సాగించిన పోరాటం యువతలో పెద్ద క్రేజ్‌ను తీసుకువచ్చింది. విజయ్ సాగించిన పోరాటం చంద్రబాబు, లోకేష్ ను సైతం ఆశ్చర్యచకితులను చేసింది. రాష్ట్రంలో టీడీపీని బలోపేతం చేయ డమే కాక కష్టకాలంలో కేడర్‌కు పెద్ద దిక్కుగా మారిన క్రెడిట్ విజయ్‌దే. తెలుగు దేశం పార్టీ కోసం అయ్యన్న కుటుంబం పడిన కష్టాలు అందరికీ తెలిసిందే. ఎన్ని కేసులు నమోదు చేసినా తగ్గేదెలే అంటూ ఈ కుటుంబం



చేసిన పోరాటం రాష్ట్రంలో ప్రత్యేక గుర్తింపును తీసుకువచ్చింది. **రాష్ట్ర వ్యాప్తంగా జన్మదిన వేడుకలు** ఉత్తరాంధ్ర జిల్లాల్లో విజయ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. అలాగే నంద్యాలలో పార్లమెంటు టీడీపీ అధ్యక్షుడు దూదేకుల నరేష్ బాబు ఆధ్వర్యంలో జరిగాయి. పీలేరు నియోజకవర్గంలో ఐటీడీపీ నియోజకవర్గం అధ్యక్షుడు ఎస్పీ సబ్బీర్ హుస్సేన్, షేక్ బాజ్జీ ఆధ్వర్యంలో జరిగాయి. తిరువూరు నియోజకవర్గంలో ఎమ్మెల్యే కొలికిపూడి శ్రీనివాసరావు కేక్ కట్ చేసి అట్టహాసంగా నిర్వహించారు.

అనంతపురం జిల్లాలో కూడా టీడీపీ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. కమలాపురం నియోజకవర్గంలో ఐటీడీపీ టీం నాయకులు ఆది శివానంద, మదన్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు జరిగాయి. అలాగే అనకాపల్లి జిల్లాలో చోడవరం, మునగపాక, పాయకరావుపేట, అనకాపల్లి, నక్కపల్లి, నర్సీపట్నం ప్రాంతాలలో జన్మదినం సందర్భంగా ఆసుపత్రులలో రోగులకు పండ్లు, రొట్టెలు పంచారు. వృద్ధ ఆశ్రమంలో వృద్ధులకు రగ్గులు, దుప్పట్లు, పండ్లు పంపిణీ చేశారు.

# రేపటితో ముగియనున్న తెలంగాణ ఇంటర్ పరీక్ష ఫీజు గడువు

### అపరాధ రుసుంతో 27 నుంచి స్వీకరణ

### ఇప్పటివరకు 70 శాతం విద్యార్థులు ఫీజు చెల్లించారు

**హైదరాబాద్, నవంబరు 24, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఇంటర్మీడియట్ విద్యార్థులకి వార్షిక పరీక్ష ఫీజు చెల్లించడానికి రేపటి(మంగళవారం)తో గడువు ముగియనుంది. రూ. 100 అపరాధ రుసుంతో ఈ నెల 27 నుంచి పరీక్ష ఫీజును స్వీకరించనున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ, ప్రైవేటు జూనియర్ కాలేజీల్లో చదువుతున్న ఇంటర్మీడియట్ విద్యార్థులకి సంబంధించి వచ్చే ఏడాది మార్చిలో జరగనున్న వార్షిక పరీక్షల ఫీజు చెల్లించడానికి ఈ నెల 5న షెడ్యూల్‌ను ఇంటర్ బోర్డు జారీ చేసింది. ఈ నెల 26 వరకు ఎటువంటి అపరాధ రుసుం లేకుండా పరీక్ష ఫీజును చెల్లించడానికి అవకాశం కల్పించారు. అయితే రాష్ట్రంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో చదువుతున్న విద్యార్థుల పరీక్ష ఫీజును ప్రభుత్వమే భరిస్తున్న విషయం తెలిసిందే. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న సుమారు 1500 ప్రైవేటు జూనియర్ కాలేజీల్లో చదివే విద్యార్థులు ఫీజును చెల్లించాల్సి ఉంటుంది. రాష్ట్రంలోని 424 ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో మొదటి, ద్వితీయ సంవత్సరంలో కలిసి సుమారు 1.80 లక్షల మంది మాత్రమే విద్యార్థులు ఉంటారు. వారు కాకుండా ప్రైవేటు జూనియర్ కాలేజీల్లో చదివే విద్యార్థులు సుమారు 4 లక్షలకిపైగా ఉంటారు. వారి నుంచి ఫీజు వసూలు చేయనున్నారు. ఈ నేపథ్యంలో ఈ నెల 5న పరీక్ష ఫీజు చెల్లించడానికి ఇంటర్‌బోర్డు తేదిలను ప్రకటించింది. ఈ నెల 6 నుంచి 26 వరకు అపరాధరుసుం లేకుండా పరీక్ష ఫీజును చెల్లించడానికి అవకాశం కల్పించారు. అపరాధ రుసుం రూ. 100తో ఈ నెల 27 నుంచి డిసెంబర్ 4 వరకు, రూ. 500తో డిసెంబర్ 5 నుంచి 11 వరకు రూ. 1000తో డిసెంబర్ 12 నుంచి 18 వరకు అవకాశం కల్పించగా.. రూ. 2000 అపరాధ రుసుంతో డిసెంబర్ 19 నుంచి 27 వరకు చెల్లించడానికి అవకాశం కల్పించారు. అయితే ఇప్పటి వరకు రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 70 శాతం మంది విద్యార్థులు ఫీజు చెల్లించినట్టు తెలుస్తోంది. ఫీజు చెల్లించడానికి మరో రెండు రోజులే సమయం ఉండటంతో.. విద్యార్థులు ఫీజు చెల్లించడానికి గడువును పెంచే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. మరో వారం రోజులపాటు పెంచే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. రాష్ట్రంలో సుమారు 9.50 లక్షల నుంచి 9.80 లక్షల మంది పరీక్ష ఫీజు చెల్లించే అవకాశం ఉంటుందని అధికారులు అంచనా వేస్తున్నారు.

# ఆవాసమేదైనా అందరం భారతీయులమే

### ఆదిశంకరాచార్యులే నాకు ఆదర్శం: నిర్మలా సీతారామన్

### నగరంలో ఘనంగా ముగిసిన లోక్‌మంథన్ భాగ్యనగర్-24

**హైదరాబాద్ (సైబరాబాద్ ప్రతినిధి), నవంబరు 24, ప్రభాతవార్త:** మన నాగరికత వనవాసి, నగరవాసి, గ్రామవాసి ఇలావుండేదని ఆవాసమేదైనా మన మంతా భారతీయులమేనని కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ అభిప్రాయపడ్డారు. జగద్గురు ఆదిశంకరాచార్యులు నాలుగు పీఠాలు స్థాపించారని, తన బాల్యంలో కంచిమఠం పరమాచార్య చంద్రశేఖరాచార్య సరస్వతి బోధనలు విన్నానని గుర్తుచేసుకున్నారు. నగరంలోని మాదాపూర్ శిల్పకళా వేదకలో గత నాలుగు రోజులుగా అత్యంత వైభవంగా కొనసాగిన లోక్‌మంథన్ భాగ్యనగర్-24 ఆదివారంతో ముగిసింది. ముగింపు వేడుకలకు ఆర్‌ఎస్‌ఎస్ సర్‌సంఘ్‌చాలక్ మోహన్ భాగవత్ కేంద్రమంత్రులు నిర్మలాసీతారామన్, గజేంద్రసింగ్ షెకావత్, కిషన్‌రెడ్డి తదితరులు హాజరయ్యారు. ఈసందర్భంగా నిర్మలా సీతారామన్ మాట్లాడుతూ ఇప్పటికీ రాజకీయ ప్రస్తావన వచ్చినప్పుడు కొంతమంది బయటనుంచి వచ్చారనే చర్చ జరుగుతోందన్నారు. తమిళనాడులో ఉన్న కొన్ని సుబ్రహ్మణ్య క్షేత్రాల్లో వనవాసీలే నిర్వహిస్తు న్నారని, వనవాసిల పట్ల వివక్ష ఉందని కొందరు అక్కడక్కడ మాట్లాడుతున్నారన్నారు.

**ఇది సనాతన దేశం:మోహన్ భాగవత్**

భారతదేశం ఒక సనాతన దేశమని, ప్రపంచంలోని ఏదేశమూ మనదేశంతో సరతూగదని ఆర్‌ఎస్‌ఎస్ సర్‌సంఘ్‌చాలక్ మోహన్‌భాగవత్ అభిప్రాయ పడ్డారు. వస్తువుల్లో ఉన్న సంతోషం ఎక్కువకాలం నిలవదని, ఆధ్యాత్మికతలో ఉన్న సంతోషంతో మరేదీ సరితూగదని పేర్కొన్నారు. మన పూర్వీకుల ద్వారా మనకు సంక్రమంచిన సంస్కారాన్ని మనం కాపాడు కోవాలన్నారు. మన దేశంపైకి విదేశీయులు ఆక్రమణకు వచ్చి మన సంస్కృతిని చిన్నాభిన్నం చేసినా ఎదురొడ్డి నిలిచి మన ఉదాత్తమైన సంస్కృతి సాంప్రదాయాలను కాపాడుకున్న గోప్పదేశం మనదన్నారు. మన ధర్మం చాలా గొప్పదని, ధర్మపరిరక్షణకు ప్రతి వ్యక్తి పాటుపడాలన్నారు. మనం వేరేవాల్ల గ్రౌండ్ లోకి వెళ్లొద్దని, వాళ్లనే మన గ్రౌండ్‌లోకి పిలిచి మన సంస్కృతి గొప్పద నాన్ని తెలియ జెప్పాలని పిలుపునిచ్చారు.

**లోక్‌మంథన్ మంచి వేదిక: గజేంద్రసింగ్ షెకావత్**

సనాతన ధర్మ పరిరక్షణకు లోక్‌మంథన్ సరైన వేదికగా నిలుస్తోందని, ఇలాంటి కార్యక్రమాలు మరిన్ని జరగాల్సిన అవసరముందని కేంద్ర మంత్రి గజేంద్రసింగ్ షెకావత్ పేర్కొన్నారు. భారతదేశ చరిత్ర చూస్తే వేలసంవత్సరాల ఇతిహాసం, సంస్కృతితో ప్రపంచానికే ఆదర్శంగా నిలుస్తుందన్నారు. మన విజ్ఞానాన్ని అంతటినీ విదేశీయులు ధ్వంసం చేసినా ఎన్నో ఆటుపోట్లను ఎదుర్కొని నిలబడ్డామన్నారు. మన రుషులు అమూల్యమైన సంపదను అందించారని, చెట్లకు, పుట్టలకు పూజలు చేయడంలోనూ ఒక శాస్త్రీయ కోణం దాగివుందన్నారు. గతంలో జరిగిన విధ్వంసం నుంచి భారతదేశం ఇప్పుడిప్పుడే కోలుకొనిపూర్వవైభవం సంతరించుకుంటుందన్నారు.




లోక్‌మంథన్‌లో పాల్గొన్న కేంద్రమంత్రులు కిషన్‌రెడ్డి, నిర్మలా సీతారామన్, ఆర్‌ఎస్‌ఎస్ సర్‌సంఘ్‌చాలక్ మోహన్ భాగవత్

**దేశభక్తే ధ్యేయంగా లోక్‌మంథన్: కిషన్‌రెడ్డి**

దేశ పౌరులకు మన సనాతన ధర్మం గొప్పదనాన్ని గుర్తుచేస్తూ వారిలో దేశభక్తిని నింపడమే ధ్యేయంగా లోక్‌మంథన్-24 కొనసాగిందని కేంద్ర మంత్రి,లోక్‌మంథన్ భాగ్యనగర్-24 రిసెప్షన్‌కమిటీ చైర్మన్ కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. దేశమే అన్నిటికన్నా శ్రేష్టమైనది అనే భావనతో లోక్‌మంథన్ ముందుకు సాగుతుందన్నారు. ఇదోక జాతీయవాద జాతీయ ఐక్యతకు సంబంధించిన కుంభమేళా లాంటిదన్నారు. ప్రజ్ఞావాహా ఆధ్వర్యంలో లోక్‌మంథన్‌ను ఏర్పాటు చేయడం గొప్పవిషయమని, దీనిని భాగ్యనగర ప్రజలంతా సద్వినియోగం చేసుకున్నారన్నారు. దేశవ్యాప్తంగా ఉన్న ప్రముఖ కళాకారులు, మేధావులు, ఆర్టిస్టులు, ఆలోచనాపరులు, పద్మఅవార్డు గ్రహీతలు ఈకార్యక్రమంలో పాల్గొని తమ అభిప్రాయాలను వెల్లడించారని తెలిపారు.

# ఆస్పత్రి అంటే భయం కాదు.. భరోసా

### కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్‌కుమార్

**హైదరాబాద్, నవంబరు 24, ప్రభా తవార్త:** ఆసుపత్రులంటే భయపడే పరిస్థితి ఉన్న ఈరోజుల్లో భయం వద్దు... ఆసుపత్రి అంటే భరోసా కల్పించేలా చూడాలని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. ఆదివారం నగరంలో ఒక ప్రైవేటు ఆసుపత్రికి సంబంధించిన ఫ్యామిలీ కార్డును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బండి సంజయ్‌తో పాటు డాక్టర్ అనిల్ క్రిష్ణ, డాక్టర్ శరత్‌రెడ్డి, డాక్టర్ క్రిష్ణ ప్రసాద్, హరికృష్ణ, బుల్లితెర హీరో శ్రీరాం హాజరయ్యారు. ఈ సందర్భంగా కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ మాట్లాడుతూ ఆసుపత్రులకు సంబంధించిన ఫ్యామిలి కార్డులు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. ఫ్యామిలి కార్డులు ఉన్న కుటుంబ సభ్యులందరికీ 15 నుండి 50 శాతం వరకు ఆసుపత్రి బిల్లులో డిస్కౌంట్ ఇస్తుండటం శుభపరిణామం. ఆసుపత్రికి భారమైనప్పటికీ రోగులను దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకున్న ఆసుపత్రి యాజమాన్యాన్ని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నానన్నారు. 12 సంవత్సరాల క్రితం నాకు గుండెపోటు వచ్చి కుప్పకూలితే కరీంనగర్‌లో ఒక ఆసుపత్రికి తీసుకెళ్లారని అన్నారు. ఆ ఆసుపత్రిలో ఉన్న డాక్టర్ నేను బతకడం కష్టమని చెప్పారు. కానీ ఇక్కడున్న డాక్టర్ శరత్ నాకు ప్రాణం పోశారని అన్నారు. మళ్లీ పునర్జన్మ ఇచ్చారన్నారు. బండి సంజయ్ మాట్లాడుతూ....నేను ఆయన పేషెంట్‌నే. ఈరోజు మీ ముందు నేను మాట్లాడుతున్నానంటే దానికి కారణం డాక్టర్ శరత్, డాక్టర్ సాహు కారణం అన్నారు. 2012లో కరీంనగర్‌లో ర్యాలీ చేస్తుండగా



గుండెపోటు వచ్చింది. ఆసుపత్రికి తీసుకొస్తే మీ అబ్బాయి బతకడం కష్టం, ఇంటికి తీసుకెళ్లండని డాక్టర్లు మా అమ్మకు చెప్పారు. అప్పుడు మా సిస్టర్ డాక్టర్ సౌమ్య, డాక్టర్ శరత్‌కు ఫోన్ చేసి విషయం చెప్పింది. వెంటనే ఆయన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సాహుతో మాట్లాడారు. 3, 4 గంటలపాటు కష్టపడి నన్ను బతికించారు. ఇది నాకు పునర్జన్మ. దీనికి కారణం డాక్టర్ శరత్, డాక్టర్ సాహుయే. చాలా ప్రైవేట్ ఆసుపత్రులకు వెళ్లాలంటే ప్రజలు భయపడు తున్నారని అన్నారు. ఈరోజు కూడా నా దగ్గరకు నాకు తెలిసిన వ్యక్తి వచ్చి ఫలానా ఆసుపత్రిలో మా అమ్మను చేర్పించాను. తొలుత రూ.3 లక్షల ఖర్చయతదని చెప్పి, ఇప్పుడు 16 లక్షలు చెల్లించాలని ఒత్తిడి చేస్తున్నారు. ఆసుపత్రి సిఎండి, డైరెక్టర్ డాక్టర్ అనిల్ కృష్ణ, డాక్టర్ శరత్ రెడ్డి మాట్లాడుతూ సామాన్య కుటుంబం నుండి వచ్చిన బండి సంజయ్ కష్టపడి పైకొచ్చిన నాయకుడు. మాస్ లీడర్ అన్నారు.

# తెలంగాణలో కొత్త రైల్ల కూత

### ఎక్స్ వేదికగా బిజెపి పోస్టు

**హైదరాబాద్, నవంబరు 24, ప్రభాతవార్త:** తెలంగాణలో కొత్త రైల్ల కూత అంటూ తెలంగాణ బిజెపి పేర్కొంది. ఈ మేరకు ఆదివారం ఎక్స్ వేదికగా పోస్ట్ చేసింది. కొత్త స్టేషన్ల నిర్మాణంలో, కొత్త రైల్లు తెలంగాణకు రావడంతో కేంద్రం కృషి, మోడీ సారథ్యంలో తెలంగాణ రైల్వే రూపురేఖలు మారాయని ఎక్స్‌లో పేర్కొంది. గత యూపిఏ ప్రభుత్వంతో పోల్చితే ఎన్‌డిఏ ప్రభుత్వంలో మెరుగైన వసతులు కల్పించినట్టు తెలిపింది. ఎన్‌డిఏ ప్రభుత్వం 2024-25 గాను రూ.5,071 కోట్లతో కొత్త లైన్ల నిర్మాణం, విద్యుద్దీకరణ, డబ్లింగ్ పనులు చేపట్టిందని పేర్కొంది. కాంగ్రెస్‌తో పోల్చితే ఎన్డీఏ హయాంలో పదేళ్లలో 20 శాతం బడ్జెట్ కేటాయింపులు పెరిగాయన్నారు. యేడాదికి సగటున 35 కిలోమీటర్ల కొత్త లైన్ల నిర్మాణం, ఆరు స్టేషన్లకు కొత్త భవనాలు, అధునాతనంగా 27 స్టేషన్లు, అందుబాటులోకి 73 కొత్త రైల్లు అంటూ తెలంగాణ ఎక్స్‌లో పేర్కొంది.

# గ్లోబల్ వార్మింగ్, ఉద్గారాలను తగ్గించడమే ధ్యేయం

### చిత్రకూట్ గ్లోబల్ కాన్ఫరెన్స్ తీర్మానం

**హైదరాబాద్, నంవంబరు 24, ప్రభాతవార్త:** వాతావరణంలో వస్తున్న మార్పుల నేపథ్యంలో గ్లోబల్ వార్మింగ్, గ్రీన్‌హౌస్ వాయు ఉద్గారాలను తగ్గించడమే ధ్యేయంగా చిత్ర కూట్ గ్లోబల్ కాన్ఫరెన్స్ తీర్మానించింది. వాతావరణ మార్పులను పరిష్కరించేందుకు, స్థిరమైన అభివృద్ధి లక్ష్యాను చేరుకోవడానికి మూడు కోణాల వ్యూహం కోసం గ్లోబల్ కాన్ప రెన్స్ పిలుపునిచ్చింది. వాతావరణ మార్పులను ఉద్దేశించి, చిత్రకూట్ గ్లోబల్ కాన్ఫరెన్స్ ఆన్ సస్టైయినబుల్ డెవలప్‌మెంట్ గోల్‌స (ఎస్‌డిజిలు) శక్తి సామర్థ్యాన్ని దూకుడుగా ప్రోత్సహించేందుకు పరివర్తన, త్రిముఖ వ్యూహాన్ని ఇందులో ఆవిష్కరించింది. వాతావరణ మార్పులను ఎదుర్కొనేందుకు అవసరమైన ప్రపంచ ప్రయత్నాల్లో 40 శాతం పైగా ఇంధన సామర్థ్యం దోహదపడుతుందని సదస్సుల్లో పాల్గొన్న నిపుణులు నొక్కి చెప్పారు. దాని సామర్థ్యం పెంచుకోవడానికి సమావేశం పలు వ్యూహాలను ప్రతిపాదించింది. సమగ్ర శక్తి సామర్థ్య విధానాల్లో భాగంగా ఇంధనం, గ్రామీణాభివృద్ధి, రవాణా, వ్యవసాయం, గృహ నిర్మాణం, పట్టణ ప్రణాళికలను లక్ష్యంగా చేసుకుని నిర్దిష్ట విధానాలు అమలు చేయడం, బడ్జెట్‌లో కనీసం 10 శాతం నిధులను గ్రీన్ ఫండింగ్‌గా కేటాయించడం, సమయానుకూలమైన ప్రణాళికలను అమలు చేయడం, పురోగతి కోసం ఉన్నత స్థాయి మెకానిజమ్‌లను ఏర్పాటు చేయడం, శక్తి సమర్ధవంతమైన పరిష్కారాలను విస్తృతంగా స్వీకరించేలా చేయడం, బలమైన కమ్యూనికేషన్ ద్వారా పబ్లిక్ ఎంగేజ్‌మెంట్, స్థిరమైన పద్ధతులను అవలంబించడంలో కమ్యూనిటీలను ముఖ్యంగా మహిళలు, యువతను సమీకరించడానికి ప్రచారం చేయడం, ఎలక్ట్రిక్ వాహనాలను వినియోగించడం, ఇంధన సమర్థవంతమైన ఉపకరణాలు, పునరుత్పాదక ఇంధనం వంటి చర్యలు తీసుకోవాలని స్పష్టం చేసింది.

అలాగే స్థిరమైన అభివృద్ధి, వాతావరణ మార్పులను ఎదుర్కొవడానికి ఉద్దేశించిన ఇంధన సామర్థ్య కార్యక్రమాలను అమలు చేయడంలో తెలంగాణ చేస్తున్న కృషిని సమావేశం ప్రత్యేకంగా ప్రశంసించింది. ఈ సదస్సుల్లో మధ్యప్రదేశ్ డిప్యూటీ సీఎం రాజేంద్ర సుక్లా, దక్షిణాది రాష్ట్రాలు, బ్యూరో ఆఫ్ ఎనర్జి ఎఫిసెన్సీ మీడియా అడ్వైజర్ చంద్రశేఖర్‌రెడ్డి, గ్లోబల్ కాన్ఫరెన్స్ కన్వీనర్ వసంత్ పండిట్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో పర్యాటకం అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక

**హైదరాబాద్, నవంబరు 24, ప్రభాతవార్త:** తెలంగాణలో పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళికను రూపొందిస్తోంది. ఇందులో భాగంగా పది ప్రాంతాల్లో 10 సర్క్యూట్ల అభివృద్ధిపై దృష్టి సారించింది. ముఖ్యంగా హైదరాబాద్ వెలుపల ఉండే ఈ పది ప్రత్యేక ప్రాంతాల్లో పెట్టుబడులను ప్రోత్సహించనుంది. తెలంగాణ ఆవిర్భవించిన తరువాత తొలిసారిగా పర్యాటక పాలసీ పురుడుపోసుకుంటోంది. తుది మెరుగులు దిద్దుకుంటున్న ఈ ముసాయిదాపై త్వరలో సమావేశం నిర్వహించనున్నారు. మార్పు చేర్పుల అనంతరం రాష్ట్ర మంత్రివర్గం చర్చించి పర్యాటక విధానాన్ని ఖరారు చేయనుంది. రాష్ట్రంలో గుర్తించిన పర్యాటక ప్రదేశాల్లో ప్రభుత్వ భూములతో పాటు ప్రైవేట్ భూముల్లోనూ ప్రాజెక్టులు చేపట్టేలా పాలసీ ఉంటుందని పర్యాటకాభివృద్ధి సంస్థ వర్గాలు చెబుతున్నాయి.

# ఎన్‌డిపిఎస్ కేసుల్లో నిందితులకు పెరిగిన శిక్షలు

### 226 కేసుల్లో 39 కేసుల నిందితులకు శిక్షలు

### నాలుగు కేసుల్లో 17 మంది నిందితులకు 20 యేళ్ల శిక్ష

**హైదరాబాద్, నవంబరు 24, ప్రభాతవార్త:** రాష్ట్రంలో మాదకద్రవ్యాలకు సంబంధించిన కేసుల్లో పోలీసు శాఖ తొలిసారిగా మెరుగైన ఫలితాలను అందు కుంది. ఈ ఏ దాది జనవరి నెల నుంచి అక్టోబర్ వరకు రాష్ట్ర వ్యాప్తంగా 226 కేసులు కోర్టుల్లో విచారణకు రాగా ఇందులో 39 కేసుల్లో నిందితులకు శిక్షలు పడ్డాయి. శిక్షల ఖరారు విషయంలో మహబూబాబాద్, కొత్తగూడెం, వరంగల్, ఖమ్మం, సైబరాబాద్, ఆసిఫాబాద్, కరీంనగర్ జిల్లాల పోలీసులు మెరుగైన ఫలితాలు సాధించినట్లు డిజిపి కా ర్యాలయం వెల్లడించింది. నాలుగు కేసుల్లో 17 మంది నిందితులకు 20 సంవత్సరాల జైలు శిక్ష పడగా ఒక కేసులో ఇద్దరు నిందితులకు 12 సంవత్సరాల జైలు శిక్ష పడింది. మరో 11 కేసుల్లో 19 మంది దోషులకు పది సంవత్సరాల జైలు శిక్ష పడగా ఇంకో కేసులో ఒక నేరగాడికి ఐదు సంవత్సరాల జైలు శిక్ష పడింది. మరో కేసు లో ముగ్గురు నిందితులకు ఏడాది జైలు శిక్ష, ఇంకో ఘటనలో రెండు కేసులకు సంబంధించి ఎనిమిది మంది నేరగాళ్లకు ఆరు నెలల జైలు శిక్ష పడింది. మొత్తం మీద ఒక ఏడాదిలో పది నెలల వ్యవధిలో 39 కేసుల్లో నిందితులుగా వున్న 52 మంది డ్రగ్స్ స్మగ్లర్లకు శిక్షలు పడేలా చూడడం పోలీసు శాఖలో ఇదే తొలిసారి. మొత్తం మీ ద శిక్షల శాతం 17గా వుంది. గతంతో పోలిస్తే ఇది కొంత ఎక్కువగానే వుండడం గమనార్హం. ఇందులో 17 మందికి 20 ఏళ్ల జైలు శిక్ష పడడం కూడా ఇదే మొదటిసా రి. గతంలో కొందరు డ్రగ్స్ స్మగ్లర్లకు 10 నుంచి 15 ఏళ్ల జైలు శిక్ష పడిన పడిన ఉదంతాలున్నా 20 ఏ ళ్ల కారాగార శిక్ష పడడం కూడా ఇదే మొదటిసారిగా పోలీసులు చెబుతున్నారు.

డ్రగ్స్ స్మగర్ల విషయంలో పోలీసులు ఉక్కుపాదం మోపుతుండడంతో పాటు వారి విషయంలో కఠినంగా వ్యవహరించం వల్లే ఈ ఫలితాలు సాధించిన ట్లు డిజిపి జితేందర్ తెలిపారు. ఇందుకుగానూ ఆయా జిల్లాల పోలీసులను ఆయన అభినందించారు. భవిష్యత్తులో శిక్షల శాతం నూటికి నూరు వుండేలా చూడాలని ఆయన ఆకాంక్షించారు.

# కొత్తగా 1,389 బస్సులు కొనుగోలు చేసిన టిఎస్‌ఆర్టీసీ

### క్రమంగా పెరుగుతున్న మహాలక్ష్మిల సంఖ్య

**హైదరాబాద్, నవంబరు 24, ప్రభాతవార్త :** గత ఏడాది డిసెంబర్ నుంచి ఇప్పటి వరకు టీ ఆర్టీసీ 1389 కొత్త బస్సులను కొనుగోలు చేసింది. మొదటి విడతలో మహబూబ్‌నగర్, కరీనంగర్, ఖమ్మం, వరంగల్, ఉమ్మడి జిల్లాల్లోని మహిళల స్వయం సహాయక బృందాలకు అద్దె బస్సులను అందజేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ నాలుగు ఉమ్మడి జిల్లాల్లో మండల సమాఖ్యను ఒక్కటి చొప్పున అద్దె బస్సులను ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోనున్నారు. ఈమేరకు మంత్రి పొన్నం ప్రభాకర్ టీజీ ఆర్టీసీ ఉన్నతాధికారులతో నిర్వహించిన సమీక్షా కొత్త బస్సుల కొనుగోలు, లాజిస్టిక్స్, ఆర్థిక పరమైన అంశాలపై సమీక్షించారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన మహాలక్ష్మి పథకంను ఆర్టీసీ సమర్థంగా అమలు చేస్తున్నందుకు అభినందనలు తెలిపారు. ఈ పథకంలో భాగంగా ఈనెల 20 వరకు 111 కోట్ల జీరో టికెట్లను సంస్థ జారీ చేసింది. ఫలితంగా రూ.3747 కోట్లను మహిళలు తమ ఉచిత ప్రయాణం ద్వారా ఆదా చేసుకున్నారు. ఈ పథకానికి సంబంధించిన మొత్తం నిధులను రీయింబర్స్‌మెంట్ రూపంలో రాష్ట్ర ప్రభుత్వం టీజీ ఆర్టీసీకి ఎప్పటికప్పుడు చెల్లిస్తోంది. కాగా, మహాలక్ష్మి పథకం కారణంగా గతంలో నష్టాల్లో ఉన్న ఆర్టీసీ లాభాల్లోకి వెళ్లింది. ఈ పథకం అమలుకు ముందు 69 శాతంగా ఉన్న ఆక్యుపెన్సీ రేట్ ప్రస్తుతం 94 శాతానికి పెరిగింది.

# మహారాష్ట్ర విజయంతో బీజేపీ సంబరాలు

ఆనందపురం, నవంబర్, 24, ప్రభాతవార్త



మహారాష్ట్ర శాసన సభ ఎన్నికలలో బీజేపీ భారీ విజయాన్ని సాధించడంతో బీజేపీ నాయకులు ఆనందపురంలో విజయోత్సవ సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ మండలాధ్యక్షుడు మీసాల రా మునాయుడు మట్లాడుతూ దేశంలో అన్ని వర్గాల అభి వృద్ధికి బీజేపి తీవ్రంగా కృషి చేయడంతో ప్రజలు పట్టం కట్టారని చెప్పారు. బడుగు బలహీన వర్గాలకు బీజేపి పాలనలోనే న్యాయం జరుగుతోందని చెప్పారు. ఈ సందర్భంగా బాణసంచా కాల్చి మిఠాయిలు పంచి పెట్టి హర్షం వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో బిజేపి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ ఉప్పాడ అప్పారావు, పట్నాయక్ , మండల పార్టీ అధ్యక్షులు మీసాల రాము నాయుడు, కార్యకర్తలు, అభిమానులు, నాయకులు పాల్గొన్నారు.

## హరే కృష్ణ మూమెంట్ ఆధ్వర్యంలో

# కార్తీక వన సమారాధన

ఆనందపురం, నవంబర్, 24, ప్రభాతవార్త



హరే కృష్ణ మూవ్ మెంట్ ఆధ్వర్యంలో ఆదివారం సింహాచలం గోశాల ప్రాంగణంలో కార్తీక వన సమారాధన కార్యక్రమం నిర్వహించారు. సుమారు 400 మంది భక్తులు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా హరే కృష్ణ మూవ్ మెంట్ ప్రెసిడెంట్ నిష్కించిన భక్తదాస మాట్లాడుతూ అందరూ కలిసి సహపంక్తి భోజనాలను చేయడం వలన సమాజంలో అందరూ సమానమనే భావన నెలకుంటుందన్నారు. ప్రకృతి ఒడిలో భగవంతునుని స్మరించుకుంటే మానసిక ప్రశాంతత కలుగుతుందన్నారు. ఈ సందర్భంగా పిల్లలు పెద్దలకు ఆటల పోటీలు నిర్వహించి బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో హరే కృష్ణ మూవ్ మెంట్ ప్రతినిధి యదు రాజా దాస తదితరులు పాల్గొన్నారు.

## జివిఎంసిలో సోమవారం ప్రజా సమస్యల

# పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహణ

**నగర మేయర్ గొలగాని హరి వెంకటకుమారి. - జివిఎంసి కమిషనర్ డాక్టర్ పి.సంపత్ కుమార్**





విశాఖపట్నం, నవంబర్, 24, ప్రభాతవార్త

మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో, అన్ని జోనల్ కార్యాలయాలలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం 25వ తేదీ సోమవారం ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు నిర్వహించబడునని నగర మేయర్ గొలగాని హరి వెంకటకుమారి, జివిఎంసి కమిషనర్ డాక్టర్ పి.సంపత్ కుమార్ పత్రికా ప్రకటన ద్వారా ఆదివారం తెలిపారు. నగరంలో పారిశుద్ధ్యం, పట్టణ ప్రణాళిక విభాగం, మొక్కల విభాగం, రెవిన్యూ, యు సి డి, ఇంజినీరింగ్ మొదలగు జీవీఎంసీ విభాగాలకు సంబంధించిన సమస్యలపై నగర ప్రజలు 25 వ తేదీ సోమవారం ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో అర్జీల ద్వారా సమస్యలను తెలియపరుచుకోవచ్చునని నగర ప్రజలకు వారు తెలియచేశారు.

# సౌత్ కోస్ట్ రైల్వే జోన్‌కి టెండర్లు

## గాజువాక బీజేపీ కన్వినర్ కేఎన్‌ఆర్

గాజువాక, నవంబర్, 24, ప్రభాతవార్త



విశాఖపట్నంలో సౌత్ కోస్ట్ రైల్వే జోన్ కార్యాలయం నిర్మాణానికి ఆదివారం టెండర్ నోటిఫికేషన్ విడుదల చేసిన సందర్భంగా గాజువాక బిజెపి కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు కేంద్ర మంత్రి అశ్వని వైష్ణవ్ కి ప్రధాని నరేంద్ర మోదీ ధన్యవాదాలు తెలిపారు. ఉత్తరాంధ్ర ప్రజల చిరకాల వాంఛ నెరవేరుతుందని అన్నారు. ఎంతోమంది యువతకు ఉపాధి ఉద్యోగ అవకాశాలు కల్పించిన ఘనత ప్రధాని నరేంద్ర మోదీకి దక్కుతుందని అన్నారు.ఇది కూటమి ప్రభుత్వం సాధించిన విజయమని అన్నారు.

# స్టీల్‌ప్లాంట్‌పై ప్రధాని స్పష్టమైన ప్రకటన చేయాలి

గాజువాక, నవంబర్, 24, ప్రభాతవార్త



కేంద్ర బిజెపి ప్రభుత్వ కార్మిక కర్షక ప్రజా వ్యతిరేక విధానాలపై దేశవ్యాప్తంగా కార్మిక సంఘాలు ఇచ్చిన పిలుపుమేరకు ఆదివారం పాత గాజువాక నుండి వందలాది మంది కార్మికులు కొత్త గాజువాక వరకు పాదయాత్ర ప్రదర్శన చేశారు. అనంతరం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం లోవిశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ, విశాఖ అఖిలపక్షకార్మిక సంఘాలు, సంయుక్త కిసాన్ మోర్చా, సంఘాలు నాయకులు కార్యకర్తలు పాల్గొని మాట్లాడారు. కేంద్ర బిజెపి ప్రభుత్వం స్టీల్ ప్లాంట్ ప్రభుత్వ రంగ సంస్థలు కొనసాగించాలని ప్రైవేటీకరణ ఆపాలని 29న నగరానికి వస్తున్న ప్రధానమంత్రి నరేంద్ర మోడీతో రాష్ట్ర ముఖ్యమంత్రి ఉప ముఖ్యమంత్రి బిజెపి అధ్యక్షురాలు పురందేశ్వరి ముందుగానే మాట్లాడి వి ఎస్ పి ప్రైవేటీకరణ వెనక్కి తీసుకున్నట్లు, సెయిల్ లో విలీనం చేస్తున్నట్లు ప్రధాని ప్రకటించాలి, ఆ దిశగా ప్రయత్నం చేయాలని ఉమ్మడి తెలుగు ప్రజల ఆకాంక్ష విశాఖ ఉక్కును ఆదుకోవలసిన బాధ్యత కూటమి ప్రభుత్వం పైనే ఉందని వక్తలు తెలిపారు. లాభాల్లో ఉన్న కంపెనీ పై ప్రైవేటీకరణ ఆంక్షలు విధించి నష్టాల్లోకి నెట్టి కార్మికుల ఆర్థిక ప్రయోజనాలు భారీగా దెబ్బతీయడం, ఉక్కు బ్రాండ్ ఇమేజ్ ని పూర్తిగా విచ్ఛిన్నం చేయడం, పనిచేసే ఉద్యోగుల పట్ల వివక్షత చూపుతూ అనేక ఇబ్బందులకు గురి చేయడం వలన వందలాదిమంది బయటకు వెళ్లిపోయారని, 2500 మంది వి ఆర్ ఎస్ కోసం అనుమతి కోరారని, ఇప్పటికే ఎనిమిది వేల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని, ఆరు నెలలుగా వేలాదిమంది కాంట్రాక్టు ఉద్యోగులు వేతనాలు ఇవ్వలేదని, అనుబంధ సంస్థల పని చేస్తున్న సిఐఎస్ఎఫ్, హోంగార్డ్స్, తో పాటు పర్మినెంట్ ఉద్యోగులకు సైతం రెండు నెలలుగా సక్రమంగా వేతనాలు ఇవ్వడం లేదని సమస్య పట్ల రాష్ట్రంలో ఉన్నటువంటి కూటమి ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం ఆందోళన కలిగిస్తుంది అన్నారు. వేల కోట్లు దోచుకున్న ఆదాని అంబానీలు దేశ ప్రతిష్టను ప్రపంచ దేశాల్లో దిగజారుస్తుంటే ప్రభుత్వ పెద్దలు ఏమి జరగనట్లు వ్యవహరించడం ప్రజలు గమనిస్తున్నారన్నారు. స్టీల్ ప్లాంట్ ప్రభుత్వంలో కొనసాగుతుందని, సెయిల్ లో విలీనం చేస్తున్నామని, ఈనెల 29న ప్రధానివిశాఖలో ప్రకటించాలని ఆ దిశగా రాష్ట్ర కూటమి పెద్దలు ప్రధానిపై ఒత్తిడి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిఫెన్స్ ఫెడరేషన్ నాయకులు రెడ్డి వెంకట్రావు, శ్రామిక మహిళా కన్వీనర్ ప్రి,మణి, అంగన్వాడి జిల్లా కార్యదర్శి దేవి, పబ్లిక్ సెక్టర్స్ కోఆర్డినేటర్ కే ఎం శ్రీనివాస్, పరిరక్షణ పోరాట కమిటీ నాయకులు డి ఆదినారాయణ, మంత్రి రాజశేఖర్, సి హెచ్ నర్సింగరావు,అయోధ్యరామ్, వరసాల శ్రీనివాసరావు, ఎన్ రామచంద్రరావు,విల్లా రామ్మోహన్ కుమార్, జి.గణపతి రెడ్డి, కేఎస్ రావు, బొడ్డు పైడిరాజు, సన్యాసిరావు, డి సురేష్, దేవిడ్ వేల సంఖ్యలో కార్మిక కుటుంబాలు తదితరులు పాల్గొన్నారు.

# జగ్గంపేటలో విశాఖ కార్పొరేటర్ కాకి గోవింద్ రెడ్డి

## పాదయాత్రకు ఘన స్వాగతం

**సత్కరించి శుభాకాంక్షలు తెలిపిన టిటిడి పాలక మండలి సభ్యులు జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ**



గాజువాక, నవంబర్, 24, ప్రభాతవార్త

నారా చంద్రబాబునాయుడు పై వైకాపా ప్రభుత్వం పెట్టిన అక్రమ కేసులు నుండి సత్య శీలుడుగా బయటకు వచ్చి ఆంధ్ర రాష్ట్రానికి ముఖ్య మంత్రిగా మళ్ళీ ప్రమాణస్వీకారం చేస్తే విశాఖపట్నం నుండి భద్రాచలం శ్రీ రాముల వారి చెంతకు పాదయాత్రగా వస్తానని మొక్కుకున్న విశాఖపట్నం జీవీఎంసీ 69వ కార్పొరేటర్ కాకి గోవింద్ రెడ్డి మొక్కులు చెల్లించే కార్యక్రమంలో భాగంగా పాదయాత్ర చేసుకుంటూ ఆదివారం మధ్యాహ్నం కు జగ్గంపేట చేరుకున్నారు. జగ్గంపేటలో ఆయనకు తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి సభ్యులు, జగ్గంపేట శాసనసభ్యులు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ ఘన స్వాగతం పలికి ఘనంగా సత్కరించి పాదయాత్ర విషయాలను అడిగి తెలుసుకున్నారు. కాకినాడ జిల్లా భారతీయ ధర్మ పరిషత్ అధ్యక్షులు రుచి హొటల్స్ అధినేత పాలచర్ల నాగేంద్ర చౌదరి గోవింద్ రెడ్డి ని సత్కరించి భోజనం వసతి ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గోవింద్ రెడ్డి మాట్లాడుతూ జగన్ రెడ్డి రాక్షస పాలల్లో వెజినరీ నాయకుడు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ను విభజన ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి ప్రదాత చంద్రబాబు నాయుడు ను తప్పుడు కేసులు బనాయించి అక్రమ కేసులో ఇరికించి అరెస్టు చేసినప్పుడు ఆ రాములవారిని కోరుకున్నదొక్కటే చంద్రబాబు సత్య శీలుడుగా బయటకు వచ్చి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేస్తే విశాఖపట్నం లో గల తుంగలం రామాలయం నుండి భద్రాచలం పాదయాత్ర చేసుకుంటూ వస్తానని మొక్కుకున్నానని అందులో భాగంగా ఈ పాదయాత్ర నిర్వహిస్తున్నానని నాకు ఇంతటి స్వాగతాన్ని ఇచ్చి సత్కరించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని అదే విధంగా తమకు వసతి కల్పించిన నాగేంద్ర చౌదరి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను అని అన్నారు. ఈ కార్యక్రమంలో మారిశెట్టి భద్రం, జీను మణి బాబు, పాలచర్ల నాగేంద్ర చౌదరి, బద్ది సురేష్ వేములకొండ జోగారావు, మండపాక అప్పన్న దొర, ఎ వివి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరంలో 200 మందికి పరీక్షలు

ఆనందపురం, నవంబర్, 24, ప్రభాతవార్త



మండలంలోని గండిగుండం గ్రామంలో ఆదివారం గ్రామీణ వైద్యుల సంఘం ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. వైద్య శిబిరంలో సుమారు 200 మందికి పరీక్షలు జరిపి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎంపీల సంఘం ప్రతినిధులు పచ్చిపులుసు కనకారావు, సుధాకర్ రెడ్డి, నారాయణరావు, గణేష్ పాల్గొన్నారు. .

# కార్పొరేటర్ కాకి గోవిందరెడ్డి పాదయాత్రకు 64వ వార్డు జనసేన కార్పొరేటర్ దల్లి గోవిందరెడ్డి సంఘీభావం

గాజువాక, నవంబర్, 24, ప్రభాతవార్త



జీవీఎంసీ 69 వ వార్డ్ కార్పొరేటర్ కాకి గోవింద రెడ్డి చేపట్టిన విశాఖపట్నం నుంచి భద్రాచలం వరకు "చంద్రబాబు కోసం నేను సైతం "పాదయాత్ర కు జీవీఎంసీ 64 వార్డ్ కార్పొరేటర్ దల్లి గోవిందరెడ్డి సంఘీభావం తెలిపారు. ఆదివారం జగ్గంపేట లో ఆయనతో కలిసి సుమారు పదిహేను కిలోమీటర్లు పాదయాత్ర చేసారు. అనంతరం గోవింద్ రెడ్డిని శాలువాతో పూలమాలతో సత్కరించి అభినందనలు తెలియజేసినారు.

# ఐ.ఎం.యు. లో చురుకుగా సాగుతున్న సామాజిక కార్యక్రమాలు

గాజువాక, నవంబర్, 24, ప్రభాతవార్త



ఇండియన్ మారిటైం యూనివర్సిటీలోని ద్వితీయ బి.టెక్ విద్యార్థుల ఆధ్వర్యంలో సామాజిక కార్యక్రమాలు ఘనంగా కొనసాగుతున్నాయి. స్వచ్ఛత హి సేవ కార్యక్రమం పై ర్యాలీ, భారత పౌరుల ప్రాథమిక హక్కుల పై వ్యాసరచన పోటీ, రాజ్యాంగంపై క్విజ్ పోటీ, రక్తదాన శిబిరం సమకాలీన సామాజిక కార్యకర్తలపై సెమినార్ తదితర కార్యక్రమాలను చేపట్టారు. వీటిని జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రామ్ అధికారి ఇ.పి.ఎస్. భాగ్యలక్ష్మి పర్యవేక్షించి, మాట్లాడుతూ- ఐ.ఎం.యు. విద్యార్థులు చదువులోనే కాక, సామాజిక సేవా కార్యక్రమాల్లో కూడా పాల్గొనడం అభినందనీయమని అన్నారు. ముఖ్యంగా 75 యూనిట్ల రక్తాన్ని దానం చేయడం, రాజ్యాంగంపై చక్కటి అభిప్రాయాలను వెలిబుచ్చడం ప్రశంసనీయమని అన్నారు. కార్యక్రమాలలో పాల్గొన్న వారిని క్యాంపస్ డైరెక్టర్ ఆచార్య కేశవ దేవ్, నేవల్ ఆర్కిటెక్చర్ విభాగాధిపతి డాక్టర్ షీజా జనార్ధనన్, అధ్యాపకులు అభినందించారు.

# టీటీడీ ఆధ్వర్యంలో కార్తీక దీపోత్సవం

విశాఖపట్నం, నవంబర్, 24, ప్రభాతవార్త

తిరుమల తిరుపతి దేవస్థానాలు మరియు హిందూధర్మ పరిషత్ ఆధ్వర్యంలో ఈ నెల 25 నవంబర్ 2024 సోమవారం సాయంత్రం 5:00 నుండి రాత్రి 8:00 గంటల వరకు విశాఖపట్నంలోని ఎంవీపీ కాలనీలోని టిటిడి కళ్యాణ మండపంలో పవిత్ర కార్తీక దీపోత్సవం జరుగనుంది. వైజాగ్‌లోని భక్తులందరూ ఈ దివ్య కార్యక్రమంలో పాల్గొని శ్రీ వేంకటేశ్వరుని అనుగ్రహం పొందవలసిందిగా టిటిడి సాదరంగా ఆహ్వానిస్తోంది. ఈ కార్యక్రమంలో భాగంగా శ్రీ వేంకటేశ్వరుని పంచలోహ విగ్రహాలకు పూజలు నిర్వహించి, సంప్రదాయ వైదిక ఆచారాలను అనుసరించి టిటిడి అర్చకులు పూజలు నిర్వహించనున్నారు. ఈ కార్తీక దీపోత్సవం వేడుకను ఘనంగా నిర్వహించేలా ఏర్పాట్లు చేశారు. కార్తీక దీపం యొక్క దివ్యమైన కాంతిని అనుభవించడానికి మరియు భగవంతుని అనుగ్రహాన్ని పొందేందుకు భక్తులకు ఇది ఒక అపూర్వ అవకాశం. భక్తులందరూ పాల్గొని ఈ ఆధ్యాత్మిక వేడుకను ఘనంగా నిర్వహించవలసిందిగా టిటిడి కోరుతోంది.

# టెండర్లు ఆహ్వానించిన రైల్వే శాఖ

విశాఖపట్నం, నవంబర్, 24, ప్రభాతవార్త





విశాఖలో రైల్వే జోన్ కార్యాలయ ఏర్పాటుకు కీలక అడుగు పడింది. జోనల్ కార్యాలయం నిర్మాణానికి రైల్వేశాఖ టెండర్లు పిలిచింది. 9 అంతస్తులు, రెండు సెల్లార్ పార్కింగ్ ఫ్లోర్లతో కలిపి మొత్తం 11 అంతస్తుల్లో భవన నిర్మాణాన్ని చేపట్టనున్నారు. ఏపీలో కూటమి సర్కార్ వచ్చాక 53 ఎకరాల భూమిని రైల్వేశాఖకు అప్పగించింది. దాంతో జోన్ కార్యాలయం నిర్మాణానికి టెండర్ల ప్రక్రియ షురూ అయింది. విశాఖలో నిర్మించే ఈ కార్యాలయాన్ని రూ.149.16 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించనున్నారు. డిసెంబర్ 27 లోగా టెండర్లను దాఖలు చేయాలని, టెండర్లు దక్కించుకున్నవారు భవన నిర్మాణాన్ని రెండేళ్లలో పూర్తి చేయాలన్న నిర్దేశాలు జారీ చేసింది.

# హుషారెత్తించిన గీత్-సంగీత్ కమల్ హాసన్ సినీ గీతాలు

జగదాంబ, నవంబర్, 24, ప్రభాతవార్త



కమల్ హాసన్ నటించిన పలు చిత్రాల్లో సినీ గీతాలతో "ఆకాసం నీ హద్దురా" శీర్షికన గీత్-సంగీత్ సంస్థ అధినేత గాయకుడు మహమ్మద్ ఖాన్ ద్వారకా నగర్ పౌర గ్రంధాలయంలో నిర్వహించిన సినీ సంగీత విభావరి ఆద్యాంతం సంగీత ప్రియులకు హుషారెత్తించింది. ఈ సంధర్భంగా కమల్ హాసన్ నటించిన పలు చిత్రాల్లోని పాటలను గాయకుడు మహమ్మద్ ఖాన్ ఆకాసం నీ హద్దుర, మనసు పలికే మౌనగీతం వింటూ తకిట తడిమి అంటూ కుర్రాళోయ్ కుర్రాళ్లు అందరూ వచ్చి తొలివలపు తొందరల్లో టెలిఫోన్ ధ్వనిలా నవ్వి మేరే జీవన్ సాథి అంటూ కమ్మని ఈ లేఖ రాసి హైలెస్సో హైలెస్సో అంటూ వే వేల గోపెమ్మలు వేదం అణువణువూనా నాదం అంటుండగా కన్నె పిల్లవని కన్నులున్నవని ఓ మరియా భలే భలే మగాడివోయ్ అంటుండగా అబ్బో నేరేడుపళ్ళు వున్న చిన్నారి పొన్నారి కిట్టయ్యా ఆ పొన్న నీడలో వుంటూ సువ్వి సువ్వి సువ్వాలమ్మ సీతమ్మ అందాలు అంటూ మధుర రవళి పాడుతూ సంధ్యారాగపు సరిగమలు మహమ్మద్ ఖాన్ మధురంగా ఆలపించారు.

# పదో వార్డ్ లో టిడిపి సభ్యత్వ నమోదు





ఆరిలోవ, నవంబర్, 24, ప్రభాతవార్త

తూర్పు నియోజకవర్గం పరిధిలో గల స్థానిక పదో వార్డ్ లో ఆదివారం తూర్పు శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు ఆదేశాల మేరకు వార్డు కార్పొరేటర్ మద్దిల రామలక్ష్మి ఆధ్వర్యంలో ఆదివారం సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా సభ్యత్వ నమోదు చేసుకోవాలని, వంద రూపాయలు చెల్లించి సభ్యత్వం పొందిన ప్రతి ఒక్కరికి కూడా 5 లక్షలు ఇన్సూరెన్స్ సదుపాయం కలుపుకొని వారి పిల్లలు చదువు సహకారానికి అందించబడుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు ఇంచార్జ్ మద్దిల రాజశేఖర్, మద్దిల రాజేష్, సిహెచ్ సత్యనారాయణ, చోడిగింజ అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

# వాకర్స్‌క్లబ్ ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన!

జగదాంబ, నవంబర్, 24, ప్రభాతవార్త





వృందా హాస్పిటల్ సౌజన్యంతో వాకర్స్ పార్కు సభా వేదికపై మురళీనగర్ వాకర్స్ క్లబ్ నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఈ శిబిరంలో 193 మంది పాల్గొని బీపీ, మధుమేహ పరీక్షలను , 62 మందికి గుండె సంబంధిత ఈసీ జీ వంటి ప్రాధమిక పరీక్షలను నిర్వహించి అవసరార్థులకు ఉచితంగా మందులను అందజేసి తగిన సూచనలను అందించారు. ఈ శిబిరంలో వృందా హాస్పిటల్ అధినేత డా.వంశీధర్ పుత్రేవు కేన్సర్ వ్యాధులపై వ్యక్తిగత సలహాలు అందించి, ముందస్తు పరీక్షల ప్రాముఖ్యతను వివరించారు. డా..పి.విజయలక్ష్మి కేన్సర్ సంబంధిత వ్యాధులపై చికిత్సా మార్గదర్శకాలను సూచిస్తూ కేన్సర్ పై ఉన్న అనేక సందేహాలను నివృత్తి చేశారు. డా. వి .అచ్యుత రామయ్య ఎముకల వ్యాధులు మరియు వాతవ్యాధుల చికిత్సకు ఉపయోగపడే సాధారణ చిట్కాలను వివరించారు. డా.ఎన్ . సంజన సాధారణ వ్యాధులపై తగిన వైద్య సూచనలు అందించారు. ఈ శిబిరం విజయవంతం కావడంలో సహకరించి, ఉచిత సేవలందించిన వృందా హాస్పిటల్ వైద్య బృందాన్ని, మార్కెటింగ్ మేనేజర్ ఎన్. తేజ లను వాకర్స్ క్లబ్ అధ్యక్షులు పల్లా చంద్రమౌళి, కార్యదర్శి పి.చెల్వరాజు, చొల్లంగి ప్రసాదరావు, జాలీ వాకర్ ఎన్.ప్రకాశరావు తదితరులు ఘనంగా సత్కరించి జ్ఞాపికలను అందజేశారు. ఈ శిబిరంలో క్లబ్ కార్యవర్గ సభ్యులు జి.విజయలక్ష్మి, టి.వి.రమణ, వడ్డాది అప్పారావు, సురెడ్డి శ్రీనివాసరావు పూర్వాధ్యక్షులు నిమ్మగడ్డ బుచ్చయ్య, రాళ్ళపల్లి సత్యనాధం,కె.ద్వారకానాథ్, వాకర్స్ హెల్త్ క్లబ్ అధ్యక్షులు సి హెచ్. శ్రీనివాసరాజు పాల్గొన్నారు.

# ఆధ్యాత్మికంగా కార్తీక సమారాధన

జగదాంబ, నవంబర్, 24, ప్రభాతవార్త



మహానగర విశాఖ పరిధిలో గల శ్రీ కుసుమ హరనాధ ఆశ్రమంలో ఆశ్రమ కమిటీ వారి ఆధ్వర్యంలో కార్తీక మాసం సందర్భంగా కార్తీక సమారాధన ఘనంగా జరిగింది . ముందుగా మందిరంలో వేంచేసి ఉన్న ప్రేమమూర్తులు శ్రీ కుసుమహరనాధులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు . ఎం విజయలక్ష్మి కామేశ్వరిచే సంకీర్తన మరియు భక్తులచే సామూహికంగా షోడసాక్షరి నామ సంకీర్తన , భక్తి గీతాలాపన జరిగింది . ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎం వి రాజశేఖర్ ఆధ్యాత్మిక ప్రసంగం ద్వారా భగవన్నామస్మరణ యొక్క విశిష్టతను కార్తీక మాస ప్రాముఖ్యతను తెలిపారు . వేడుకగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఆశ్రమ అధ్యక్షులు బివి బాబాజీ , కార్యదర్శి ఆర్ వి ఎస్ రమేష్ , సహాయ కార్యదర్శి కే మంగరాజు , తదితరులు పాల్గొన్నారు .

# డాక్టర్ ఈతలపాక సుజాతకు పలువురి సత్కారం



జగదాంబ, నవంబర్, 24, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్సీ మాదిగ కార్పోరేషన్ డైరెక్టర్ గానియమితులైన డా.ఈతలపాక సుజాతకు పలువురు శాలువ కప్పి సత్కరించారు. సత్కరించిన వారిలో మాదిగ సంఘం నాయకులు కోడి నాని, కె.మోహన్ రావు, కె.రాము, కె.రమణ, కోడి అప్పలకొండ తదితరులు పాల్గొన్నారు.

# రోటరీ క్లబ్ వైజాగ్ కపుల్స్ దాతృత్వం

జగదాంబ, నవంబర్, 24, ప్రభాతవార్త



మండల్ పరిషత్ ప్రైమరీ పాఠశాల మరుగుదొడ్ల నిర్మాణానికి సహాయం.. పది రోజుల్లో ప్రారంభించిన వైనం . రోటరీ క్లబ్ వైజాగ్ కపుల్స్ సభ్యులు మరోసారి తమ దాతృత్వాన్ని చాటుకున్నారు. రోటరీ క్లబ్ వైజాగ్ కపుల్స్ ఆధ్వర్యంలో ఆర్ ఆర్ ఆర్ మిషన్ లో భాగంగా సాగర్ నగర్ లో మండల పరిషత్ ప్రైమరీ పాఠశాలకు ఉచితంగా మరుగుదొడ్ల నిర్మాణాన్ని చేపట్టారు. ఆరు నూతన టాయిలెట్ నిర్మాణం చేపట్టి ఆదివారం ప్రారంభించారు. రోటరీ క్లబ్ వైజాగ్ కపుల్స్ డిస్టిక్ గవర్నర్ ఆర్ టి ఎన్ ఎం.వెంకటేశ్వరరావు ముఖ్యఅతిథిగా హాజరై వీటిని ప్రారంభించారు. రోటరీ క్లబ్ వైజాగ్ కపుల్స్ ప్రెసిడెంట్ ధర్మేంద్ర వారాడ, సెక్రటరీ శ్రావణి చిట్టూరి తో కలిసి పాఠశాల ఆవరణ మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవల కాలంలో పాఠశాలను సందర్శించడం జరిగిందని అయితే పాఠశాలలో మౌలిక వసతుల్లో భాగంగా విద్యార్థులకు టాయిలెట్లు సరిగ్గా లేకపోవడంతో వారి అభిప్రాయం మేరకు తక్షణమే స్పందించి టాయిలెట్ నిర్మాణం చేపడతామని తెలియజేశారు. రూ 1.2 లక్షలతో నిర్మించిన టాయిలెట్ ను విద్యార్థులకు అందుబాటులో తీసుకు రావడం జరిగింది అన్నారు. ఇప్పటికే రోటరీ వైజాగ్ కపుల్స్ ఆధ్వర్యంలో అనేక కార్యక్రమాలు నిర్వహించమని తెలియజేశారు.

# నైతిక విలువలతో కూడిన విద్యను అందించాలి





ఆనందపురం, నవంబర్, 24, ప్రభాతవార్త

నైతిక విలువలతో కూడిన విద్యను అందించిన నాడే విద్యార్థులు ఉత్తమ పౌరులుగా తయారవుతారని ఆనందపురం విద్యుత్ సబ్ స్టేషన్ ఏఈ కే.సురేష్ కుమార్ చెప్పారు. మండలంలోని గుడిలోవ విజ్ఞాన్ విహార్ ఆధ్వర్యంలో జరిగిన సరస్వతి విద్యా విహార వార్షికోత్సవంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ భక్తి, అంకిత భావం వంటి అంశాలపై చక్కని శిక్షణ అందించడంతో విద్యార్థుల్లో పరివర్తన కలుగుతుందన్నారు. జరిగింది. బ్యాంకు అఫ్ ఇండియా మేనేజర్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ దేశ భవిష్యత్తు నిర్మాణం విద్యార్థుల చేతిలో ఉందని అందుకు విజ్ఞాన్ విహార్ వంటి సంస్థలు దోహద పడుతున్నాయని చెప్పారు. విజ్ఞాన విహార కార్యదర్శి జి.సుబ్రహ్మణ్యేశ్వర రావు మట్లాడుతూ నైతిక విలువలతో కూడిన విద్యతో పాటు మానసిక, శారీరిక, ఆధ్యాత్మికత, సంస్కృతి సంప్రదాయాలు, పండుగలు గురించి విద్యార్థులకు వివరిస్తున్నామని చెప్పారు. ఈ సందర్భంగా విద్యార్దులు ప్రదర్శించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతలను విశేషంగా అలరించాయి.


వివరాలు 6లో..

స్టీల్‌ప్లాంట్‌పై ప్రధాని స్పష్టమైన ప్రకటన చేయాలి


వివరాలు 8లో..

ఘనంగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్ జన్మదిన వేడుకలు



## ఈనెల 29న విశాఖలో..

## ప్రధానమంత్రి పర్యటన..

సభ ఏర్పాట్లు, రోడ్ షో నిర్వహణ తదితర అంశాలపై ప్రజాప్రతినిధులతో కలెక్టర్ సమీక్ష



విశాఖపట్నం, నవంబర్, 24, ప్రభాతవార్త

ఈ నెల 29వ తేదీన దేశ ప్రధాని నరేంద్ర మోదీ పర్యటన దాదాపు ఖరారైన నేపథ్యంలో జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ స్థానిక ప్రజా ప్రతినిధులు, వివిధ విభాగాల ఉన్నతాధికారులతో కలిసి కలెక్టరేట్ మీటింగు హాలులో ఆదివారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. రోడ్ షో నిర్వహణ, ఏయూ ఇంజనీరింగ్ కళాశాలలో సభ నిర్వహణ, ప్రజల సీటింగ్ ఏర్పాట్లు, రవాణా సదుపాయం తదితర అంశాలపై విశాఖపట్టణం ఎంపీ ఎం. శ్రీభరత్, పశ్చిమ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ గణబాబు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు, ఉత్తర ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు, పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్ బాబు, అధికారులతో సుదీర్ఘంగా చర్చించారు. ఉత్తరాంధ్ర జిల్లాల నుంచి వచ్చే వీఐపీల రాక, ప్రధాన మంత్రికి స్వాగతం ఏర్పాట్లు, రోడ్ షో, ప్రజలకు తాగునీరు, ఆహారం, ఇతర కనీస వసతుల కల్పన తదితర అంశాలపై ప్రజా ప్రతినిధులు, అధికారులు సలహాలు, సూచనలు అందజేశారు. ప్రధాన మంత్రి పర్యటనకు సంబంధించిన అంశాలపై ముందుగా జిల్లా

మిగిలింది 8లో..

# ప్రేమోన్మాది వేధింపులకు యువతి బలి



- విద్యావాలంటీర్‌గా పనిచేస్తున్న కాగితాల రాశి వెంటపడి వేధిస్తున్న పిల్లి రాజు
- గత కొన్నేళ్లుగా సాగుతున్న వేధింపుల పర్వం
- ఆత్మహత్యే శరణ్యం అని భావించిన రాశి
- పురుగులమందు తాగిన రాశి.. మృత్యువుతో పోరాడుతూ ఆసుపత్రిలో మృతి
- కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్న పోలీసులు





విశాఖపట్నం, నవంబర్, 24, ప్రభాతవార్త

విశాఖ జిల్లా భీమిలి మండలం మజ్జివలస గ్రామంలో దారుణం చోటు చేసుకుంది. ఒక ప్రేమోన్మాది వేధింపులు భరించలేక యువతి ఆత్మహత్యకు పాల్పడింది. ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఈ ఘటన ప్రకారం... కాగితాల రాశి డిగ్రీ వరకూ చదివి ప్రస్తుతం స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాలలో విద్య వాలంటీరుగా పనిచేస్తోంది. మజ్జివలస గ్రామానికే చెందిన పిల్లి రాజు అనే యువకుడు.. ప్రేమ పేరుతో రాశి వెంట పడుతున్నాడు.

- వార్త 8లో..

## రాష్ట్ర వ్యాప్తంగా దేశం యువ నాయకుడు

## విజయ్ జన్మదిన వేడుకలు

పలు జిల్లాల్లో అట్టహాసంగా వేడుకలు



విశాఖ సిటీలో విజయ్ జన్మదిన వేడుకలు

వివరాలు 8లో..



పాయకరావుపేటలో విజయ్ జన్మదిన వేడుకలు

## ఫీజుల విషయంలో విద్యార్థులను ఇబ్బంది పెట్టవద్దు

విద్యా సంస్థలకు జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ హెచ్చరిక



విశాఖపట్నం, నవంబర్, 24, ప్రభాతవార్త

ఫీజుల చెల్లింపు విషయంలో విద్యార్థులను ఇబ్బంది పెట్టరాదని, అలా చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని విద్యా సంస్థల నిర్వాహకులను జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ హెచ్చరించారు. బకాయిల చెల్లింపు ఇతర అంశాలపై రాష్ట్ర ప్రభుత్వం పాలసీ పరమైన నిర్ణయం తీసుకుంటుందని ఆదివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఫీజు రియింబర్స్మెంట్ చేయడానికి అన్ని ఏర్పాట్లు చేసిందని వెల్లడించారు. విద్యార్థులు ఫీజులు చెల్లించలేదన్న కారణంతో యాజమాన్యాలు విద్యార్థులను

మిగిలింది 8లో..



## సందర్శిత ప్రాంతాల్లో హోరెత్తిన పర్యాటకులు

మిగిలింది 10లో..



## వైసీపీకి భారీ షాక్ ..

## వైసీపీ నుంచి జనసేనలో భారీ చేరికలు...

మాజీ ఎంపీటీసీ, మాజీ పాల సొసైటి అధ్యక్షుడు, ఇద్దరి పాల సొసైటి డైరెక్టర్లు, వార్డు మెంబర్ చేరిక..

వివరాలు 8లో..

## ఇది ఎన్డీఏ ప్రభుత్వం.. చిత్తశుద్ధికి నిదర్శనం

ఎంపీ శ్రీభరత్



విశాఖపట్నం, నవంబర్, 24, ప్రభాతవార్త

దక్షిణ కోస్తా రైల్వే జోన్ స్థాపనకు సంబంధించి టెండర్లు ఆహ్వానించనున్నట్లు రైల్వే శాఖ మంత్రి శ్రీ అశ్విని వైష్ణవ్ గారు "ఎక్స్" ద్వారా వెల్లడించారు. ఈ సందర్భంగా విశాఖపట్నం పార్లమెంట్ సభ్యులు శ్రీభరత్ గారు మాట్లాడుతూ, "ఈ

మిగిలింది 8లో..



## 20 వ వార్డు తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు

విశాఖపట్నం, నవంబర్, 24, ప్రభాతవార్త

ఈరోజు ఉదయం 20 వ వార్డు తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం లో భాగంగా బైరెడ్డి పోతన్న రెడ్డి ఆధ్వర్యంలో శివాజిపాలెం పరిసర ప్రాంతాల్లో సభ్యత్వ నమోదు కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో బొట్టా వెంకట రమణ, పీతల అఖిల్, కంబాపు శివారెడ్డి, కాతున, బుజ్జి, ఒమ్మి అప్పారావు తదితరులు పాల్గొన్నారు.



## జిసిసి చైర్మన్ కిడారి శ్రావణ్‌కుమార్‌కు అడుగడుగునా ఘన స్వాగతం

- మొదటి సారి పర్యటనలో హారతులు..సత్కారాలతో శ్రావణ్ కుమార్‌కు మహిళలు ఘన స్వాగతం
- భారీ వాహనాలతో విశాఖ నుంచి పాడేరు వరకూ ర్యాలీ
- అమ్మవారిని దర్శించుకున్న చైర్మన్ కిడారి
- తండ్రికి ఘన నివాళి

వివరాలు 8లో..

### ఘనంగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి

## చింతకాయల విజయ్ జన్మదిన వేడుకలు

**ఎలమంచిలి, నవంబర్, 24, ప్రభాతవార్త**

ఎలమంచిలి నియోజకవర్గం, మునగపాక మండలం, మగపాక గ్రామ శాఖ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్ గారి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. మునగపాక మండలంలో ఉన్న అన్ని గ్రామాల తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొని కేక్ కట్ చేసి చింతకాయల విజయ్ గారికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కర్రి సాయికృష్ణ గారు, తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి దాడి ముసలి నాయుడు గారు, తెలుగు యువత నియోజకవర్గ అధ్యక్షుడు పెంటకోట విజయ్, మునగపాక తెలుగుదేశం పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు దాడి శివ, పెంటకోట శ్రీరామ్మూర్తి, విల్లూరి నర్సింగరావు,దాడి భీమ నాయుడు, మద్దాల కృష్ణ, బొడ్డి శివ, ఎం.వి.ఆర్ నాయుడు,దాడి జగన్నాధరావు,దొడ్డి రమేష్,మల్ల నర్సింగరావు, దాడి శ్రీనివాసరావు,జెత్తి నాయుడు,మల్ల శేష, సూరిసెట్టి నాయుడు, కాండ్రేగుల శంకర్, దొడ్డి బుజ్జి, బిశెట్టి నాగేష్, గన్నవతుల అమృతరావు, సూరిశెట్టి శివాజీ, ఆడారి కన్నారావు, విల్లూరి సాయిరాం, దేవత నాయుడు, సూరిశెట్టి తప్పులనాయుడు, వెలగా మురళి తదితరులు పాల్గొన్నారు.

### వైసీపీకి భారీ షాక్ ..

## వైసీపీ నుంచి జనసేనలో భారీ చేరికలు...

**మాజీ ఎంపీటీసీ, మాజీ పాల సొసైటి అధ్యక్షుడు, ఇద్దరి పాల సొసైటి డైరెక్టర్లు, వార్డు మెంబర్ చేరిక..**



**ఎలమంచిలి, నవంబర్, 24, ప్రభాతవార్త**

మండలంలో వైసీపీ భారీ షాక్ తగిలింది. పద్మనాభరాజు పేట, బయ్యవరం గ్రామాలకు చెందిన మాజీ ఎంపీటీసీ బంధం రామకృష్ణ, విశాఖ డెయిరీ పాల సొసైటి మాజీ అధ్యక్షుడు, బయ్యవరం గ్రామ వైసీపీ అధ్యక్షుడు, వార్డు మెంబర్ భర్త అయిన కరిరెడ్డి జోగారావు, బయ్యవరం వార్డు మెంబర్ ముక్కుర్తి అప్పలనాయుడు, వైసీపీ సచివాలయ కన్వీనర్ చంద్రగిరి నాని, విశాఖ డెయిరీ పాల సొసైటి డైరెక్టర్లు జెర్రిపోతుల రమణ, మొగిలి నరసయ్య బయ్యవరం గ్రామ వైసీపీ కార్యదర్శి నక్కన అయ్యప్పస్వామి తో పాటు సుమారు ఎనభై మంది వైసీపీని వీడి జనసేన తీర్థం పుచ్చుకున్నారు. వీరంతా ముందుగా పీఎస్ఆర్ పేట నుంచి ఎలమంచిలి జనసేన పార్టీ కార్యాలయం వరకు బైకులపై ర్యాలీగా వెళ్లారు. అనంతరం వీరంతా వైస్ ఎంపీపీ రాజాన శేషు, జనసేన మండల అధ్యక్షుడు అన్నం బాబాజీ ఆధ్వర్యంలో పీఎస్ఆర్ పేట గ్రామానికి చెందిన జనసేన పార్టీ మండల ప్రధాన కార్యదర్శి నానాజీ, బయ్యవరం గ్రామానికి చెందిన జనసేన పార్టీ ఉపాధ్యక్షుడు కంబాల భాగ్యారావు సమక్షంలో జనసేన లో చేరారు. వైసీపీ నుంచి వచ్చిన వారందరికీ ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ పార్టీ కండువాలు వేసి జనసేనలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ఉత్తరాంధ్ర వ్యవహారాల ఇన్చార్జి సుందరపు సతీష్ కుమార్, జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి లాలం సోమునాయుడు, జనసేన మండల కోశాధికారి డి భగవాన్, బయ్యవరం జనసేన అధ్యక్షుడు ఎడ్ల నానాజీ, దాసరి గోవింద్, మొగ్గ అప్పారావు, చంద్రగిరి శ్రీను, జెర్రిపోతుల రామారావు, హనుమంతు శ్యామ్, మొల్లి అప్పారావు, ఎడ్ల కోటేశ్వరరావు, మొగిలి దుర్గారావు, రాయవరపు నరసింగరావు, బంధం బాబు, కోడూరి శ్యామ్, కొయ్య అప్పారావు, యందమూరి నాని, కలిగల్ల శ్రీను, పప్పల చిరంజీవి, చంద్రగిరి సతీష్, హనుమంతు రాజేష్, పులి సాయి, కర్రి లోకేష్, కర్రి వెంకటేష్, సమ్మంగా కాంతారావు, తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 29న విశాఖలో.. ప్రధానమంత్రి పర్యటన

(మొదటి పేజీ నుంచి)

కలెక్టర్ వివరించారు. కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి, రాష్ట్ర గవర్నర్, ఉప ముఖ్యమంత్రి వస్తున్నారు కావున వారు ఉండేందుకు బస ఏర్పాట్లపై చేపట్టవలసిన ప్రాథమిక చర్యలను వెల్లడించారు. గవర్నర్ నోవాటెల్, ముఖ్యమంత్రి పోర్టు గెస్ట్ హౌస్ లో ఉండేందుకు ప్రాథమికంగా చర్యలు తీసుకున్నట్లు పేర్కొన్నారు. ఈ నెల 29వ తేదీ సాయంత్రం ప్రధాన మంత్రి ఐఎన్ఎస్ డేగాకు చేరుకొని అక్కడ నుంచి రోడ్డు మార్గం లేదా వాయు మార్గం ద్వారా ఏయూ ఇంజినీరింగ్ కళాశాల మైదానానికి చేరుకుంటారని, అక్కడ ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ప్రజలను ఉద్దేశించి మాట్లాడతారని వివరించారు. వివిధ అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, పూర్తైన ప్రాజెక్టులకు ప్రారంభోత్సవాలు ఉంటాయని తెలిపారు. ఎయిర్ పోర్టు నుంచి రోడ్ మార్గం ద్వారా వచ్చినట్లయితే టైకూన్ జంక్షన్ నుంచి ఎస్పీ బంగ్లా వరకు ప్రధాని రోడ్ షో ఉండొచ్చని పేర్కొన్నారు. దీనికి సంబంధించి ప్రాథమికంగా జిల్లా యంత్రాంగం నుంచి చర్యలు చేపడతున్నట్లు ప్రజా ప్రతినిధులకు వివరించారు. కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి ప్రజాప్రతినిధులు, అధికారులు సహకారం అందించాలని కలెక్టర్ ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.

**ప్రధాని పర్యటన షెడ్యూల్, కార్యక్రమాల నిర్వహణ**

ప్రాథమిక షెడ్యూల్ ప్రకారం విశాఖపట్టణం ఏయూ ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహించే బహిరంగ సభ, రోడ్ షో పర్యటన సందర్భంగా ఈ నెల 29వ తేదీ సాయంత్రం 3.40 గంటలకు వాయు మార్గం ద్వారా ఐఎన్ఎస్ డేగాకు చేరుకుంటారు. అక్కడ నుంచి రోడ్డు మార్గం ద్వారా కాన్వెంట్ జంక్షన్, రైల్వే స్టేషన్, సంపత్ వినాయక్ టెంపుల్, టైకూన్, సిరిపురం జంక్షన్ మీదుగా ఎస్పీ బంగ్లా రోడ్డు నుంచి ప్రధాన వేదిక వద్దకు 4.40 గంటలకు వస్తారు. ఈ క్రమంలో టైకూన్ జంక్షన్ నుంచి ఎస్పీ బంగ్లా వరకు 500 మీటర్ల మేర రోడ్ షో నిర్వహిస్తారు. ప్రజలకు అభివాదం చేసుకుంటూ ప్రధాని బహిరంగ సభకు చేరుకుంటారు. అక్కడ నిర్దేశించి కార్యక్రమంలో 4.45 నుంచి 5.00 గంటల వరకు రాష్ట్ర గవర్నర్, రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రులతో కలిసి వివిధ ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేస్తారు. ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి ప్రసంగాల అనంతరం 5.25 నుంచి 5.43 గంటలకు ప్రధాన మంత్రి ప్రజలను ఉద్దేశించి మాట్లాడతారు. తదుపరి 5.45 గంటలకు సభా వేదిక నుంచి ఎయిర్ పోర్టుకు తిరుగుపయనమవుతారు. పోలీస్ కమిషనర్ శంకబ్రత బాగ్చీ, జీవీఎంసీ కమిషనర్ పి. సంపత్ కుమార్, జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్, జిల్లా రెవెన్యూ అధికారి బీహెచ్ భవానీ శంకర్, ఆర్డీవోలు పి. శ్రీలేఖ, సంగీత్ మాధుర్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ఇది ఎన్డీఏ ప్రభుత్వం.. చిత్తశుద్ధికి నిదర్శనం : ఎంపీ శ్రీభరత్

నిర్ణయం ఎన్డీఏ ప్రభుత్వ చిత్తశుద్ధిని ప్రతిబింబిస్తోంది. దక్షిణ కోస్తా రైల్వే జోన్ త్వరలోనే ఒక వాస్తవంగా మారబోతోంది. ఇది ఉత్తరాంధ్ర ప్రజల దీర్ఘకాలిక ఆకాంక్షలను నెరవేర్చడమే కాకుండా, ప్రాంతీయ అభివృద్ధికి, మెరుగైన రవాణా మార్గాలకు, మరియు కొత్త ఉద్యోగ అవకాశాలకు దారితీస్తుంది," అని వ్యాఖ్యానించారు. ఈ జోన్ స్థాపనలో కీలక పాత్ర పోషించిన గౌరవనీయ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారికి, ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ గారికి శ్రీభరత్ గారు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కలను సాకారం చేయడంలో ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారి మరియు రైల్వే శాఖ మంత్రి శ్రీ అశ్విని వైష్ణవ్ గారి నాయకత్వాన్ని కొనియాడారు. ఈ జోన్ ద్వారా ఉత్తరాంధ్రకు భారీ ఆర్థిక ప్రయోజనాలు అందుతాయి. మెరుగైన రవాణా సౌకర్యాలు, కొత్త వాణిజ్య అవకాశాలు, మరియు వేలాది ఉద్యోగాలు సృష్టించబడతాయి. ఈ నిర్ణయం ఉత్తరాంధ్ర ప్రాంత అభివృద్ధికి ఒక కీలకమైన అడుగుగా నిలుస్తుందని ఎంపీ శ్రీభరత్ గారు అభిప్రాయపడ్డారు

## ప్రేమోన్మాది వేధింపులకు యువతి బలి

(మొదటి పేజీ నుంచి)

ఇది చాలా ఏళ్లుగా జరుగుతోంది. బాధితురాలు రాశి ఇన్నాళ్లూ అతను పెట్టే టార్చర్ భరిస్తూ వచ్చింది. అయితే ఈ మధ్య రాజు వేధింపులు తారస్థాయికి చేరడంతో రాశి... ఈ నరకం భరించడం కన్నా మరణమే మేలని భావించింది. పొలానికి చల్లే పురుగుమందును తాగేసింది. రాశి పురుగుల మందు తాగిన విషయం గమనించిన తల్లిందండ్రులు ఆమెనుం చికిత్స నిమిత్తం ఎన్ఆర్ఐ ఆసుపత్రికి తరలించారు. అయితే ఆమె మృత్యువుతో పోరాడి చివరకు కన్ను మూసింది. ఈనెల 21న గురువారం రాశి మృతి చెందింది. 22వ తేదీన రాశి అంత్యక్రియలు వారి కుటుంబ సభ్యులు స్వగ్రామమైన మజ్జి వలసలోనే నిర్వహించారు. బాధితురాలి కుటుంబ సభ్యులు, బంధువుల ఫిర్యాదు మేరకు రాజును పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మొదట్లో ఈ కేసును బయటకు రానివ్వకుండా దాచిపెట్టే ప్రయత్నం చేశారు. అయితే బాధితుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. ప్రస్తుతం రాజు రిమాండ్‌లో ఉన్నాడు. ఈ ఉదంతం గురించి తెలిసిన వారంతా తీవ్రంగా మండి పడుతున్నారు. ఒక యువతీ ప్రాణాలు తీసుకునేంతగా ఆమెను వేధించిన రాజకు కఠిన శిక్ష విధించాలని డిమాండ్ చేస్తున్నారు.

## ఫీజుల విషయంలో విద్యార్థులను ఇబ్బంది పెట్టవద్దు

(మొదటి పేజీ నుంచి)

తరగతులకు అనుమతించకపోవటం, హాల్ టికెట్లు జారీ చేయకపోవటం, పరీక్షలు రాయనీయక పోవటంలాంటి చర్యలకు పాల్పడితే ఉపేక్షించేది లేదని, సంబంధిత విద్యా సంస్థలపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రతి విద్యార్థి పరీక్షలు రాయడానికి విద్యాసంస్థలు అవకాశం కల్పించాలని, విద్యా సంవత్సరం వృథా కాకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ నిబంధనలు ప్రభుత్వ, ప్రైవేట్, ఎయిడెడ్, కార్పొరేట్ వంటి అన్ని సంస్థలకు వర్తిస్తుందని కలెక్టర్ ప్రకటనలో స్పష్టం చేశారు. జిల్లాలోని విద్యా సంబంధిత అన్ని శాఖల అధికారులు ఈ విషయంలో జాగ్రత్త వహించాలని, పూర్తి స్థాయి పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు.

### రాష్ట్ర వ్యాప్తంగా దేశం యువ నాయకుడు

# విజయ్ జన్మదిన వేడుకలు



కమలాపురం నియోజకవర్గంలో పుట్టినరోజు వేడుకలు



అనంతపురం జిల్లాలో



నంద్యాల నియోజకవర్గంలో

**అనకాపల్లి, నవంబర్, 24, ప్రభాతవార్త**

స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు తనయుడు, పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విజయ్ జన్మదిన వేడుకలు రాష్ట్ర వ్యాప్తంగా పార్టీ శ్రేణులు అట్టహాసంగా నిర్వహించారు. అన్ని చోట్లా పలు సేవా కార్యక్రమాలు చేపట్టారు. రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద పెద్ద నాయకులకు మాత్రమే నిర్వహిస్తారు. రాష్ట్ర వ్యాప్తంగా విజయ్ జన్మదిన వేడుకలు జరపడానికి కారణముంది. వైసీపీ హయాంలో ప్రజా సమస్యలపై గళం విప్పిన దేశం నాయకులపై దాడులు, అక్రమ కేసులు బనాయించేవారు. పోరాడాలనే కసి ఉన్నప్పటికీ దన్నుగా నిలిచే నాయకులు లేని సమయంలో విజయ్ వారికి అండగా నిలిచారు. తెలుగు దేశం పార్టీ సోషల్ మీడియా సారధిగా కీలక బాధ్యత చేపట్టారు. ఏ జిల్లాలో అయిన పార్టీ శ్రేణులపై దాడులు జరిగితే సోషల్ మీడియా ద్వారా ప్రజల్లోకి తీసుకు వెడుతున్న విజయ్ వైసీపీ ప్రభుత్వానికి కంట్లో నలుసులా మారారు. ఎక్కడ నుంచి కార్యకలాపాలు జరుగుతున్నాయో ఆ జాడను వైసీపీ ప్రభుత్వం పసిగట్టలేకపోయింది. విజయ్ సాగించిన పోరాటం యువతలో పెద్ద క్రేజ్ ను తీసుకువచ్చింది.

**విజయ్ వెనుక పెద్ద ఐటీడీపీ**

యువ సైన్యం ఏర్పడింది. విజయ్ సాగించిన పోరాటం చంద్రబాబు, లోకేష్ ను సైతం ఆశ్చర్యచకితులను చేసింది. రాష్ట్రంలో ఐటీడీపీ ని బలోపేతం చేయడమే కాక కష్టకాలంలో కేడర్ కు పెద్ద దిక్కుగా మార్చిన క్రెడిట్ విజయ్ దే. అలాగే పార్టీ కోసం విజయ్ చేసిన త్యాగాలు కూడా ఉన్నాయి. గతంలో అనకాపల్లి ఎంపీ సీటును విజయ్ ఆశించారు. సామాజిక సమీకరణల కారణంగా విజయ్ కు సీటు దక్కలేదు. గత ఎన్నికల్లో మరోసారి విజయ్ దే సీటు అని అంతా భావించారు. ఈసారి కూటమి పొత్తు కారణంగా సీటు దక్కలేదు. తెలుగు దేశం పార్టీ కోసం అయ్యన్న కుటుంబం పడిన కష్టాలు అందరికీ తెలిసిందే. ఎన్ని కేసులు నమోదు చేసినా తగ్గేదెలే అంటూ ఈ కుటుంబం చేసిన పోరాటం రాష్ట్రంలో ప్రత్యేక గుర్తింపును తీసుకువచ్చింది.

**రాష్ట్ర వ్యాప్తంగా జన్మదిన వేడుకలు....**

ఉత్తరాంధ్ర జిల్లాల్లో విజయ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. అలాగే నంద్యాలలో పార్లమెంటు ఐటీడీపీ అధ్యక్షుడు దూదేకుల నరేష్ బాబు ఆధ్వర్యంలో జరిగాయి. పీలేరు నియోజకవర్గంలో ఐటీడీపీ నియోజకవర్గం అధ్యక్షుడు ఎస్పీ సబ్బీర్ హూస్సేన్, షేక్ బాబ్జీ ఆధ్వర్యంలో జరిగాయి. తిరువూరు నియోజకవర్గంలో ఎమ్మెల్యే కొలికిపూడి శ్రీనివాసరావు కేక్ కట్ చేసి అట్టహాసంగా నిర్వహించారు. అనంతపురం జిల్లాలో కూడా ఐటీడీపీ



పీలేరు నియోజకవర్గంలో

ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. కమలాపురం నియోజకవర్గంలో ఐటీడీపీ టీం నాయకులు ఆది శివానంద , మదన్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు జరిగాయి. అలాగే అనకాపల్లి జిల్లాలో చోడవరం, మునగపాక, పాయకరావుపేట, అనకాపల్లి, నక్కపల్లి, నర్సీపట్నం ప్రాంతాలలో జన్మదినం సందర్భంగా ఆసుపత్రులలో రోగులకు పండ్లు, రొట్టెలు పంచారు. వృద్ధ ఆశ్రమంలో వృద్ధులకు రగ్గులు, దుప్పట్లు, పండ్లు పంపిణీ చేశారు.



కుప్పం నియోజకవర్గంలో..

### జిసిసి చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్

## అడుగడుగునా ఘన స్వాగతం

**పాడేరు, నవంబర్, 24, ప్రభాతవార్త**



గిరిజన సహకార సంస్థ (జి సి సి )రాష్ట్ర చైర్మన్ గా భాధ్యతలు స్వీకరించి తొలి సారిగా పాడేరు లో పర్యటించిన కిడారి శ్రావణ్ కుమార్ కు అడుగడుగునా స్వాగతం పలుకుతూ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు, మహిళలు చైర్మన్ శ్రావణ్ కుమార్ కు బ్రహ్మరథం పట్టారు.ముఖ్యంగా మహిళలు దారిపొడవునా స్వాగతం పలుకుతూ పూలదండలు వేస్తూ విజయ తిలకం దిద్దుతూ ఘనంగా స్వాగతం పలికారు.గిరిజన సహకార సంస్థ (జి సి సి ) రాష్ట్ర చైర్మన్ గా మొదటి సారిగా పాడేరు పర్యటనకు వచ్చిన చైర్మన్ శ్రావణ్ కుమార్ వెంట వందకుపైగా వాహనాల్లో భారీ ర్యాలీగా పాడేరు వచ్చారు.ముందుగా పాడేరు ఘాట్ రోడ్డులో ఉన్న శ్రీ మో ద కొండమ్మ అమ్మవారి పాదాలు చైర్మన్ శ్రావణ్ దర్శించు కున్నారు.అక్కడ టిడిపి శ్రేణులు భారీ గా శ్రావణ్ కుమార్ కు స్వాగతం పలికారు.పాదాలు దర్శనం అనంతరం భారీ ర్యాలీగా వస్తున్న శ్రావణ్ కుమార్ కు మినుములూరు గ్రామంలో స్థానిక సర్పంచ్ లంకెల చిట్టెమ్మ ఆద్వర్యంలో మహిళతో ఘన స్వాగతం పలికారు.అక్కడ నుంచి ర్యాలీగా పాడేరు శ్రీ మోద కొండమ్మ అమ్మవారి ఆలయానికి చేరుకుని జి సి సి చైర్మన్ శ్రావణ్ కుమార్ అమ్మవారిని దర్శించుకున్న శ్రావణ్ పేరిట ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలను ప్రధాన అర్చకులు సుబ్రమణ్యం శర్మ అందజేసి ఆశీర్వదించారు.అనంతరం చైర్మన్ శ్రావణ్ కు పార్టీ శ్రేణులు,ఆలయ కమిటీ శాలువాలు కప్పి అమ్మవారి చిత్రపటాన్ని అందజేసి ఘనంగా సత్కరించారు.అనాథకు ముందు స్వర్గీయ ఎన్టీర్ విగ్రహానికి శ్రావణ్ కుమార్ పూలదండ వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం అంబేద్కర్ జంక్షన్ లి ఉన్న డా.బి అర్ అంబేద్కర్ విగ్రహానికి పూలదండ వేసి ఘనంగా నివాళులు అర్పించారు.అక్కడ నుంచి ర్యాలీగా తన తండ్రి స్వర్గీయ అరకు మాజీ ఎమ్మెల్యే కిడారి సర్వేశ్వరరావు ఘాట్ వద్దకు ర్యాలీగా వెళ్లి కెఎస్ఆర్ సమాధి వద్ద తనయుడు జి సి సి చైర్మన్ గా మొదటి సారిగా భాధ్యతలు చేపట్టిన కిడారి శ్రావణ్ కుమార్ తన తండ్రి సమాధి వద్ద పూలదండ వేసి ఘనంగా నివాళు లు అర్పించారు. చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ వెంట పాడేరు మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి,ఆర్టీసీ రీజనల్ చైర్మన్ దోన్ను దొర,టిడిపి రాష్ట్ర కార్యదర్శి బొర్రా నాగరాజు,మహిళా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విజయరాణి,రాష్ట్ర కార్యదర్శి కొట్టగుల్లి సుబ్బారావు,ఎం పీ పీ రత్నకుమారి,సర్పంచులు పొంగి పాండురంగ స్వామి, బాకూరు వెంకటరమణ రాజు,నాగభూషణం,తామార్ల సత్యనారాయణ,వైస్ ఎంపీపీ గంగపూజారి శివకుమార్,వర్తక సంఘం: అధ్యక్షులు ఇమ్మిడీశెట్టి అనీల్ కుమార్, డీ.బుజ్జి,సర్పంచులు,ఎంపీటిసిలు,టిడిపి నాయకులు,కార్యకర్తలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొని చైర్మన్ శ్రావణ్ కుమార్ ఘన స్వాగతం పలికారు.

## విజయవంతంగా పోలీస్ వార్షిక గేమ్స్ అండ్ స్పోర్ట్స్ మీట్ -2024

**అద్భుతమైన క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించారు...ఇదే స్ఫూర్తిని కొనసాగించాలి**

**పోలీస్ స్పోర్ట్స్ మీట్ లో ఓవరాల్ ఛాంపియన్ గా నిలిచిన జిల్లా ఆర్మ్డ్ రిజర్వు జట్టు**



**విశాఖపట్నం, నవంబర్, 24, ప్రభాతవార్త**

జిల్లా పోలీస్ పెరేడ్ గ్రౌండ్ లో మూడు రోజులుగా నిర్వహించిన పోలీస్ వార్షిక గేమ్స్ అండ్ స్పోర్ట్స్ మీట్ ఆదివారం సాయంత్రం ముగింపు వేడుకల కార్యక్రమానికి విశాఖపట్నం రేంజ్ డీఐజీ గోపినాథ్ జెట్టి ఐపిఎస్ ముఖ్య అతిథి గా హాజరైయ్యారు. గత మూడు రోజులుగా నిర్వహించిన క్రీడా పోటీలలో జిల్లా పోలీసు అధికారులు సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు. నిర్వహించిన అన్ని క్రీడా పోటీలు కూడా అత్యంత ఉత్కంఠ భరితంగా సాగాయి. పురుషులకు నిర్వహించిన 100 మీటర్ల ఫైనల్ పరుగును విశాఖపట్నం రేంజ్ డీఐజీ గోపినాథ్ జట్టి ఐపిఎస్ , జిల్లా ఎస్పీ శ్రీ తుహిన్ సింహ ఐపీఎస్ జెండా ఊపి ప్రారంభించారు. 100 మీటర్స్, 4 రిలే, టగ్ ఆఫ్ వార్ ఫైనల్ మ్యాచ్ ను ఆసక్తిగా తిలకించారు. అనంతరం మూడు పోలీస్ సబ్ డివిజన్ల, డిస్ట్రిక్ట్ పోలీస్ ఆఫీస్ , ఆర్మ్డ్ రిజర్వ్ నుండి పాల్గొన్న పోలీసు క్రీడాకారులు క్లోసింగ్ మార్చ్ చేసి ముఖ్య అతిథి లకు గౌరవ వందనం చేసారు. స్పోర్ట్స్ మీట్ లో విజేత లుగా నిలిచిన జట్టు లకు, ఇతర విజేతలను డీఐజీ గారు ట్రోఫీ లు, మెడల్స్, మెమెంటో లు , సర్టిఫికెట్స్ అందచేసి ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం స్పోర్ట్స్ మీట్ కు ప్రతీకగా సూచించే పోలీస్ పతాకాన్ని డీఐజీ కి క్రీడాకారులు అందించారు. డీఐజీ మాట్లాడుతూ..జిల్లా పోలీసు స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్ 2024 పండుగ వాతావరణంలో ఉత్సాహంగా కొనసాగాయని సంతోషం వ్యక్తం చేశారు. క్రీడలతో సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని, ప్రతి రోజు చురుగా విధులు నిర్వర్తించేందుకు క్రీడలు ఎంతో దోహదపడతాయన్నారు. క్రీడాస్ఫూర్తి వెల్లివిరిసేలా క్రీడాకారులు పోటీల్లో పాల్గొనడం అభి నందనీయమన్నారు. దైనందిన జీవితంలో ప్రతి ఒక్కరికి క్రీడలు, వ్యాయామం ఒక భాగంగా ఉండాలని, ముఖ్యంగా పోలీస్ శాఖలో పనిచేసే ప్రతి ఒక్కరూ తమ శారీరక దృఢత్వాన్ని కాపాడుకోవడానికి ఎదో ఒక వ్యాయామం గానీ, క్రీడను గానీ అలవాటుగా చేసుకోవాలని సూచించారు. క్రీడలలో గెలుపోటములు సాధారణమని, క్రీడా స్ఫూర్తితో ఓటమిని కూడా ఆనందంగా స్వీకరించినప్పుడే జీవితంలో కూడా ఒడిదుడుకులను ఎదుర్కోగలమని అన్నారు. పోలీస్ విధులు టీం వర్క్ లాగా ఉంటుందని, క్రీడల్లో అయినా, పోలీస్ విధుల్లో నైనా కలిసికట్టుగా సమన్వయంతో పనిచేస్తే విజయం సాధించగలమని పేర్కొన్నారు. పోలీస్ సిబ్బంది వారి కుటుంబ సభ్యులు మంచి ఆరోగ్యంతో ఉండాలని మంచి ఆహారపు అలవాట్లు అలవరచుకోవాలని, క్రమం తప్పకుండా వ్యాయామం చేయాలని, ఒత్తిడిని అధిగమించడానికి యోగ, మెడిటేషన్ వంటివి చేయాలని సూచించారు. అందరూ శారీరక ఫిట్ నెస్ కు తగిన ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. ఈ స్పోర్ట్స్ మీట్ ను విజయవంతంగా నిర్వహించడంలో కృషి చేసిన అధికారులకు, ఫిజికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్లకు సిబ్బందిని డీఐజీ , జిల్లా ఎస్పీ మెమెంటో లను అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీలు ఎం.దేవ ప్రసాద్, ఎల్. మోహన్ రావు, అనకాపల్లి సబ్ డివిజన్ డీఎస్పీ ఎం.శ్రావణి, పరవాడ సబ్ డివిజన్ డీఎస్పీ శ్రీ కె.వి.సత్యనారాయణ, ఏ.ఆర్ డీఎస్పీ శ్రీ పి.నాగేశ్వరరావు, ఏ.ఆర్ రిజర్వ్ ఇన్స్పెక్టర్లు మన్మధరావు, రామకృష్ణారావు, రమణమూర్తి, సంజీవరావు, క్రీడా పోటీలలో పాల్గొన్న జిల్లా సిఐలు, ఎస్సైలు ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## నవజాత శిశువుల జననంపై అవగాహన : డాక్టర్ కుప్పిలి సురేష్ బాబు

**మాధవదార, నవంబర్, 24, ప్రభాతవార్త**



నెలలు నిండకుండా తక్కువ బరువుతో జన్మించిన శిశువులను నవజాత శిశువులు అంటారు. జనరల్ గా గర్భవతి కాలం 40 వారాలు కాని కొంతమంది 37 వారాలు లోపుని పుట్టిన పిల్లలను నవజాత శిశువులు అంటారు. ప్రతి సంవత్సరము 15 మిలియన్ల పిల్లలు నెలలు నిండకుండా జన్మిస్తున్నారు. నెలలు నిండకుండా పుట్టే పిల్లలో ఉంటే 23 నుండి 37 వారాల మధ్యన పుట్టే పిల్లలు అందరిని ప్రీమెచ్యూర్ బేబీస్ గానే పరిగణిస్తారు. సాధారణంగా పిల్లలు పుట్టిన వెంటనే 2.8 కిలో గ్రామ కేజీ వెయిట్ ఉంటారు వీరిని లోబర్త్ వైట్ బేబీస్ గా పిలుస్తారు అలాగే 1.5 కిలో వెయిట్ ఉన్న బేబీస్ ని వెరీ లో బర్త్ వెయిట్ బేబీస్ అంటారు. ఇంకా ఒక కేజీ కన్నా తక్కువగా పుట్టిన పిల్లలను నెక్ష్ ఎక్స్ట్రీమ్లీ లో బర్త్ బేబీస్ అంటారు . కారణాలు ఏమనగా . – 16 సంవత్సరములకే పెళ్లి అవ్వడం లేదా 35 సంవత్సరాలు తర్వాత పిల్లలను కనడం, కవల పిల్లలను కనే వారిలోనూ పిల్లలను కొన్ని రకాల ఆరోగ్య కారణాల వలన, శిశువు ఎదుగుదల లోపం ఏర్పడి నెలలు నిండకుండా పిల్లలు పుడతారు .ఇది చాలా ఆందోళన కలిగించే విషయము ఇటువంటి పిల్లలను కనే ఆవకాశం ఉన్న గర్భిణీలకు ముందుగానే ఆస్పత్రిలో చేర్పించి ప్రసవం జరిగేటట్లు చూడాలి, అలాగే తల్లికి కిడ్నీ గాని గుండె గాని షుగర్ వ్యాధులు గాని ఉండడం వలన గర్భంతో ఉన్నప్పుడు బీపీ పెరగడం వలన బేబీలు జెనెటిక్ ప్రాబ్లమ్స్ ఉన్నప్పుడు లక్షణాలు ఏమనగా – నవజాత శిశువుల్లో ఎక్కువగా శ్వాసకోశ వ్యాధులు, గుండె జబ్బులు నరాలు మెదడుకు సంబంధించిన జబ్బులు, సరిగ్గా ఫీడింగ్ తీసుకోకపోవడం నివారణ చికిత్స ఎలా అనగా – ఇటువంటి పిల్లలు పుట్టే అవకాశం ఉన్న గర్భిణీలు పూర్తిగా డాక్టర్ సంరక్షణలో ఉండాలి. ఒకవేళ ఎవరికైనా ఈ ప్రీమెచ్యూర్ బేబీస్ పుడితే తల్లిదండ్రులకు పూర్తి అవగాహన కల్పించాలి, గర్భస్థతల్లులు తీసుకోవలసిన జాగ్రత్తలు, తల్లి బిడ్డలు ఏ విధంగా సంరక్షించాల అనేది తెలియజేయాలి ,ఇలాంటి బేబీ లను పిలల వైద్యుని పర్యవేక్షణలో చికిత్స అవసరం, ఎన్ఐసీయూలో పెట్టి పూర్తిగా క్షణక్షణం మోనిటరింగ్ చేయాలి. ఇంకా తల్లిపాలే పట్టాలి దానివల్ల వ్యాధి నిరోధక శక్తి పెరుగును, ఇప్పుడు ఈ ప్రీ మెచ్యూర్ బేబీస్ ని సంరక్షించుటకు అత్యాధునిక వైద్య సౌకర్యాలు ఉన్నాయి పై విధంగా సమాజ సుస్థిర అభివృద్ధిలో భాగంగా ది పి ఎం పి అసోసియేషన్ ఆఫ్ ఇండియా – విశాఖ జిల్లా కన్వీనర్ –సామాజిక ప్రజా వైద్యులు – డాక్టర్ కుప్పిలి సురేష్ బాబు పై విధంగా అవగాహనను కల్పించారు

## పేద విద్యార్థి చదువుకు విద్యా దాతలు ఆర్థిక ఆసరా ...

**అగనంపూడి, నవంబర్, 24, ప్రభాతవార్త**




చదువులో ముందుండే పేద విద్యార్థి కి సహాయంగా విద్యా దాతలు రెండవ విడత ముందుకు వచ్చారు. అనకాపల్లి దరి మునగపాక కు చెందిన కాండ్రేగుల కుమార వెంకట శివరామ జోగి చిన్న ప్రైవేటు సూల్లో పని చేసుకునే ఒక టీచర్ కొడుకు. చదువులో ఎపుడూ ముందు ఉండి . పై తరగతులు కూడా మంచి మార్కులతో ఉత్తీర్ణుడైనాడు . ఎంబిబిఎస్ చదవాలని లక్ష్యంతో నీట్ కోచింగ్ కు ప్రిపేర్ అవుతున్నాడు. న్యూఢిల్లీలోని కోచింగ్ సెంటర్ లో శిక్షణ తీసుకుంటున్నాడు. కోచింగ్ ఫీజు కోసం తనకు సహాయం అభ్యర్థించడంతో కొండయ్యవలస కి చెందిన మాజీ ఉక్కు ఉద్యోగి, సహ చట్టం కార్యకర్త పట్టా రామ అప్పారావు తక్షణమే స్పందించారు .తన మిత్రులైన నిమ్మకూరి రమేష్, బొండా ఈశ్వరరావు, , సర్వహిత చారిటబుల్ ట్రస్టు గుదే సుశీల గజేంద్రరావు, సాలాపు సూరిబాబు,విందుల వెంకటరమణ, తాండవ లక్ష్మి వాసు,మజ్జి శ్రీను,గవర సోమశేఖర్,పామల వసంత ,బండారు చందు,పట్టా శ్రీను,టీ ఎల్ ఎన్ రావు, తదితరులు తమ సహాయంగా 15000 రూపాయలను అందచేయగా ఆ సొమ్మును విద్యార్థి రామ జోగికి ఆదివారం అందజేశారు. దాతలు పేద విద్యార్థిని ఆదుకునేందుకు ముందుకు రావడం పట్ల ప్రజావేగు పట్టా రామ అప్పారావు పేద విద్యార్థిని ఉన్నత చదువులకు సహకరించడం అంటే పేదల సేవకు సమాజానికి మరో డాక్టర్ ని అందించిన వారిమి అవుతామని,ఆ విద్యార్థి చదువు మరింత మంది ముందుకు రావాలని వేడుకున్నారు.ఇలాంటి సేవల్లో ముందుండే పట్టాను దాతలు పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు..ఈరోజు కార్యక్రమం లో దాతలు పాల్గొన్నారు.

## బిల్డర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా నూతన శాఖ ప్రారంభం



**గాజువాక, నవంబర్, 24, ప్రభాతవార్త**

బిల్డర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా నూతనంగా అనకాపల్లి సెంటర్ బ్రాంచిని ప్రారంభించింది. సమక్షంలో గాజువాకలో గల బెస్ట్వెస్టన్ హొటల్ లో కార్యవర్గ సమక్షంలో వైజాగ్ స్టీల్ సిటీ అధ్యక్షులు కొవ్వూరి శ్రీనివాసరెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నేషనల్ వైస్ ప్రెసిడెంట్ సౌత్ జోన్ డి . పంకజ్ రెడ్డి,ఏపీ స్టేట్ చైర్మన్ ఎ నాగమల్లేశ్వరరావు, ఎడ్వైజరీ బోర్డు సభ్యులు చెరువు రామకోటయ్య , మెంబర్షిప్ డెవలప్ మెంటు చైర్మన్ బి. రాఘవరావులు పాల్గొన్నారు. అనకాపల్లి నూతన కార్యవర్గం చే చెరువు రామకోటయ్య ప్రమాణ స్వీకారాన్ని చేయించారు. ముఖ్య అతిథి డి పంకజ్ రెడ్డి సభ్యులకు సర్టిఫికేట్లు ప్రధానం చేసారు. కాంట్రాక్టర్స్ సమస్యలు పరిష్కారానికి బిల్డర్స్ అసోసియేషన్ ఒక చక్కని పరిస్కార వేదికగా ఉపయోగ పడుతుందని కొనియాడారు. ఈ కార్యక్రమానికి వ్యాఖ్యాతగా వైజాగ్ స్టీల్ సిటీ సభ్యులు సాలూరు మోహనరావు వ్యవహారించారు. అనకాపల్లి సెంటర్ నూతన ఆద్యక్షులు గా కందేరి శేఖర్ బాబు,కార్యదర్శి కె. అశోక్ కుమార్ , జి సి నెంబర్ గా కె.నాగిరెడ్డి నియమితులైనారు.ఈ కార్యక్రమంలో ఏపీ స్టేట్ వైస్ చైర్మన్ నెక్కలపు నాగేశ్వరరావు, స్టేట్ వైస్ చైర్మన్ అందే కాశీవిశ్వేశ్వరరావు, వైజాగ్ స్టీల్ సిటీ వైస్ చైర్మన్ పెనుమత్స అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా బండిమాంబ జాతర మహోత్సవం..

**అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్..**

ఎలమంచిలి, నవంబర్, 24, ప్రభాతవార్త



మండలంలోని మేజర్ పంచాయతీ అయినా ఏటికొప్పాక గ్రామంలో శ్రీశ్రీశ్రీ బండి మాంబ అమ్మవారి జాతర మహోత్సవంలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం కమిటీ వారు ఎమ్మెల్యే సుందర విజయకుమార్ కు అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల జనసేన పార్టీ నాయకులు తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు

## బండిమాంబ అమ్మవారిని దర్శించుకున్న ప్రగడ నాగేశ్వరరావు..

ఎలమంచిలి, నవంబర్, 24, ప్రభాతవార్త



మండలంలోని ఏటికొప్పాక గ్రామంలో గ్రామ దేవతైన శ్రీ బండిమాంబ అమ్మవారిని దర్శించుకున్న రాష్ట్ర రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్, ఎలమంచిలి తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ ప్రగడ నాగేశ్వరరావు. ఈ సందర్భంగా అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన రగడ నాగేశ్వరరావు. అనంతరం ఉత్సవ కమిటీ వారు ప్రకట నాగేశ్వరరావుకు అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు కాంద్రకోట చిరంజీవి, కొలకలూరు విజయబాబు, తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## చంటి స్వామిని సత్కరించిన అయ్యప్ప స్వాములు..

నక్కపల్లి, నవంబర్, 24, ప్రభాతవార్త



నక్కపల్లి ఎన్టీఆర్ నగర్లో బొద్ద మహేష్ ఇంటి ప్రాంగణంలో జరిగిన పడిపూజ కార్యక్రమంలో పాయకరావుపేటకు చెందిన గురుస్వామి చంటిని ఘనంగా సత్కరించారు. రాష్ట్ర కాపు కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ వీసం రామకృష్ణ ఆధ్వర్యంలో మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ చేతుల మీదుగా స్వాములు పోలినాటి వీరబాబు తదితరులు సత్కరించారు. ఈ కార్యక్రమంలో పలువురు గురు స్వాములు గ్రామస్తులు పాల్గొన్నారు.

## నక్కపల్లిలో చింతకాయల విజయ్ పుట్టినరోజు వేడుకలు

నక్కపల్లి, నవంబర్, 24, ప్రభాతవార్త



రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్ జన్మదిన సందర్భంగా అనకాపల్లి జిల్లా ఐటీడీపీ అధ్యక్షులు భీమరశెట్టి శ్రీనివాస్ ఆధ్వర్యంలో పాయకరావుపేట నియోజక వర్గం నక్కపల్లి లో ఘనంగా ఆదివారం కేక్ కట్ చేసి కార్యక్రమాన్ని నిర్వహించారు అనంతరం నక్కపల్లి 50 పడకల ఆసుపత్రి లో గల రోగులకు రొట్టెలు, పళ్ళు పంపిణీ చేశారు. ముందుగా మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ చేతుల మీదుగా కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐటీడీపీ సభ్యులు గట్టిమి రమేష్, అల్లు మోహన్, మడదా రాంబాబు, గంట్యాడ రమేష్, బాలెం నాగేశ్వరరావు, వాసుపల్లి సత్యం, ఎరిపల్లి సత్తిబాబు, గరగ రాజేష్ పాల్గొన్నారు.

## నక్కపల్లిలో పెద్దఎత్తున కొనసాగుతున్న టిడిపి సభ్యత్వం..

నక్కపల్లి, నవంబర్, 24, ప్రభాతవార్త



నక్కపల్లి పట్టణంలోని టిడిపి రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత నాయకత్వంలో పెద్ద ఎత్తున కొనసాగిస్తున్నారు. ఆదివారం మండల పార్టీ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ ఆధ్వర్యంలో పట్నంలోని పలు వీధుల్లో టిడిపి సభ్యత్వ నమోదు లక్ష్యాలను వివరిస్తూ సభ్యత నమోద నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పట్టణ దేశాలు అడ్డూరి లోవరాజు, టిడిపి నాయకులు దేవవరపు లోవరాజు తదితరులు ఉన్నారు.

# ఉల్లాసంగా.. ఉత్సాహంగా...

**నక్కపల్లి ఆర్యవైశ్య సమారాధన - ఆటపాటలతో అలకరించిన చిన్నారులు**





నక్కపల్లి, నవంబర్, 24, ప్రభాతవార్త

కార్తీకమాసం వచ్చిందంటే చాలు.ప్రతీచోటా వనభోజనాలకు ఉన్న ప్రాధాన్యత అంతా ఇంతా కాదు.ఆధ్యాత్మిక చింతనతో పాటు ఆనందం,ఆరోగ్య సందేశాన్ని కార్తీక వనసమారాధన లు మనకు అందిస్తున్నాయి. ముఖ్యంగా హైందవ సంస్కృతి, సంప్రదాయాలకు ఇలువంటివి ప్రతీకలుగా నిలుస్తాయి. ఊరూవాడా సందడిగా నిలవడమేకాదు. కార్తీక పౌర్ణమినాడు నైమిశారణ్యంలో మునులందరూ సూతమహర్షి ఆధ్వర్యంలో వనభోజనాలు ఏర్పాటుచేసుకున్నట్లు పురాణాల ద్వారా తెలుస్తుంది. ఉసిరిచెట్టుక్రింద కార్తీక దామోదరునిగా ప్రఖ్యాతుడైన శ్రీహరి ప్రతిమను ప్రతిష్టించి ఉసిరికలతో హరిని పూజించి గోవిందనామస్మరణ చేస్తూ షోడశోపచారాలతో. పూజించి అనంతరం వనభోజనాలు చేశారు అలా పూర్వం మహర్షులందించిన కార్తీక వనభోజనాలు ఇప్పటికీ ఏర్పాటుచేసుకుంటున్నాం. నలుగురితో కలిసి ఉల్లాసంగా ఉత్సాహంగా గడుపుతాం. ఇదే సంప్రదాయాన్ని పాటిస్తూ ప్రతీ ఏటా నక్కపల్లి ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో పిల్లా పెద్దలతో కార్తీక వనసమారాధన లు నిర్వహించడం జరుగుతుంది.ఆదివారం నున్న సురేష్ కోట సమీపంలో నిర్వహించిన ఈ వనసమారాధన కార్యక్రమంలో ముందుగా వచ్చిన పెద్దలు సమీపంలో ఉన్న ఉసిరిచెట్టువద్ద ప్రత్యేక పూజలు పురోహితుల సమక్షంలో ఆధ్యాత్మిక శోభ ఉట్టిపడేలా నిర్వహించారు.అనంతరం సమావేశం నిర్వహించి గత సంవత్సరంలో సంఘం తరపున చేసిన సేవాకార్యక్రమాలు తెలియజేశారు. దూర ప్రాంతాల లలో స్థిరపడిన వారు సైతం కుటుంబాలతో సహా తరలివచ్చి ఆనందంగా గడిపారు.చిన్నారుల ఆటపాటలు పలువురిని ఆకర్షించాయి.ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కక్కిరాల సురేష్, కొత్త సందీప్ తో పాటు కమిటీ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## గ్రంథాలయంలో చదవటం మాకిష్టం

గొలుగొండ నవంబర్, 24, ప్రభాతవార్త



స్థానిక శాఖ గ్రంథాలయంలో చదవడం మాకిష్టం కార్యక్రమం గ్రంథాలయ అధికారి రాజబాబు ఆధ్వర్యంలో నిర్వహించారు. స్థానిక విద్యార్థులను క్రోడీకరించి ప్రతి ఆదివారం గ్రంథాలయంలో విద్యార్థులచే కథల పుస్తకాలు, చరిత్రను తెలియజేసే పుస్తకాలను విద్యార్థులచే చదివించారు. ప్రతివారం విద్యార్థులు ఎంత ఉత్సాహంగా కార్యక్రమంలో పాల్గొంటున్నారని ఇదేవిధంగా పరిసర గ్రామాల ప్రజలు కూడా ఆదుర్లై విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని రాజబాబు సూచించారు. అలాగే విద్యావంతులు, ఉపాధ్యాయులు, అధికారులు గ్రంథాలయాలపై మక్కువ పెంచుకునేలా తమ తమ గ్రామాల్లో విద్యార్థులను ప్రోత్సహించాలని కోరారు..

## ఘనంగా బండిమాంబ జాతర మహోత్సవం..

**అమ్మవారి దర్శనానికి భారీగా తరలివచ్చిన భక్తులు.. - విశేషంగా కట్టుకున్న విద్యుత్ దీపాలంకరణ.. అమ్మవారిని దర్శించుకున్న పలువురు ప్రముఖులు..**





ఎలమంచిలి, నవంబర్, 24, ప్రభాతవార్త

జిల్లాలో ప్రసిద్ధిగాంచిన ఏటికొప్పాక బండి మాంబ జాతర మహోత్సవం ఆదివారం నిర్వహించారు. అమ్మవారిని దర్శించుకోవడానికి చుట్టుపక్కల ప్రాంతాల నుండి ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. పలువురు ప్రముఖులు అమ్మవారిని దర్శించుకున్నారు. తెల్లవారుజామున 3 గంటల నుండి అమ్మవారి దర్శనానికి భక్తులు భారీగా తరలివచ్చారు. ఆలయం వద్ద భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు ఉత్సవ కమిటీ వారు ప్రత్యేక చర్యలు చేపట్టారు. సాయంత్రం ఆలయ ప్రాంగణ సమీపంలో భారీగా మందు గుండు సామాగ్రిని కాల్చారు. అనంతరం రాత్రి పలు సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. జాతర మహోత్సవంలో భక్తులకు ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు పరవాడ డి.ఎస్.పి సత్యనారాయణ, ఆదేశాలతో ఎలమంచిలి సర్కిల్ ఇన్స్పెక్టర్ ధనుంజయ్ రావు పర్యవేక్షణలో రూరల్ ఎస్సై ఉపేంద్ర ఆధ్వర్యంలో భారీగా బందోబస్తు ఏర్పాటు చేశారు.

## మాకవరపాలెం పంచాయతీ ఆవరణలో పూర్తయిన సిమెంట్ పనులు

మాకవరపాలెం నవంబర్, 24, ప్రభాతవార్త



మండల కేంద్రం మాకవరపాలెం పంచాయతీ ఆవరణలోపనులు పూర్తికావస్తున్నాయి. ఈ మేరకు శని,ఆదివారాల్లో పంచాయితీ ఆవరణలో మైదానం లోతుగా ఉండటంతో సర్పంచ్ అల్లంపల్లి శిరీష చొరవతో సిమెంట్ పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ శిరీష మాట్లాడుతూ మేజర్ పంచాయతీ మాకవరపాలెం సచివాలయ ఆవరణలో లోతట్టుప్రదేశాన్ని ఎత్తి చేసే కార్యక్రమంలో భాగంగా సిమెంట్ పనులు పంచాయతీ నిధులతో చేపట్టినట్టు తెలిపారు. గ్రామీణ ఉపాధి పథకం కింద మరిన్ని అభివృద్ధి పనులు చేపట్టేందుకు ప్రణాళికలు రూపొందించినట్లు సర్పంచ్ శిరీష తెలియజేశారు. ప్రధానంగా గ్రామంలోని పారిశుధ్య కార్యక్రమం మెరుగుతో పాటు డ్రైనేజ్ కాలువలు నిర్మాణంపై దృష్టి చారించినట్లు ఆమె తెలియజేశారు. అసెంబ్లీ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు ఆదేశాలతో మాకవరపాలెం మరింత అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. దీనిలో భాగంగా ఎస్సీ కాలనీలోని స్మశాన వాటిక అభివృద్ధికి త్వరలో పనులు ప్రారంభిస్తామని సర్పంచ్ తెలిపారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి బాలదొర టిడిపి నాయకులు అల్లంపల్లి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## మాకవరపాలెంలో ఘనంగా విజయబాబు జన్మదిన వేడుకలు



మాకవరపాలెం నవంబర్, 24, ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి స్పీకర్ అయ్యన్న తనయుడు చింతకాయల విజయ్ బాబు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు ఆదివారం మండల కేంద్రం మాకవరపాలెంలో విజయబాబు జన్మదిన వేడుకలు తెలుగుదేశం పార్టీ శ్రేణులు నాయకులు ఘనంగా నిర్వహించారు.జన్మదిన వేడుకల్లో భాగంగా స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లు పంచారు. ఈ సందర్భంగా మండల తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు శెట్టిపాలెం సర్పంచ్ అల్లురామునాయుడు మాట్లాడుతూ చింతకాయల విజయబాబు మరిన్ని పుట్టినరోజులు జరుపుకోవాలని నర్సీపట్నం ప్రాంతం మరింత అభివృద్ధి విజయబాబు సేవలు ఎంతో అవసరం అన్నారు . గత వైసిపి అరాచక పాలనను ఎండగట్టి,ప్రజలను చైతన్య పరచడంలో టిడిపి ప్రధాన కార్యదర్శిగా విజయబాబు అందించిన సేవలు ఈ సందర్భంగా నాయుడు కొనియాడారు. అసెంబ్లీ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు విజయం కోసం విజయ్ బాబు నియోజవర్గంలోని టిడిపి నాయకులు కార్యకర్తలకు దశా దిశా నిర్దేశం చేయడంలో విజయ బాబు కీలకపాత్ర వహించారు అన్నారు. టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా పార్టీని మరింత భాలోపేతం చేయడంతో పాటు నర్సీపట్నం ప్రాంత అభివృద్ధికి కృషి చేయాలని ఆశాభావం వ్యక్తపరిచారు. కార్యక్రమంలో బీమబోయినపాలెం సర్పంచ్ రుత్తల నందకిషోర్ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు రుత్తల జోగిపాత్రుడు కేతిరెడ్డి చిరంజీవి కోసూరు శీను కలిగట్ల బాబురావు తదితరులు పాల్గొన్నారు.

## భారీ వర్ష సూచన కారణంగా..

# వరి కోతలు వాయిదా వేసుకోవాలి....

**రెల్ల కొట్టు తెగులు నివారణకు మందులు పిచికారి చేయాలి... ఏవో సుధారాణి**

గొలుగొండ నవంబర్, 24, ప్రభాతవార్త



ఈనెల 26 నుండి 29 వరకు భారీ వర్షం చూసిన కారణంగా వరి కోతలు వాయిదా వేసుకోవాలని మండల వ్యవసాయ అధికారిని సుధారాణి రైతులకు సూచించారు. రైతులంతా సూచనను పాటించి జాగ్రత్త తీసుకోవాలని వరి కోతలు ఈనెల ఆఖరి వరకు ఆగి తర్వాత కోతలు ప్రారంభించాలన్నారు. ఇప్పటికే వరి కోతలు కోసి ఉంటే వాటిని సురక్షిత ప్రాంతాలకు తరలించుకోవాలని, గింజను తాత్పాలిన్ తో కప్పుకునేలా ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. రైతులంతా వ్యవసాయ శాఖ సూచనలను పాటించాలని కోరారు. అలాగే ప్రస్తుతం వరిలో రెంజకొట్టే పురుగు అధికమవుతుందని నివారణ చర్యలు చేపట్టి ఫ్రూపెక్స్ సూపర్ తో పాటు సైఫోమైత్రిన్ పిచికారి చేయాలన్నారు. పూర్తిగా వరి చేను మొదలు తడిచేలా మందుని చల్లాలని రైతులకు సూచనలు చేశారు. భారీ వర్షం సూచనపై సూచనపై రైతులు అశ్రద్ధ వహించవద్దని కోతల కోసే రైతులు ఆలోచించి నిర్ణయం తీసుకోవాలన్నారు. రబీ పంట సాగు నుండి మంటల బీమా జరుగుతుందని రైతులు గమనించి డిసెంబర్ 15 లోపు బీమా చేయించుకోవాలన్నారు. మినుము పంటకు ఎకరాకి 300 రైతులు చెల్లించాలన్నారు.

## పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక...




కశింకోట నవంబర్, 24, ప్రభాతవార్త

మండల కేంద్రమైన కసింకోట గ్రామంలో డీ.పీ.ఎన్ హైస్కూల్లో 1988–89లో పదో తరగతి చదువుకున్న పూ ర్వవిద్యార్థులు ఆదివారం శ్రీ లక్ష్మి వెంకటేశ్వర వ్యవసాయ క్షేత్రంలో ఆత్మీయ సమావే శం నిర్వహించారు. ప్రస్తుతం ఎక్కడెక్కడో ఉన్నత స్థాయిల్లో స్థిరపడ్డ వారంతా బడి ప్రాంగణంలో అడుగు పెడుతూనే హోదాల ను మరిచి ఒకరినొకరు ఆత్మీయంగా పలకరించుకుంటూ ఒకరి యోగ క్షేమాలు మరొకరు అడిగి తెలుసుకున్నారు. వ్యవసాయం చేస్తున్న చిన్ననాటి మిత్రులు కాంద్రేగుల పడమటయ్య, బొబ్బరి పడమటయ్యలను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మాజీ వైస్ ఎంపీపీ వేగి గోపికృష్ణ మాట్లాడుతూ వ్యవసాయం జీవనాధారంగా ఇద్దరు స్నేహితులు జీవనం సాగించడం ఆదర్శమన్నారు. రైతు లేకపోతే దేశంలో ప్రజలకు తిండి దొరకదని వ్యవసాయం కూడా ఒక వృత్తిగా భావించి స్నేహితుల పడమటయ్యలు ముందుకు వెళ్లడం చాలా గర్వకారణం అన్నారు. కార్యక్రమంలో పి.ఆర్.టి.యూ జిల్లా అధ్యక్షుడు గోపీనాథ్, లోవరాజు, బ్రహ్మం,గౌస్ ముర్దిన్, బండారు శివరామకృష్ణ, కొప్పాక భాస్కర్ తదితరులు ఉన్నారు.




## రీబెస్ట్ పరిశ్రమ పదవ వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే సుందరపు







ఎలమంచిలి, నవంబర్, 24, ప్రభాతవార్త



నియోజకవర్గంలో అచ్యుతాపురం ఎస్సీ జెడ్ , రీబెస్ట్ పరిశ్రమ పదవ వార్షికోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్, రాష్ట్ర రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ ప్రగడ నాగేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉద్యోగులందరూ అంకితభావంతో పనిచేస్తే పరిశ్రమ అభివృద్ధి చెందుతుందని ,పరిశ్రమ యాజమాన్యం ఉద్యోగుల భద్రతపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఈ సందర్భంగా పరిశ్రమలో మంచి ప్రతిభ కనబరిచిన ఉద్యోగులను గుర్తించి వారికి ఎమ్మెల్యే చేతుల మీదుగా పారితోషికాలు అందజేశారు. ఈ సందర్భంగా పరిశ్రమ యాజమాన్యం ప్రతినిధి మాట్లాడుతూ రిబెస్ట్ రిబ్బన్స్ తన ఉద్యోగుల అచంచలమైన అంకితభావాన్ని పురస్కరించుకుని కంపెనీ 10 సంవత్సరాలు సర్వీస్ పూర్తిచేసిన ప్రతిఉద్యోగికి గుర్తింపు అవార్డులుగా 15,000.ఇస్తుందని తెలిపారు. మొత్తం 26 మంది ఉద్యోగులకు కంపెనీ విజయానికి వారు చేసినకృషికి ప్రశంసాపత్రాలతో పాటు 3.90 లక్షలుచెల్లించారు. గతంలో, కంపెనీలో 5 సంవత్సరాలు పూర్తిచేసిన ప్రతిఉద్యోగికి రూ.10,000 ఇవ్వడం జరిగిందని, ఇప్పుడు, కంపెనీ 10 ఏళ్ల సర్వీసు పూర్తి చేసుకున్న? ప్రతిఉద్యోగికి రూ.15,000. ఇస్తున్నామని అన్నారు. 40% మంది ఉద్యోగులు రిబెస్ట్తో 5 సంవత్సరాలకు పైగాపూర్తి చేయడం, 11% మంది 10 సంవత్సరాల సేవను జరుపుకోవడం ఒక ప్రధాన మైలురాయిగా గుర్తించబడిందని అన్నారు. అనంతరం రిబెస్ట్ రిబ్బన్ ఆపరేటర్ల పిల్లలకు, అలాగే సమీపంలోని పాఠశాలల పిల్లలకు ఒక్కొక్కరికి 5,000/- స్కాలర్షిప్లను అందించింది. 20 మంది విద్యార్థులకు వారి విద్యాకాంక్షలను మరింతగా పెంచేందుకు ఉపకార వేతనాల కోసం కంపెనీ కొంత మొత్తాన్ని కేటాయించింది. స్కూల్ బ్యాగులు, స్టేషనరీ బాక్సులను అచ్యుతాపురం సమీపంలోని పాఠశాలల పిల్లలకు 100 స్కూల్ బ్యాగులు, 100 స్టేషనరీ బాక్సులను పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో కంపెనీ ప్రతినిధులు యమా గ్రూప్ డైరెక్టర్ స్టవ్ , ఇండియన్ డైరెక్టర్ అశోక్ , ఉద్యోగస్తులు క్రాంతి కుమార్, మోహన్, జగన్, శ్యాంసుందర్, లక్ష్మీపతి, కె.రామ్ సురేష్. పాల్గొన్నారు.

## సూక్ష్మ చిత్రకారుడు రవికుమార్ చేతిలో పరమేశ్వరుని చిత్రపటం

మాకవరపాలెం నవంబర్, 24, ప్రభాతవార్త



మాకవరపాలెం మండలం తూటిపాలకు చెందిన సూక్ష్మ చిత్ర కళాకారుడు బి రవికుమార్ చేతిలో పరమేశ్వరుల చిత్రం రూపుదిద్దుకుంది. హిందువులు పరమ పవిత్రంగా భావించే కార్తీకమాసం ఆఖరి సోమవారం కావడంతో పరమశివుని ఆరాధనకు తహతహ లాడుతుంటారు. అటువంటి దేవదేవుని నిలువెత్తు రూపాన్ని సూక్ష్మ చిత్ర నైపుణ్యంతో బి.రవికుమార్ రూపొందించాడు. పరమశివుని ప్రీతి ప్రాతమైన కార్తీకమాసంలో చివరి సోమవారం భక్తులకు మరింత ఇష్టమైన రోజుగా భావిస్తుంటారు. పరమశివుని భక్తుల ఆర్తిని తీర్చేందుకు అహర్నిశలు శ్రమించిన రవికుమార్ మహదేవుని చిత్రాన్ని రూపొందించాడు. ఈ సందర్భంగా సూక్ష్మ చిత్ర కళాకారుడు రవికుమార్ మాట్లాడుతూ సోమవారం పర్వదినం, పుణ్య దినం భావించి 96 గంటలు శ్రమించి 9961 ఆవగింజలతో పరమేశ్వరుని నిలువెత్తు దివ్య రూపాన్ని రూపొందించినట్లు తెలియజేశారు. పరమశివునికి ఇష్టమైన కార్తీకమాసంలో అత్యంత భక్తిశ్రద్ధలతో పూజించిన భక్తులకు పరమేశ్వరి అనుగ్రహం కలగాలని సూక్ష్మ చిత్ర కళాకారుడు బి. రవికుమార్ అన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను అందజేసిన స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు





నర్సీపట్నం నవంబర్, 24, ప్రభాతవార్త

నర్సీపట్నం నియోజకవర్గంలో అనారోగ్యానికి గురైన బాధితులకు వైద్య ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా అందజేసే చెక్కులను ఆదివారం స్పీకర్ క్యాంప్ కార్యాలయంలో గౌరవ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు గారు వారి చేతుల మీదుగా పంపిణీ చేశారు.ప్రస్తుతం కూటమి ప్రభుత్వం ఏర్పడి ఐదుః నెలల కాలంలో స్పీకర్ అయ్యన్నపాత్రుడు గారి చొరవతో నియోజకవర్గంలో ఇప్పటివరకు 11 మందికి సీఎం సహాయనిధి చెక్కులు అందజేశారు.ఈ కార్యక్రమంలో సహాయనిధి పొందిన వారిలో:నర్సీపట్నం 1వ వార్డుకు చెందిన పంచాడ సుధాకర్ రు.2,50,869,10వ వార్డుకు శ్రీను రు. 1,35,343.బలిఘట్టం ప్రాంతానికి చెందిన అడ్డాల లోవరాజు రు. 1,49,538.మాకవరపాలెం మండలం మల్లవరం గ్రామానికి చెందిన తమరాస వంశీ–రు. 1,43,013.మాకవరపాలెం మండలం తూటీపాల గ్రామానికి చెందిన గనిశెట్టి హేమాన్య–రు. 1,50,000.ఈ సందర్భంగా స్పీకర్ అయ్యన్నపాత్రుడు గారు మాట్లాడుతూ, "కుటుంబంలోని ఒకరు అనారోగ్యానికి గురైతే, మొత్తం కుటుంబం ఆర్థిక, భావోద్వేగ కష్టాలు ఎదుర్కొంటుంది. సీఎం సహాయనిధి సహాయం వారికి త్వరగా ఆరోగ్యం తిరిగి పొందేందుకు మరియు కుటుంబ సభ్యులతో ఆనందంగా జీవించేందుకు ఉపయోగపడుతుందని ఆశిస్తున్నాను." అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో 10వ వార్డు కౌన్సిలర్ రాజుల నాయుడు, జనసేన ఇంచార్జ్ రాజన వీరసూర్యచంద్ర, పాల్గొన్నారు.


## బాలసదనంలో చింతకాయల విజయ్ జన్మదిన వేడుకలు





నర్సీపట్నం నవంబర్, 24, ప్రభాతవార్త






తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్ జన్మదిన వేడుకలు ఆదివారం నర్సీపట్నంలో ఎంతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక బీసీ కాలనీలో ఉన్న బాలసదనంలో ఈ వేడుకలను స్పీకర్ అయ్యన్నపాత్రుడు సతీమణి, కౌన్సిలర్ చింతకాయల పద్మావతి పిల్లల మధ్య జరిపారు.వేడుకలలో భాగంగా కేక్ కట్ చేసి పిల్లలకు పంచిపెట్టారు. విద్యార్థినులకు మిఠాయిలు, పళు అందించారు. ఈ సందర్భంగా పద్మావతి మాట్లాడుతూ, "1992 నుంచి మా ఇంట్లో ఏ కార్యక్రమం జరిగినా, మా కుటుంబం నుంచి ఎవరైనా వచ్చి బాలసదనంలోని పిల్లలతో వేడుకలు నిర్వహించడం సంప్రదాయంగా కొనసాగుతోంది," అని చెప్పారు.ఇక్కడ చదువుకుంటున్న విద్యార్థినులకు అవసరాలు ఎప్పటికప్పుడు తీర్చేందుకు తమ కుటుంబం కృషి చేస్తోందని ఆమె పేర్కొన్నారు.గతంలో పాఠశాల గోడ కూలిపోవడంతో స్పీకర్ అయ్యన్నపాత్రుడు స్వయంగా నిధులు సమకూర్చి ఆ గోడను మరమ్మతులు చేయించిన విషయాన్ని గుర్తు చేశారు., ఇక్కడ ఉన్న పిల్లలందరికీ భగవంతుని ఆశీస్సులు ఉండాలని కోరుతూ, వారి భవిష్యత్తు ఉజ్వలంగా ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో స్థానిక టీడీపీ నాయకులు, కార్యకర్తలు, బాలసదన పిల్లలు, టీచర్లు, పలువురు పాల్గొన్నారు.

## సందర్శిత ప్రాంతాల్లో హోరెత్తిన పర్యాటకులు






దుంబ్రిగుడ రూరల్ నవంబర్, 24, ప్రభాతవార్త

ప్రముఖ పర్యటక కేంద్రం చాపరాయి జలపాతం, అంజోడా సిల్క్ ఫారం సందర్శిత ప్రాంతాలు ఆదివారం కిటకిటలాడింది. మైదాన ప్రాంతం నుంచి కుటుంబ సమేతంగా పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. అరకు –పాడేరు జాతీయ రహదారి ఇరువైపులా ఉన్న పొద్దుతిరుగుడు, వలసే పూల తోటల్లో ఫోటోలు, సెల్ఫీలు తీసుకుంటూ ఎంతో ఉల్లాసంగా గడపారు. దీంతో సందర్శితప్రాంతాలంతా ఓరెత్తిపోయింది. రోడ్డుకు ఇరువైపులా ఉన్న చెట్లలో వనభోజనాలు చేస్తూ పర్యటకులు దర్శనమిస్తున్నారు. దీంతో పర్యటక ప్రాంతాలంతా కిటకిటలాడింది.

## కిడారికి ఘన స్వాగతం

దుంబ్రిగుడ రూరల్ నవంబర్, 24, ప్రభాతవార్త



రాష్ట్ర జిసిసి చైర్మన్ మాజీ మంత్రివర్యులు కిడారి శ్రావణ్ కుమార్ పదవి చేపట్టి మొట్టమొదటిగా ఆదివారం డుంబ్రిగుడ మండల కేంద్రంలో సందర్శించడంతో తెలుగుదేశం పార్టీ శ్రేణులు, అభిమానులు తరలివచ్చి దింసా నృత్యాలతో, పుష్పగుచ్ఛం అందజేసి ఘన స్వాగతం పలికారు. కార్యకర్తలతో కాసేపు ముచ్చటించి ఆచార సంప్రదాయ దింసా నృత్యాన్ని ఆడారు. అనంతరం అరకు లోయకు ప్రయాణం అయ్యారు. ఈ కార్యక్రమంలో టిడిపి పార్టీ మండల అధ్యక్షుడు సుబ్బారావు, ఎంపీటీసీ గీత, సింహాద్రి, స్వామి, గెను, కృష్ణారావు తదితరు నాయకులు పాల్గొన్నారు.

## వెలగని 'దీపం'.. అయోమయాంధకారం...!

### ఖాతాల్లో సొమ్ము జమ కావడం లేదంటూ వినియోగదారుల ఆవేదన

కొయ్యూరు, నవంబర్, 24, ప్రభాతవార్త



ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న దీపం–2 ఉచిత గ్యాస్ పథకం అమలు తీరు అయోమయంగా ఉందంటూ వినియోగదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇచ్చిన మాట ప్రకారం ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లను ఉచితంగా ఇస్తున్నట్టు ప్రభుత్వం ప్రకటించి, ఈ మేరకు లాంఛనంగా ప్రారంభించడం కూడా జరిగిన విషయం తెలిసిందే. అయితే గ్యాస్ ను ముందుగా బుక్ చేసుకోవడం దగ్గర నుండి, దానిని విడిపించుకోవడం సాధారణ వినియోగదారునికి ఇబ్బందిగాను, అయోమయంగాను మారింది. అయితే ఏదోలా కష్టపడి గ్యాస్ బుక్ చేసి, విడిపించుకున్న తర్వాత తమకు ప్రభుత్వం సొమ్ము తమకున్న ఏ బ్యాంకు ఖాతాలో జమ చేస్తుందో? అసలు ఎంత చేస్తుందో? అసలు చేసిందో లేదో? తెలియక వినియోగదారులు తికమక పడుతున్నారు. ఉచితంగా ఇస్తామని చెప్పి ఇన్ని మెలికలు పెట్టడం, సాధారణ వినియోగదారుడ్ని ఇబ్బంది పెట్టడమేనని పలువురు చర్చించుకుంటున్నారు. ఇలా ఉచిత గ్యాస్ ఇచ్చే పద్ధతి అధికార కూటమి నేతలకే రుచించలేదు. ఈ పద్ధతి వలన ప్రభుత్వానికి భారం తప్పక, అలాగని ప్రజల నుండి సానుకూల భావం వ్యక్తం కాక, ముస్ముందు వ్యతిరేకత పెరుగుతుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

**లబ్ధిదారులను గుర్తించి, టోకెన్లు ఇవ్వాలి:**

ఈ దీపం ఉచిత గ్యాస్ పథకానికి సంబంధించి ఎంతో వ్యయభారం మోస్తున్న ప్రభుత్వానికి ప్రజల నుండి సానుకూల స్పందన రావాలంటే, గ్యాస్ ఇచ్చే ప్రస్తుత ప్రక్రియకు స్వస్తి చెప్పి, లబ్ధిదారులను డిఆర్ డిపోల వారీగా గుర్తించి, వారికి టోకెన్లు మంజూరు చేసి, ఆ టోకెన్లతో వారు డైరెక్ట్ గా గ్యాస్ సిలిండర్లు పొందేలా పద్ధతి మార్చితే లబ్ధిదారులకు సంతృప్తిగా ఉంటుందని పలువురు అభిప్రాయపడుతున్నారు. ప్రస్తుత పద్ధతి వలన ప్రభుత్వానికి ఖర్చు తప్పా, ప్రజలు సంతృప్తి చెందడం లేదనే అభిప్రాయాలు వ్యక్తంఅవుతున్నాయి.

## ముస్తాబైనా... లేదు ముహూర్తం...!

### ప్రారంభానికి నోచుకోని రాజేంద్రపాలెం గ్రామ సచివాలయ భవనం

కొయ్యూరు, నవంబర్, 24, ప్రభాతవార్త



నిర్మాణం పూర్తయి నెలలు గడుస్తున్నాసరే, మండల కేంద్రంలోని రాజేంద్రపాలెం గ్రామ సచివాలయ భవనం ప్రారంభానికి నోచుకోలేదు. మండలంలోని 33 పంచాయతీలకు సంబంధించి 23 గ్రామ సచివాలయాలకు గాను అప్పటి వైసిపి ప్రభుత్వం పక్కాభవనాలను మంజూరు చేసింది. అయితే అప్పట్లో కొన్ని గ్రామ సచివాలయాల భవనాలు త్వరితగతిన పూర్తవడంతో అప్పటి ఎమ్మెల్యే కొట్టగుళ్ళి భాగ్యలక్ష్మి చేతుల మీదుగా, ఎంపీపీ బడుగు రమేష్, వైసిపి మండలాధ్యక్షుడు జల్లి బాబులు, జెడ్పిటిసి వారా నూకరాజు, వైస్ ఎంపీపీలు అప్పన వెంకటరమణ, అంబటి నూకాలమ్మ, మండల సచివాలయ కన్వీనర్ బండి సుధాకర్ తదితరుల ఆధ్వర్యంలో మండలంలోని యూ. చీడిపాలెం, అంతాడ, బకులూరు, ఆడాకుల, బంగారంపేట, రావణాపల్లి, బూదరాళ్ల, మంప, రేవళ్లు, కొండగోకిరి తదితర చోట్ల భవనాలను ప్రారంభించగా, మర్రివాడ, రాజేంద్రపాలెం, కొయ్యూరు, ఎం.మాకవరం, ఎం.భీమవరం తదితర గ్రామ సచివాలయ భవనాలు అప్పట్లో పూర్తికాక ప్రారంభించలేదు. అయితే ఆ తర్వాత వీటిలో కొన్ని పూర్తయినప్పటికీ ఎన్నికలు రావడంతో ప్రారంభ కార్యక్రమాలు నిలిచిపోయాయి. అయితే ప్రభుత్వం మారాక ఈ భవనాల ప్రారంభ ఊసే లేదు. దీనితో ప్రారంభానికి సిద్ధంగా ఉన్న ఈ సచివాలయ భవనాలు ఉత్సవ విగ్రహాలవలె దర్శనమిస్తున్నాయి.

## ఆర్టీసీ రీజినల్ చైర్మన్‌తో టిడిపినేత వరహాలబాబు భేటీ




కొయ్యూరు, నవంబర్, 24, ప్రభాతవార్త

విజయనగరం రీజినల్ ఆర్టీసీ చైర్మన్ గా నీ నియమితులై, బాధ్యతలు స్వీకరించిన దొన్ను దొరను మండల టిడిపి నేత ఎలమంచిలి వరహాలు బాబు ఆదివారం కలిశారు. మర్యాదపూర్వకంగా జరిగిన ఈ భేటీలో మండల సమస్యలను దొన్ను దొర దృష్టికి తీసుకెళ్లగా, ఆయన సానుకూలంగా స్పందించినట్టు టిడిపి నేత వరహాలుబాబు వివరించారు.

## జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ శుభాకాంక్షలు తెలిపిన సురేష్ కుమార్

పాడేరు, నవంబర్, 24, ప్రభాతవార్త



జీసీసీ చైర్మన్ బాధ్యతలు చేపట్టి మొట్టమొదటి సారి పాడేరు విచ్చేసిన కిడారి శ్రావణ్ కుమార్ ని మర్యాదపూర్వకంగా కలిసిన శుభాకాంక్షలు తెలిపిన తెలుగు యువత రాష్ట్ర కార్యనిర్వహన కార్యదర్శి కోడా.వెంకట సురేష్ కుమార్,టూరిజం డైరెక్టర్ వెంకట రమేష్ నాయుడు టిడిపిశ్రేణులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### జిసిసి చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్‌కు

## ఆర్టీసీ చైర్మన్ దొన్ను దొర ఘన సన్మానం

అరకులోయ, నవంబర్, 24, ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జిసిసి చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ ను ఆదివారం ఆర్టీసీ విజయనగరం రీజనల్ చైర్మన్ సివేరి దొన్ను దొర ఘనంగా సన్మానించారు. ఏపీ జిసిసి చైర్మన్ గా ఇటీవల నియమితులైన కిడారి శ్రావణ్ కుమార్ చైర్మన్ హోదాలో ఆదివారం మొట్టమొదటిసారిగా అరకులోయ కు విచ్చేశారు. దీంతో టిడిపి అరకు నియోజకవర్గం ఇన్చార్జి , ఆర్టీసీ విజయనగరం రీజనల్ చైర్మన్ సివేరి దొన్ను దొర, ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు జిసిసి చైర్మన్ కు సాదర స్వాగతం పలికారు. దీనిలో భాగంగా స్థానిక అక్షయ ఇన్ రిసార్ట్స్ నుండి ప్రధాన రహదారి మీదుగా భారీ పర్యాటక శాఖకు చెందిన ఇష్టా గోస్ట్ సమావేశం వరకు భారీ ఊరేగింపు కార్యక్రమం చేపట్టారు. అనంతరం సమావేశ మందిరంలో నూతన జిసిసి చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ నుద్దేశించి వక్తలు మాట్లాడుతూ జిసిసి అభివృద్ధికి, గిరిజన సమస్యల పరిష్కారానికి , గిరిజన ప్రాంతాల అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా ఆర్టీసీ విజయనగరం రీజనల్ చైర్మన్ సివేరి దొన్ను దొర, జి సి సి చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ ను గజమాలతో సత్కరించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారని, ప్రజా శ్రేయస్సు కోరే నాయకుడు చంద్రబాబు అని, సీఎం అడగజాడల్లో నడుచుకుంటూ, గిరిజన ప్రాంతాల అభివృద్ధికి జిసిసి చైర్మన్ తో కలిసి కృషి చేస్తానని ఈ సందర్భంగా దొన్ను దొర తెలిపారు. సన్మాన కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు శెట్టి లక్ష్మణుడు, బొర్రా నాగరాజు, వంతల నాగేశ్వరావు, పార్టీ జిల్లా అధికార ప్రతినిధి బాకూరి వెంకటరమణ రాజు , పెదలబుడు పంచాయతీ సర్పంచ్ పెట్టెలి దాసుబాబు, పార్టీ మండల అధ్యక్షుడు శెట్టి బాబురావు, సర్పంచ్ పాండురంగస్వామి, కొట్యాడ అప్పారావు, పొద్దు అమ్మన్న, కూన రమేష్, కిల్లో సాయిరాం, రమేష్, కే సుబ్బారావు , అప్పలరాజు , జనసేన పార్టీ నాయకులు కోటేశ్వరరావు, పార్టీ సీనియర్ మహిళా నాయకులు బూర్జ లక్ష్మి, నిర్మల, కళావతి, సౌజన్య తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి పోటీల్లో 20 పతకాలను సాధించిన ఇయంఆర్ఐ. విద్యార్థులు

రాజవొమ్మంగి నవంబర్, 24, ప్రభాతవార్త



అల్లూరిజిల్లా ఆనంతగిరిలో ఈ నెల 20 తేదీ నుండి 22 వరకూ నేషనల్ ఎడ్యుకేషన్ సొసైటీ ఫర్ ట్రైబల్ స్టూడెంట్స్ ఢిల్లీ వారు నిర్వహించిన ఇ.యం.ఆర్.ఐ క్రీడా పోటీల్లో అడ్డతీగల ఇ.ఎం.ఆర్.ఐ విద్యార్థులు 4 బంగారు పతకాలు, 8 రజత పతకాలు, 8 కాంస్య పతకాలను సాధించినట్లు ప్రిన్సిపాల్ అరుణ్ పురోహిత్ , రాజవొమ్మంగి ప్రిన్సిపాల్ కృష్ణారావులు తెలిపారు. ఈపోటీలకు 52 మంది విద్యార్థులు పాల్గొన్నారని అన్నారు. ఈ విజయం ద్వారా ఇ.యం.ఆర్.ఐ అడ్డతీగల విద్యార్థులు తమ ప్రతిభను, క్రీడాపరమైన నైపుణ్యాలను మరోసారి ప్రదర్శించారు. ఈ విజయంలో పాల్గొన్న విద్యార్థులకు, వారిని ప్రోత్సహించిన వెయిట్ లిఫ్టర్ మాణిక్యాలరావు, పి.ఇ.టి మేధా రావత్ ,ఉపాధ్యాయులను విద్యార్థులు తల్లిదండ్రులు అభినందనలు తెలిపారు.

## ఏపీ జీ.సీ.సీ చైర్మన్ కిడారి. శ్రావణ్ కుమార్, విజయనగరం జోన్ -1 ఆర్టీసీ చైర్మన్ సివేరి దొన్నుదొరలను మర్యాదపూర్వకంగా కలిసిన ముంచంగిపుట్టు మండల కూటమి నాయకులు



ముంచంగిపుట్టు, నవంబర్, 24, ప్రభాతవార్త

గిరిజన సహకార సంస్థ చైర్మన్ గా పదవి బాధ్యతలు చేపట్టిన కిడారి శ్రావణ్ కుమార్ ను, అరకు అసెంబ్లీ ఇంచార్జ్, విజయనగరం జోన్–1 ఆర్టీసీ చైర్మన్ శివేరి. దొన్నుదొరను ఆదివారం ముంచంగిపుట్టు మండల కూటమి నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జీసీసీ చైర్మన్, అరకు పార్లమెంట్ అధ్యక్షులు మరియు మాజీ మంత్రి కిడారి .శ్రవణ్ కుమార్ పదవి చేపట్టి ఆదివారం మొదటి సారి గిరిజన ప్రాంతంలో పాడేరు, అరకు లో పర్యటన సందర్భంగా అరకు అసెంబ్లీ ఇంచార్జ్, విజయనగరం జోన్ -1 ఆర్టీసీ చైర్మన్ సీరియ్య దొన్ను దొరలను ముంచంగిపుట్టు మండల కూటమి నాయకులు వనభసింగి సర్పంచ్ వి. లక్ష్మణ్, ముంచంగిపుట్టు మండల జనసేన అధ్యక్షులు ఆర్.శ్రావణ్ కుమార్,టిడిపి అరకు పార్లమెంట్ ఉపాధ్యక్షురాలు సన్యాసమ్మ , టిడిపి సీనియర్ నాయకులు కె.పద్మనాభం ,క్లస్టర్ ఇంచార్జ్ ఎం.చిన్నిబాబు,జనసేన మండల ఉపాధ్యక్షుడు ఎం.సూర్య నారాయణ ,జనసేన కార్యకర్త కే.తెల్లన్న, బూత్ ఇంచార్జి కె.సూర్య,నాయకులు వెంకట్,లు బొకే ఇచ్చి పూలమాలలు వేసి ఘనంగా స్వాగతం పలికారు .

## 36 పధకాలను సాధించిన ఏకలవ్య విద్యార్థులు

రాజవొమ్మంగి నవంబర్, 24, ప్రభాతవార్త



అరకులో 20వ తేది నుంచి 22 వరకు జరిగిన రాష్ట్ర స్థాయి ఈఎమ్ఆర్ఎస్ పోటీలకు ఈ పాఠశాల నుంచి 44 మంది వెళ్ళగా వారిలో 36మంది మెడల్స్ సాధించారని ప్రిన్సిపాల్ క్రిష్ణారావు తెలిపారు.. వీరంతా శనివారం పాఠశాలకు చేరుకోగా తమ పిల్లల క్రీడాప్రతిభ తెలుసుకొన్న పిల్లల తల్లిదండ్రులు వచ్చి అక్కున చేర్చుకున్నారు. ప్రిన్సిపాల్ ఎంవి క్రిష్ణారావు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. వెయిట్ లిఫ్టింగ్ లో 12 గోల్స్, ఒక సిల్వర్ మెడల్ వచ్చాయన్నారు. జూడో 20 గోల్డ్, హైజంప్ లో ఒక గోల్డ్, ఒక సిల్వర్, ఒక బ్రాంజ్, కుస్తిపోటిలో రెండు గోల్డ్, రెండు సిల్వర్, యోగాలో ఒక గోల్డ్, ఒక బ్రాంజ్ వచ్చాయన్నారు. బ్యాట్మింటన్ లో రెండు బ్రాంజ్ సాధించారన్నారు. పోటీల్లో 19 మంది బాలికలు, 25 మంది బాలురు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పిఈటి మెఘా రావత్, వెయిట్ లిఫ్టింగ్ కోచ్ మాణిక్యాలరావు అధ్యాపకులు పాల్గొన్నారు.




## ఔట్ సోర్సింగ్ ఉపాధ్యాయులను కాంట్రాక్టు ఉపాధ్యాయులుగా మార్చాలని యుటిఎఫ్ డిమాండ్.

పాడేరు, నవంబర్, 24, ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ గిరిజన సంక్షేమ గురుకులాల్లో పనిచేస్తున్న ఔట్ సోర్సింగ్ ఉపాధ్యాయులను కాంట్రాక్టు ఉపాధ్యాయులుగా మార్పు చేయాలని దీక్ష చేస్తున్న ఔట్ సోర్సింగ్ ఉపాధ్యాయుల ధర్నా కు యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి వి.మహేశ్వరరావు జిల్లా సహ అధ్యక్షులు చీకటి నాగేశ్వరరావు , జి మాడుగుల మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు యం. శ్రీనివాస్, ఎస్ గంగాధర్, పెదబయలు మండలం అధ్యక్షులు జి.సతీష్ , కె. ఈశ్వర రావు హేమంత్ లు సంఘీభావం తెలిపారు ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి వి. మహేశ్వరరావు మాట్లాడుతూ గిరిజన సంక్షేమ గురుకులాల్లో పనిచేస్తున్న ఔట్ సోర్సింగ్ ఉపాధ్యాయులను కాంట్రాక్టు ఉపాధ్యాయులుగా మార్పు చేయాలని మినిమం టైం స్కేల్, ఉద్యోగ భద్రత కల్పించాలని, గత ఏళ్ళు సేవలందించిన ఉపాధ్యాయుల సర్వీస్ ను విస్మరించి ఔట్ సోర్సింగ్ ఉపాధ్యాయులు పనిచేస్తున్న పోస్టు డిఎస్సీ లో చేర్చడం అన్యాయమని జిల్లా ప్రధాన కార్యదర్శి అన్నారు.ప్రభుత్వం మీ సమస్య పరిష్కారం చేసే వరకు మీ పోరాటానికి ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ అండగా ఉంటుందని అన్నారు.

## నాల్గవ తరగతి ఉద్యోగుల సమస్యలను తెలుసుకొన్న యూనియన్ నేతలు





రాజవొమ్మంగి నవంబర్, 24, ప్రభాతవార్త

గౌరవ అధ్యక్షులు అర్.శివకుమార్ ఆదేశాలతో మండలంలో గల ఆశ్రమ పాఠశాలలు, వసతి గృహాల్లో పనిచేస్తున్న ఉద్యోగుల సమస్యను ఆదివారం యూనియన్ నేతలు తెలుసుకొన్నారు. యూనియన్ అధ్యక్షులు యస్.రామన్న దొర, కమిటీ సభ్యులు రాజవొమ్మంగి, సింగంపల్లి, జడ్డంగి, తాళ్లపాలెం, అమీనాబాద్, వాతంగి, లొదొడ్డి, బొర్నగూడెం గ్రామాల్లో గల ఆశ్రమ పాఠశాలలు, వసతి గృహాలను యూనియన్ నాయకులు సందర్శించారు. నాల్గవ తరగతి ఉద్యోగుల హక్కుల బలోపేతం, సమస్యల పరిష్కారం, మరియు సంక్షేమానికి ప్రాధాన్యమిచ్చే దిశగా పర్యటన నిర్వహిస్తున్నట్లు యూనియన్ అధ్యక్షులు యస్.రామన్నదొర వెల్లడించారు. ఉద్యోగుల విధి నిర్వహణ పరిస్థితులు, సమస్యలను నేరుగా తెలుసుకొని యూనియన్ నేతలు, అవసరమైన చర్యలను తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ పర్యటనల సందర్భంగా, ఉద్యోగులు ఎదుర్కొంటున్న కీలక సమస్యలపై చర్చలు జరిగాయి. ముఖ్యంగా, పని ఒత్తిడి, సిబ్బంది కొరత , ఉద్యోగుల వారపు సెలవు, పుల్లల పై వంట చేయడం కారణంగా వస్తున్న ఆనారోగ్య సమస్యలు వంటి పలు అంశాలు ప్రధానంగా తెలుసుకొన్నారు. యూనియన్ నాయకులు మాట్లాడుతూ, మన నాల్గవ తరగతి ఉద్యోగులు గిరిజన సంక్షేమ విద్య విభాగం నందు కీలకమైన పాత్ర నిర్వహించడం జరుగుతుందని మన హక్కులను పరిరక్షించడమే యూనియన్ బాధ్యత అని అన్నారు. యూనియన్ నేతలు మా సమస్యలను ప్రత్యక్షంగా వినడం నిజంగా ప్రశంసనీయమని మా సమస్యల పరిష్కారానికి, మా హక్కులు సాధనకు యూనియన్ ప్రయత్నాలపై నమ్మకం పెరుగుతోందని, నాలుగో తరగతి ఉద్యోగి తాతిపూడి అనిల్ కుమార్ తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.. ఈ పర్యటనలలో నాల్గవ తరగతి ఉద్యోగుల సంక్షేమం లక్ష్యంగా భవిష్యత్తులో నిర్వహించాల్సిన కార్యక్రమాలు, ప్రభుత్వ స్థాయిలో ప్రతిపాదనలు జరపడానికి యూనియన్ నాయకులు కలిసి కార్యాచరణ ప్రణాళిక రూపొందించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు ఎస్ రామన్నదొర, ప్రధాన కార్యదర్శి పి చిన్నారెడ్డి, కోశాధికారి పి నాగేశ్వరరావు, ఎగ్జిక్యూటివ్ నెంబర్ టి.అనిల్ కుమార్ పాల్గొన్నారు.

## బాధితుల మదిలో ఆయనో 'చిరంజీవి'..!

### అత్యవసరాల్లో రక్తం ఏర్పాటుతో రోగుల ప్రాణాలు కాపాడుతున్న 'అనిశెట్టి'



కొయ్యూరు, నవంబర్, 24, ప్రభాతవార్త

ఆపదలో ఉన్న వారికి చేతనైన సాయం చేసి ఆదుకోవడం ఆయన నైజం. అందుకే ఆయన బాధితుల గుండెల్లో ' చిరంజీవి'గా నిలిచిపోతున్నాడు. మండలంలోని కొయ్యూరుకి చెందిన టిడిపి యువనేత అనిశెట్టి చిరంజీవి ఎప్పుడూ, ఏదో ఒక సేవా కార్యక్రమం చేయడమేకాకుండా, ఆపదలో ఉన్నవారు ఫోన్ చేస్తేచాలు వారికి తన వంతు సాయం అందిస్తూ చిరంజీవి ఆ సమయంలో 'ఆపద్బాంధవుడు' గా మారతాడు. ఇందులో భాగంగా కొయ్యూరు గ్రామానికి చెందిన గడుతూరి రాము కుమార్తె పసిపాపకి రక్తం సరిపడాలేక అనారోగ్యంతో ఇబ్బందిపడుతున్నట్లు తెలుసుకున్న అనిశెట్టి చిరంజీవి శనివారం రాత్రి 11 గంటలకు సూరారం గ్రామానికి చెందిన పెనుగొండ మహేష్ సహకారంతో తుని "అమ్మ బ్లడ్ బ్యాంక్" నందు రక్తదాత కె.జానకి నివాస్ ని ఏర్పాటు చేసి పాపకి అవసరమైన 'ఒ' పాజిటివ్ బ్లడ్ ఏర్పాటు చేసి పాపని ప్రాణాపాయ స్థితి నుండి రక్షించారు. ఇదే నెలలోనే మరో నలుగురికి రక్తం సరఫరా చేసిన మానవతావాది అనిశెట్టి చిరంజీవి మాట్లాడుతూ– "రక్త దానం చేయండి, ప్రాణాలు కాపాడండి' అని నినదిస్తున్నారు.

## ప్రణాళికాబద్ధంగా ఇంటిగ్రేటెడ్ సివిల్స్ కోచింగ్

**అత్యుత్తమ ఫలిసాధిస్తున్న 21వ సెంచరీ ఐ ఏ ఎస్ అకాడమీ:**

**1900 పై బడి ర్యాంకులు పొందిన ఏకైక సంస్థ:**

**కర్సపాండెంట్ మరియు సెక్రటరీ ధరణీ:**

పాడేరు, నవంబర్, 24, ప్రభాతవార్త

సివిల్స్ పోటీ పరీక్షల్లో ఔత్సాహిక వంతులైన అభ్యర్థులకు ప్రణాళికా బద్ధంగా ఇంటిగ్రెటెడ్ సివిల్స్ కోచింగ్ అందిస్తున్నామని 21వ సెంచరీ ఐ ఏ ఎస్ అకాడమీ కోచింగ్ సంస్థ కర్సపాండెంట్ మరియు సెక్రటరీ ధరణీ పేర్కొన్నారు. ఆదివారం స్థానిక ఒక రెస్టారెంట్లో ఇంటిగ్రేటెడ్ సివిల్స్ కోచింగ్ ప్రవేశాలపై విలేఖరులతో మాట్లాడారు. వచ్చే జనవరి 19 వ తేదీన ఆన్లైనలో పరీక్ష నిర్వహిస్తామన్నారు. ఫస్ట్ ర్యాంకు సాధించిన అభ్యర్థికి 40 శాతం, ద్వితీయ ర్యాంకు సాధించిన అభ్యర్థికి 30 శాతం, తృతీయ ర్యాంకు సాధించిన గిరిజన అభ్యర్థులకు 20 శాతం రాయితీ ఇస్తామని చెప్పారు. 10వ తరగతి, ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు ప్రవేశ పరీక్ష రాయాలన్నారు. 10 వతరగతి సిలబస్, కరెంట్ ఎఫైర్స్ పి పరీక్ష నిర్వహిస్తా మన్నారు. సివిల్స్ కోచింగ్ లో చేరడానికి ఆసక్తి కలిగిన జర్నలిస్టుల పిల్లలకు ఫీజులో 40 శాతం రాయితీ ఇస్తామన్నారు. రాజమండ్రి దగ్గర తొర్రేడు లేదా హైదరాబాద్ 21వ సెంచరీ శిక్షణా సంస్థలలో అభ్యర్థుల ఆసక్తి మేరకు ప్రవేశం కల్పిస్తమని పేర్కొన్నారు. పేద గిరిజన అభ్యర్థులకు రాయితీతో కూడిని సివిల్స్ శిక్షణ అందిస్తామని స్పష్టం చేసారు.

**పోటీ పరీక్షలలో ఉత్తమ ర్యాంకు సాధిస్తున్న సంస్థ**



ప్రస్తుత పోటీ ప్రపంచంలో 21వ సెంచరీ సంస్థ అత్యుత్తమ ర్యాంకులు సాధిస్తోందన్నారు. పేద విద్యార్థులకు ఫీజులో రాయితీ కల్పిస్తున్నామని చెప్పారు. సివిల్, గ్రూప్ -1, గ్రూప్ 2, ఎస్సై, ఎస్ ఎస్ సి పోటీ పరీక్షలలో 21వ సెంచరీ శిక్షణ సంస్థ నుండి 1900 మంది అభ్యర్థులు ఉత్తమ ర్యాంకులు సాధించారని చెప్పారు. గత ఏడాది 60 మంది అభ్యర్థులు ఐ ఎ ఎస్, ఐపి ఎస్, ఐ ఎఫ ఎన్, ఐ ఆర్ ఎస్ ర్యాంకులు సాధించారని పేర్కొన్నారు. 2011 నుండి సంస్థలో శిక్షణ పొందిన పలువురు అభ్యర్థులు విజేతలుగా నిలిచి ఉద్యోగాల్లో స్థిర పడ్డారని పేర్కొన్నారు. ఇంటిగ్రేటెడ్ శిక్షణ అందిస్తున్నామన్నారు. ఇంటర్మీడయెట్, డిగ్రీలలో ప్రవేశం పొందిన విద్యార్థులకు అకడమిక్ విద్యతో పాటు సివిల్స్ శిక్షణ అందిస్తున్నామన్నారు. 21వ సెంచరీ విద్యా సంస్థలో ఆహ్లాదకర వాతా వరణంలో అనుభవజ్ఞులైన ఫ్యాకల్టీలతో అన్ని పోటీ పరీక్షలకు ఉపయోగపడే విధంగా తగిన శిక్షణ అందిస్తామన్నారు. ఇంటర్మీడియెట్ తో పాటు సివిల్స్ శిక్షణ అందించడానికి సంస్థ చైర్మన్ పి.క్రిష్ణ ప్రదీప్ ఆలోచన మేరకు శిక్షణ అందిస్తున్నామని అన్నారు. పేద గిరిజన విద్యార్థులకు మా సంస్థ తరఫున రాయితీపై శిక్షణ అందిస్తామని హామీ ఇచ్చారు. గిరిజన ప్రాంతంలో ఎక్కువ మంది అభ్యర్థులు టీచర్, పోలీస్, నర్సింగ్ ఉద్యోగాలకు ఆసక్తి చూపిస్తారని అన్నారు. గిరిజన విద్యార్థులకు గతంలో శిక్షణ ఇస్తే ఇద్దరు గ్రూప్–1 ఉద్యోగాలు సాధించారని పేర్కొన్నారు. 24 మంది ఎస్సై ఉద్యోగాలకు ఇద్దరు డిప్యూటీ డిఇ ఓ పోటీ పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధించారని తెలిపారు. ఆసక్తి కలిగిన అభ్యర్థులు 9030692229 ఫోన్ నెంబర్ లో సంప్రదించాలని కోరారు.

## గిరిజన అభివృద్ధికి అసెంబ్లీలో గళమెత్తిన ఎమ్మెల్యే శిరీష

**ఏజెన్సీ ప్రాంతం మీద ప్రత్యేక దృష్టి పెట్టి అభివృద్ధి చేయాలని కోరిన ఎంఎల్ఏ**

రంపచోడవరం నవంబర్, 24, ప్రభాతవార్త



గత ఐదు సంవత్సరాలుగా ఏజెన్సీ లో ఎటువంటి అభివృద్ధి జరగలేదని గత ప్రభుత్వం ఏజెన్సీ ప్రాంతంలో కనీస మౌలిక సౌకర్యాలు కల్పించటం విస్మరించిందని రోడ్లు, వైద్యం, సంక్షేమ అభివృద్ధి పూర్తిగా వెనుకబడిందని మళ్లీ కూటమి ప్రభుత్వంలో ఏజెన్సీ ప్రాంతాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలని కోరారు. ముఖ్యంగా రోడ్డు సదుపాయాలు లేక గిరిజనులు అనేక ఇబ్బందులు పడుతున్నారని గర్భిణీలు ఆస్పత్రికి రావాలన్నా వాగులు కొండలు దాటుకుని రావలసిన పరిస్థితి అని వివరించారు. ప్రధాన రహదారులు ఫారెస్ట్ క్లియరెన్స్ లేక ఆగిపోయాయని తెలిపారు. అలాగే ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో అంబులెన్స్ సర్వీసులు లేక చాలా ఇబ్బందులు పడుతున్నారని, రాజమండ్రి , కాకినాడ ఆసుపత్రులలో గిరిజన ప్రజలకు ట్రైబల్ సెల్ ఏర్పాటు చేసి ప్రత్యేక సదుపాయాలు కల్పించాలని కోరారు. వ్యవసాయ పనిముట్లు, ట్రాక్టర్ల పై గతంలో 90 శాతం రాయితీ ఉండేదని గత ప్రభుత్వంలో అది 50% తీసుకువచ్చారని దీనివల్ల వ్యవసాయం చేసుకునే రైతులకు తీవ్ర నష్టం కలుగుతుందని అన్నారు. మళ్ళీ కూటమి ప్రభుత్వంలో వ్యవసాయదారులందరికీ 90% రాయితీ ఇవ్వాల్సిందిగా కోరారు. అలాగే గత పది సంవత్సరాలుగా నీటిపారుదల శాఖని పట్టించుకునే వారే లేరని నలుగురు ఉండాల్సిన డి.ఈ లకు ఒక్కరు కూడా లేరని, 16 మంది ఉండాల్సిన జే.ఈ లకు కేవలం ముగ్గురు మాత్రమే ఉన్నారని తెలిపారు. సాగునీటి చెరువులు, బోరులు రిపేర్ చేసి సాగునీటి సమస్య తీరిస్తే వ్యవసాయదారులకి ఎంతో మేలు చేసినట్టు ఉంటుందని అన్నారు. రంపచోడవరం ఏజెన్సీ ప్రాంతంపై ప్రత్యేక దృష్టి పెట్టి మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరారు.

### 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ

## ఓటు నమోదు చేసుకోవాలి

**తహాశీల్దార్ రామకృష్ణ**

గూడెం కొత్తవీధి, నవంబర్, 24, ప్రభాతవార్త



వచ్చే జనవరి ఒకటి నాటికి 18 ఏళ్ల నిండుతున్న యువతీ,యువకులు ఓటు నమోదు చేసుకోవాలని తహాశీల్దార్ టీ రామకృష్ణ తెలిపారు.స్పెషల్ సమ్మరీ రివిజన్-2025 లో భాగంగా తహసీల్దార్ ఆదేశాల మేరకు ఆదివారం మండలంలో 56 పోలింగ్ కేంద్రాల వద్ద బిఎల్వోలు ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు పోలింగ్ కేంద్రాలలో 18 సంవత్సరాలు నిండిన యువతీ,యువకులకు ఓటు యొక్క ప్రాముఖ్యతను అవగాహన చేసి వారి నుండి ఫారం-6 కి దరఖాస్తు చేయించారు.ఓటర్ కార్డులో తప్పులు సరిదిద్దుటకై ఓటర్ల వివరాలు సవరణకు ఫారం-8 ను దరఖాస్తు చేయించారు.తీసుకున్న దరఖాస్తులను బిఎల్వోలు అక్కడికక్కడే ఆన్లైన్ చేశారు.స్పెషల్ కాంపెయినింగ్ డే(ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమం) సందర్భంగా బిఎల్వోలు ఉదయం తొమ్మిది గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు పోలింగ్ కేంద్రాల వద్ద అందుబాటులో ఉన్నట్లు ఆయన తెలిపారు.

## 'కంపరేగుల' రోడ్డుకు ఫారెస్ట్ క్లియరెన్స్...!

**అటవీఅధికారుల స్పష్టతతో గ్రామస్తుల సంబరాలు**

కొయ్యూరు, నవంబర్, 24, ప్రభాతవార్త



మండలంలోని నడింపాలెం పంచాయితీ, మారుమూల కంపరేగుల గ్రామానికి నిర్మిస్తున్న రోడ్డు, ఫారెస్ట్ క్లియరెన్స్ లేక అర్థాంతరంగా నిలిచిపోయిన విషయం, దీనితో చుట్టుపక్కల గ్రామస్తులు రోడ్డు సదుపాయం లేక తీవ్ర ఇబ్బందులు పడుతూ, తమ సమస్య పరిష్కరించాలంటూ ఉన్నతాధికారులకు పలుమార్లు విన్నపాలు చేసిన విషయం తెలిసిందే. అయితే ఎట్టకేలకు స్పందించిన అధికారులు ఆదేశాలతో ఈ రోడ్డు నిర్మాణానికి ఫారెస్ట్ శాఖ క్లియరెన్స్ లభించింది. ఈ విషయాన్ని ఆదివారం ఫారెస్ట్ అధికారులు కంపరేగుల గ్రామంలోని గ్రామస్తులకు తెలిపారు. కంపరేగుల రోడ్డు ఫారెస్ట్ భూమి పరిధిలో లేదని ఫారెస్టు గార్డ్ గోపి గ్రామస్తులకు తెలిపారు. దీంతో రోడ్డు నిర్మాణానికి వచ్చిన అడ్డంకి తొలగిపోయినట్లైనని గ్రామస్తులు, సర్పంచ్ పనసల వెంకటలక్ష్మి, భర్త పనసల రామ్ హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## ముఖ్యమంత్రి ప్రేమకు నిదర్శనమే చైర్మన్ నియామకం

**గిరిజన ప్రాంతాల అభివృద్ధే లక్ష్యం - ఏపి జిసిసి చైర్మన్ - కిడారి శ్రావణ్ కుమార్**


అరకులోయ, నవంబర్, 24, ప్రభాతవార్త




రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన మాటను నిలబెట్టుకునే నాయకుడని, గిరిజనుల మీద ముఖ్యమంత్రికి ఉన్న ప్రేమకు నిదర్శనమే జిసిసి చైర్మన్ , ఆర్టీసీ విజయనగరం రీజనల్ చైర్మన్ నియామకాలని ఆంధ్రప్రదేశ్ జిసిసి చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ అన్నారు. ఆదివారం నూతనంగా నియామకం కాబడిన జిసిసి చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ కు అరకులోయ లో ఘన సన్మాన కార్యక్రమం జరిగింది. ముందుగా నూతనంగా నియామకం కాబడిన మరో గిరిజన నాయకుడు, టిడిపి అరకులోయ నియోజకవర్గ ఇన్ఛార్జి, ఏపీఎస్ఆర్టీసీ విజయనగరం జోన్ చైర్మన్ సివేరి దొన్ను దొర, టిడిపి నాయకులు, కార్యకర్తలతో కలిసి జిసిసి చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ కు ఘన స్వాగతం పలికి, ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సన్మాన గ్రహీత, నూతన జిసిసి చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ జీసీసీ చైర్మన్ గా నియామకం కావడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన మాట నిలబెట్టుకున్న నాయకుడని, ఒకే నియోజకవర్గంలో ఇద్దరు గిరిజన నాయకులకు చైర్మన్ పదవులు ఇవ్వడం గిరిజనుల మీద ఆయనకు ఉండే ప్రేమను , అభిమానాన్ని తెలియజేస్తుందని అన్నారు. తాను ఉన్నత స్థితిలో ఉన్నానంటే అందుకు కారణం అధినాయకులు కార్యకర్తలు ఆశీస్సులతోపాటు , స్థానికంగా ఉన్న పార్టీ నాయకులు కార్యకర్తల అభిమానం కృషే కారణమని చెప్పారు. రాజకీయాలకు అతీతంగా గిరిజన ప్రాంతాల అభివృద్ధికి కృషి చేస్తామని, అందుకు అందరి సహకారం కావాలని కోరారు. ప్రజలకు సేవ చేయడానికి ముందు వరుసలో ఉంటామని, ఆదివాసీల అభివృద్ధితోపాటు చట్టాల పరిరక్షణకు కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఏ పి ఎస్ ఆర్ టి సి విజయనగరం జోన్ చైర్మన్ సివేరి దొన్ను దొర మాట్లాడుతూ జిసిసి చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ కు తన శుభాకాంక్షలు తెలియజేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గిరిజన ప్రాంతాల అభివృద్ధికి ప్రాధాన్యత కల్పిస్తూ ఓకే నియోజకవర్గంలో ఇద్దరు నాయకులకు చైర్మన్ పదవులు ఇవ్వడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ప్రజల సహాయ సహకారాలతో గిరి ప్రాంతాల అభివృద్ధికి కృషి చేస్తామని చెప్పారు. జిసిసి చైర్మన్ గా నియామకం కాబడిన కిడారి శ్రావణ్ కుమార్ చిన్న వయసులోనే ఉన్నత స్థానాన్ని పొందడం ఆనందదాయకమని , భవిష్యత్తులో మరిన్ని పదవులు అలంకరించాలని ఆకాంక్షించారు. తమకు ఏ పదవులు ఇచ్చిన అవి గిరిజన అభివృద్ధి కొరకే అని చెప్పారు. తమ ముందున్న లక్ష్యం కర్తవ్యం గిరిజన సమస్యల పరిష్కారమేనని స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వం నేతృత్వంలో మన్యప్రాంతాల అభివృద్ధి సరదాగా జరుగుతుందని తెలియజేశారు. అనంతరం నూతన జిసిసి చైర్మన్ ను తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పుష్ప గుచ్చాలు అందించి తమ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి పార్టీ సీనియర్ నాయకులు శెట్టి లక్ష్మణుడు, బొర్రా నాగరాజు, వంతల నాగేశ్వరరావు , బాకూరి వెంకటరమణ రాజు , పెట్టెలి దాసుబాబు, శెట్టి బాబూరావు, పాండురంగ స్వామి, కొట్యాడ అప్పారావు, ఎస్ ఏ రహమాన్, పొద్దు అమ్మన్న, కూన రమేష్, కిల్లో సాయిరాం, రమేష్, కే సుబ్బారావు, పాడి చందు, జనసేన పార్టీ నాయకులు కోటేశ్వరరావు, పార్టీ సీనియర్ మహిళా నాయకులు భూర్జలక్ష్మి, నిర్మల, కళావతి, సౌజన్య, చేబ్రోలు నూక రత్నం , పాడి మినోతి పాల్గొన్నారు.

## హోరా హోరీగా భజన పోటీలు

చింతపల్లి, నవంబర్, 24, ప్రభాతవార్త





జిల్లా స్థాయి భజన పోటీలు చింతపల్లి లో ఆదివారం హెూరా హెూరీగా దాన,ధర్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో జరిగాయి.ఉమ్మడి విశాఖ పట్నం జిల్లా మాకవరపాలెం, చింతపల్లి, కొయ్యూరు, జి.మాడుగుల, తాజంగి, నుంచి మొత్తం 18 భజన బృందాలు ఈ పోటీల్లో పాల్గొనగా మొదటి,ద్వితయ ,తృతీయ నగదు బహుమతులు 15000,10000,5000 రూపాయలతో పాటు జ్ఞాపికలు అందచేసారు.భజనలు తిలకించేందుకు వచ్చిన భక్తులకు ఉదయం అల్పాహారం,మధ్యాహ్నం భోజనం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో దేపూరి వెంగళయ్య, గంపరాయి విజయకుమార్, వంతల మోహన్,కాగి అశోక్,కొండబాబు,తదితరులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ వాడొద్దు.. ప్రాణాలతో చెలగాటమొద్దు

**జర్రిల వారపు సంతలో ప్లాస్టిక్ వినియోగంపై అవగాహన కార్యక్రమం**

గూడెం కొత్తవీధి, నవంబర్, 24, ప్రభాతవార్త



ప్లాస్టిక్ వినియోగంపై ప్రజలు దూరంగా ఉండాలని గాలికొండ పంచాయితీ కార్యదర్శి శ్రీదేవి అన్నారు. ఆదివారం కలెక్టర్ దినేష్ కుమార్,ఐటీడీఏ పీవో అభిషేక్ ఆదేశాల మేరకు జర్రిల పంచాయితీ కార్యదర్శి శ్రీదేవి సమక్షంలో స్థానిక నాయకుల ఆధ్వర్యంలో జర్రిల వారపు సంతలో ప్లాస్టిక్ వినియోగం నిషేధంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ప్లాస్టిక్ వాడకాన్ని నిరోధిస్తే కలుషితం లేని గాలి ద్వారా ఆరోగ్యవంతంగా ఉండేందుకు అవకాశం ఉంటుందని ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్ వినియోగంపై అవగాహన కలిగి ఉండాలన్నారు.ప్లాస్టిక్ వాడకం కారణంగా కాలుష్యం పెరిగి అనారోగ్య సమస్యలకు కారణమవుతుందని ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలని ప్రజలకు కిరణా షాపులు చిరు వ్యాపారులకు సూచించారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## అరకలోయకు పోటెత్తిన పర్యాటకులు

**కిటకిట లాడిన సందర్శిత ప్రాంతాలు**







అరకులోయ, నవంబర్, 24, ప్రభాతవార్త

ఆంధ్ర కాశ్మీర్ గా పేరు పొందిన అందాల అరకులోయకు పర్యాటకులు తాకిడి పెరిగింది. ముఖ్యంగా వీకెండ్ శని, ఆదివారాల్లో అందాల అరకులోయ సందర్శకులతో రద్దీగా మారింది. ముఖ్యంగా కార్తీక మాసం చివరి వారంకు రావడంతో ఆంధ్ర పర్యాటకులు అరకులోయకు పోటెత్తారు. దీంతో ఇక్కడి సందర్శిత ప్రాంతాలైన పద్మాపురం ఉద్యానవన కేంద్రం, గిరిజన మ్యూజియం, రణ జిల్లెడ జలపాతం, డుంబ్రి గుడ చాపరాయి జలపాతం , గాలికొండ వ్యూ పాయింట్ తదితర సందర్శిత ప్రాంతాలు సందర్శకులతో సందడి చేశాయి. ప్రస్తుత సీజన్ లో చలి విపరీతంగా ఉండడం, దట్టమైన మంచు కురుస్తుండడంతో ఇక్కడి వాతావరణన్ని ఆస్వాదించేందుకు పర్యాటకులు తమ కుటుంబాలతో అధిక సంఖ్యలో ఇక్కడకు తరలివస్తున్నారు.

## మాదకద్రవ్యాలు వద్దు.. ఉద్యోగాలు కల్పించండి..

**మాదకద్రవ్యాలు కలిగిన బడా బాబుల భరతం పట్టండి.**

**భారత యువజన కాంగ్రెస్ పార్టీ జాతీయ కార్యదర్శి ఏపీ ఇంచార్జ్ మమతా నాగిరెడ్డి.**


చింతపల్లి, నవంబర్, 24, ప్రభాతవార్త




మాదకద్రవ్యాలు, మత్తు పదార్థాలను ప్రోత్సహిస్తున్న కార్పోరేట్ శక్తుల భరతం పట్టి అందుకు బాధ్యులైన అదానీ వంటి బడా బాబులను వెంటనే అరెస్టు చేయాలని భారత యువజన కాంగ్రెస్ పార్టీ జాతీయ కార్యదర్శి, ఆంధ్రప్రదేశ్ ఇంచార్జ్ మమతా నాగిరెడ్డి, ఆ పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడు లక్కరాజు రామారావు లు అన్నారు. యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మొస్య ప్రేమ్ కుమార్ ఆధ్వర్యంలో స్థానిక గిరిజన ఉద్యోగ భవన్లో నిర్వహించిన యువజన కాంగ్రెస్ జిల్లా కార్యవర్గ సమావేశంలో ఆ పార్టీ అల్లూరి జిల్లా అధ్యక్షుడు శతక బుల్లిబాబు, ఏ పి సి సి ప్రధాన కార్యదర్శి పాచిపెంట శాంత కుమారితో కలిసి ముఖ్య అతిథులుగా పాల్గొన్న వారు యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న "నౌకరీ దో నసా నహి", "శక్తి అభియాన్" అనే కార్యక్రమాలలో భాగంగా ఆదివారం చింతపల్లి విచ్చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళా సాధికారత కోసం మహిళలను ఉత్తేజపరిచే విధంగా దేశంలో మోడీ ప్రభుత్వం యువతకు రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానని నమ్మవలకిందన్నారు, అదేవిధంగా రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం 20 లక్షల ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చారన్నారు. అధికారంలోకి వచ్చాక కేంద్ర రాష్ట్రాలలోని కూటమి ప్రభుత్వాలు హామీలను తుంగలో తొక్కాయి అన్నారు. ముఖ్యంగా నిరుద్యోగ సమస్యతో మన్య ప్రాంతంలో యువత మాదకద్రవ్యాలు, మత్తు పదార్థాలకు బానిసలయ్యారన్నారు. గంజాయి సాగు రవాణా వంటి వాటికి ఆకర్షితులై కూలీ డబ్బుల కోసం వెళ్లి అమాయక గిరిజనులు కటకటాల పాలయ్యారన్నారు. యువజన కాంగ్రెస్ తరపున కేంద్ర రాష్ట్రాల్లో ఉన్న ఎన్డీఏ ప్రభుత్వాన్ని యువజన కాంగ్రెస్ తరపున ఒకటే కోరుతున్నామన్నారు. నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించి నిరుద్యోగ సమస్యను నిర్మూలించాలని వారు డిమాండ్ చేశారు. యువకులను మత్తువైపుకు కాకుండా మంచి వైపుకు తీసుకు వెళ్లేందుకు ప్రభుత్వాలు కృషి చేయాలన్నారు. మత్తు పదార్థాలు వద్దు.. ఉద్యోగాలు కల్పించండి అనే నినాదంతో యువజన కాంగ్రెస్ పార్టీ తీసుకున్న ఈ కార్యక్రమాలను వాడవాడలా నిర్వహిస్తున్నామన్నారు. కేంద్ర రాష్ట్రాలలోని ఎన్డీఏ కూటమి ప్రభుత్వాలు కార్పొరేట్ శక్తులకు కొమ్ముకాస్తున్నాయని విమర్శించారు. అనంతరం గిరిజన ఉద్యోగ భవన్ నుంచి స్థానిక పాత బస్టాండ్ మీదుగా గాంధీ కూడలి వరకు మత్తు పదార్థాలు వద్దు, ఉద్యోగాలే ముద్దు. మహిళా సాధికారత కల్పించండి, ఎన్డీఏ కూటమి ప్రభుత్వం డౌన్ డౌన్ అంటూ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ అల్లూరి జిల్లా ఉపాధ్యక్షుడు కే సూరిబాబు బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు సాగిన కృష్ణ పడాల్, చిన్నస్వామి, అధిక సంఖ్యలో పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## అత్యంత వైభవంగా శ్రీత్రినాథ స్వాముల వారి మేళా..

పాడేరు, నవంబర్, 24, ప్రభాతవార్త



శ్రీ త్రినాధ స్వాముల వారి మేళా అత్యంత వైభవంగా శ్రీ ఉమా నీలకంఠేశ్వర స్వామి వారి సమేత శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి దేవాలయం వద్ద నిర్వహించారు. సత్యవరపు రామచంద్రావు సునీత దంపతులు ఈ మేళన సమర్పించారు. ఆధ్యాత్మిక సేవా బృంద సభ్యుల ఆధ్వర్యంలో ఈ నెల అత్యంత వైభవంగా నిర్వహించడం జరిగినది. ఆలస్యకులు శ్రీరామ పంతులు, కొత్తగుల్లి సింహాచలం నాయుడు, ఉప్పల వెంకటరత్నం, రాజు,,పోతురాజు,ఇమ్మిడి శెట్టి అనిల్ కుమార్, సిద్ధాంతి కొండలరావు,బాబురావు, దిలీప్ మహిళా ఆధ్యాత్మిక సేవ బృందసై సభ్యులు. రమాదేవి గాయత్రి దేవి జ్యోతి, వేణమ్మ రమణమ్మ పాల్గొన్నారు.

## ఫీజుల కోసం విద్యార్థులను ఇబ్బంది పెడితే కఠిన చర్యలు

**జిల్లా కలెక్టర్ ఏ ఎస్ దినేష్ కుమార్ హెచ్చరిక**



పాడేరు, నవంబర్, 24, ప్రభాతవార్త

విద్యార్థులు ఫీజులు చెల్లించలేదని, ఇబ్బందులు పెడితే సంబంధిత విద్యాసంస్థలపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ ఏ ఎస్ దినేష్ కుమార్ ఆదివారం విడుదల చేసిన ఒక ప్రకటనలో హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల ఫీజును రియంబర్స్ చేయడానికి అన్ని ఏర్పాట్లు చేసిందని వెల్లడించారు. త్వరలోనే ఫీజులు చెల్లించడం జరుగుతుందని స్పష్టం చేశారు. బకాయి ఫీజులు కూడా చెల్లించడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుందన్నారు. ఫీజులు చెల్లించలేదన్న నెపంతో కళాశాలాల యాజమాన్యాలు విద్యార్థులను కళాశాలలకు అనుమతించక పోవటం, హాల్ టికెట్లు జారీ చేయకపోవటం, పరీక్షలు రాయనీయకపోవటం లాంటి చర్యలకు పాల్పడితే ఉపేక్షించేది లేదని, సంబంధిత విద్యాసంస్థలపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రతి విద్యార్థి పరీక్షలు రాయడానికి విద్యాసంస్థలు అవకాశం కల్పించాలని స్పష్టం చేశారు. విద్యార్థుల విద్యా సంవత్సరం వృధా కాకుండా విద్యా సంస్థల యాజమాన్యాలు విద్యార్థులను పరీక్షలకు అనుమతించాల్సిందేనని స్పష్టం చేసారు. విద్యార్థులను కళాశాల నుండి ఇళ్లకు పంపించరాదని, ఫీజు కడితేనే పరీక్షలకు, ప్రాక్టీకల్స్ కు అనుమతిస్తామని విద్యార్థులను ఇబ్బంది పెట్టే సంస్థలపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఈ అంశాన్ని ప్రభుత్వ, ప్రైవేట్, ఎయిడెడ్ కార్పొరేట్ లాంటి అన్ని కళాశాలలకు వర్తిస్తుందని, ఆయా కళాశాలల యాజమాన్యాలు గుర్తించి విద్యార్థుల భవిష్యత్తు పట్ల బాధ్యత కలిగి ఉండాలని కలెక్టర్ పేర్కొన్నారు.

## కొత్త బ్రాండ్ అంబాసిడర్ కల్యాణి ప్రియదర్శన్‌తో టాల్కమ్ పౌడర్‌ని తిరిగి అందుబాటులోకి తెచ్చిన యార్డ్లీ లండన్

విశాఖపట్నం, నవంబర్, 24, ప్రభాతవార్త




యార్డ్లీ లండన్, 254 ఏళ్ల పురాతన సువాసన మరియు వ్యక్తిగత సంరక్షణ బ్రాండ్ కాగా, ఇప్పుడు తన సిగ్నేచర్ పెర్ఫ్యూమ్డ్ బ్యూటీ టాల్క్ రేంజ్‌ని తిరిగి అందుబాటులోకి తీసుకువచ్చామని సగర్వంగా ప్రకటించింది. సొగసైన, సమకాలీన డిజైన్‌తో, ఈ కలెక్షన్ నేటి ఆధునిక, ముందంజలో ఉన్న మహిళలను ఆకర్షించేలా రూపొందించగా, ఇది కాలాతీతంగా యార్డ్లీ సొగసును, నాణ్యతను కొనసాగిస్తుంది. దక్షిణ భారత సినిమాలలో తన ముగ్ధతతో గుర్తింపు దక్కించుకున్న కళ్యాణి ప్రియదర్శన్ యార్డ్లీ టాల్క్ శ్రేణికి కొత్త రూపంగా తెరముందుకు వస్తున్నారు. ఆమె సహజ సౌందర్యం యార్డ్లీ కాలాతీత అధునాతనతను సంపూర్ణం పూర్తి చేస్తుంది. తాజా టీవీసీలో, కళ్యాణి స్టెప్ అప్ ఆలోచనను ఉదహరిస్తూ, టాల్క్ తన విశ్వాసాన్ని, దినచర్యను ఎలా మార్చుతుందో తెలియజేసింది. ఆమె ఆకర్షణ, బలం, విశ్వాసం యార్డ్లీ విలువలను ప్రతిబింబిస్తూ, స్త్రీల వ్యక్తిత్వం మరియు స్వీయ వ్యక్తీకరణను స్వీకరించేందుకు ప్రేరేపిస్తాయి. యార్డ్లీ టాల్క్‌ని వినియోగిస్తూ, ఒక అందాల పోటీ గురించి కళ్యాణి తన స్నేహితురాలితో చాట్ చేయడంతో టీవీసీ ప్రారంభమవుతుంది. సహజమైన మెరుపు మరియు దీర్ఘకాలం ఉండే సువాసన కలిగి ఉన్న ఇది 97% సహజంగా ఉత్పన్నమైన పదార్థాలను కలిగి ఉంటుంది. ఆమె వేదిక వద్దకు ధీమాగా నడుస్తూ వస్తుండగా, అందరి మెప్పును అందుకుంటూ, చూపులను ఆకర్షిస్తుంది. ఒక జూనియర్ మేనేజర్ ఆమెను పోటీదారు అని పొరపాటు పడతాడు. కానీ, కల్యాణి నవ్వుతూ, తాను ఈ పోటీలను చూసేందుకు మాత్రమే వచ్చానని చెబుతుంది. ఆమె హుందాతనం మరియు అందంతో ఆకట్టుకున్న ఈ సన్నివేశం, స్త్రీలు ధైర్యంగా ముందుకు సాగడానికి మరియు వారి అత్యుత్తమ స్వభావాలను ప్రదర్శించడంలో యార్డ్లీ ఎలా సహాయపడుతుందో ప్రతిబింబిస్తుంది. కొత్త ప్రచారకర్తతో, సాధికారతతో కూడిన సందేశంతో, యార్డ్లీ పెర్ఫ్యూమ్డ్ బ్యూటీ టాల్క్ ఇప్పుడు తన ప్రపంచ గుర్తింపు మరియు శాశ్వత వారసత్వాన్ని ప్రతిబింబించే సొగసైన, ఆధునిక ప్యాకేజింగ్‌ను కలిగి ఉంది. దీన్ని 97% సహజ ఉత్పత్తులు, పదార్థాలతో తయారు చేశారు. ఇది దీర్ఘకాలం పూల పరిమళాలు వెదజల్లుతూ చర్మాన్ని రిఫ్రెష్ చేస్తూ, రోజువారీ దినచర్యలకు విలాసాన్ని జోడిస్తుంది. వెగాన్, రసాయనాలు, పారాబెన్లు, సల్ఫేట్‌లు లేకుండా, ఇది రోజువారీ ఉపయోగానికి మృదువుగా ఉంటుంది. యార్డ్లీ సిగ్నేచర్ పరిమళాలతో నింపబడి, సహజ సౌందర్యాన్ని టాల్క్ మెరుగుపరుస్తుంది. అదే సమయంలో విశ్వాసాన్ని, శైలిని ప్రేరేపిస్తూ, వినియోగదారులను ముందుకు సాగేందుకు మరియు జీవితంలోని సవాళ్లను స్వీకరించేందుకు ప్రోత్సహిస్తుంది. రిఫ్రెష్ చేయబడిన యార్డ్లీ లండన్ బ్యూటీ టాల్క్ శ్రేణిలో ఇంగ్లీష్ లావెండర్, ఇంగ్లీష్ రోజ్, మార్నింగ్ డ్యూ, రాయల్ రెడ్ రోజెస్ మరియు ఇంపీరియల్ జాస్మిన్ వంటి 8 సువాసన వేరియంట్‌లు ఉన్నాయి. విభిన్న ప్రాధాన్యతలకు అనుగుణంగా తయారు చేసిన ఈ టాల్క్‌లు సహజంగా చెమటను పీల్చుకుంటాయి. చర్మం రోజంతా మెరుస్తూ మరియు సువాసనతో ఉండేలా చేస్తుంది. దీన్ని తిరిగి అందుబాటులోకి తీసుకు వస్తున్న సందర్భంలో యార్డ్లీ ఇండియా మరియు థాయ్‌లాండ్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్, బిజినెస్ హెడ్ మనీష్ వ్యాస్ మాట్లాడుతూ, "యార్డ్లీ కొత్త ప్యాకేజింగ్ మరియు మెరుగైన ఉత్పత్తి పనితీరుతో గ్లోబల్ రీలాంచ్ చేస్తున్నాము. భారతదేశంలో, మేము టాల్కమ్ పౌడర్‌లతో ప్రారంభించాము. సబ్బులు, హ్యాండ్‌వాష్, వాటితో పాటు డియోడరెంట్‌లు మరియు పెర్ఫ్యూమ్‌లను అందుబాటులోకి తీసుకువస్తాము. మా 254 సంవత్సరాల వారసత్వాన్ని గౌరవిస్తూ, 97% సహజంగా ఉత్పన్నమైన పదార్థాలు, ప్రీమియం ప్యాకేజింగ్‌తో పాటు విస్తృత శ్రేణి, కొత్త యార్డ్లీ ఆఫర్‌లను వినియోగదారులు స్వీకరిస్తారని మేము విశ్వసిస్తున్నాము" అని ధీమా వ్యక్తం చేశారు. యార్డ్లీ లండన్ తన కొత్త బ్యూటీ టాల్క్ శ్రేణి సొగసును తిరిగి ఆవిష్కరించుకోవాలని మిమ్మల్ని ఆహ్వానిస్తోంది. ఇప్పుడు ప్రకృతి-ప్రేరేపిత పదార్థాలు, శాశ్వతమైన పూల సువాసనతో మళ్లీ సరికొత్తగా తయారైంది. యార్డ్లీ టైమ్‌లెస్ లగ్జరీతో మీ రోజువారీ సౌందర్య దినచర్యను పెంచుకోండి. ఇది ఇప్పుడు ప్రముఖ రిటైలర్‌లు, Yardley London's official website%లో ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉంది.

## మద్యం షాపును తక్షణమే తరలించండి

**రౌండ్ టేబుల్ సమావేశంలో పలువురు వ్యక్తులు**

మాధవదార, నవంబర్, 24, ప్రభాతవార్త



మాధవధార గ్రామంలో జనావాసాల మధ్య ఏర్పాటు చేసిన వైన్ షాప్ ను తక్షణమే తరలించాలని మాధవధార గ్రామ స్థానికులు సనపల జగదీశ్వరరావు అన్నారు. ఈ సందర్భంగా మాధవధార భరద్వాజ క్షేత్రంలో ఆదివారం రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశం మాధవధార గ్రామస్తులు కూన వెంకట్రావు ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ వైన్ షాపు బస్ స్టాప్ ప్రాంతంలో ఏర్పాటు చేయడం వల్ల ప్రయాణికులు ఎన్నో ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. మాధవధార ఆధ్యాత్మిక ప్రాంతంగా గుర్తింపు పొందిందని ఈ వైన్ షాపు పరిసర ప్రాంతాల్లో పాఠశాలలు, దేవాలయాలు ఉన్నాయని అన్నారు. అదేవిధంగా ఈ ప్రాంతంలో జన సందడి ఎక్కువగా ఉండటం వల్ల మహిళలకు రక్షణ లేకుండా పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మద్యన షాపు ఏర్పాటు చేయడం వల్ల గ్రామంలో ఉన్న యువకులు, ప్రజలు మద్యానికి బానిసలుగా మారే అవకాశం ఎక్కువగా ఉందని అన్నారు. అదేవిధంగా రోజు ఉదయం స్కూలుకు వెళ్లే విద్యార్థులు మందుబాబుల వల్ల భయభ్రాంతులకు గురవుతున్నారని అన్నారు. మద్యం షాపు వైపు వెళ్లేందుకు ప్రజలు చాలా ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. అదేవిధంగా మద్యం పూర్తిగా సేవించి మందుబాబులు రోడ్డుపై చిందులు వేస్తూ ట్రాఫిక్ ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. తక్షణమే ఇక్కడినుండే వైన్ షాపు తరలించాలని డిమాండ్ చేశారు లేకుంటే వైన్ షాప్ ముందు ధర్నాలు నిర్వహించైనా వైన్ షాప్ తరలిస్తామని స్థానికులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో 50వ వార్డు తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ సనపల వరప్రసాద్, సిపిఎం పార్టీ నాయకులు కూన సత్యనారాయణ,50వ వార్డు జనసేన పార్టీ అధ్యక్షులు సనపల శివసాగర్, మాధవధార గ్రామస్తులు పాల్గొన్నారు.

## బార్‌లను తలపిస్తున్న మద్యం విక్రయ కేంద్రాలు

గాజువాక, నవంబర్, 24, ప్రభాతవార్త




ప్రైవేట్ మద్యం విక్రయ కేంద్రాలు బార్ అండ్ రెస్టారెంట్ లను తలపిస్తున్నాయి. ఎక్కడ బడితే అక్కడ ఏర్పాటు చేసి మద్యం విక్రయాలు జరుపుతున్నారు. ఏపీ మద్యం పాలసీ కి తూట్లు పొడుస్తూ అమ్మకాల వద్దే త్రాగడానికి అవకాశం కల్పిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం "ప్రభుత్వ మద్యం విక్రయ" కేంద్రాలను తొలగించి ఏపీ అబ్కారి శాఖ నూతన పాలసీ ద్వారా ప్రైవేట్ వ్యక్తులు మద్యం అమ్మకాలు జరిపే విధంగా విక్రయ కేంద్రాలు ఏర్పాటుకు అనుమతులు జారీ చేసింది. మద్యం షాపులు దక్కించుకున్నవారు ఎక్కడిబడితే అక్కడ ఏర్పాటు మద్యం విక్రయాలు విచ్చలవిడిగా చేస్తున్నారని పలువురు ఆరోపణలు వ్యక్తం చేస్తున్నారు. పారిశ్రామిక ప్రాంతంలో శ్రీహరిపురం వద్దనున్న ఓ వైన్ షాప్ ఏకంగా పరదాల మాటున విక్రయాలు సాగించడం,అక్కడే మద్యం త్రాగడానికి అవకాశం కల్పించడం పై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రధాన రహదారి కి అనుకోని ఉండడం వలన మద్యం సేవించిన మందుబాబులు రోడ్డు మీదే తిష్ట వేయడం వలన రద్దీ ఏర్పడడంతో అటుగా రాకపోకలు సాగించాలంటే భయందోళనకు గురికావలసి వస్తుందని మహిళలు వాపోతున్నారు. వాహనాలు సైతం అటుగా వెళ్లలేని పరిస్థితి నెలకొంది. అక్కడకు సమీపంలో ప్రధాన మార్కెట్ ఉండడం గుల్లలపాలెం,శ్రీనివాస్ నగర్, రాంనగర్, శ్రీహరి పురం తదితర వాసులు కొనుగోళ్ళు కు వచ్చేందుకు రాకపోకలు చేయవలసి ఉంది. కార్తీక మాసం కారణంగా మహిళలు పెద్ద ఎత్తున పూజ సామాగ్రి కొనుకునేందుకు అటువైపు తప్ప మరో మార్గం లేకపోవడంతో పలు ఇబ్బందులకు గురవుతున్నామని వాపోతున్నారు. అసలు విక్రయ కేంద్రాల వద్ద మద్యం ఎట్టి పరిస్థితిలలో త్రాగ కూడదనే నిబంధనలు ఉన్నా ఇంత పబ్లిక్ గా మద్యం గుటకేస్తున్న అధికారులు తనిఖీ లు చేయకపోవడం వెనుక అంతర్యం ఏమిటో అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ఇంత జరుగుతున్న సంబంధిత అధికారులు చర్యలు తీసుకుకపోవడం పై పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. తక్షణమే షాప్ ను మరొక చోటుకు తరలించాలని మహిళలు కోరుతున్నారు. లేని యెడల ఆందోళనకు సిద్దపడతామని హెచ్చ రిస్తున్నారు.

## ఘనంగా ఎస్పీ బాలసుబ్రమణ్యం ద్వితీయ వర్ధంతి

**సినీ గాయని శైలజకు సన్మానం**

జగదాంబ, నవంబర్, 24, ప్రభాతవార్త



మద్రిపాలెం రైల్వే క్వార్టర్స్ లో గల వనవిహార్ ప్రాంగణంలో స్వర్గీయ పద్మ విభూషణ్ డాక్టర్ ఎస్పీ బాలసుబ్రమణ్యం విగ్రహాన్ని ఏర్పాటు చేసి రెండు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ద్వితీయ వార్షికోత్సవాన్ని డాబాగార్డెన్స్ అల్లూరి విజ్ఞాన కేంద్రంలో కళాంజలి సరిగమప అధ్యక్షులు ఎం పుండరీ కుమార్ , మెలోడీ అధ్యక్షులు సిహెచ్వి సత్యనారాయణ , కళాంజలి సరిగమప గౌరవ అధ్యక్షులు కడలి సారధ్యంలో తెలుగు చలనచిత్ర ప్రముఖ గాయని ఎస్పీ శైలజకు ఘన సన్మానం చేశారు . ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన విశాఖ నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రత భాగ్చి జ్యోతిని వెలిగించి సాంస్కృతిక కార్యక్రమాన్ని ప్రారంభించారు . అనంతరం ఆయన విచ్చేసిన ప్రేక్షకులను ఉద్దేశించి ప్రసంగిస్తూ తెలుగు చలనచిత్ర సీమకు గాయకునిగా తన మధురమైన గాత్రంతో ఎన్నో వేలకు పైగా సినీగీతాలను ఆలపించి తెలుగు ప్రజల హృదయాలలో గాయకునిగా చెరగని ముద్ర వేసుకున్నారని అన్నారు . అనంతరం గాయని ఎస్పీ శైలజను నిర్వాహకులు ఘనంగా సన్మానించారు . ఎస్పీ బాలసుబ్రమణ్యం ఎస్పీ శైలజ ఆలపించిన పలు సినీ గీతాలను మధురంగా ఆలపించారు . ప్రముఖ ఆధ్యాత్మికవేత్త మెలోడీ కార్యదర్శి ఎం వి రాజశేఖర్ స్వాగత ఉపన్యాసం చేశారు .

## ఆలయ కమిటీల్లో విశ్వబ్రాహ్మణులకు చోటు కల్పించాలి

### అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీనివాసరావు



నెల్లిమర్ల, నవంబరు 24 ప్రభాతవార్త

రాష్ట్రంలోని అన్ని ఆలయాల కమిటీల్లో విశ్వబ్రాహ్మణులకు కూడా చోటు కల్పించాలని రాష్ట్ర విశ్వబ్రాహ్మణ, విశ్వకర్మ ఉద్యోగుల సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి తాళాబత్తుల శ్రీనివాసరావు డిమాండ్ చేశారు ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ఆలయాల కమిటీల్లో బ్రాహ్మణులకు , నాయీ బ్రాహ్మణులకు చోటు కల్పించి విశ్వబ్రాహ్మణులను విస్మరించడం విచారకరమని అన్నారు. ఈ అంశంలో ప్రభుత్వం పునరాలోచనచేసి ఆలయాల కమిటీల్లో విశ్వబ్రాహ్మణులను కూడా డైరెక్టర్లుగా నియమించేలా ఉత్తర్వులు జారీ చేయాలని అన్నారు. ఓ ప్రైవేటు ఫంక్షన్‌హాలులో ఆదివారం జరిగిన జిల్లా విశ్వబ్రాహ్మణ ఉద్యోగుల సంక్షేమ సంఘం సమావేశంలో ఆయన ముఖ్య అతిదిగా హాజరై ప్రసంగించారు. విశ్వబ్రాహ్మణులను విశ్వకర్మలుగా దేశ వ్యాప్తంగా గుర్తింపు ఉందని అయితే చట్ట సభలకు, పదవుల పందేరాల్లోనూ చిన్న చూపు చూస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు ఏ రంగంలోనైనా విశ్వబ్రాహ్మణుల పాత్ర ఉంటుందని ఈ విషయాన్ని పాలకులు గుర్తించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కె.సన్యాసిరాజు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు సుగంధం నాగమల్లేశ్వరరావు, విశాఖ జిల్లా అధ్యక్షుడు కోసూరు విజయభాస్కరరావు తదితరులుతో పాటు జిల్ల నాయకులు ఆవుపాటి నాగభూషణరావు, కోసూరు రాంబాబు, ఉమామహేశ్వరరావు, ఉమాపతి, సోమశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

### జిల్లా నూతన అధ్యక్షుడుగా ఉమామహేశ్వరరావు

రాష్ట్ర విశ్వబ్రాహ్మణ, విశ్వకర్మ ఉద్యోగుల సంక్షేమ సంఘం విజయగనరం జిల్లా శాఖ నూతన కార్యవర్గాన్ని రాష్ట్ర నాయకులు ప్రకటించారు. అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడుగా కాకినాడ ఉమామహేశ్వరరావు, జిల్లా గౌరవాధ్యక్షులుగా అప్పలభక్తుల నరసింహరాజు, ఆవుపాటి నాగభూషణం, కన్వీనర్‌గా కోసూరు రాంబాబు, ప్రధాన కార్యదర్శిగా వెదురుపర్తి గీతా సత్యఉమాపతి, కోశాధికారిగా మంతెన అప్పలరాజు, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా శంభాన లక్ష్మణరావు, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా కెల్ల సోమశేఖర్ ఎన్నికయ్యారు.

## నాయకత్వ లక్షణాలు పెంపొందించడంలో ఎన్‌సిసి ముందంజ

### సెంచూరియన్ విసి ప్రొఫెసర్ మహంతి



నెల్లిమర్ల, నవంబరు 24 ప్రభాతవార్త

యువతలో నాయకత్వ లక్షణాలు పెంపొందించడం లో నేషనల క్యాడెట్ కార్ప్స్ (ఎన్‌సిసి) ముందంజలో ఉందని వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ ప్రశాంత్‌కుమార్ మహంతి అన్నారు. ఆదివారం సెంచూరియన్ విశ్వవిద్యాలయంలో 76వ ఎన్‌సిసి వ్యవస్థాపక దినోత్సవాన్ని జరుపుకున్నారు. ఈ సందర్బంగా ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ఆయనముఖ్య అతిదిగా పాల్గొన్నారు ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ యువతను బాధ్యతాయుతమైన నాయకులుగా తీర్చిదిద్దడంలో ఎన్‌సిసి చేసిన సేవలను ఆయన కొనియాడారు. రిజిస్ట్రార్ డాక్టర్ పల్లవి మాట్లాడుతూ యువతలో క్రమశిక్షణ, నాయకత్వం మరియు సేవా స్ఫూర్తిని ప్రోత్సహించడంలో ఎన్‌సిసి కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు జాతీయ సమైక్యత సామాజిక సామరస్యాన్ని నిర్మాణాత్మక పాత్ర పోషిస్తుందని డిప్యూటీ రిజిస్ట్రార్ డాక్టర్ ఆర్ఎస్ వర్మ అన్నారు. ఎన్‌సిసి క్యాడెట్లు తరచు విపత్తు ఉపశమనం, కమ్యూనిటీ డెవలప్‌మెంటు ప్రోజక్టులు, జాతీయ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటూ దేశానికి సేవ చేయడంలో నిబద్ధతను ప్రదర్శిస్తున్నారని ఐక్యూ ఎసి హెడ్ ప్రొఫెసర్ ఎంఎల్ఎన్ ఆచార్యులు అన్నారు. లెఫ్టినెంట్ డాక్టర్ సతీష్ పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.

## యుటిఎఫ్ అధ్యక్షుడుగా మద్దిల సత్యనారాయణ మాస్టారు



నెల్లిమర్ల, నవంబరు 24 ప్రభాతవార్త

యుటిఎఫ్ నెల్లిమర్ల మండల కమిటి అధ్యక్షుడు గా మద్దిల సత్యనారాయణ ఎన్నికయ్యారు. స్థానిక పింఛనుదారుల భవనంలో ఈ ఎన్నిక ఆదివారం జరిగింది. సంఘం ప్రధాన కార్యదర్శిగా లెంక సన్యాసినాయుడు, గౌరవాధ్యక్షుడుగ గాడు పరమేశ్వరరావు, సహాధ్యక్షులుగా వంగపండు సురేష్‌బాబు, కొండల పద్మావతి, కోశాధికారిగా బోని రమణ ఎన్నికయ్యారు. అలాగే ఆడిట్ కమిటి కన్వీనర్‌గా సురట రాజేంద్రప్రసాద్, సిపిఎస్ కన్వీనర్‌గా సుంకర చలపతిరావు ఎన్నికయ్యారు. జిల్లా కౌన్సిల్ సభ్యులుగా రెడ్డి అసిరినాయుడు, గొర్లె మధు, బి.లక్ష్మణరావు, చందక కృష్ణ, పిపి. శ్రీనివాసరావు, కొండపల్లి జయరామ్, జి.కుమారస్వామి, రెడ్డి చంద్రకళ, మాత కిశోర్‌కుమార్, ఎస్.సప్తగిరి నియమితులయ్యారు. ఎన్నికయిన వారిని జిల్లా కార్యదర్శి పతివాడ త్రినాధరావు అభినందించారు. ఈ కార్యవర్గ ఎన్నికకు రాష్ట్ర కార్యదర్శి రెడ్డి మోహనరావు, జిల్లా గౌరవాధ్యక్షులు మీసాల అప్పలనాయుడు, హాజరు కాగా, ఎన్నికల అధికారిగా జిల్లా కార్యదర్శి పొట్నూరు వాసుదేవరావు వ్యవహరించారు

## అలరించిన సాంస్కృతిక ప్రదర్శనలు



గజపతినగరం, నవంబరు 24 ప్రభాతవార్త

భగవాన్ సత్యసాయి బాబా 99వ జయంతి వేడుకలు స్థానిక సత్యసాయి మందిరంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా బాల వికాస్ విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక ప్రదర్శనలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. వేద పఠనం ప్రదర్శనతో నాటికలు మొదలయ్యాయి. పర్తి యాత్ర నాటిక విశేషంగా ఆకట్టుకుంది. ఆధ్యాత్మిక పాటలకు విద్యార్థులు నృత్య ప్రదర్శన భక్తులను తన్మయత్వానికి గురిచేసింది. అలాగే మరి కొన్ని ప్రదర్శనలతో ఆద్యంతం భక్తులను కట్టిపడేశాయి.

## మంత్రి కొండపల్లి చేతుల మీదుగా ప్రారంభోత్సవాలు నేడు



గజపతినగరం, నవంబరు 24 ప్రభాతవార్త

రాష్ట్ర చిన్నమధ్య తరహా పరిశ్రమలు, గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ఎన్ఆర్ఐ సాధికారిత సంబంధాలు శాఖలమంత్రి కొండపల్లి శ్రీనివాస్ చేతుల మీదుగా నియోజకవర్గ ంలోని పలు ప్రారంభోత్సవ, శంకుస్థాపన కార్యక్రమాలు ఈ నెల 25వ తేదీ సోమవారం జరుగునున్నట్లు మంత్రి కార్యాలయం నుంచి ప్రకటన వెలువడింది. ఉదయం 10 గంటలకు గంట్యాడ మండలం పెదవేమలి గ్రామంలో రోడ్డు శంకుస్థాపన, 11 గంటలకు లక్కిడాంలో రోడ్డుశంకుస్థాపన, 12 గంటలకు బొండపల్లి మండలం బి.రాజేరు గ్రామంలో గ్రామ సచివాలయ భవనం ప్రారంభోత్సవం, మద్యాహ్నం 3 గంటలకు గజపతినగరంలోని పిఎసిఎస్ కేంద్రంలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభోత్సవం, 4 గంటలకు పాతబగ్గాం గ్రామంలో గ్రామ సచివాలయ భవనం ప్రారంభం, వెల్ఫేర్ సెంటర్ ప్రారంభోత్సవం, 5 గంటలకు బొండపల్లి మండలం కొండకిండాం వెల్ఫేర్ సెంటర్ ప్రారంభోత్సవం, రైతు సేవా కేంద్రం ప్రారంభోత్సవం జరుగునున్నాయని తెలిపారు

## వ్యాసరచన పోటీ విజేతలు వీరే



గరివిడి, నవంబరు 24 ప్రభాతవార్త

శ్రీరాం విద్యాపీఠ్ ఆవిర్భావం నుంచి గత యాభై ఏళ్ల కాలంలో విద్యార్జన చేసిన పూర్వ విద్యార్థుల మధ్య నిర్వహించిన మన ఊరు పండుగ అంశంపై నిర్వహించిన వ్యాస రచన పోటీల్లో శ్రీరాం విద్యాపీఠ్‌కి చెందిన ముగ్గురు పూర్వ విద్యార్థులు విజేతలుగా నిలిచారు. విదేశాల్లో ఉంటున్న అయ్యగారి వీర వెంకట నాగేంద్ర కృష్ణ కుమార్ ప్రథమ స్థానం సాధించారు. స్టీల్ ప్లాంట్ రిటైర్డు ఉద్యోగి దేవుపల్లి సంపూర్ణం ద్వితీయ స్థానం లభించింది. గరివిడికి చెందిన సీనియర్ పాత్రికేయుడు వంకా తులసీదాసుకు తృతీయ బహుమతి లభించింది. పోటీలకు ప్రముఖ రచయిత అద్దంకి రాఘవాచార్యులు సాహిత్య సుధ న్యాయ నిర్ణేతగా వ్యవహరించారు. విజేతలకు గరివిడి ప్రముఖులు పలువురు అభినందించారు. కాగా విజేతలకు డిసెంబర్ 8వ తేదీన గరివిడి లో జరుగనున్న శ్రీరాం విద్యాపీఠ్ పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో బహుమతులు ప్రధాన ంచేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

## విద్యుత్ సరఫరాకు అంతరాయం

మక్కువ నవంబర్ 24 ప్రభాతవార్త:

మావుడి సబ్ స్టేషన్ పరిధిలో 11 కె.వి మావుడి ఫీడర్ పైన నేడు ఆర్డిఎస్ఎస్ పనులు నిమిత్తం ఉదయం 10గంటల నుండి సాయంత్రం 4గం వరకు శంబర, సిబిల్లి పెద్దవలస మొదలగు గ్రామాలకు విద్యుత్ అంతరాయం కలుగును అని పార్వతీపురం మన్యం జిల్లా ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కె గోపాల్ రావు నాయుడు తెలిపారు. 3 ఫేసు కరెంటు ఉదయం 4గంటల నుండి 10 గంటల వరకు ఇవ్వబడును అని ప్రజలందరూ సహకరించవలసిందిగా ఆయన కోరారు.

## గడ్డివాముల దగ్ధం

మక్కువ నవంబర్ 24 ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని సంబర రోడ్డులో ఆర్సిఎం చర్చ్ కి ఎదురుగా ఆర్లి రాజారావు అనే రైతు2 గడ్డివాములు దగ్ధమయ్యాయి. ఆదివారం కావడంతో చర్చి సమయంలో అగ్ని ప్రమాదం జరగడంతో సభ్యులు వచ్చి మంటలను అదుపు చేశారు. ప్రమాదానికి గల కారణాలు తెలియాల్సి ఉంది.

## ఘనంగా ఎంఎల్ఏ అదితి విజయలక్ష్మి జన్మదినోత్సవ వేడుకలు

### శుభాకాంక్షలు తెలిపిన నాయకులు, అభిమానులు -సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహణ

విజయనగరం నవంబరు 24 ప్రభాతవార్త ప్రతినిధి



విజయనగరం ఎంఎల్ఏ పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి రాజు జన్మదినోత్సవ వేడుకలు ఆదివారం అశోక్ బంగ్లాలో అట్టహాసంగా జరిగాయి. పలువురు ఉన్నత స్థాయి ప్రజాప్రతనిదులతో పాటు టిడిపి, జనసేన పార్టీల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, అధికారులు భారీ సంఖ్యలో వచ్చి ఆమెకు పుష్పగుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. తొలుత ఆమె తల్లిదండ్రులు సునీలాగజపతిరాజు, అశోక్‌గజపతిరాజుల పాదాలకు మొక్కి వారి నుంచి ఆశీర్వాదం అందుకున్నారు. తర్వాత పైడితల్లి అమ్మవారి ఆలయానికి వెళ్లి అమ్మవారిని దర్శించుకుని పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన భారీ కేక్‌ను చెవిటి మూగ చిన్నారులతో కట్ చేయించి జన్మదినోత్సవం సంబరాలను చేసుకున్నారు. ఈ సందర్బంగా పేర్లవారి వీధిలోని చెవిటి , మూగ పాఠశాల విద్యార్థులను దత్తత తీసుకునే నిమిత్తం ఒక లక్షా 52 వేల రూపాయిల చెక్కును పాఠశాల యాజమాన్యం వారికి అందజేశారు. పురుషోత్తం అనురాధ, ఆనంద్ లు సమకూర్చిన ఎలక్ట్రికల్ ట్రైసైకిల్‌ను , ఇద్దరు చెవిటి వారికి చెవిటి మిషన్‌లను ఎంఎల్ఏ అదితి విజయలక్ష్మి గజపతిరాజు చేతుల మీదుగా అందజేశారు. అన్నక్యాంటీన కోసం సీతారామయ్య సమకూర్చిన ఒక లక్ష 11 వేల 116 రూపాయిలను విరాళంగా ఎంఎల్ఏ కు అందజేశారు. ప్రేమ సమాజంలో వృద్దులకు ఎంఎల్ఏ అదితి విజయలక్ష్మి గజపతిరాజు చేతుల మీదుగా దుప్పటు పంపిణీ చేశారు. ఈ సందర్బంగా వృద్దుల కోసం కేంద్ర మాజీ మంత్రి అశోక్‌గజపతిరాజు 24 వేలు, ఎపి మార్క్‌ఫెడ్ చైర్మన్ , టిడిపి నెల్లిమర్ల నియోజక వర్గ ఇన్‌చార్జ్ కర్రోతు బంగార్రాజు 50వేల రూపాయిల విరాళాన్ని, పూసపాటి జోగి జగన్నాధ దేవ వర్మ 12 వేలు, మరో 11 మంది చెరో 6వేల వంతున విరాళాలను అందజేశారు. ఎంఎల్ఏ అదితి విజయలక్ష్మి గజపతిరాజుకు శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడుతో పాటు ఎపి మార్క్‌ఫెడ్ చైర్మన్ కర్రోతు బంగార్రాజు, జిల్లా ప్రధానకార్యదర్శి ఐవిపి రాజు, సీనియర్ నాయకుడు సువ్వాడ రవిశేఖర్, జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు సువ్వాడ వనజాక్షి, నెల్లిమర్ల మండల కమిటి అధ్యక్షుడు కడగల ఆనంద్‌కుమార్, బొద్దల నరసింగరావు, కర్రోతు నరసింగరావు , గేదెల రాజారావు వందలాది మంది నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## అక్రమ గ్రావెల్ తవ్వకంపై తాహశీల్దార్ ఉక్కుపాదం

బొబ్బిలి: నవంబర్24ప్రభాతవార్త:

అక్రమ గ్రావెల్ తవ్వకం పై తాహశీల్దార్ ఎం శ్రీను ఉక్కుపాదం మోపుతున్నారు. మండలంలో రెవిన్యూ పరంగా అక్రమాలు జరుగుతుంటే గతంలో ఊపేక్షించే అధికార్లు ఉండేవారు . ప్రస్తుత తాహశీల్దార్ ఎం శ్రీను ఎక్కడైనా రెవిన్యూ పరంగా అక్రమాలు జరుగుతుంటే ఊరుకొనేది లేదని తనదైన శైలిలో ఉక్కు పాధం మోపుతున్నారు. గతరాత్రి మండలంలో గున్నతోటవలస గ్రామంలో అక్రమంగా గ్రావిల్‌తవ్వకాలు నిర్వహిస్తున్నట్లు గ్రామస్తులు సమాచారం అందజేయడంతో విఆర్‌లోలు, డిటిలు తాహశీల్దార్‌వెల్లి ప్రోక్లైనర్ , ట్రాక్టర్లులను సీజ్ చేసినట్ల తెలియజేసారు. ఇలా ఎక్కడైనా అనుమతిలేకండా జరిగితే వారిపై చర్యలుతీసుకొంటామని హెచ్చరించారు.

## ప్రేమికుడు సెల్ టవర్‌ఎక్కి హల్‌చెల్

బొబ్బిలి: నవంబర్24ప్రభాతవార్త:

గొల్లపల్లిగ్రామంకు చెందిన భవానీ భక్తుడు అజయ్ సెల్ టవర్ ఎక్కి హల్ చెల్లచేసాడు. తను ప్రేమించిన యువతి తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేసారని యువకుడు గొల్లపల్లిలో సెల్ టవర్‌ఎక్కి అత్మహత్య చేసుకొంటానని హల్ చెల్ల చేయడంతో స్థానికులు ఫిర్యాదుతో రూరల్ సిఐ నారాయణరావు వెల్లి మెల్లిగా యువకుని దింపి పోలీసు స్టేషన్‌కు తీసుకు పోయి విచారించున్నారు.

## నాటుసారా తయారీ స్ధావంపై దాడి : రూరల్ ఎస్.ఐ

సాలూరు ప్రభాతవార్త :



జిల్లా ఎస్పీ ఆదేశాల ప్రకారం సాటుసార తయారీ కేంద్రాలపై పోలీసులు మెరుపు దాడులు చేస్తున్నారు. అందులో భాగంగా సాలూరు మండలం సారిక గ్రామం పరిసర ప్రాంతాలలో అక్రమంగా నాటుసారా తయారీ చేస్తు న్న స్థావరంపై సమాచారం మేరకు రూరల్ ఎస్.ఐ.నరసింహామూర్తి ఆధ్వర్యంలో సిబ్బందితో దాడులు నిర్వ హించారు. అందులో భాగంగా నాటుసారా తయారు చేయడానికి ఉపయోగించే 7 డ్రమ్ముల్లో నిల్వ ఉంచిన 14 వందల లీటర్ల బెల్లం ఊటను సిబ్బందితో ధ్వంసం చేయించారు. అలాగే 10 లీటర్ల నాటుసారా స్వాధీనం చేసుకుని, డిప్పల. చిన్నయ్య అనే వ్యక్తిని అరెస్టు చేసామని స్థానిక విలేకరులకు తెలిపారు. ఎవరైనా అక్రమంగా నాటుసారా తయారుచేసిన అలాగే తరలించిన చట్ట పరంగా కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్.ఐ. హెచ్చ రించారు.

## కేంద్రంలో మోడీ విధానాలను ప్రతిఘటించండి .. రైతు, కార్మిక సంఘాల ఆటో ప్రచారం

విజయనగరం, నవంబర్ 24, ప్రభాతవార్త



మోడీ దుర్మార్గమైన విధానాలు ప్రతిఘటించాలని నవంబర్ 26 బొబ్బిలి ఎన్టీఆర్ బొమ్మ సెంటర్ నుండి ప్రదర్శనలో కార్మికులు రైతులు పెద్ద ఎత్తున పాల్గొవాలని ఆటో ప్రచారం జండా వీధి సెంటర్ నుండి ప్రారంభించడం జరిగింది. సిఐటియు జిల్లా అధ్యక్షులు పి. శంకర్రావు మాట్లాడుతూ సర్వసంపదలు సృష్టించేది కార్మిక వర్గం, ప్రజలకు తిండి పెట్టేది రైతాంగం. కానీ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వీరికి వ్యతిరేకం కార్పొరేట్లు పెట్టుబడిదారులకు అనుకూలం గత10ఏళ్లలో కేంద్ర బిజెపి కార్పొరేట్లకు 19.28 లక్షల కోట్లు రుణమాఫీ, పన్ను రాయితీ ప్రోత్సాహాలు పేరుతో ప్రజలు ధనాన్ని దోచు పెట్టింది అన్నారు. ది॥గిగ్ నాయకులు తీ. శ్రీనివాసరావు మాట్లాడుతూ దుర్మార్గమైన 4లేబర్ కోడ్స్ వెంటనే రద్దు చేయాలని అసంఘటితరంగా కార్మికులకు సమగ్ర సామాజిక సంక్షేమ అమలు చేయాలని డిమాండ్ చేశారు. రైతు సంక్షేమ సంఘం నాయకులు వేమిరెడ్డి లక్ష్మీనాయుడు మాట్లాడుతూ రైతులు పండించే పంటకి గిట్టుబాటు ధర కల్పించాలని రాష్ట్రంలో స్మార్ట్ విద్యుత్ మీటర్లు బిగించొద్దని డిమాండ్ చేశారు. ఐ ఎన్ టి యు సి నాయకులు మువ్వల శ్రీనివాసరావు మాట్లాడుతూ పెరుగుతున్న ధరలు అదుపు చేయాలని విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ ఆపాలని డిమాండ్ చేశారు. రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఎస్. గోపాల్ మాట్లాడుతూ కేంద్రంలో మోడీ ప్రభుత్వం ఉపాధి హామీ పని ఎత్తివేయాలని చూస్తుంది ఉపాధిహామీ కూలీలందరూ అడ్డుకోవాలని అన్నారు. కనీస ఈపీఎస్ పెన్షన్ 9000 ఇవ్వాలని డిమాండ్ చేశారు. స్కీం వర్కర్లను ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేస్తూ నవంబర్ 26 బొబ్బిలి ఎన్టీఆర్ బొమ్మ సెంటర్ నుండి ప్రదర్శనలో రైతులు కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని ఈ ప్రచారంలో కోరారు

## రాజ్యాంగ దినోత్సవ ప్రాధాన్యతపై ఉన్నత పాఠశాల విద్యార్థులకు మండల స్థాయి పోటీలు..

రామభద్రపురం ,నవంబర్ 24, ప్రభాతవార్త



స్థానిక జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో "భారత రాజ్యాంగం ఆవశ్యకత"అన్నఅంశం పైన 8 9 10 తరగతిలో విద్యార్థులకుమండల స్థాయి పోటీలను నిర్వహించినట్టు మండల విద్యాశాఖ అధికారి ఏ తిరుమల ప్రసాద్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో, వ్యాసరచన, వక్తృత్వం, చిత్రలేఖనం, దేశభక్తి గీతాలు పోటీలు నిర్వహించినట్టు ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు నాగభూషణం తెలియజేశారు. ఈ కార్యక్రమానికి న్యాయ నిర్ణేతగా సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుడు కె. దాలి నాయుడు వ్యవహరించారు. మండల స్థాయిలో వ్యాసరచన పోటీలో, ఎం. నవ్య (ప్రథమ,) ఎం. గోపిక శ్రీవల్లి (ద్వితీయ) జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రామభద్రపురం విద్యార్థులు బహుమతులు సాధించారు. డిబేటింగులో కె .లలిత కుమారి (కేజీబీవీ) ప్రథమ బహుమతి సాధించగా , డి. దేవి (కేజీబీవీ) ద్వితీయ బహుమతి సాధించారు. పాటల పోటీలో కె. సుమతి ,ఎన్.. మానస కేజీబీవీ బూసాయవలస విద్యార్థులు ప్రథమ, ద్వితీయ బహుమతులు సాధించారు. చిత్రలేఖనంలో జి. శైలజ, ఎం. దేవి ( కేజీబీవీ బూసాయవలస) విద్యార్థులు , ప్రథమ ద్వితీయ బహుమతులు సాధించారు. ఈ విద్యార్థులు రేపు జిల్లాస్థాయి పోటీలకు విజయనగరం మహారాజా సంస్కృత కళాశాలకు ఉదయం 10 గంటలకు హాజరు కావలసి ఉన్నదని ఎంఈఓ తెలిపారు. ఈ కార్యక్రమానికి శ్రీ ఎం ప్రభాకర్ రావు, మురళీ మాస్టారు, శశిభూషణరావు, వెంకట మాస్టారు తదితరులు హాజరయ్యారు.

పార్వతీపురం మన్యం
విజయనగరం
వార్త
25 Glorious years

## ఘనంగా కాపు తెలగ కార్తీక వనసమరాధన కార్యక్రమం..

శృంగవరపుకోట, నవంబరు 24 ప్రభాతవార్త



కాపు తెలగ సంఘం ఆధ్వర్యంలో కార్తీక వనసమరాధన కార్యక్రమం మండలంలోని రాజీపేట గ్రామ సమీపంలో కళ్ళాలు వద్ద ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో జిల్లా జనసేన పార్టీ నాయకులు గురాన అయ్యలు ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడుతూ కాపు తెలగ కులస్తులు ఒక సంఘంగా ఏర్పడడం గర్వంగా ఉందని ఎప్పుడు ఐక్యంగా ఉండాలని కష్టాల్లో ఒకరికి ఒకరు తోడుగా ఉండాలని ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలో భాగంగా పిల్లలకు ఆటలు, పాటలు, నృత్య పోటీలు తదితర కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం పోటీల్లో గెలుపొందిన పిల్లలకు బహుమతులు అందజేశారు. ఈ వనసమరాధన కార్యక్రమంలో కాపు, తెలగ సంఘం పెద్దలు దొడ్డ నారాయణ రావు, పినిశెట్టి వెంకటరమణ, కె.ఈశ్వరరావు, ఆదిబాబు, మల్లేశ్వరరావు, ఆల్తి బుచ్చిబాబు, సుంకర సన్యాసిరావు, సుంకర బుల్లి, బంగారు నాయుడు, వబ్బిన సన్యాసి నాయుడు, ఎల్.రామకోటి, బొడ్డవర, కిల్తంపాలెం, పెధఖండేపల్లి పంచాయతీల్లో ఉన్న సుమారు1500మంది కాపు, తెలగ కులస్తులు పాల్గొన్నారు.

## జగన్ ప్రభుత్వం రైతు కష్టాన్ని దోచుకుంది....

### చీపురుపల్లి శాసనసభ్యులు కిమిడి కళా వెంకట్రావు..

చీపురుపల్లి నవంబర్ 24, ప్రభాతవార్త



గడిచిన ఐదేళ్ల పాలనలో జగన్ ప్రభుత్వం రైతులను దోచుకుందని చీపురుపల్లి శాసనసభ్యులు కిమిడి కళా వెంకట్రావు అన్నారు.. ఆదివారం నాడు చీపురుపల్లి మార్కెట్ యార్డ్ ఆవరణలో రైతు భరోసా కేంద్రం వద్ద ధాన్యం కొనుగోలు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు సంక్షేమమే ధ్యేయంగా చంద్రబాబు నాయుడు పాలనలో కూటమి ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రైతు పక్షపాతిగా వారి అభివృద్ధి కోసం పాటుపడుతున్నారని కళా వెంకట్రావు అన్నారు రైతులు పండించిన పంటను తమకు నచ్చిన గిట్టుబాటు ధరకు నచ్చిన వద్ద అమ్ముకోవచ్చు అన్నారు. గత ప్రభుత్వంలో రైతులు ధాన్యంతో మిల్లర్ల వద్ద పడిగాపులు కాశి వ్యాపారులకు నచ్చిన రేటుకి అమ్ముకోవాల్సిన దుస్థితి ఉండేది అన్నార. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రైతు పక్షపాతి అని ఆయన అన్నారు... రైతుల సంక్షేమం అభివృద్ధి కోసం నిరంతరము కృషి చేస్తున్న వ్యక్తి చంద్రబాబు నాయుడు అని అన్నారు... తెలుగుదేశం ప్రభుత్వము రైతు సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందన్నారు. రైతులు పండించిన ధాన్యాన్ని తమకు నచ్చిన విధముగా తమకు నచ్చిన చోట ఇష్టపడిన ధరకు అమ్ముకోవచ్చు అని ఆయన అన్నారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో రైతులు పండించిన ధాన్యాన్ని తమకు నచ్చిన విధంగా విక్రయించుకునే అవకాశం లేకపోయిందని అన్నారు.. గత ప్రభుత్వ హయాంలో రైతులు పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం నిర్దేశించిన మిల్లర్లకు మాత్రమే విక్రయించేందుకు ధాన్యం లోడ్లతో పాటు రైతులు మెల్లర్ల వద్ద నాలుగైదు రోజులు పడిగాపులు పడేవారని ఆయన అన్నారు.. రైతు పండించిన ధాన్యానికి ధర నిర్ణయించు కొనే హక్కు రైతుకు లేకపోయే దని ఆయన అన్నారు. రైతుకు గిట్టుబాటు ధర కల్పించడమే తెలుగుదేశం ప్రభుత్వం లక్ష్యమన్నారు. కొనుగోలు కేంద్రం ద్వారా అమ్ముకునే రైతులకు రవాణా ఖర్చులు, గోనె సంచుల ఖర్చులు, లేబర్ చార్జెస్,, ప్రభుత్వమే భరిస్తుందన్నారు. రైతుల కష్టాలను దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం కష్టాల్లో ఉన్నప్పటికీ జగన్ ప్రభుత్వం పెండింగ్లో ఉంచిన 1600 కోట్ల రూపాయల బకాయిలను కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెం టనే చెల్లించి దన్నారు.. ఈ ప్రాంతంలో జలాశయాల అభివృద్ధి కోసం 100 కోట్ల రూపాయలు అవసరం అవుతుందని ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తెచ్చానని ఆయన అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ రైతు కళ్ళల్లో ఆనందం చూసేందుకు రైతులు శాశ్వతంగా ఇబ్బంది లేకుండా వ్యవసాయం సాఫీగా సాగేందుకు అణువుగా జలాశయాల అభివృద్ధిపరిచేందుకు 100 కోట్ల రూపాయలను మంజూరు చేయిస్తానని ఆయన ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. రాష్ట్రంలో అన్ని జిల్లాల్లో పంటలు బాగా పండి రైతుల కళ్ళల్లో ఆనందం వెల్లివిరిస్తుందని ఆయన అన్నారు... రాష్ట్రంలో జగన్ దుష్ట పాలన పోయిన తర్వాత ప్రకృతి కూడా అనుకూలించడంతో అన్ని ప్రాంతాల్లోనూ పంటలు బాగా పండాయని ఆయన అన్నారు. రైతులు పండించిన ధాన్యాన్ని సకాలంలో కొనుగోలు చేసి రైతులకు అందవలసిన పరిహారము ధాన్యం కొనుగోలు సొమ్మును తక్షణమే రైతుల ఖాతాలో జమ అయ్యేవిధంగా స్థానిక ప్రజా ప్రతినిధులు అధికారులు దృష్టి సారించాలని ఆయన అన్నారు.. రైతులు పండించిన ధాన్యానికి డబ్బులు రాలేదని.. గిట్టుబాటు ధర రాలేదని మిల్లర్స్ మోసగించార నో వదంతులు రాకూడదని ఆయన అన్నారు... రైతులు పూర్తిస్థాయిలో వ్యవసాయం చేసేందుకు అనుకూలంగా కొత్తగా 8 సబ్ స్టేషన్లు కూడా ఏర్పాటు చేయాలని ప్రభుత్వం దృష్టికి తెచ్చానని ఆయన అన్నారు. ఈ ప్రాంతంలో రైతులకు నాణ్యమైన విద్యుత్తునుఅందించేందుకు.. వ్యవసాయ రంగానికి నిరాటంకంగా విద్యుత్ కొనసాగించేందుకు వీలుగా ఆర్ఇసిఎస్ సంస్థను ఏపీ ఈపిడిఎస్‌లో విలీనం జరగకుండా చూడాలని అసెంబ్లీలో ప్రస్తావించానని ఆయన మరోసారి గుర్తు చేశారు. ఎన్నికల ముందు కూటమి పార్టీలు ఇచ్చిన హామీ మేరకు ఆర్ఇసిఎస్‌ను ఆర్ఇసిఎస్ గానే కొనసాగించాలని అందుకు అవసరమైన చర్యలు చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. తెలుగుదేశం పార్టీ చీపురుపల్లి నియోజకవర్గం మాజీ ఇంచార్జ్ కే త్రిమూర్తులు రాజు. జనసేన నియోజకవర్గ ఇన్చార్జి విషగ్గిరి శ్రీనివాసరావు.. బిజెపి నాయకుడు ఎస్ వి ఎల్ ఎన్ రాజు.. తెలుగుదేశం చీపురుపల్లి మండల పార్టీ అధ్యక్షుడు రౌతు కామనాయుడు నియోజకవర్గ తెలుగుదేశం బీసీ సెల్ అధ్యక్షులు ముళ్ళు రమణ. ఆర్ఇసిఎస్ మాజీ చైర్మన్ దన్నాన రామచంద్రుడు చీపురుపల్లి ఆర్డీవో బి సత్య వేణి. తహసిల్దార్ ఎన్ రాజారావు వ్యవసాయ శాఖ ఏడి ఎన్ కోటేశ్వరరావు, పార్లమెంటరీ కమిటీ మెంబర్ ఆర్తి సాహు ఏవో, కర్లాం పెదనడిపల్లి రామలింగాపురం పిఎసిఎస్ అధికారులు కార్యదర్శులు ఇతర అధికారులు, చీపురుపల్లి మండల తెలుగుదేశం పార్టీ గ్రామ స్థాయి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా ఎన్సీసీ డే కార్యక్రమం...

శృంగవరపుకోట, నవంబర్ 24, ప్రభాతవార్త




ఎస్.కోట ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో ఎన్సీసీ డే సందర్భంగా అనంతగిరి మండలం చిలకలగెడ్డ ఫారెస్ట్ ప్రాంతంలో ఎన్సీసీ క్యాడిట్స్ ట్రెక్కింగ్ కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. ఈకార్యక్రమంలో ప్రిన్సిపాల్ సిహెచ్ కేశవరావు పాల్గొని మాట్లాడుతూ ఎన్సీసీ ద్వారా యువత క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు మెరుగు పరచుకుంటారని దేశ భద్రతలో భాగస్వామ్యం కాగలరని తెలిపారు. ఎన్సీసీ ఆఫీసర్ వలి ఖాన్ మాట్లాడుతూ తమ కళాశాలలో ఎన్సీసీ ద్వారా నేవీ, ఆర్మీలో చాలామంది విద్యార్థులకు ఉద్యోగాలు వచ్చాయని తెలిపారు. ఈకార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ కే కె.వాసుదేవరావు, డాక్టర్ వి.సుధీర్, ఎన్ఎస్ఎస్ పిఓ డాక్టర్ జి.ఈరన్న ,చరిత్ర ఉపన్యాసకులు వైఆర్సీ కోఆర్డినేటర్ చల్లా శ్రీనివాసరావు ,లక్ష్మణ్, సీనియర్ అసిస్టెంట్ రాజు, సంతోష్, ఎన్సీసీ క్యాడిట్స్ పాల్గొన్నారు.

## యాజమాన్యం మొండి వైఖరి విడనాడాలి...

### వెంకటరామ పాల్టీ ఉద్యోగుల నిరసన...

చీపురుపల్లి నవంబర్ 24, ప్రభాతవార్త



వెంకటరామ పౌల్ట్రీస్ యాజమాన్యం తన మొండి వైఖరిని విడనాడాలని పౌల్ట్రీ ఉద్యోగులు ఆదివారం నాడు నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఉద్యోగుల సంఘ నాయకులు ఐ గురునాయుడు, టి ఈశ్వరరావు, పి సన్యాసిరావు, ఎస్ ఉత్తమ కుమారులు ఆదివారం నాడు విలేకరులతో మాట్లాడారు. వేతన ఒప్పందం పైన గతంలో యాజమాన్యం ఒప్పుకున్న వేతనాలనే ప్రస్తుతం చెల్లించుటకు నిరాకరిస్తుందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. గత ఆరు నెలలుగా తమ వేతనంతో పాటు రావలసిన అదనపు బకాయిలను యాజమాన్యం చెల్లించకుండా కార్మికులను ఇబ్బందులకు గురిచేస్తుందన్నారు. వెంకటరామ పౌల్ట్రీ లో స్థానికంగా 170 మంది, స్థానికేతర్లుగా సుమారు 450 మంది ఉద్యోగులు వివిధ రకాల విధులు నిర్వహిస్తున్నారు అన్నారు. వీరందరికీ గత ఆరు నెలలుగా చెల్లించవలసిన బకాయిలను యాజమాన్యం చెల్లించకుండా మొండి వైఖరి ప్రదర్శిస్తుందన్నారు. గత ఏడాది సుమారు 2200 రూపాయలు వేతనం పెంపుదలకు అంగీకరించిన యాజమాన్యం ఈ ఏడాది ఇంక్రిమెంటు 250 మాత్రమే ఇస్తానన్నడం కార్మికులకు తీరని నష్టం కలిగిస్తుంది అన్నారు. యాజమాన్యం నుండి వైఖరి ఇదే కొనసాగితే కార్మిక సంఘాల ఆధ్వర్యంలో తమ ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని ఈ సందర్భంగా వారు హెచ్చరించారు. ఇప్పటికే పలుమార్లు కార్మిక సంఘాల నాయకులు యాజమాన్యంతో చర్చలు జరిపినప్పటికీ యాజమాన్యం తమ డిమాండ్లను ఒప్పుకోవడం లేదని, దాని కారణంగానే నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలుపుతూ విధులు నిర్వహిస్తున్నామని వారు వివరించారు.

# గిరిజన విద్యార్థుల మెనూలో కోత

## డీడీ ఆకస్మిక తనిఖీలో బహిర్గతం -గురుకుల విద్యార్థులకు పూర్తిస్థాయిలో అన్నం



సీతంపేట, నవంబర్ 24 ప్రభాతవార్త

ఐటీడీఏ కార్యాలయానికి కూతవేటు దూరంలో ఉన్న మల్లీ గురుకుల రెసిడెన్షియల్ పాఠశాలలో విద్యార్థులకు అందజేయవల్సిన మెనూలో కోత విధించారు. ఆదివారం జిల్లా గిరిజన సంక్షేమశాఖ (డిడి) అన్నదొర ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. విద్యార్థులకు ఆదివారం ఉదయం అల్పాహారం క్రింద పూరి బఠాని కూర అందజేయవల్సి ఉంది. అయితే మల్లీ గురుకుల రెసిడెన్షియల్ బాలుర పాఠశాలలో విద్యార్థులకు అల్పాహారం స్థానంలో అన్నం పెట్టడం పట్ల డిడి ఆగ్రహం వ్యక్తం చేశారు. మరోపక్క ఐటీడీఏ పీఓ దత్తత పాఠశాల అయిన మల్లీ గురుకుల పాఠశాలలో విద్యార్థులకు మెనూ ఇలా అమలు చేస్తే ఎలా అని కనీసం డిప్యూటీ వార్డెన్, ప్రిన్సిపాల్ అందుబాటులో లేకపోవడం సిబ్బంది తీరు పట్ల డిడి అసహనం వ్యక్తం చేశారు. మల్లీ సీఓఈ కళాశాలలో మెనూ అమలు సక్రమంగా నిర్వహిస్తున్నారని డిడి తెలిపారు. పాఠశాల నిర్వహణపై ఐటీడీఏ పీఓకు నివేదిక అందజేయడం జరుగుతుందని డిడి స్పష్టం చేశారు.

# పొట్నూరు లక్ష్మణరావు కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్సీ విక్రాంత్

వీరఘట్టం, నవంబర్ 25 ప్రభాతవార్త



వీరఘట్టం మండలంలోని తెట్టంగి గ్రామానికి చెందిన వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ పొట్నూరు లక్ష్మణరావు తండ్రి అచ్చంనాయుడు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న ఆంధ్రప్రదేశ్ శాసన మండలి సభ్యులు పాలవలస విక్రాంత్ ఆదివారం బాధితుడి కుటుంబాన్ని పరామర్శించి తన యొక్క సానుభూతిని తెలిపారు. మీ కుటుంబానికి మేము అండగా ఉంటామని, దిగులు చెందవద్దంటూ వారిని ఓదార్చారు. వీరితో పాటు ఎంపీటీసీ ప్రతినిధి సతివాడ చిన్నంనాయుడు, సర్పంచ్ ప్రతినిధి అలజంగి ఏలీయా, పంచాయతీ ఉపసర్పంచ్ పొట్నూరు పరిశినాయుడు, వైకాపా నాయకులు వైశ్యరాజు గోవిందరాజు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి సోమవారం మండల ప్రజాపరిషత్‌లో గ్రీవెన్స్



వీరఘట్టం, నవంబర్ 25 ప్రభాతవార్త

జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఇకనుంచి ప్రతి సోమవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు ప్రజా సమస్యల ఫిర్యాదుల (పి.జి.ఆర్.ఎస్) గ్రీవెన్స్ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ బి.వెంకటరమణ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ గ్రీవెన్స్ కార్యక్రమానికి మండలంలో గల ప్రజలందరూ సద్వినియోగం చేసుకుని తమ సమస్యలను పరిష్కరించుకోగలరని ఆయన కోరారు. ఈ గ్రీవెన్స్ నిర్వహించడం వల్ల ప్రజలకు ఎంతో మేలు చేకూరుతుందని ఆయన అన్నారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

కోటబొమ్మాళి, నవంబర్ 25 ప్రభాతవార్త

మండలం జాతీయ రహదారి హరిశ్చంద్రపురం రైల్వే ఫ్లైఓవర్ బ్రిడ్జి వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మండలం కస్తూరిపాడు పంచాయతీ గంగుపేట గ్రామానికి చెందిన కోనారి శిమ్మయ్య (72) ఆదివారం తెల్లవారు జామున మృతి చెందాడు. శిమ్మయ్య గత రెండేళ్లుగా మతిస్థిమితం లేక రోడ్డుపై సంచరిస్తున్నాడు. అయితే యధావిధిగా శిమ్మయ్య జాతీయ రహదారిపై నరసన్నపేట నుంచి టెక్కలి వైపు వెళ్తుతుండగా గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో శిమ్మయ్య తలతో పాటు అవయవాలు గుర్తించలేని విధంగా నుజ్జునుజ్జు అయ్యాయి. శిమ్మయ్యకు ఐదుగురు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. అయితే పెద్ద, రెండవ, మూడవ కుమారులు అప్పారావు, మల్లేష్, సింహాచలంలు నెల్లూరులో కూలీ పనులు చేసుకుంటున్నారు. నాల్గవ కుమారుడు విశాఖలో పని చేస్తున్నారు. 5వ కుమారుడు గ్రామంలో ఉండగా కుమార్తె పోలాకి మండలం వనవిష్ణుపురంలో ఉంటుంది. అయితే 5వ కుమారుడు ఆనందరావు కుమార్తె పోషణలో ఉండేవారు. రెండేళ్ల నుంచి ఎవరికి చేతికి చిక్కక మతిస్థిమితం లేకపోవడంతో కుటుంబ సభ్యులు ఎవరి విధుల్లో వారు ఉండేవారు. గంగుపేటలో ఉన్న కుమారుడు ఆనందరావుకు తెలిసిన కొంత మంది తన తండ్రి రోడ్డు ప్రమాదంలో మృతి చెందినట్లు సమాచారం ఇవ్వడంతో ఈ మేరకు పరిశీలించి వచ్చిన ఆనందరావు స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు స్థానిక ఎస్సై వి.సత్యనారాయణ కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

# ఉచిత ఇసుక ముసుగులో అక్రమ రవాణా

## ఒరిస్సా దొంగ బిల్లులతో ఇసుక తరలింపు -చోద్యం చూస్తున్న అధికారులు

ప్రభాతవార్త-ఆముదాలవలస :



మండలంలోని నాగావళి, వంశధార నదులు ఉండడంతో ఆముదాలవలస ప్రజలకు కలిసి వచ్చింది. రెండు నదులకు మధ్యన పలు గ్రామాలు ఉండడంతో ఇసుకాసురులు రెచ్చిపోయి ఇసుకను అక్రమంగా ఇతర జిల్లాలకు తరలించకపోతున్నారు. గత వైకాపా ప్రభుత్వంలో ఇసుకను పరిసరాల ప్రజలకు దొరకపోవడంతో చాలా ఇబ్బందులు పడ్డారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత ఉచిత ఇసుక విధానాన్ని ప్రవేశపెట్టడంతో ఇసుకాసురులకు అదృష్టం కలిసి వచ్చింది. ఇదే అదునుగా ఇసుక ఆక్రమణదారులు ఆయా పరిసర ప్రాంతాల్లో ఉన్న ఇసుక ర్యాంపులు ఏర్పాటు చేసుకుని పగలు ట్రాక్టర్లతో చివర ప్రాంతాలకు తరలించి అక్కడ నుంచి రాత్రి సమయంలో జెసిబీలు సహాయంతో లారీల ద్వారా ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నారు. నది పరివాహక ప్రాంతాలైన చవ్వాకులపేట, చిట్టివలస, ఆర్ఆర్‌కాలనీ, మున్సిపాలిటీ పంప్‌హౌస్ వద్ద, వయోడక్ సమీపంలో, ముద్దాడపేట, దూసి, తోటాడ, అక్కివరం, దన్నానపేట,పాలిటెక్నిక్ కళాశాల వద్ద, కె.మునగవలస క్వారీ సమీపంలో రొట్టవలస బుద్ధవిగ్రహం వద్ద, కొత్తవలస, పాత నిమ్మతొర్లాడ, తదితర గ్రామాల నుంచి రాత్రి సమయంలో సుమారు 200 లారీల నుంచి 300 వరకు ఇసుక లారీలను ఇతర జిల్లాలకు పంపిస్తున్నారు. ఇతర జిల్లాల్లో, రాష్ట్రాల్లో, శ్రీకాకుళం నుంచి వచ్చిన ఇసుకకు మంచి డిమాండ్ ఉండడంతో చెన్నై తదితర ప్రాంతాలకు తరలిస్తున్నారని లారీ ఓనర్లు చెప్పుకుంటున్నారు. ఇసుక తరలిస్తున్న కొందరు విశాఖపట్నం నుంచి రాత్రి సమయంలో కార్లుమీద ఆయా ప్రాంతాలకు వచ్చి ఇసుక తరలిస్తన్న ట్రాక్టర్ యజమానులతో మాట్లాడి తెల్లవారి వరకు ఆయా ప్రాంతాల్లో సంచరిస్తూ తమ యొక్క లారీలన్నీ చెక్‌పోస్టులు తరలించిన తర్వాత ఎక్కడి నుంచి బయలుదేరి తమ యొక్క ప్రాంతాలకు వెళ్లిపోతున్నారు. నిరంతరం మండలంలో ఇదే తంతు జరుగుతుందని ట్రాక్టర్ యజమానులు బహిరంగంగా చర్చించుకుంటున్నారు. ప్రభుత్వం ఏ ర్యాంపులకు ఉచితంగా ఇసుకకు అనుమతులు ఇవ్వలేదు. కానీ ట్రాక్టర్లు యజమానులు నదులు నుంచి ఇసుకను తరలించి ఒక ప్రదేశంలో డంపింగ్ చేసుకుని రాత్రి సమయంలో లారీ ఓనర్లతో మాట్లాడుతూ ఒక లారీ లోడు 18వేలు నుంచి 20వేలు వరకు కొనుక్కొని ఇతర ప్రాంతాలకు ఇసుకను తరలిస్తున్నారని విమర్శలు బలంగా వినిపిస్తున్నాయి. శ్రీకాకుళం రూరల్ మండలం పొన్నాం గ్రామానికి చెందిన ఇద్దరు వ్యక్తులు లారీ యజమానులతో కుమ్మక్కై ఒరిస్సా దొంగ బిల్లులు సృష్టించి ఎఫ్‌సిఐ ప్రాంతాల్లో ఉండి లారీ యజమానులకు ఒరిస్సా దొంగ బిల్లులు ఇస్తున్నారని లారీ యజమానులు బహిరంగ చెప్పుకుంటున్నారు. ఈ దొంగ బిల్లులు ఇచ్చినందుకు రూ.1500 నుంచి 2000 వరకు లారీ యజమానులు వాళ్లకు ముట్ట చెబుతున్నారని పరిసర ప్రాంతాల్లో ఇసుక తరలిస్తున్న డ్రైవర్లు చెప్పుకుంటున్నారు. వీరు కూడా ఆముదాలవలసలో ఉన్న నెట్ సెంటర్లు వారు దగ్గర దొంగ వేబిల్లులు సృష్టించి తీసుకుని వెళ్లి లారీ యజమానులకు ఇచ్చి సొమ్ము చేసుకుంటున్నారని విమర్శలు బలంగా వినిపిస్తున్నాయి. ఈ దొంగ బిల్లుల విధానం గత నాలుగు నెలల నుంచి నిరాటంకంగా జరుగుతున్నప్పటికీ కనీసం వాటిపై అధికారులు దృష్టి పెట్టకపోవడంపై పలు విమర్శలకు తావిస్తోంది. ఇప్పటికైనా జిల్లా అధికారులు ఇక్కడ జరుగుతున్న ఇసుక అక్రమ రవాణాపై ఉక్కుపాదం మోపాలని పలువురు సిటిజన్లు కోరుతున్నారు.

# శ్రీపంచముఖ ఆంజనేయస్వామి దేవాలయంలో లక్ష దీపారాధన

కొత్తూరు, నవంబర్ 24 ప్రభాతవార్త



మండల కేంద్రమైన కొత్తూరు కాలేజీ రోడ్డులో గల శ్రీపంచముఖ ఆంజనేయస్వామి వారి దేవాలయంలో ఆదివారం కార్తీకమాసం సందర్భంగా లక్షదీపారాధన కార్యక్రమ మహోత్సవం ఘనంగా జరిపారు. లక్ష దీపారాధన కార్యక్రమానికి భక్తులు పోటెత్తారు. ప్రతి ఏటా జరిగినట్లుగానే ఈ ఏడాది కూడా ఉదయం నుంచే దేవాలయంలో ప్రధాన అర్చకులు చేతుల మీదుగా ప్రత్యేక అర్చనలు జరిగాయి. ఈ లక్ష దీపారాధన కార్యక్రమానికి హాజరైన భక్తులకు సుంకర కోటేశ్వరరావు మాలతి దంపతులు అన్నప్రసాద వితరణ గావించారు. ఈ అన్నప్రసాద కార్యక్రమంలో వేలాది మంది భక్తులు పాల్గొన్నారు.



కంచిలి మండలం కొల్లూరు గ్రామంలో సీసీ రోడ్డు పనులు మాదిన రామారావు,రమేష్, మాజీ సర్పంచ్ సూర్యనారాయణ,రామారావు, ప్రదీప్, హరిబాబులు ప్రారంభించారు. ప్రభాతవార్త-కంచిలి

# ధర్మాన కృష్ణదాస్‌ని కలిసిన చింతాడ



ఆముదాలవలస, నవంబర్ 24 ప్రభాతవార్త

వైకాపా జిల్లా పార్టీ అధ్యక్షుడు ధర్మాన కృష్ణదాసును ఆముదాలవలస వైకాపా నియోజకవర్గం సమన్వయకర్త చింతాడ రవికుమార్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఆదివారం ధర్మాన్ని కృష్ణదాస్ నివాసంలో కలిసి నియోజకవర్గం సమస్యలను వివరించారు. పార్టీ నియోజకవర్గంలో బలోపేతానికి కృషి చేయాలని అలాగే కార్యకర్తలందరినీ కలుపుకుని పార్టీ పూర్వ వైభవానికి కార్యకర్తలందరూ సైనికులా పని చేసి రాబోయే ఎన్నికల్లో వైకాపా జెండా నియోజకవర్గంలో ఎగురవేయాలని ఈ సందర్భంగా ధర్మాన కృష్ణదాస్ చింతాడ రవికుమార్‌కు సూచించారు. నియోజకవర్గం మొత్తం కార్యకర్తలు అందరినీ కలిసి ఒక తాటిపై నడిపించి తమ యొక్క సత్తా చాటాలని అన్నారు. టీడీపీ అనుసరిస్తున్న విధాలను ప్రజల్లోకి తీసుకుని వెళ్లి కార్యకర్తలకు అండగా ఉండాలని ఈ సందర్భంగా ధర్మాన కృష్ణదాస్ తనను కలిసిన కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఖండాపు గోవిందరావు, సురవరపు నాగేశ్వరరావు తదితరులు ఉన్నారు.

# ఫలించిన కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు కృషి

## రూ.149 కోట్ల అంచనాలతో విశాఖ రైల్వేజోన్ పనులకు టెండర్ల ఆహ్వానం

## -హార్షం వ్యక్తం చేస్తున్న ఉత్తరాంధ్ర ప్రజానీకం



శ్రీకాకుళం, నవంబర్ 24 ప్రభాతవార్త

గత దశాబ్ద కాలంగా ప్రస్తుత కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి, స్థానిక పార్లమెంట్ సభ్యుడు కింజరాపు రామ్మోహన్‌నాయుడు చేస్తున్న కృషి ఫలించింది. విశాఖ కేంద్రంగా ప్రత్యేక రైల్వే జోన్ ఏర్పాటు చేయాలని ఆయన చేస్తున్న డిమాండ్‌కు కేంద్రం ఇటీవల ఆమోదం తెల్పడంతో పాటు తాజాగా జోన్ నిర్మాణ పనులకు సంబంధించి టెండర్లకు ఆహ్వానిస్తున్నట్లు వివరాలను రైల్వే మంత్రి అశ్విన్ వైష్ణవ్ తన సామాజిక మాధ్యమం ఎక్స్ ఖాతాలో వెల్లడించారు. దీనిపై ఉత్తరాంధ్ర జిల్లాల ప్రయాణీకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

### తొలి గెలుపు నుంచి పోరాటమే..

2014లో శ్రీకాకుళం పార్లమెంట్ నుంచి తొలిసారి గెలిచిన రామ్మోహన్‌నాయుడు తన తొలి ప్రసంగం నుంచే రైల్వేజోన్‌పై తన గళం వినిపించారు. 2018 ఏప్రిల్ 17న అధికార పార్టీ ఎంపీగా ఉన్నా ప్రజల ఆకాంక్షను వినిపించేలా శ్రీకాకుళం రోడ్డు రైల్వే స్టేషన్‌లో అనంతరం ఇచ్ఛాపురంలో దీక్షకు దిగారు. 2019లో రెండోసారి గెలిచిన తర్వాత మరింత స్పీడ్ పెంచారు. ఒకవైపు పార్లమెంట్‌లో పోరాడుతూనే, రైల్వేడివిజన్, బోర్డు సమావేశాల్లో విశాఖ రైల్వేజోన్ ప్రాధాన్యతను తెలియజేశారు. గత 10 ఏళ్లుగా రైల్వే మంత్రులతో నిరంతరం సంప్రదింపులు జరుపుతూనే ఉన్నారు. ఫలితంగా కేంద్ర ప్రభుత్వం జోన్ ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో పాటు దీనికి సంబంధించిన నిర్మాణ పనులకు రూ.149కోట్లతో టెండర్లు ఆహ్వానించారు. దీనిపై కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్‌నాయుడు ఢిల్లీ నంచి స్పందించారు. ఉత్తరాంధ్ర ప్రజల చిరకాల డిమాండ్‌ను నెరవేర్చడంలో కేంద్రం చర్యను స్వాగతించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో వేగవంతంగా పనులు పూర్తి చేసి ప్రయాణీకులకు అంకితమిస్తామని వెల్లడించారు.

# నమ్మకాన్ని వమ్ము చేయను.. మరింత శ్రమిస్తా

కవిటి, నవంబర్ 24 ప్రభాతవార్త



నమ్మకాన్ని వమ్ము చేయను మరింత శ్రమిస్తూ తెలుగుదేశం పార్టీని అలానే అధినేత చంద్రబాబునాయుడు మరియు ఉమ్మడిపార్టీల నమ్మకాన్ని వమ్ము చేయకుండా పార్టీ అభివృద్ధికి, ప్రజల శ్రేయస్సుకు మరింత శ్రమిస్తానని విప్, ఎమ్మెల్యే అశోక్ అన్నారు. విప్ పదవి పొందిన ఎమ్మెల్యే అశోక్‌ను ఆదివారం నాడు ఇచ్ఛాపురం నియోజకవర్గం కొర్లాం నుంచి కవిటి వరకు అడుగడుగునా ఘనస్వాగతం పలుకుతూ నీరజనాలు పలుకుతూ వేలాది మంది ప్రజలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాడు నేడు పార్టీకే అంకితమై ఉన్నానని, ప్రజల పక్షాన ఉన్నానని ప్రాణం ఉన్నంత వరకు ప్రజల కోసమే శ్రమిస్తానని ఆయన ఘంటాపథంగా చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ బెందాళం రమేష్‌తో పాటు పలువురు దేశం నాయకులు, కార్యకర్తలు, అభిమానులు వేల సంఖ్యలో పాల్గొన్నారు.

# యూనిట్ ఇన్‌చార్జ్ ఆధ్వర్యంలో ఘన జీవామృతం తయారీ

కొత్తూరు, నవంబర్ 24 ప్రభాతవార్త

మండల కేంద్రమైన కొత్తూరులో యూనిట్ ఇన్‌చార్జ్ చిన్నమ్మి ఆధ్వర్యంలో 200 కేజీల ఘన జీవామృతం మరియు 30 లీటర్ల బ్రహ్మాస్త్రం రైతులచే తయారు చేయించడం జరిగింది. పెరటి తోటలు కోసం ఘన జీవామృతం తయారీ చేయించినట్లు తెలిపారు. అలాగే మిరప, టమాటా పంటలకు కాండం తొలిచే పురుగు నివారణ కొరకు బ్రహ్మాస్త్రం తయారీ చేసినట్ల వివరించారు. కార్యక్రమంలో యూనిట్ ఇన్‌చార్జ్ చిన్నమ్మి, ఐసిఆర్‌పిలు రమణమ్మ, మాధవి, స్వాతి, కోటేశ్వరిలతో పాటు పలువురు రైతులు హాజరయ్యారు.

# అదుపు తప్పి లోయలో పడిన ద్విచక్ర వాహనం

సీతంపేట, నవంబర్ 24 ప్రభాతవార్త

ఆడాలి యు పాయింట్ ఘాట్ రోడ్డు వద్ద అదుపు తప్పి ద్విచక్ర వాహనం లోయలో పడిపోవడంతో ఓ మహిళ మృతి చెందగా ఇద్దరు పిల్లలకు భర్తకు స్వల్ప గాయాలయ్యాయి. పాలకొండ ఇందిరానగర్ కాలనీకి చెందిన భారతి తన భర్త ఇద్దరు పిల్లలతో ఆదివారం సెలవు దినం కావడంతో పర్యాటక కేంద్రం ఆడాలి యు పాయింట్‌ను సందర్శించడానికి ద్విచక్ర వాహనంపై వెళ్లారు. తిరుగు ప్రయాణంలో ఘాట్ రోడ్డు దిగుతుండగా వాహనం అదుపు తప్పి రోడ్డు ప్రక్కనే లోయలో బోల్తా పడింది. వెనుక కూర్చున్న భార్య భారతి రోడ్డుపై పడిపోవడంతో తలకు బలమైన గాయాలు తగిలి ప్రమాద సంఘటనా స్థలంలోనే మృతి చెందింది. తీవ్ర గాయాలు పాలైన వారికి పాలకొండ ఏరియా ఆసపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఈ సమాచారం తెలుసుకున్న సీతంపేట పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# మృతుల కుటుంబాలకు పరామర్శ

కంచిలి, నవంబర్ 24 ప్రభాతవార్త



కంచిలి మండలం తలతంపర పంచాయతీ గ్రామానికిచెందిన రాము బిసాయి కుమార్తె కుమారి బిసాయి (14) కిడ్నీ వ్యాధితో బాధ పడుతూ స్వర్గస్తులయ్యారు. నువాగడ పంచాయతీ క్రాంతినగర్‌కు చెందిన వైఎస్ఆర్‌సి పి కుటుంబ సభ్యులు కుంబిసి మిట్టు తండ్రి కుంబిసి నారాయణ వయస్సు (80) ఇటీవల అకాల మరణం చెందారు. వాళ్ల కుటుంబాలకు కంచిలి ఎంపీపీ పైల దేవదాసురెడ్డి, మండల వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు వజ్జ మృత్యుంజయరావు, జెసిఎస్ కన్వీనర్ కొనపల సురేష్, వైస్ ఎంపీపీ ప్రతినిధి ప్రకాష్ చంద్ర పండా, తలతంపర ఎంపీటీసీ బృందావన్ సాహు, నువాగడ సర్పంచ్ సబితా గొమాంగో, ఖేత్రో దొళాయి, కురాసాహు, మోహన్ సాహు, తిరుపతిసాహు, బృందావన దొళాయి, ఋషి బుయ్య, సురిందర్ గొమాంగో, రాజేందర్ గోమాంగో తదితర గ్రామపెద్దలు, యువకులు పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# ప్రభుత్వ విప్‌కు ఘన స్వాగతం పలికిన తెదేపా నాయకులు

కంచిలి, నవంబర్ 24 ప్రభాతవార్త



ఇచ్ఛాపురం నియోజకవర్గం ఎమ్మెల్యే బెందాళం అశోక్‌బాబును కూటమి ప్రభుత్వం ప్రభుత్వ విప్‌గా నియమించడంతో మొదటిసారిగా ఇచ్ఛాపురం నియోజకవర్గం విచ్చేసిన సందర్భంగా ఆయనను కంచిలి మండల తెలుగుదేశం నాయకులు ఘన స్వాగతం పలికారు. పలాస మండలం లక్ష్మీపురం టోల్‌గేట్ ప్లాజా వద్ద పూలమాలలు వేస్తూ ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను కలవడానికి నాయకులు ఉత్సాహం చూపారు. అనంతరం భారీ ర్యాలీతో పలాస నుంచి ఎమ్మెల్యేతో కలిసి బయలు దేరారు. ఈ కార్యక్రమంలో మాదిన రామారావు, పిలక చిన్నబాబు, మద్దిల భాస్కరరావు, కిశోర్ పాడి, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీకాకుళం వార్త



# ఉత్సాహంగా రోటరీ 5కె రన్



ఇచ్ఛాపురం, నవంబర్ 24 ప్రభాతవార్త

రోటరీక్లబ్ న్యూజనరేషన్ మంత్‌లో భాగంగా 5కె రన్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో సిహెచ్ కుసాల్, ఎన్.సతీష్, ఎల్.నాని విజేతలుగా నిలిచారు. బాలికలకు నిర్వహించిన 3 కె పరుగు పందెంలో బోర బేబీ, పిరియా అమృత, గొర్రెల భవానిలు విజేతలుగా నిలిచారు. ఈ కార్యక్రమంలో దక్కత కృష్ణమూర్తిరెడ్డి, పాకా తులసీదాస్, నవీన్, అమీర్, ప్రఫుల్, ప్రదీ, గోపాలరావు, రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# వయోజనులకు, యువతకు గర్భాశయ క్యాన్సర్ నివారణ టీకాలు పంపిణీ చేయాలి

అరసవిల్లి, నవంబర్ 24 ప్రభాతవార్త

ఏఐసీసీ ఆర్సీఓజీ ఇటీవల మహిళల్లో తప్పనిసరిగా హెచ్‌పివి వ్యాక్సినేషన్‌పై ఉత్తమ చర్య మార్గదర్శకాలను ఆవిష్కరించింది. ఆర్‌సిఓజి వారి ఆలిండియా కోఆర్డినేటింగ్ కమిటీ హెచ్ పివి ఇండియా కోఆర్డినేటింగ్ కమిటీ హెచ్‌పివి వ్యాక్సినేషన్‌కు మద్ధతు ఇస్తుంది. అర్హత కలిగిన వ్యక్తులందరికీ దాని యాక్సెస్ కోసం సూచిస్తోంది. ఎందుకంటే ఇది భారతదేశంలో హెచ్‌పివి వ్యాధుల నివారణ, నియంత్రణ దిశగా కీలకమైన దశను సూచిస్తోంది. ఫ వల్డ్ 2024, నికితా పోర్వాల్ ఇటీవల విలేకర్ల సమావేశంలో ఉత్తమ పద్ధతుల మార్గదర్శకాలను తెలిపారు. గర్భాశయ క్యాన్సర్ నివారణపై మాట్లాడారు. మా రిపోర్ట్ ఎంఎస్‌డి ఇండియా ప్రింట్ అండ్ డిస్ట్రిబ్యూషన్ పార్టనర్‌గా ఉంది.

# పోలీసులకు మీడియా సహకరించాలి : సీఐ, ఎస్సై

మెళియాపుట్టి, నవంబర్ 24 ప్రభాతవార్త

మండల వ్యాప్తంగా ఏదైనా సమాచారంఉంటే మీడియా ప్రతినిధులు సమాచారం అందించి సహకరించాలని పాతపట్నం సీఐ రామారావు, మెళియాపుట్టి ఎస్సై రమేష్‌బాబు అన్నారు. ఆదివారం స్థానికపోలీస్ స్టేషన్‌లో ప్రత్యేకంగా మీడియా సమావేశం నిర్వహించి మాట్లాడారు. ప్రజలకు విద్యార్థులు మత్తుపదార్థాలు, సైబర్ నేరాల పట్ల అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. మండల వ్యాప్తంగా ఏదైనా సమాచారం తెలిస్తే మీడియా ప్రతినిధులు సమాచారం అందించి సహకరించాలని కోరారు. పోలీసుల కార్యక్రమాలు మీడియా ప్రజలకు వివరిస్తోందని, పోలీసులు చేసిన కార్యక్రమాలను మీడియా ప్రతినిధులు ప్రచురించడంతో ప్రజల్లో మరింత విజ్ఞానం పెరుగుతుందని తెలియజేశారు. అదే విధంగా మండలంలో ఆంధ్రా, ఒరిస్సా సరిహద్దులో ఏదైనా మత్తు పదార్థాల రవాణా గూర్చి, ఇతరత్రా వివరాలు తెలిస్తే పోలీసులకు సమాచారం అందించి సహకరించాలని కోరారు. పలువురు పోలీసులు, మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.

# 'వేకువ' కథల సంపుటి పుస్తకాన్ని ఆవిష్కరించిన ప్రముఖ రచయితలు

రాజాం, నవంబర్ 24 ప్రభాతవార్త



రాజాం రచయితల వేదిక ఆధ్వర్యంలో మజ్జి భారతి రచించిన వేకువ అనే కథల సంపుటి పుస్తకాన్ని ఆదివారం స్థానిక విద్యానికేతన్ పాఠశాలలో ప్రముఖ రచయితల చేతుల మీదుగా ఆవిష్కరణ జరిగింది. ఈ సందర్భంగా రచయితలు మాట్లాడుతూ ప్రస్తుత తరుణంలో పుస్తకాలు వాటి విలువలను మరియు ఈ సమాజంలో జరుగుతున్న తీరును కథల రూపంలో తెలుపుతూ అలాగే వాటి ఆవశ్యకతను క్లుప్తంగా వివరించారు. ఈ సందర్భంగా పుస్తకాన్ని రచించిన భారతికు ప్రముఖ రచయితలు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు రంగనాథం, ఆత్మీయ అతిథులు అట్టాడ అప్పలనాయుడు, గంటేడ గౌరునాయుడు, పుస్తక ఆవిష్కరణ మజ్జి చంద్రనాయుడు, పుస్తక పరిచయం పొట్నూరు కోటిబాబు, అలాగే పుస్తక రచయిత్రి మజ్జి భారతి, మానవత స్వచ్ఛంద సంస్థ సభ్యులు కొత్త సాయిప్రశాంత్‌కుమార్, అచ్యుతరావు, మిగతా రచయితలు, పెద్దలు పాల్గొన్నారు.

# కులాంధ్రప్రదేశ్ కరపత్రాన్ని ఆవిష్కరించిన రచయితల వేదిక

రాజాం, నవంబర్ 24 ప్రభాతవార్త



కులాంధ్రప్రదేశ్ కరపత్రాన్నిరాజాం రచయితల వేదిక ఆధ్వర్యంలో అలాగే బహుజన సమాజ్ పార్టీ రాజాం ఇన్‌చార్జ్ బొత్స బుద్ధుడు మాస్టారు సమక్షంలో ప్రముఖ రచయిత అట్టాడ అప్పలనాయుడు చేతుల మీదుగా ఆవిష్కరణ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో రచయితలు, విశ్రాంతి ఉపాధ్యాయులు, ప్రముఖులు పాల్గొన్నారు.

# ఎచ్చెర్ల ఎమ్మెల్యే ఎన్ఈఆర్‌ను కలిసిన రాష్ట్ర రజక కార్పోరేషన్ డైరెక్టర్ రాము



రణస్థలం, నవంబర్ 24 ప్రభాతవార్త

ఎచ్చెర్ల ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావును తన క్యాంపు కార్యాలయంలో ఆదివారం రాష్ట్ర రజక కార్పోరేషన్ డైరెక్టర్ గురజాపు రాము మర్యాద పూర్వకంగా కలిశారు. ఆయన ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. అనంతరం నూతనంగా ఎంపికైన రాష్ట్ర రజక కార్పోరేషన్ డైరెక్టర్ రామును ఎమ్మెల్యే అభినందించారు. రజక సంఘం నాయకులు ధర్మవరపు శంకర్, సోపేటి రామారావు, ధమరసింగి మహాలక్ష్మి, జొన్నాడ భాస్కర్, నారాయణరావు, కృష్ణ, లక్ష్మీ పాల్గొన్నారు.

**CHANGE OF NAME**

I, AKKAMMA SAVALAPURAPU, W/o Rajarao Savalapurapu R/at Plot No.20, 3rd Lane, Near Amma Residency, Indira Nagar colony, Srikakulam Town Post & Mandal and District, A.P State, Pin - 532001. I have changed my name from UMA SAVALAPURAPU (old name) to AKKAMMA SAVALAPURAPU (new name). In my husband's Passport. Shall henceforth be known as AKKAMMA SAVALAPURAPU for all practical purposes.

25-11pg10exBE.qxd:25-11pg10exBE.qxd 1/1/02 6:46 AM Page 1






## ఐపిఎల్ మెగా వేలంలో..
# భారత్ యువ ప్లేయర్ రిషభ్‌పై కాసుల వర్షం
### అత్యధికంగా రూ.27 కోట్లకు దక్కించుకున్న లక్నో

**ఢిల్లీ:** ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)– 2025కు సంబంధించిన మెగా వేలంలో ఫ్రాంచైజీలు కోట్ల రూపాయలు విరజిమ్మి అత్యధిక రేట్లకు ఆటగాళ్లను కొనుగోలు చేశాయి. ఐపీఎల్ మెగా వేలంలో భాగంగా తొలి రోజు ఆదివారం జరిగిన వేలంలో అత్యధికంగా భారత్ యువ ఆటగాడు రిషబ్ పంత్‌కు భారీ రేటు పలికి కాసుల వర్షం కురిసింది. రిషబ్‌ను సొంతం చేసుకునేందుకు పలు ఫ్రాంచైజీలు పోటీ పడటంతో అతనిపై భారీ రేటు పలికింది. పంత్ కోసం లక్నో సూపర్ జెయింట్స్, రాయల్ చాలెంజర్స్ బెంగుళూరు ఫ్రాంచైజీలు పెద్ద ఎత్తున పోటీ పడ్డాయి. చివరకు లక్నో సూపర్ జెయింట్స్ ఫ్రాంచైజీ రిషభ్‌ను ఏకంగా 27 కోట్ల రూపాయలకు దక్కించుకుంది. దీంతో ఐపీఎల్ చరిత్రలోనే అత్యధిక ధర దక్కించుకున్న ఆటగాడిగా నిలిచాడు. ఇక టీమిండియా బ్యాటర్ శ్రేయస్ అయ్యర్ కూడా భారీ ధర పలికాడు. శ్రేయస్‌ను పంజాబ్ కింగ్స్ 26.75 కోట్ల రూపాయలకు సొంతం చేసుకుంది. కనీస ధర 2 కోటన లరూపాయలు ఉన్న అతడి కోసం తొలుత కోల్‌కత్తా నైట్ రైడర్స్, ఢిల్లీ క్యాపిటల్స్ పోటీ పడ్డాయి. తర్వాత పంజాబ్ కింగ్స్ రేసులోకి వచ్చింది. చివరకు 26.75 కోట్ల రూపాయలకు పంజాబ్ కింగ్స్ కొనుగోలు చేసింది. అలాగే కనీస ధర 2 కోట్ల రూపాయలుగా ఉన్న భారత్ పేసర్ అర్ష్‌దీప్ సింగ్‌ను 18 కోట్ల రూపాయలకు పంజాబ్ కింగ్స్ దక్కించుకుంది. మొదట్లో చెన్నూ సూపర్ కింగ్స్, ఢిల్లీ క్యాపిటల్స్ అతడి కోసం తీవ్రంగా పోటీ పడ్డాయి. మధ్యలో గుజరాత్ టైటాన్స్, రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరు, రాజస్థాన్ రాయల్స్ కూడా అతడి కోసం పోటీగా బిడ్లను దాఖలు చేశాయి. ఆ తర్వాత సన్ రైజర్స్ హైదరాబాద్, పంజాబ్ కింగ్స్ ఫ్రాంచైజీలు రంగంలోకి దిగాయి. చివరకు ఆర్‌టిఎం కార్డును ప్రయోగించి పంజాబ్ రాయల్స్ 18 కోట్ల రూపాయలకు అర్ష్‌దీప్‌ను సొంతం చేసుకుంది. అదేవిధంగా భారత్ స్టార్ బౌలర్ హైదరాబాదీ మహ్మద్ సిరాజ్‌ను 12.25 కోట్ల రూపాయలకు గుజరాత్ టైటాన్స్ కొనుగోలు చేసింది. టీమిండియా స్టార్ బౌలర్ మహ్మద్ షమీని 10 కోట్ల రూపాయలకు సన్‌రైజర్స్ హైదరాబాద్ సొంతం చేసుకుంది. కాగా దక్షిణాఫ్రికా పేసర్ కగిసో రబాడను 10.75 కోట్ల రూపాయలకు, ఇంగ్లాండ్ బ్యాటర్ జోస్ బట్లర్‌ను 15.75 కోట్ల రూపాయలకు గుజరాత్ టైటాన్స్ కొనుగోలు చేసింది. అలాగే దక్షిణాఫ్రికా హిట్టర్ డేవిడ్ మిల్లర్‌ను 7.5 కోట్ల రూపాయలకు లక్నో సూపర్ జెయింట్స్, కనీస ధర 2 కోట్ల రూపాయలు ఉన్న మహ్మద్ షమిని 10 కోట్ల రూపాయలకు సన్ రైజర్స్ హైదరాబాద్ ఫ్రాంచైజీలు దక్కించుకున్నాయి.

# వెస్టిండీస్ భారీ స్కోర్
### టెస్టులో బంగ్లాదేశ్‌పై 450 పరుగులు

**ఢిల్లీ:** బాంగ్లాదేశ్‌తో జరుగుతున్న టెస్టు మ్యాచ్‌లో వెస్టిండీస్ 459 పరుగులతో భారీ స్కోర్ చేసి సత్తా చాటింది. ఈ తొలి టెస్టు మ్యాచ్‌లో వెస్టిండీస్ ఆటగాడు జస్టిన్ గ్రీవ్స్ అజయ్ 115 పరుగులు చేసి శతకంతో కదం తొక్కాడు. ఓపెనర్ మికైల్ లూయస్ 97 పరుగులు చేసి మూడు పరుగుల తేడాతో సెంచరీని చేజార్చుకున్నాడు. ఐదో స్థానంలో బ్యాటింగ్‌కు వచ్చిన అలిక్ అథనాజ్ కూడా 10 పరుగుల తేడాతో సెంచరీని మిస్ చేసుకున్నాడు. ఆఖర్లో కీమర్ రోచ్ బంగ్లాదేశ్ బౌలర్ల సహనాన్ని పరీక్షించాడు. రోచ్ 144 బంతులు ఎదుర్కొని 47 పరుగులు చేశాడు.. విండీస్ ఇన్నింగ్స్‌లో కవెమ్ హాడ్జ్ 25 పరుగులు, జాషువా డసిల్వ 14 పరుగులు, జడెన్ సీల్స్ 18 పరుగులు, షమార్ జోసఫ్ 11 పరుగలతో నాటౌట్‌గా రెండంకెల స్కోర్లు చేశారు. కెప్టెన్ బ్రాత్‌వైట్ 4 పరుగులు, అల్జరీ జోసఫ్ 4 పరుగలతో సింగిల్ డిజిట్ స్కోర్లకు పరిమితం కాగా, కీసి కార్తీ డకౌటయ్యాడు. ఈ నేపథ్యంలో 144.1 ఓవర్లలో విండీస్ 9 వికెట్ల నష్టానికి 450 పరుగులు చేసి ఇన్నింగ్‌సను డిక్లేర్ చేసింది. బంగ్లాదేవ్ బౌలర్లలో హాసన్ మహామూద్ 3 వికెట్లు పడగొట్టగా, తస్కిన్ అహ్మద్ 2 వికెట్లు, మెహిది హాసన్ మీరాజ్ 2 వికెట్లు, తైజుల్ ఇస్లాం ఒక వికెట్‌ను దక్కించుకున్నారు. అనంతరం తొలి ఇన్నింగ్స్‌ను ప్రారంభించిన బంగ్లాదేశ్ రెండో రోజు ఆట ముగిసే సమయానికి 2 వికెట్లు నష్టానికి 40 పరుగులు చేసింది. మహ్మాదుల్ హసన్ జాయ్ 5 పరుగులు, జకీర్ హసన్ 15 పరుగులతో ఔట్ కాగా, మొమినుల్ హక్ 7 పరుగులు, షాహదత్ హోసేన్ దీపు 10 పరుగులుతో క్రీజులో ఉన్నారు. విండీస్ బౌలర్లలో జేడెన్ సీల్స్, అల్జరీ జోసఫ్‌కు తలో వికెట్ దక్కింది. కాగా, రెండు మ్యాచ్‌ల టెస్టు సిరీస్, 3 మ్యాచ్‌ల వన్డే సరీస్, 3 మ్యాచ్‌ల టీ20 సిరీస్‌ల కోసం బంగ్లాదేశ్ జట్టు వెస్టిండీస్‌లో పర్యటిస్తోంది. ఈ పర్యటనలో భగంగా ప్రస్తుతం తొలి టెస్టు జరుగుతోంది.

## ఐఎస్ఎల్ ఫుట్‌బాల్ టోర్నీలో మోహన్ బగాన్ గెలుపు

**ఢిల్లీ:** ఇండియన్ సూపర్ లీగ్ (ఐఎస్ఎల్) ఫుట్‌బాల్ టోర్నీ–2024లో మోహన్ బగాన్ సూపర్ జెయింట్ జట్టు 3–0తో జంషెడ్‌పూర్ ఎఫ్‌సీపై ఘన విజయం సాధించింది. టామ్ అల్ డ్రెడ్ 15వ నముషంలో, లిస్టన్ కొలాకొ 45+2వ నిముషంలో, జెమి మెక్‌లారెన్ 75వ నిముషంలోను తలా ఒక గోల్ చేశారు. తాజా విజయంతో మోహన్ బగాన్ జట్టు పాయింట్ల పట్టికలో అగ్రస్థానంలో నిలిచింది. 8 మ్యాచ్‌లాడిన ఈ జట్టు మ్యాచ్‌ల్లో గెలుపొంది, ఒక దాంట్లో ఓడింది. మరో 2 మ్యాచ్‌లను డ్రా చేసుకుంది. కాగా మరో మ్యాచ్‌లో నార్త్ ఈస్ట్ యునైటెడ్ జట్టు 2–1 స్కోరుతో పంజాబ్ ఎఫ్‌సీపై గెలుపొందింది.. నార్త్ ఈస్ట్ జట్టులో గులెర్మో ఫెర్నాండెజ్ 15వ నిముషంలోను, నెస్టర్ అల్బియక్ 18వ నిముషంలో చెరో గోల్ చేశారు. పంజాబ్ తరపున ఇవాన్నఒవొసెలెక్ 88వ గోల్‌ను సాధించాడు.

## సాత్విక్, చిరాగ్ జోడీకి
# చుక్కెదురు

**ఢిల్లీ:** చైనా మాస్టర్స్ సూపర్ 750 బ్యాడ్మింటన్ టోర్నమెంట్‌లో సెమీఫైనల్లో భారత్ అగ్రశ్రేణి డబుల్స్ జోడీ సాత్విక్ సాయిరాజ్–చిరాగ్ శెట్టిలకు చుక్కెదురైంది. పారిస్ ఒలింపిక్స్ తర్వాత తొలిసారి బరిలోకి దిగిన ఈ జంటకు పరాజయం ఎదురైంది.



చైనాలోని షెన్‌జెన్‌లో జరిగిన ఈ టోర్నీలో నిలకడైన ఆటతీరు కనపరిచిన ప్రపంచ మాజీ నంబర్ వన్ భారత ద్వయానికి అనూహ్యంగా అన్‌సీడెడ్ కొరియన్ జంట చేతిలో ఓటమి కలిగింది. సాత్విక్, చిరాగ్ జోడీ 18–21, 21–14, 16–21తో కొరియా జంట జిన్ యంగ్–సియో సంగ్ జె చేతిలో పరాజయాన్ని చవి చూసింది. గంటా 14 నిముషాల పాటు జరిగిన ఈ పోరులో భారత్ ద్వయం పై చేయి సాధించినా, కీలక దశలో మాత్రం వరుసగా పాయింట్లు కోల్పోయి మూల్యం చెల్లించుకుంది. తొలి గేమ్‌లో 11–10తోను, తర్వాత 15–12తో ఆధిక్యం కనపరిచిన సాత్విక్–చిరాగ్‌లు తర్వాత వెనుకబడి గేమ్‌ను కోల్పోయారు. కానీ రెండో గేమ్‌లో అద్భుతంగా ఆడి ప్రత్యర్థులను ఓడించినప్పటికీ నిర్ణయక మూడో గేమ్‌లో కొరియన్ జోరు ముందు నిలువలేకపోయింది. కాగా గత సీజన్‌లో చైనా మాస్టర్స్ టోర్నీలో ప్రపంచ మాజీ నంబర్ వన్ డబుల్స్ జోడీ ఫైనల్ చేరి రన్నరప్‌తో సరిపెట్టుకోగా, ఈ సారి మాత్రం సెమీ ఫైనల్లోనే కంగుతింది.




# పట్టు బిగించిన భారత్
### బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో.. 161 పరుగులతో విధ్వంసం సృష్టించిన యశస్వి జైస్వాల్
### ఆస్ట్రేలియా ముందు 522 పరుగుల లక్ష్యం

**ఢిల్లీ:** బోర్డర్ గావస్కర్ ట్రోఫీలో భాగంగా ఆస్ట్రేలియాతో జరుగుతున్న తొలి టెస్టులో టీమిండియా భారీ స్కోరు చేసి ప్రత్యర్థి జటు ముందు లక్ష్యానుంచింది. ఈ తొలి టెస్టులో ఆసీస్‌కు 534 పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించింది. దీన్ని అధిక మించాలంటే ఆస్ట్రేలియా 522 పరుగులను చేయాల్సి ఉంది. అయితే రెండో ఇన్నింగ్స్‌లో మూడో రోజు ఆట ముగిసే నాటికి 3 వికెట్లు నష్ట పోయి 12 పరుగులు చేసింది. కాగా ఓవర్ నైట్ స్కోరు 172/0తో మూడో రోజు ఆదివారం ఆటను కొనసాగించిన భారత్ రెండో ఇన్నింగ్స్‌ను 6 వికెట్లు నష్టానికి 487 పరుగుల స్కోరు వద్ద డిక్లేర్ చేసింది. యశస్వి జైస్వాల్ సెంచరీ, అర్థ సెంచరీలతో 297 పరుగులతో 161 పరుగులు, 15 ఫోర్లు, 3 సిక్స్‌లు చేసి దంచి కొట్టి మరీ విధ్వంసం సృష్టించాడు. ఇక విరాట్ కోహ్లీ 143 బంతుల్లో 100 పరుగులు చేసి 8 ఫోర్లు, 2 సిక్స్‌లతో సెంచరీని సాధించాడు. ఇక కేఎల్ రాహుల్ 176 బంతుల్లో 77 పరుగులు, 2 ఫోర్లు చేశాడు. అలాగే నితీశ్‌రెడ్డి 27 బంతుల్లో 38 పరుగులు, 3 ఫోర్లు, 2 సిక్స్‌లతో ఆకట్టుకున్నాడు. ఆస్ట్రేలియా బౌలర్లలో నాథన్ లైయన్ 2 వికెట్లు, స్టార్క్ హేజిల్ వుడ్, కమిన్స్, మిచెల్ మార్ష్ తలో వికెట్ పడగొట్టారు కోహ్లీ 16 నెలల తర్వాత టెస్టుల్లో శతకం బాదడం విశేషం. కాగా సెకండ్ ఇన్నింగ్స్ ప్రారంభించిన ఆస్ట్రేలియాకు భారత్ పేసర్లు ఆరంభంలోనే వరుస షాక్‌లు ఇచ్చారు తొలి ఓవర్‌లోనే మెక్‌స్వీనీ ఒక్క పరుగు కూడా చేయకుండానే బుమ్రా వికెట్ల ముందు దొరకబుచ్చుకున్నాడు నైట్ వాచ్‌మెన్‌గా వచ్చిన పాట్ కమిన్స్ 2 పరుగులతో సిరాజ్ బౌలింగ్‌లో స్లిప్‌లో కోహ్లీకి చిక్కాడు.

ఇక మార్నస్ లబుషేన్ 3 పరుగులు చేసే టప్పటికే బుమ్రా ఎల్బీడబ్ల్యూగా వెనక్కి పంపాడు. దీంతో ఆస్ట్రేలియా 12 పరుగులకే 3 వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో పడింది. దీంతో భారత్ ఈ మ్యాచ్‌పై పూర్తి పట్టు సాధించినట్లయింది. ఫలితంగా ఆస్ట్రేలియా గెలవాలంటే ఇంకా 522 పరుగులు చేయాల్సి ఉంది. కాగా భారత్ తొలి ఇన్నిగ్స్‌లో ఆలౌ ఔట్‌తో 150 పరుగులు, 2వ ఇన్నింగ్స్‌లో 6 వికెట్లు నష్టానికి 487 పరుగులు చేసింది. ఇక ఆస్ట్రేలియా తొలి ఇన్నింగ్స్‌లో ఆలౌట్‌తో 104 పరుగులు, రెండో ఇన్నింగ్స్‌లో మూడో రోజు ఆట ముగిసే సమయానికి 3 వికెట్లు నష్టపోయి 12 పరుగులుతో కొనసాగుతోంది.

# భారత్‌లో ఎంఎస్ఎంఇ కంపెనీల హవా

**న్యూఢిల్లీ, నవంబర్ 24:** దేశ యువతకు ఎంఎస్ఎంఇ కంపెనీలు ఇప్పటి వరకూ ఇచ్చిన మొత్తం ఉద్యోగాలు 23 కోట్ల మార్కు దాటినట్లు తాజా ప్రభుత్వ గణాంకాలు వెల్లడించాయి. గడచిన 15 నెలల వ్యవధిలోనే దేశంలో దాదాపు 10 కోట్ల ఉద్యోగాలు మైక్రో, స్మాల్ అండ్ మీడియం ఎంటర్‌ప్రైజెస్ (ఎంఎస్ఎంఇఎస్) కల్పించినట్లు ప్రభుత్వ అధికారిక గణాంకాలు తెలుపుతున్నాయి. ఈ మేరకు ఉద్యమ్ పోర్టల్‌లో కేంద్ర ప్రభుత్వ లెక్కలు తెల్పుతున్నాయి. ఉద్యమ్ పోర్టల్‌లో నమోదు చేసుకున్న 5.49 కోట్ల ఎంఎస్ఎంఇ సంస్థలు దేశ వ్యాప్తంగా ఎంఎస్ఎంఇ ఉద్యోగాలు నమోదు చేశారు. గత కొన్నేళ్లుగా ఎంఎస్ఎంఇని మంత్రిత్వ శాఖ వార్షిక నివేదికల్లో 2015–16 నాటి జాతీయ నమూనా సర్వే ప్రకారం, ఎంఎస్ఎంఇలోని ఇన్కార్పొరేటెడ్ నాన్ అగ్రికల్చర్ యూనిట్లలో 11.10 కోట్ల ఉద్యోగాలను సృష్టించింది. వీటిల్లో దేశవ్యాప్తంగా ఉన్న గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో 360.41 లక్షల ఉద్యోగాలు మ్యానుఫ్యాక్చరింగ్, 0.07 లక్షల ఉద్యోగాలు నాన్ క్యాప్టివ్ విద్యుత్ ఉత్పత్తిలో, 387.18 లక్షల ఉద్యోగాలు ట్రేడ్, 362.82 లక్షల జాబ్స్ ఇతర సర్వీసుల్లో యువతకు అందించారు. ఉద్యోగాల వాటా ఇందులో 45 శాతానికి (దాదాపు 2529 కోట్ల ఉద్యోగాలు) పైగానే ఉంది. ఎంఎస్ఎంఇని సంస్థల ద్వారా ఉద్యోగ అవకాశాలు పెరుగుతున్నప్పటికీ, ఈ సంస్థల మూసివేత కారణంగా కొంత నష్టం కూడా జరిగింది. ఈ ఏడాది జూలైలో ఎంఎస్ఎంఇని మంత్రిత్వ శాఖ మంత్రి జితన్ రామ్ మాంత్రి పార్లమెంటులో పంచుకున్న డేటా ప్రకారం, 2020 నుంచి దాదాపు 49,342 ఎంఎస్ఎంఇ సంస్థలు మూతపడ్డాయి. వీటి మూసివేత కారణంగా మొత్తం 3,17,641 మంది ఉపాధి కోల్పోయారు.



23.14 కోట్ల ఉద్యోగాలు సృష్టించినట్లు నివేదించాయి. గత ఏడాది ఆగస్టు నాటికి 2.33 కోట్ల ఎంఎస్ఎంఇలు నమోదు చేసుకోగా, వాటిల్లో 13.15 కోట్ల ఉపాధి అవకాశాలు కల్పించినట్లు పోర్టల్ గణాంకాలు వెల్లడించాయి. ఉద్యమం సర్టిఫికేషన్ ద్వారా ప్రభుత్వంలో నమోదైన 2.38 కోట్ల అనధికారిక మైక్రో యూనిట్ల ద్వారా మొత్తం ఉపాధి 2.84 కోట్ల ఉద్యోగాలు కల్పించారు. అలాగే 5.23 కోట్ల మంది మహిళలకు ఉపాధిని అందించారు. రిజిస్ట్రేషన్ చేసుకున్న మొత్తం 5.41 కోట్ల ఎంఎస్ఎంఇ యూనిట్లలో సూక్ష్మ సంస్థలు 7.27 లక్షలు ఉండగా, మధ్యతరహా పరిశ్రమలు 68,682 మాత్రమే ఉన్నాయి. జూలై2020లో ఉద్యమ్ పోర్టల్ ప్రారంభ సమయంలో 2.8 కోట్ల ఆర్‌బిఐ డేటా ప్రకారం 2024 ఆర్థిక సంవత్సరంలో దేశ వ్యాప్తంగా 46.7 మిలియన్ ఉద్యోగాలు అంటే 4.67 కోట్ల ఉపాధి అవకాశాలు సృష్టించారు. దీంతో మొత్తం ఉద్యోగాల సంఖ్య 643.3 మిలియన్లకు చేరుకుంది. అంటే 64.33 కోట్ల ఉద్యోగాలన్న మాట. 2023–24 ఆర్థిక సర్వే ప్రకారం అగ్రికల్చర్

# ఐపిఒకు గజ కేపిటల్

**ముంబై, నవంబరు 24:** గజ కేపిటల్ కంపెనీ ఐపీవో ద్వారా దేశీయ స్టాక్ మార్కెట్లలోకి ఎంట్రీ ఇవ్వాలని చాలా కాలంగా వేచి చూస్తోంది. ప్రస్తుతం మార్కెట్లు అనుకూలంగా ఉండటంతో తన ఐపీవోను ఫ్లోట్ చేసేందుకు సెబి వద్ద దరఖాస్తుచేసుకుంది. ఆర్‌బిఐబ్యాంక్‌లో ఇది మొదటి ప్రైవేట్ ఈక్విటీ పెట్టుబడిదారు కావటం గమనార్హం. ఈ క్రమంలో కంపెనీ మర్చంట్ బ్యాంకర్‌గా ఐపీవోను ముందుకు తీసుకెళ్లటానికి సలహాలు, సూచనలు పొందటానికి ఐఐఎఫ్ఎల్ కంపెనీని ఎంచుకున్నట్లు తేలింది. రానున్న డిసెంబరుమాసంలో తన ఐపీవో కోసం కంపెనీ రెడ్ హెర్రింగ్ ప్రాస్పెక్టస్‌ను దాఖలు చేయాలని చూస్తున్నట్లు సమాచారం. చాలా మంది ఈ కంపెనీ ఐపీవోపై ప్రస్తుతం దృష్టిసారించారు. ఈ కంపెనీకి అనేక ప్రముఖ కంపెనీల్లో పెట్టుబడులు ఉండటమే అందుకు కారణంగా తెలుస్తోంది. దీనిని ఐఐటీ ఢిల్లీ పూర్వపు విద్యార్థి గోపాల్ జైన్ ప్రారంభించారు. అప్పటినుంచి కంపెనీ నాలుగు ఫండ్స్ ద్వారా దాదాపు 500 మిలియన్ డాలర్లను సమీకరించింది. ఆ మొత్తాన్ని దాదాపు 24వివిధ కంపెనీల్లో పెట్టుబడులు పెట్టినట్లు తెలుస్తోంది. కంపెనీ పెట్టుబడులు పెట్టిన కొన్నికంపెనీల జాబితాను పరిశీలిస్తే, సిఎల్ ఎడ్యుకేట్, టీమ్ లీజ్, ఆర్‌బిఐబ్యాంక్, జాన్ డిస్టిలరీస్ ఉన్నాయి. 2010లో టీమ్‌లీజ్‌లో కంపెనీచేసినరూ.75 కోట్ల పెట్టుబడిపై దాదాపు 10 రెట్లు రాబడిని అందుకుంది. 2010–2020 మధ్యకాలంలో దాదాపు మూడు సార్లు ఆర్బీఎల్ బ్యాంకులో వాటాలను గజ కేపిటల్ కొనుగోలు చేసినట్లు వెల్లడైంది. అలాగే జాన్ డిస్టిలరీస్‌లో వాటాలను సంస్థ అమెరికాలోని 4వ అతిపెద్ద ఆల్కహాల్ బెవరేజెస్ తయారీదారు సజెరాక్‌కు విక్రయించిందని తేలింది. దీని నుంచి కూడా భారాగానే లాభాలను ఆర్జించినట్లు సమాచారం. ఇటీవలి కాలంలో సైతం కంపెనీ అనేక కొత్తతరం కంపెనీల్లో భారీగానే తనపెట్టుబడులనుచేసింది. ముందుగా హోమ్‌ఫైనాన్స్ కంపెనీ వీవర్‌లో రూ.800 కోట్లు పెట్టుబడి పెట్టగా, స్టార్టప్ అంబర్‌లో రూ.175కోట్లను ఇన్వెస్ట్ చేసినట్లు వెల్లడైంది. అలాగే ఇ–కామర్స్ లాజిస్టిక్స్ సంస్థ ఎక్స్‌ప్రెస్‌బీస్‌లో మరో రూ.800కోట్లు పెట్టుబడి పెట్టినట్లు వెల్లడైంది. మంచి సంస్థలనుముందుగానే గుర్తించివాటిలో పెట్టుబడులుపెట్టడంద్వారా సంస్థ మంచి రాబడులను అందు కోవటంతో మార్కెట్లో చాలామంది ఈకంపెనీ ఐపీవో కోసం ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.




## వాణిజ్యం

# 10 బ్యాంకుల్లో ఎఫ్‌డి వడ్డీ రేట్లు ఎక్కువే

**ముంబై, నవంబరు 24:** ప్రస్తుత కాలంలో ఫిక్స్‌డ్ డిపాజిట్లను ఇన్వెస్టర్లు విరివిగా వినియోగించాలని చూస్తున్నారు. ఇవి నిర్థిష్ట గడువు కోసం డబ్బును పార్క్ చేయటం ద్వారా పెట్టుబడిదారులకు సురక్షితమైన రాబడిని అందిస్తాయి. ఈ క్రమంలో దేశంలోని ప్రభుత్వ, ప్రైవేటు యాజమాన్యంలోని బ్యాంకులు అద్భుతమైన వడ్డీ రేట్లను ఆఫర్ చేస్తున్నాయి. బ్యాంకులు తమ సీనియర్ సిటిజన్ కస్టమర్లకు అదనపు వడ్డీని కూడా అందిస్తూ ఆకట్టుకుంటున్న 10 బ్యాంకులు, వాటి వడ్డీ రేట్ల గురించి ఇప్పుడు తెలుసుకుందాం. ముందుగా ప్రైవేటు బ్యాంకింగ్ రంగానికి చెందిన డిసిబి బ్యాంక్ తన సాధారణ కస్టమర్లకు ఏడాది కాలానికి చేసి ఎఫ్‌డిపై 7.25 వడ్డీని, సీనియర్ సిటిజన్ కస్టమర్లకు 7.75 వడ్డీని ఆఫర్ చేస్తోంది. ఇదే క్రమంలో తమిళనాడు మర్కంటైల్ బ్యాంక్ ఒక సంవత్సరం ఎఫ్‌డిపై సాధారణ కస్టమర్లకు 7.25, సీనియర్ సిటిజన్ కస్టమర్లకు 7.75 వడ్డీని ఇస్తోంది. ఇది క్రమంలో ప్రభుత్వ యాజమాన్యంలోని కెనరా బ్యాంక్ ఏడాది కాలానికి చేసే ఫిక్స్‌డ్ డిపాజిట్లపై సాధారణ కస్టమర్లకు 7 శాతం వడ్డీతో పాటు సీనియర్ సిటిజన్ వినియోగదారులకు 7.5 శాతం వడ్డీని ఆఫర్ చేస్తోంది. ఇక ఇదే క్రమంలో అధిక వడ్డీని ఆఫర్‌చేస్తున్న బ్యాంకింగ్‌సంస్థగా కర్ణాటక బ్యాంక్ కూడా చోటు దక్కించుకుంది. ఇది ఏడాది కాలానికి సాధారణ కస్టమర్లకు 7 శాతంతో పాటు సీనియర్లకు 7.40 శాతం వడ్డీ చెల్లిస్తోంది. 7 శాతం వరకు వడ్డీ ఆఫర్ ఇక్కడే.. ప్రైవేటు బ్యాంకింగ్ సంస్థ డ్యుయిష్ బ్యాంక్ తన సాధారణ సీనియర్ సిటిజన్ కస్టమర్లకు సంవత్సరం ఎఫ్‌డిపై 7 వడ్డీనే అందిస్తోంది. ఇక ఆర్‌బిఎల్ బ్యాంక్ తన సాధారణ కస్టమర్లకు 7 వడ్డీని, సీనియర్ సిటిజన్లకు 7.5 శాతం వడ్డీని ఏడాది కాలానికి చెల్లిస్తున్నట్లు వెల్లడైంది. పబ్లిక్ సెక్టార్ కంపెనీ బ్యాంక్ ఆఫ్ ఇండియా తన సాధారణ కస్టమర్లకు ఏడాది నిదీపై 7 వడ్డీతో పాటు సీనియర్ సిటిజన్ కస్టమర్లకు 7.50 వడ్డీని ప్రస్తుత సమయంలో అందిస్తోంది. ఇక పెట్టుబడిదారులకు రీజనబుల్ వడ్డీ




రేట్లను ఆఫర్ చేస్తున్న బ్యాంకింగ్ సంస్థల జాబితాలో ఉన్న స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తన సాధారణ కస్టమర్లకు ఏడాది ఎఫ్‌డిపై 6.80, సీనియర్ సిటిజన్ కస్టమర్లకు 7.30 వడ్డీని అందుబాటులో ఉంచింది. ఇదే క్రమంలో మరో పెద్ద బ్యాంకింగ్ కంపెనీ బ్యాంక్ ఆఫ్ బరోడా తన సాధారణ కస్టమర్లకు సంవత్సరం ఎఫ్‌డిపై 6.75 వడ్డీతో పాటు సీనియర్ సిటీజన్ కస్టమర్లకు 7.25 వడ్డీ రేటును ప్రకటించింది. ఇక అత్యధికంగా వడ్డీని ఆఫర్ చేస్తున్న కంపెనీల్లో చివరి స్థానంలో నిలిచిన సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సాధారణ కస్టమర్లకు 6.75 వడ్డీని సీనియర్ సిటిజన్ కస్టమర్లకు 7.25 వడ్డీని అందిస్తూ ప్రజల నుంచి భారీగా డిపాజిట్లను ఆకర్షిస్తున్నాయి.

# విప్రో బోనస్ షేర్ల రికార్డు తేదీ ఖరారు

**ముంబై, నవంబరు 24:** లార్జ్ క్యాప్ కేటగిరి ఐటీ సెక్టార్‌కంపెనీ విప్రో లిమిటెడ్ తాజాగా కీలక అప్డేట్ ఇచ్చింది. తమ షేర్ హోల్డర్లకు బంపర్ ఆఫర్ ప్రకటించింది. నవంబర్ 17న కంపెనీబోర్డు డైరెక్టర్లు ఆమోదించిన బోనస్ షేర్లు జారీకి రికార్డ్ తేదీని నిర్ణయించినట్లు తెలిపింది. దీంతో విప్రో స్టాక్ ఫోకస్ లోకి వచ్చింది. రికార్డ్ తేదీ నాటికి 1 విప్రో షేరు కలిగి ఉన్న వారికి మరో షేరు ఉచితంగా లభించనుంది. 2019 తరువాత తొలిసారి విప్రో కంపెనీ బోనస్ షేర్లు అందించేందుకు ఆమోదం తెలుపడం గమనార్హం. మరి ఆ వివరాలు ఇప్పుడే తెలుసుకుందాం. కంపెనీ ఎక్స్ఛేంజ్ ఫైలింగ్ ప్రకారం.. కంపెనీ బోర్డు ఆఫ్ డైరెక్టర్లు 1:1 రేషియోలో బోనస్ షేర్లు ఇచ్చేందుకు ఆమోదం తెలిపారు. అంటే రికార్డు తేదీ నాటికి రూ.2 ఫేస్ వ్యాల్యూ ఉన్న 1 ఈక్విటీ షేరు తమ డీమ్యాట్ అకౌంట్లో కలిగి ఉన్నట్లయితే వారికి రూ.2 ఫేస్ వ్యాల్యూ ఉన్న మరొక ఈక్విటీ షేరుని బోనస్‌గా అందించను న్నారు. ఇక ఈ బోనస్ షేర్ల జారీకి అర్హులైన వాటా దారుల్ని నిర్ణయించేందుకు కంపెనీ డిసెంబర్ 3, 2024ని రికార్డు తేదీగా నిర్ణయించినట్లు తాజాగా ప్రకటించింది. విప్రో కంపెనీ షేరు ధర 1.75 శాతం లాభంతో రూ. 566.90 వద్ద ట్రేడింగ్ అవుతోంది. ఈ స్టాక్ 52 వారాల గరిష్ఠ ధర రూ. 583.20, కనిష్ఠ ధర రూ. 393.10 వద్ద ఉంది. ఇక గత వారంలో ఈ షేరు ధర 3 శాతం లాభపడింది. గత నెల రోజుల్లో 4 శాతం పెరిగింది. గత ఆరు నెలల్లో 23 శాతం లాభపడింది. అదే గత ఏడాది కాలంలో ఈ షేరు 42 శాతం లాభాలు ఇచ్చింది. గత ఐదు సంవత్సరాల కాలంలో 133 శాతం లాభాలను అందించింది. ప్రస్తుతం ఈ కంపెనీ మార్కెట్ విలువ సుమారు రూ. 2,96,000 కోట్లుగా ఉంది. దేశంలోని అతిపెద్ద ఐటీ కంపెనీల్లో విప్రో ఒకటి.

# యుపిఐ కస్టమర్లకు డేంజర్ బెల్స్

**న్యూఢిల్లీ, నవంబరు 24:** డిజిటల్ పేమెంట్స్‌లో అత్యధికం యూపీఐ ద్వారానే జరుగుతున్నాయి. గూగుల్‌పే, ఫోన్‌పే, పేటీఎం ఇలా రకరకాల యాప్స్‌ను ఉపయోగిస్తున్నారు. అయితే అంతా బాగానే ఉంది కానీ.. యూపీఐ యాప్స్‌ను ఎక్కువగా ఉపయోగించం వల్ల చిక్కుల్లో పడే అవకాశం ఉందని ఆర్థిక నిపుణులు చెబుతున్నారు. ఎక్కువ మొత్తంలో యూపీఐ లావాదేవీలు చేసే వారిపై ఆదాయపు పన్ను విభాగం నిఘా పెడుతోంది. బ్యాంక్ అకౌంట్‌లో పరిమితికి మించి నగదు జమ కావడం, ఎక్కువ మొత్తంలో విత్‌డ్రా చేసుకున్న ఆదాయపు పన్ను దేశ అధికారులు నిఘా పెడుతున్నారు. ఇలాంటి వారికి ఇన్‌కమ్ ట్యాక్స్ నోటీసులు పంపించే అవకాశం ఉంది. దీంతో పన్నులు, పెనాల్టీలు చెల్లించాలని అధికారులు నేరుగా ఇంటికి నోటీసులు పంపించే అవకాశాలు ఉన్నాయని చెబుతున్నారు. రోజువారీ లావాదేవీలపై నిఘా పెట్టేందుకు ఇన్‌కమ్ ట్యాక్స్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌ను ఉపయోగిస్తున్నారు. పరిమితికి మించి ట్రాన్సాక్షన్స్ చేసే వారిపై చర్యలు తీసుకుంటున్నారు. సాధారణంగా సేవింగ్స్ అకౌంట్‌లో ఒక ఏడాది 10 లక్షల రూపాయిల లిమిట్ ఉంటుంది. ఈ లిమిట్ దాటితే వెంటనే వివరాలు ఇన్‌కమ్ ట్యాక్స్ విభాగానికి వెళ్తాయి. ఆదాయపు పన్ను చట్టం 1961 లోని సెక్షన్ 285 బీఏ కింద బ్యాంక్ ఖాతాల్లో నగదు జమ చేసేందుకు పరిమితి ఉంటుంది. అలాగే ఇన్‌కమ్ ట్యాక్స్ రిటర్న్లు ఫైల్ చేసే సమయంలో సేవింగ్స్ ఖాతాలో జమ అయిన డబ్బుల వివరాలు సరిపోకపోతే మీకు ఐటీ శాఖ నోటీసులు జారీ చేస్తుంది.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.